UNIVERSAL
LIBRARY
OU_204519
UNIVERSAL
LIBRARY

The Story

Of

KING SANTANU.

BY

ANNAMRAJU RAMANAYYA

Reprinted from the Abhinavasaraswati

PRINTED AT THE CHANDRIKA PRESS.
GUNTUR

1916

Copy Right *Price As. 14*

అభినవసరస్వత్యనుబంధము,

శంతనురాజచరిత్రము

ఇది

అన్నంరాజు రమణయ్యగారిచే

రచియింపఁబడినది.

అభినవసరస్వతినుండి పునర్ముద్రితము

మొదటికూర్పు

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.

1916.

[కాపిరైటు. వెల. రు. 0-14-0

పీఠిక.

క॥ కప్పురము గుప్పుగుప్పున
గుప్పినక్రియ సంకుమదము కుంకుమ నొకచోఁ
గుప్పలువోసినక్రియ సభ
మెప్పుగ ఘుమ్మనుచుఁ గవిత మెఱయఁగవలదా॥

అను నీపద్యమును సార్థకపఱచుచు నీప్రబంధము శృంగారరస బంధురంబునునత్యంతహృదయంగమంబునునై యలరారుచున్నయది. శబ్దాలంకారములు నర్థవైచిత్ర్యములును నానావిధశయ్యలును గలిగి నాతికఠినమును నాతిమృదులమును గాక గంభీరతావిశిష్టమగు నీ ప్రబంధము పండితపామరుల కందఱకును బరమాహ్లాదజనకమగుటకించు కంతయు సంశయములేదు-గ్రంథకర్త యనన్యసామాన్యమగు సంస్కృతాంధ్రసాహిత్యమును సలంకారపాండిత్యమ్మును గలిగి పద్యములలోఁ బలుపోకడలు కనఁబఱచుటయేకాక వచనములఁ గూడ శబ్దాలంకారములతోను నర్థవైచిత్ర్యములతోను నతిగంభీరముగ నడపించియున్నవాఁడు విజయవిలాసముక్తమాల్యదాద్యుద్గ్రంథములలోవలెఁ గ్వాచిత్కముగఁ ద్వ్యర్థకసంధులు ద్రుతాంతప్రయోగసంధులు మున్నగునవి వాడఁబడినను మొత్తముమీఁద నీగ్రంథము తత్ప్రౌఢమైన ప్రాక్తనప్రబంధములతోఁ దులదూఁగఁగలదనుటకు సందియము లేదు-కవినివాసగ్రామము కర్నూలుమండలమండలి మార్కాపురము తాలూకాలోఁ జేరినవరసాయపాలెము-అది శ్రీశైలమార్గస్థమగు దిగవ (చింతగుండ) పాలెమునకు సామీప్యముగ నున్నయది- ఈతనికిఁ బురుషసంతతి లేనందునఁ దత్పరంపరవలన జ్ఞానముగఁ గల్పట్టదు- శ్రీసంస్థానము గల్గి తద్వంశక్రమము ప్రకృత మా మార్కాపురము తాలూకాలోనిదేయగు నారవిడుగ్రామమందుండినట్లు తెలియనయ్యెడిని, ఈకవి జ్యేష్ఠభ్రాతయచ్చన్న-ఆయనకు శేషాచలము గరుడయ్య యని యిరువురుకొమరులు శేషాచలమునకుఁ బెదపిచ్చయ్య చినపిచ్చయ్య యను కుమారులును వెంకట

రామమ్మయనుకొమార్తెయును గలిగె. ఆ పెదపిచ్చయ్యకొడుకు కచ్చన్నయును జినపిచ్చయ్యకొడుకులు శేషాచలము వెంకటసుబ్బయ్యలును ప్రస్తుతమునరసాయపాలెమున వసించుచున్నవారు. శేషాచలము కొమరితయగు వెంకటరామమ్మను బల్నాడుతాలూకాలోని పెదకొదమగుండ్లయందుండెడి చింతపల్లి సాంబయ్యగారి కొసంగిరి. వారి యగార సుడగు పర్వతాలుగారు నరసాయపాలెమందుండిన తనమేనమామల యొద్ద నీగ్రంథము వ్రాసికొనివచ్చి స్వయముగనే ప్రకటించుతలంపుతోఁ జాలఁ బ్రయత్నించియు దైవసాహాయ్యములేమిని కృతార్థులు కాక తుదకు మాపత్రికకొసంగుటయు నేఁటి కీగ్రంథము బ్రకటించి గ్రంథకర్త యసామాన్యపాండిత్యమును లోకమున వెల్లడింపఁగలిగితిమి. గ్రంథకర్త యన్నమనుమరాలి కుమారుఁడైన యీచింతపల్లి పర్వతాలుగారి ప్రాయ మిప్పు డేఁబదివత్సరములకు మించియున్నందునఁ దరమున కేఁబదివత్సరములవంతున లెక్కించుకొన్నను నీకవి యిప్పటికి 150సంవత్సరముల మీఁదటివాఁడుగాఁ గాన్పించుచున్నవాఁడు. అప్పటి గ్రంథమై తాళపత్రములపైని బూర్ణసంస్కారులుగాని యొకరియొద్ద నుండి యొకరిచేఁ గ్రమముగా వ్రాసికొనఁబడుచు వచ్చునదగుటచే వ్రాఁతతప్పులు వేనవేలుండి సంస్కరణమునకుఁ జాల శ్రమపడవలసి వచ్చినది. పంక్తులకుఁబంక్తులే వదలిపెట్టఁబడిన స్థలములుకూడఁ గొన్ని యుండ నాయాభాగముల నాకుఁదోఁచినరీతిఁ బూరించితి. అట్టిపట్టులఁ జదువరుల కాభేదము దెలుపునిమిత్తము బ్రాకెట్లు పెట్టఁబడియున్నయవి. ఇందలి ముద్రాపకప్రమాదములు శుద్ధాశుద్ధపట్టికలోఁ జాలవఱకు చేర్పఁబడియున్నను మఱికొన్ని యుండకపోలేదు. అట్టి యత్కించిన్ముద్రణదోషంబు లెవ్వరికో తెలియకున్నను నిరాఘాటమైన యక్షర జ్ఞానముకలవారి కెంతమాత్రము నవేద్యములుకావు కావున రసికజను లెల్లరు నీతద్గ్రంథపఠనమున నానందసంభరితులగుదురుగాక.

జానపాటి పట్టాభిరామశాస్త్రి,
ఎడిటరు, అభినవసరస్వతి.

శంతనరాజచరిత్ర

ప్రథమాశ్వాసము

శా॥ శ్రీరామామణి క్రొమ్మెఱుంగు విజయశ్రీమించుశార్ఙ్గాయుధం
బారూఢేంద్రధనుస్సమాయలగ శేషాద్రీంద్రకూటస్థలిన్
రారాజద్గతి నిష్ప్రభ ద్విజనసారంగాళి గారుణ్యవా
ర్ధారాంభోధిచెడిక్కృష్ణమేఘుము మదాత్మారాలు నిష్టాప్తికిన్॥ 1

శా॥ శ్రీమత్కౌస్తుభరత్నదీప మమలశ్రీవత్సతల్పాము
ద్దామోదారభుజాచతుష్టయఘన స్తంభంబు నాభీసరో
జామోదస్థితిఁగాంచినట్టి హరిలీలావాసము న్బొప్పు హే
లామాధుర్యరుచిరాంతరంగ నిలయమ్మైగాం ప్రకాశించెడున్ ॥ 2

చ॥ ధరణిధరంబునం బొడమి తత్కరస్థలిలసత్పయో
ధరములఁ బూని పుట్టలుదపథము వెల్వక వెల్వఁగా బ
గిరివరకన్యరో! యనుచుఁ గేరుచు వాగ్రచనాచమత్కృతిన్
పరసములాడు శంకరుఁడు శబ్దవిశేషము లిచ్చుఁగావుతన్॥ 3

సీ॥ ఏతల్లికి సుధాబ్ధిజాం తామరసజాత
సీతాంశువదనలు చెలిమికత్తె
లేరామకుఁ గదంబచారుకాంతారముల్
రమ్యతరప్రియారామపంక్తు

లీలతా తన్వికి బాలేందుబింబంబు
పోలుపొందు సీమంతభూషణంబు
శీలక్షణాంగికిఁ గైలాసపర్వత
కందరంబులు కేళిమందిరంబు

గీ॥ లేతలోదరి భూరిదాతృత్వమహిమ
యతులితాఖండభోగసమాప్తిహేతు
వమ్మహాదేవి నిత్యకల్యాణి గౌరి
మమ్ము నిరతంబు శుభశీల మనుచుఁగాత॥ 4

ఉ॥ "శారద! నెత్తమాడుదమె? చక్కెరమోవులు పందె" మంచు హే
లారసరూఢినాడి మిగులం బ్రియు గెల్చిన యాగపద్యలి
లారచితోరుచుంబనకళాద్భుతచాతురిపూని నట్టి యా
వారిజగర్భుఁ డిచ్చు ననివారణ మాకుఁ జిరాయురున్నతుల్॥ 5

శా॥ కారుణ్యాంచదపాంగ నబ్జశరరాకాచంద్రకాసత్సుధా
పారావారశుభాంగ నబ్జజముఖప్రాసాదకేళీనట
త్సారస్యోదను దివ్యమోహన మహాసాహిత్యసంగీతవి
ద్యారాజత్కుచకుంభ నెంతు వినతాంతర్వాణి శ్రీవాణినిన్ 6

క॥ పాయక భక్తిన్ యుక్తి వినాయకు విఘ్నాహిరాడ్వినాయకు ఫలసం
ధాయకుఁ దలఁతుఁ గవిత్వామేయకళానిర్విరోధమేధాశక్తిన్ 7

సీ॥ భూరివిశ్వంభరాభారధూర్వహణ దీ
క్షావాప్తి నెవ్వఁ డుపాపర్ణ మొందె
చతుశ్శ్రివఃప్రాజ్యసామ్రాజ్యవైభవ
స్ఫూర్తిచే నెవ్వఁడు పోలుపుమీఱె

కలశాబ్ధికన్యాభోగ మలాత్ముఁడెవ్వని
భోగతల్పంబున, భోగ మొందె
చిత్రభాసిభావిశేషభావాద్యు
ప్రౌఢిమ నెవ్వఁడు రహింవహించె॥

నెవ్వఁడలరారెదరహారహీరకాంతి। సమ్మహాదాంతుసకలవిద్యానిశాంతు
మహితసుస్వాంతుశ్రీమంతుబహుళశాంతు। సంతతజ్ఞానవంతునవంతుసెంతు

ఉ॥ శ్రీయువతీమనోధవు నశేష విశేషగుణాభిరాము సు
శ్రీయుతసత్వముల చెలఁగ సేవక కేతన పత్రలీలలన్
బాయనిధర్మగోల్పు నగపాయుని భక్షితకాద్రవేయునిన్
గేయ మొనర్తు ధర్మధరనిర్మలకాయుని వైనతేయునిన్॥ 9

సీ॥ హిమధామ మల్లికాసుమ ఫేనహీరాహి
తారావదాత సుందరము దరము
కోటిచండమయూఖగుణమయూఖాగ్ర సు
దర్శనంబైన సుదర్శనంబు
నిజభజనాజస్రనిర్మలసజ్జనా
మానఫలప్రదమైన గదయు
విక్రమక్రమకళావక్రశక్రాది శ
రాసనంబైన శరాసనంబు

దివ్యశతకోటిశతకోటితీవ్రశాత। విమతజనకంఠలుంఠనవిష్ణుదేవు
నవమనోనందకంబగునందకంబు। మత్కవిత్వాంతరాయముల్ మాన్పఁగాత॥

క॥ నరవిహారాక్రూరపరా। శరరుక్మాంగదవసిష్ఠశౌనకశుకని
ర్ఝరణీభవకపిలమరుద్వరసుతులాదియగు భాగవతులఁదలంతున్

మ॥ వినుతుల్ చేసెద సంస్కృతాంధ్రకవులన్ విఖ్యాతవాల్మీకి వ్యా
సుని బాణున్ భవభూతి మాఘుని భోజున్ గాళిదాసున్ మయూ
రుని దండిన్ శివభద్రు భారవిని చోరున్ నన్నయం దిక్కనా
ఖ్యుని శ్రీనాథుని సోము భీము నమరార్యుం బెద్దనం బోతనన్॥ 12

క॥ పంకజలోచనలలాస కలితరసత్ప్రబంధసంధానని రా
తంకుమదగ్రపితామహులౌ నకటకవిచంద్రమహాహృదయవీథిం దలంతున్

క॥ కప్పురముగుప్పుగుప్పనఁ గుప్పించుక్రియ సంకుమదముకుంకుమ నొకచోఁ
గుప్పలువోసినక్రియసభ మెప్పుగ ఘుమ్మనుమనఁగవిత మెఱయఁగవలదా॥

వలపించుచు శృంగారము చిలుకుచు హృదయమును గఱఁగఁ జేయుచు నోహో
వెలవెలఁది లీలఁ గావ్యము విలసిల్లఁగవలెను సుకవివరులు మెచ్చన్॥ 15

క॥ సరసులమంచని విద్వాత్సరసోక్తుల నెరసులేక సారెకుఁ గుకవుల్
మెఱయుదురీఁగలుగంధపుఁ బరిమళముల్విడిచి వ్రణముపరికించుక్రియన్॥

ఉ॥ పెట్టెదమీకుదండములు ప్రేలకయుండినఁ, జేసినంతనే
మొట్టెదశీర్షభాగమున మూర్ఖకవీశ్వరులార! గట్టిగాఁ
దిట్టుదుఁ గాఁ కరాంటవిపతీవ్రవపట్టిష విపిష్టురోక్తులన్
గిట్టుమపొమ్మ మద్రచితకావ్యములో నెరసుల్ గణించినన్॥ 17

వ॥ అని యిష్టదేవతాప్రార్థనాచరణంబును గురుచరణస్మరణంబును బురాతనసుకవీంద్రసముచ్చరణంబును దుష్టకవిజనతృణీకరణంబును గావించి సార్వకాలభవ్యంబును విద్వద్వతంససంభావ్యంబును సుకవిసార్వభౌమశ్రావ్యంబును నత్యంతదివ్యంబు నైన నొక్క కావ్యం బనవద్యగద్యపద్యహృద్యంబై వెలయఁ గంజాతసంజాతకంజాతలోచ

నా చరణకంజగుంజన్మణిమంజుమంజీరపుంజ శింజాని నాదమే మనరార్భ
టిక ఘటియింపంబూనియున్న యెడ, 18

సీ॥ కందర్పశతకోటిసౌందర్యరేఖా వి
రాజితంబు సురేంద్రపూజితంబు
ధళధళోద్యత్ప్రభాకలితకౌస్తుభకంఠ
భూషణంబు గభీరభాషణంబు
పద్మాంకుశాండజ పాశాదిచరణాబ్జ
లక్షణం బురుకృపావీక్షణంబు
దరచక్రశార్ఙ్గ నందకగదాయుధబాహు
ధారణంబు సమస్తకారణంబు

గరుడపత్రంబు కమనీయకనకనేత్ర। మాత్రిజగోద్యానవనచైత్ర మైనయట్టి
వెంకటాచలనాయకవిగ్రహంబు। దర్శనం బయ్యె నెదుటమత్స్వప్నమునను॥

వ॥ ఇత్తెఱంగున మదీయసహస్రకోటిజన్మజన్మాంతరార్జితాగణ్యపుణ్య పరిపాకంబునం బ్రత్యక్షంబైన యద్దేవతాసార్వభౌముశ్రీపాదపద్మంబులకనేకసాష్టాంగదండప్రణామంబులత్యంత వినయతాత్పర్యంబుల నాచరించియానందబాష్పజలబిందుసందోహనయనారవిందుండనై లేచి నిటలతటఘటితకరపుటుండనగుచున్న నన్ను శీతలసకృపాకటాక్షవీక్షణంబు లనిరీక్షించి లక్ష్మీవల్లభుండు మృదుమధురసరసవచనరచనల నిట్టని యానతిచ్చె, 20

క॥ "మీవారలెల్లమత్పద। సేవ ఎతగ్రహృదయ చెలువుగ గానన్
నీవుమదీయాంకితముగ। గావింపుము తెనుఁగున నొకకావ్యమునర్థిన్॥ 21

వ॥ అదిమొట్టిసంకేతని, 22

మ॥ విపులస్వాంతుఁడు శాంతనక్షితిపుఁ డుర్వీమండలం బేలుచున్
మమతన్ స్వర్నది యొక్క కారణమునన్ మర్త్యాంబుజాతాక్షియై
రమణుం గోరినఁ బొల్తి గాఁ డెవెస నా రాజన్యుగాథాళి పం
చమవేదోక్తముఁ బోలినట్లుగుటఁ దత్సందర్భభావార్థముల్
క్రమమొప్పార నెఱింగి సుప్రియముగాఁ గావ్యంబుగావింపుమా॥ 23

మ॥ లలితాంచత్పదసంగతిం దగి రసాలంకారభావోన్నతుల్
వెలయన్ శయ్యలఁ జారురీతులను బ్రవిం జెంది సద్వర్ణసం
కలనం జెందిన నీ మనోజ్ఞకవితాకన్యన్ శుభశ్రీకలా
కలితన్ వేడ్కవరింతు శాశ్వతమహాకల్యాణసంధాయినై" 24

వ॥ అని తెల్పి యంతర్ధానంబునొందె, నేను మేల్కాంచి చం
చత్కౌతూహలాద్భుతాక్రాంతస్వాంతాంబుజాంతరాళుండనై యప్పు
రుషోత్తముదివ్యమంగళవిగ్రహంబు పలుమాఱు తలంచి నమస్కరింపు
చుఁ జిత్తంబున నిట్లని వితర్కించితి, 25

శా॥ "శ్రీలక్ష్మీసరసోక్తులన్ జెలఁగు రాజీవాక్షు నస్మద్వచో
లాలిత్యం బలరించునే యనుచు నేలా నే విచారింపగాఁ
గేళీప్రౌఢశుకీవిలాసరసనాక్రీతాత్ముఁ గా సేవికన్
బాలత్వంబున నొప్పు చిల్కపలు కానందంబుఁ జెందింపదే॥ 26

ఉ॥ శంతనచక్రవర్తి విలసచ్చరితంబున కంబుజాలయా
కాంతుఁడు నాథుఁడౌట జగిగల్గిన పైఁడికిఁ బారిజాతపు
ష్పాంతరసారసౌరభమహావిభవంబు భవంబు జెందిన
ట్లంతియె కాక వేఱె కలదా తలపోయఁగ నెన్నిభంగులన్" 27

వ॥ అనితలంచి మదీయాన్వయక్రమం బభివర్ణించెద, 28

—కవివంశానుక్రమణిక.—

సీ॥ సంతతనిజమిత్రశతపత్రశతపత్ర
మిత్రు లాపస్తంబసూత్రు లెన్న
బహుళసజ్జనబృందసహకారవనషండ
చైత్రు లాపస్తంబసూత్రు లెన్న
హృద్యానవద్యసద్విద్యావిలాసవై
చిత్రు లాపస్తంబసూత్రు లెన్న
ఘనయశోనిర్జితాకాశసరిత్స్వేత
గోత్రు లాపస్తంబసూత్రు లెన్న

గీ॥ వారిలోనమహోజ్వలావార్యశౌర్య
ధైర్యగాంభీర్యవీర్యచాతుర్యములను
వెలయునార్వేలవంశాబ్ధిజలజవైరి
మహితగుణశాలికృష్ణయామాత్యమౌళి। 29

సీ॥ "అఘవిదూరప్రభావాభిరామతఁగాంచి
సత్యానుకూల్యప్రశస్తినొంది
విబుధాభిగణ్యసాత్వికవృత్తిచెన్నొంది
గోత్రావనస్ఫూర్తిఁగొమరుమిగిలి
కమనీయసల్లక్షణాలితలీలఁ బొంగి
గురునందకోదండగరిమఁ గాంచి

భద్రాశ్వత్థోరువైభవమునఁగన్పట్టి
యతులితానంతవిఖ్యాతిమించి॥

గీ॥ యంచితాకృతిసాక్షాత్కరించినట్టికృష్ణదేవుండుగాక తాఁ గేవలుండె"
యనుచు సర్వజనంబులు వినుతిసేయుధర శింగనయ్యెఁ గృష్ణప్రధానవరుఁడు

క॥ అన్నమరాట్కృష్ణయబుధ। సన్నుతమతిమాసలమాంబ సరవి వరించెన్
వెన్నుఁడు మనుకలశాంబుధికన్నియ వరియించు లీలఁ గను పట్టంగన్ ॥31

సీ॥ పరఁగంగ విషరాశిభవముఁ గాంచని లక్ష్మి
చండికాఖ్యఁ దొఱంగు శంభురాణి
శక్తి గర్భముఁ గాంచనియరుంధతి పుణ్య
జనవైరులను వేడ్కఁ గనని యదితి
శివధర్మభంగహేతువుఁ జెందని మహీజ
పాకారిభర్తఁ గాంచబడని శచి
దోషాకరప్రాప్తిఁ దొలఁగిన రోహిణి
విషమగోత్రస్థితి వెలయని ధర 31

కాక సామాన్యసాధ్వి యే గణుతిసేయ। కృష్ణయామాత్యరామ సత్కీర్తిధామ
భూరిముఖకాంతివిజితసంపూర్ణసోమ। రసికనుతసద్గుణకదంబ మసలమాంబ॥

క॥ వారల కుదయించె మహోదారగుణాధారుఁ డతులధర్మవిచారుం
డారూఢిఁ జెన్నయాఖ్యుఁడు। శౌరికి రుక్మిణికిఁ బంచశరుని విభాతిన్ ॥ 33

ఉ॥ శ్రీనిధియై ప్రకాశమునఁ జెల్వగు చెన్నయమంత్రి సత్కృపా
మానితశౌర్యసత్యసుకుమారయశఃక్షమ లౌర మాధవున్
వానిమఱంది వానిగురు వానికుమారుని వానియగ్రజున్
వానియనుంగుబావ ననివారణలీల హసించెఁ జిత్రతన్ ॥ 34

సీ॥ ఎవ్వాఁడు శ్రీవెంకటేశ్వరప్రీతిగా
నన్నసత్రములు విఖ్యాతిఁ బెట్టె
ఎవ్వాఁడు శ్రీవైష్ణవేంద్రుల కతులితా
నేకాగ్రహారముల్ పీఁక నొసఁగె
ఎవ్వాఁడు సామంతహీనమంత్రీశుల
గండడంచెను గోలకొండలోన
ఎవ్వాఁడు గజవాజిబృందపర్యంకిక
చ్ఛత్రముల్ గొనెఁ బాదుషాహచేత
తే॥ స్థిరత నెవ్వాఁడు దూపాటిసీమకెల్ల
మేటిగణికాగ్రణి యనంగ మెచ్చువడసె
అతఁడు సామాన్యుఁడే మహోన్నతివిభూతిఁ
జిత్రచతురవచస్సంత్రి చెన్నమంత్రి॥ 35

ఉ॥ అన్నమరాట్కులాంబుధిసుధాంశుఁ డుదంచితకీర్తిశాలి యీ
చెన్నయమంత్రిశేఖరుఁ డశేషజనస్తవనీయవైభవుం
డున్నతచెన్నమాంబ సుగుణోజ్జ్వలఁ బ్రీతి వివాహమై కనెన్
గ్రొన్ననవింటివానిసగుకోమలునిన్ నరసాభిధానునిన్॥ 36

క॥ నరసప్రధానశేఖరుఁ గురుకీర్తి చెలంగె సారకుంజర తారా
వర నారద హర పారద శరహీరధరాహిరాజ సన్నిభమగుచున్॥ 37

సీ॥ గంభీరగుణమందుఁ గలశపాథోరాశి
సత్యలీలల హరిశ్చంద్రవిభుఁడు
ధర్మమార్గస్థితి ధర్మతనూజుండు
సురుచిరశేముషి సురగురుండు
స్థిరదయాసంపత్తి శ్రీరామచంద్రుండు
భాసురసందీప్తి భాస్కరుండు

భూరివైభవమందు క్షీరభృద్వాహుండు
దానవిస్ఫూర్తి సంతానతరువు
తే॥ కోమలాకారమున నలకూబరుండు
సుందరకళాలిశయమునఁ జందురుండు
బాపురేయని తను జనుల్ ప్రస్తుతింప
మహిమఁ బెంపొందె నరసయామాత్యమౌళి॥ 38

క॥ ఆమంత్రిమణి ప్రకాశనభోమణి కల్యాణమయ్యె భువి నెల్లను శ్రీ
రాముఁడు సీతాదేవిం బ్రేమంబున బెండ్లియాడు పెంపుచెలంగన్ ॥ 39

సీ॥ మగనిశరీరంబు సగము సేయకయున్న
నార్యనించుక సాటియనఁగవచ్చు
జాతిహీనులయందు జాతమొందకయున్న
నల యరుంధతి సాటియనఁగవచ్చు
కోరిసుధాశను గురులీలఁగనకున్న
నదితి నించుక సాటియనఁగవచ్చు
చాంచల్యచిత్తయై సంచరింపకయున్న
నబ్జగేహిని సాటియనఁగవచ్చు
తే॥ ప్రాణనాథున కతులసౌభాగ్యమొసఁగి
సత్కులంబునజన్మించి చారుశీలు
లైనపుత్రులఁబడసి విఖ్యాతి సుస్థి
రాత్మయై చెల్వమీ రెల్లమాంబికకను॥ 40

క॥ ఆదంపతులకు నందను లైదుగురుదయించి వెలసి రవనీస్థలిపై
శ్రీదైత్యాయుధ హరశీర్షాదిత్యమహీజపంచకాంచితలీలన్ 41

వ॥ అం దగ్రనందనుండు॥ 42

సీ॥ వెలసి మిల్లెముపల్లి వేణుగోపాలాంకి
తంబుగ శతకద్వయంబుఁ జేసె
తియ్యనిమాటలఁ దెనిఁగించె ద్విపదగాఁ
గర్ణామృతశ్లోకగణములీల
జ్యోతిషమున సూర్యచంద్రసిద్ధాంతసం
విత్ప్రకాశతఁ జెంది వినుతిగాంచె
బంధాశుమధురగర్భకవిత్వవిరచనా
ప్రచురకౌశలమునఁ బ్రాభవించె
తే॥ ఇందిరానాథచరణారవిందయుగళ
భక్తిసంయుక్తిఁ బ్రహ్లాదబలివిభీష
ణాంబరీషుల నాటియంచనఁగ మెఱసె
రుచిరగుణపాళి వెంకటసచివమౌళి॥ 43

వ॥ రెండవనందనుండు॥ 44

తే॥ రాజితౌదార్యమున సురభూజరాజు
భూరివిద్యామహోన్నతి భోజరాజు
రమ్యమానధనంబున రాజరాజు
చెన్నకృష్ణుండు సజ్జనసన్నుతుండు॥ 45

వ॥ తృతీయనందనుండు॥ 46

తే॥ ధర్మములకెల్ల నెలవు సత్యములతావు
భూరివిద్యలకెల్లను బుట్టినిల్లు
ఘనదయాగుణగణముల యునికిపట్టు
చండధామప్రభాస్ఫూర్తి కొండమంత్రి॥ 47

వ॥ నాలవనందనుండు॥ 48

తే॥ మహితనయశాలి దుర్మదమండలేంద్ర
మంత్రిదుర్గర్వభారనిర్మథనకేళి
భాసురసుశీలి సజ్జనపద్మహేళి
ధర్మగుణపాళి లక్ష్మప్రధానమౌళి॥ 49

వ॥ అయిదవపుత్రుండు॥ 50

తే॥ కేశవపదాబ్జచింతనావేశనిశ్చ
లాంతరంగుండు శరహీరహారతార
కాచలాంబరతటినీసుధాంశుకిరణ
కీర్తికలితాఖిలాశుండు కేశవుండు॥ 51

వ॥ వారిలోన॥ 52

క॥ గురుగతి లక్ష్మణమంత్రికి నిరువురునందనులుపుట్టి యొసఁగిరి విశ్వం
భరయందు వోబమాంబా సురుచిరసద్గర్భశుక్తిశుక్తిజగతులన్ ॥53

తే॥ అగ్రతనయుండు మద్గురుం డనఘమూర్తి
చాగుతరకీర్తి సజ్జనచక్రవర్తి
సురుచిరస్ఫూర్తి వెంకటనరసమంత్రి
నయతఁ బేరయయంద్రు రెండవతనూజు॥ 54

క॥ హారితసగోత్రుఁడు వెంకటనరసయయుద్వాహమయ్యెనానాసుగుణో
త్కరఁగొండమాంబికనుఘనపురుషోత్తముఁడబ్ధిరాజుపుత్రికఁబోలెన్

ఉ॥ రాములుపెక్కు లెన్నఁగ ధరాస్థలి, వారలుసాటివత్తురే
శ్రీమహితోరుసద్గుణవిశేషములం దగుకొండమాంబకున్
రామునితల్లిగాక రఘురామునితల్లియుఁ గాక నందనా
రామునితల్లిగాక బలరామునితల్లియుఁగాక చిత్రతన్ ॥ 56

తే॥ వారలకుమేము ముగుర మవార్యలీలఁ
బుట్టితిమి మూడుమూర్తులపోల్కిఁదోఁప

అగ్రజుఁడు వెంకటాచలం బమర రమణ
యాఖ్యగలవాఁడనే, నచ్చనాహ్వయుండు॥ 57

క॥ శ్రీవెంకటగిరివల్లభ సేవాపరతంత్రహృదయశీలుఁడఁగానన్
భావింపఁగ విద్వాంసంభావనకర్హుఁడను మిగులఁ బ్రజ్ఞాన్వితుఁడన్ ॥58

వ॥ ఈదృశుండనగు నాచేతఁగల్పితంబగు నెతత్ప్రబంధంబున
కథనాయకుండగు శ్రీవెంకటాచలనాయకునకు షష్ఠ్యంతంబులు॥ 59

షష్ఠ్యంతములు

క॥ శ్రీమద్వైకుంఠపట్టణధామున కఘతిమిరచండధామునకు సుధా
ధామకులవార్ధిపార్వణ సోమున కశ్రాంతభూరిశుభనామునకున్ ॥ 60

క॥ కాళిందీతీర నికుంజాళిందభ్రమిత గోపయూహాహతధృతికిన్
లీలాబాలాహేలాఖేలాలోలాతిలస దకిల్బిష మతికిన్ ॥ 61

క॥ తారాబలతారాచలహీరాచలభిత్కృపాణ హిమధామశర
న్నీరదదరనారదశర పారదహరగౌరకీర్తిపద్మాపతికిన్ ॥ 62

క॥ ద్విజరాజపుత్రునకు సద్ద్విజరాజమనోజ్ఞకులపవిత్రునకు రవి
ద్విజరాజనేత్రునకురుద్విజరాజద్భోగిశయనవిచిత్రునకున్ ॥ 63

క॥ హలకులిశశంఖచక్రోజ్జ్వలరేఖాకలితలలితచరణారుణతా
మలఘుఘృణిమ శినూపురితాఖిలకృత కేతరవచస్సుకీర్తియుతునకున్ ॥64

వ॥ అద్వయతాద్వయజపకృద్విద్వద్వరసాధ్వసాధ్వవినిరోధునకున్ ॥
విద్విడ్ధ్వజినీశద్విరదద్విపవిద్వేషిరోషదరఘోషునకున్ ॥ 65

క॥ బలహరిగురుధృతికివిహరిబలగురుధృతికిన్ నబాధబాహాబాహ్వాన్నతికిన్
జలరుహసంభవసంభవజలరుహశరహరణశరణచరణస్తుతికిన్ ॥ 66

క॥ అలమేల్మంగామానసజలరుహదినపతికి నీలజలదద్యుతికిన్
కులధరధృతికి గభీరాత్యలఘుగుణోన్నతికి వెంకటాచలపతికిన్ ॥ 67

వ॥ సమర్పితంబుగా నాయొనర్పంబూను శంతనురాజచరిత్రం
బునకుఁ గథాసూత్రం బెట్టిదనిన॥ 68

కథాప్రారంభము

క॥ జనమేజయభూపాలుఁడు మనమున సంతోషవార్ధిమగ్నుండగుచు౯
దనునడిగిన వైశంపాయనుఁ డిట్లని చెప్పఁదొడఁగె నతిచతురత౯॥

పురవర్ణన.

సీ॥ కృతకాచలనితంబ కేళీసరఃపద్మ
వనగంధి గంధిలఘనపదంబు
సద్మోపవనకీరశారికాపఠిత స
త్కరినశృంగారార్థకావ్యసమితి
కనకగోపుర శృంగఘటితకంఠీరవ
దర్శనక్షుభిత త్రిదశగజంబు
కేతనపటజాతవాతధూతామరీ
జాతకర్కశకుశచ్ఛన్నశాటి
తే॥ జగతినొప్పారు సువిశాలసాలజాల
నీలనీలచ్ఛవిచ్ఛటోత్తాలకాళి
కాభ్రమాదభ్రతాండవాఖండకృచ్ఛి
ఖండిమండలరుచిరంబు కరిపురంబు 70

సీ॥ వర్ణనీయానంత వాహినీయుక్తంబు
రమణీయ బహువనరాజితంబు
బంధురప్రస్ఫురద్బాడబస్థానంబు
మానితపురుషోత్తమ లసితంబు
తతరాజమండలోదయ జృంభమాణంబు
సంతత శ్రీకళాసంగతంబు
చారుతరానేక సద్గోత్రకలితంబు
సుందరహరివర మందిరంబు

తే॥ అవని రత్నాకరంబిడియనఁగ వలయుఁ
త్రిదశజననేత్ర చిత్రచిత్రితసుచిత్ర
పుత్రికాగణ్యలావణ్య భూషితంబు
పుణ్యనిలయంబు వేదండపురవరంబు 71

క॥ స్వాంతోరుగభీరతలన
సంతమణిప్రాప్తులుగనినవి సర్వజన
స్వాంతమున కెంతయునుగడు
వింతగుకోటయునగడ్త వీటఁజెలంగున్ 72

తే॥ భూరిరుచిరాబ్జల సదలంకారియగుచు
శౌరిడాకన్ను చెన్ను నామీఁతెఁ బరిఘ
దివ్యఘనసీల శోభాప్రదీప్తమగుచుఁ
గాలగళకంఠలీలను సాలమొప్పె 73

తే॥ వింధ్యనగసింధువుల్ నిజద్వేషియైన
కుంభసంభవు శుంభద్విజృంభణంబు
బలిమిమైమూన్పనొక్కచో నిలిచినట్లు
భూరితరసాలఖేయముల్ పురిని వెలసె 74

తే॥ సౌధయూధ విహారరాజన్యకన్య
కాస్యనిజరుచి తారతమ్యములు తెలియ
మహిమఁజంద్రుఁడురా శిరోగృహములెల్లఁ
జంద్రశాల లనంగ నచ్చటఁజెలంగె 75

ఉ॥ నీరజవీక్షణావితతి సిద్ధపుమేడలఁ గ్రీడలాడుచున్
దోరపుఁగ్రొత్తముత్తెములు దోయిటిఁదోసిడి యన్నికక్రిమ్మరన్
సారవిలాసినీచయ మెసంగఁ బోసంగ నొసంగఁ గైకొనున్
సౌరభసారపూర హరిచందనసూనము లప్పురంబునన్ 76

మ॥ పురిచంద్రోపలసౌధవేదికలు సంపూర్ణక్షపాపతిప్రస
త్కరయుక్తిన్ సెలయేఱులై డిగి యగడ్తం జెంద నుత్స్యంద్రమ
త్స్యగువేగాచ్ఛరసాభిముఖ్యమహీశోద్యోగంబునం జాలకాం
తరనర్తిష్ణునవగ్రహస్తిఁదగు, లేదా? మింట మీనుండునే 77

సీ॥ పారిజాతలతాంత సారసౌరభములు
ఘ్రాణరంధ్రంబుల గారవింప
గగనగంగాతరంగములఁదోఁగిన శీత
గంధవాహము ఘర్మకణములణఁపఁ
కిన్నర మధురసంగీతారవంబులు
శ్రవణరంధ్రములకు సౌఖ్య మొసఁగ
సాంద్రంబుగాఁగాయు చంద్రాతపంబులు
పొలుపొందబడలికల్ తొలఁగఁజేయ

తే॥ సొలసి యొదిరుంతురతి చండసూన కాండ
భండనాసల్పకల్పిత బహుళబాధ
నాంచదాలింగ కృన్మనోహరపరిష్వ
రాంగులై దంపతుల్ పురిహర్మ్యములను 78

తే॥ ఆనగరి నర్మభర్మ్యహర్మ్యాగ్రసుస్థి
తాబ్జభృఙ్గానరావ మభ్రాపగార
విందమకరంద తుందిలేందిందిరప్ర
కాండఝుంకార ఘోషంబు గలసిమొలఁగు 79

క॥ పురరత్నగోపురంబుల
సరి మధ్యాహ్నార్ధరాత్రసమయంబుల భా
స్కరశశిబింబములలరును
గరమరుదుగఁగనఁ గరజతకలశముల క్రియన్ 80

చ॥ ఘనతరచిత్రతల్ గలిగికన్నులపండువుగాఁ దనర్చుప
ట్టణవర మెల్లబోటులు దృఢంబెసఁగం గలయంగఁజూడఁగా

మనములనిశ్చయించి సురమార్గమువం దగ దక్షిణోత్తరా
యణవిలసచ్ఛలంబుల విహారము సేతురు భానుచంద్రముల్ 81

క॥ నూతనకేతువ్రాతా।న్వీతాంశుకజాతవాతపీతశ్రమ సా
ఖ్యాతత వై మానికసం।ఘాతము తత్పురము తరమె గణుతింపంగన్ 82

సీ॥ కర్పూరకాశ్మీరగంధచర్చితవృత్తి
గురుపయోధరములఁ గుప్పళించి
కజ్జలపంకరేఖామిళద్భృంగాళి
నేత్రసారసముల నృత్యమాడి
కస్తూరికాతిలక ప్రశస్తమనోజ్ఞ
ఫాలస్థలంబులఁ బరఁగువాణి
బంధురసౌరభప్రసవమాలావృత్తి
కబరీభరంబుల గంతునైచి

తే॥ గంధవహసంజ్ఞసార్థకగతిని జెలఁగఁ
జండతరపుండ్రకోదండఖండనోగ్ర
జాతసంశ్రమమణఁగించి సౌఖ్యమొసఁగు
వాతపోతంబుతత్పురివనితలకును 83

తే॥ రమ్యబహుశారి చేఁగుంపు రాజుపొందు
చాలుమాకనితార కాజాలమెల్ల
నచటికే తెంచియుంటో యనఁగనూత్న
రత్నముల చేతవిపణిమార్గంబులొప్పు 84

క॥ రంగద్భటసారంగతు।రంగోద్భటపటుశతాంగరాజిచెలంగన్
శృంగాటకస్థలంబులు।శృంగారముగాఁగ నగరసీమపొసంగున్ 85

సీ॥ విప్రవరోన్నతి వెలసియుందురుగాని
తతపక్షపాత సంయుతులుగారు
ద్విజరాజకీర్తిఁ దేజరిల్లిరిగాని
ఘనగురుప్రమదాన గతులుగారు

బాడబవిఖ్యాతిభాసిల్లుదురుగాని
బహుజడోద్వృత్తి వైభవులుగారు
బ్రహ్మసంతతియనంబ్రబలియుందురుకాని
చిరపంకజాతసంస్థితులుగారు
తే॥ వీరలంచు నుతింతురువిబుధవరులు
జ్యోతిషవ్యాకరణనిరుక్తేతిహాస
వేదవేదాంతసిద్ధాంతవిశ్రుతార్థ
వాసనాభాసురులు పురిభూసురులును 86

సీ॥ మహనీయవిపులధర్మగుణప్రకాశులు
రణములందును వితరణములందు
రమణీయతరరాజరాజసమానులు
ధనములందును మానధనములందు
కమనీయకల్యాణ దమనోరుచిరవృత్తు
లర్థులయందుం బ్రత్యర్థులందు
వర్ణనీయఖగానివార్యవిస్ఫూర్తులు
కరములందును రుక్మకరములందు
తే॥ కలితతుంగతురంగరంగచ్ఛతాంగ
మంగళాభంగ మాతంగసంగరాంగ
ణాంగపాటన భటచతురంగ బలవి
రాజులై యొప్పు నప్పురిరాజులెల్ల 87

క॥ రత్నాకరరోహణగిరి। రత్నములకనంతరత్నరాజత్సుమహా
యత్నతసమతఘటించి ఖ।రత్ననిధులుపొల్తు రప్పురంబునవైశ్యుల్

చ॥ హరిపదభక్తిసంభరణతాహతనిస్తుల దుస్తరాఘులై
హరిపదభాగ్యభోగ్యశుభదాతృయవిశ్రుతభోగభాగులై
హరిపదవీధిరోధక మహావ్రతతాదృతధాన్యవంతులై
హరిపదపంకజాతభవు లప్పురింబొల్తు రనంతసౌఖ్యులై 8{

సీ॥ వేదండములనెంచుఁ గోదండములనొంచుఁ
బోలుపైనయానముల్ భ్రూయుగములు
కులధరంబులమీఱు జలధరంబులఁ గేరుఁ
గుచకుంభయుగళముల్ కచభరములు
ఫణిరాజములదూఱు మణిరాజములమాఱు
వింతనూగారులు దంతములును
మధుకరంబులఁ దోలు విధుకరంబులఁ బోలు
నందమౌచూపులు హాసములును
తే॥ బాగుగాఁ గల్గియుందు రప్పట్టణమున
శంబరాంతకశాంబరీడంబరావ
లంబమోహనరుచిరకలాకదంబ
కలితయువలోకవతులైన కన్నెసతులు 90
సీ॥ "నాతిరో! చూపవే నల్లకల్వలదండ
పగలుచూపఁగరాదు సొగసుకాఁడ!
పణఁతి! గోరంటపూఁబంతులిచ్చెదవఁటే?
రహి వాడిచెడిపోవు రవ్వకాఁడ!
ఇంతి! యీలతకూన కేలపువ్వు లేదె?
వర్షముల్ చాలవు వన్నెకాఁడ!
తరుణి! గొంటెనవిరి దాఁచనేటికి? వేళ
రా మాటుసేతునా కోమలాంగ!"
తే॥ అనుచుఁ బుష్పములమ్ముదు రప్పురమున
విమల మందారకుందారవిందకంద
ళాళిహల్లకమల్లికారమ్యబంధు
జీవికలు పుష్పలావికల్ చెలువుమీఱి 91
సీ॥ హారినీలచకచకల్ నెఱయుకీల్జడల మేఘములవిస్ఫూర్తి చీకాకుచేసి
నిద్దంపుటద్దంబు నిగ్గోముమోములరాజమండలలీల రహిఁ బణఁచి

తీరై నచీమలబారుగేరారులభోగులనిలుకడల్ పోవఁజేసి
సురపొన్న పువ్వుల సొరలించునాభుల సరసులగంభీరగరిమమాన్పి

తే॥ వన్నె కెక్కిరి యప్పురవరమునందు
సతులవై సారిణాంక శాస్త్రార్థకలిత
మృదులసంగీతమంగళమిశ్రనృత్య
సారచాతుర్యవతులైన వారసతులు 92

సీ। ఊరూరుసంయుక్తి నొదవినయప్పుడు
సలలితరంభాప్తిగలిగినటులఁ
బాలుపొంద మధ్యముల్ పొదవినప్పుడు మాని
తానందలీల మిన్నందినటులఁ
గులుకుకుచంబుల గోరంటినప్పుడు
ప్రాచుర్యగతిఁ గొండఁబ్రాఁకినటులఁ
గీల్జడల్ సందిటఁగీలించునప్పుడు
చిరఘనైశ్వర్యముల్ చెందినటుల

సంతసింతురుతములోన సాంద్రచంద్ర
చంద్రికాభాసమానచంచత్ప్రదేశ
వారనారీమణీరతి వైభవములఁ
బట్టణమునందు మన్మథభటులు విటులు 93

సీ॥ "దీప్తినాహీనభూతివిరాజితంబులై
కలితనాగేంద్రలీలలఁజెలంగ
ఘనదానవిధవప్రకాశమానంబులై
కర్ణాధికశ్రీలగణనకెక్క
వితతనీలాంబరప్రతిభలనొప్పారి
బలభద్రగతులచేఁ బరిఢవిల్లి

అతులితపురుషోత్తమాభిరామంబులై
కమలాహితోన్నతుల్ గలిగియొనఁగ"
యనుచుసర్వజనంబులువినుతిసేయ
వెలయుసురకుంజరవిశేషకలితరదన
శతభిదురపరిహారమార్గణీకృతాంగ
శిఖరములు పట్టణముగంధసింధురములు 94

సీ॥ "విజయప్రభావత విలసిల్లియుండియు
సైంధవస్ఫూర్తిఁ బ్రశస్తమయ్యె
రహిని శ్రీకంఠాభరణసమున్నతిఁగాంచి
బహుళసదాగతిప్రాప్తి నెసఁగె
కమనీయతరహరిఖ్యాతిఁ బెంపొందియుఁ
బున్నాగసంగతి వన్నెకెక్కె
నిరుపమదేవమణిప్రకాశతమించి
పరిబభీకరస్ఫురణ నెసఁగె"
ననుచుఁ బురిఁ జిత్రముగ జను లభినుతింపఁ
బరఁగఁగల్యాణపల్యాణబద్ధయుద్ధ
కాలరింఖావిశృంఖలాఘాతజాత
ధరణితలధూళిపటలంబుతురగకులము 95

సీ॥ శతపత్రనేత్రాప్తసవ్యబాహువుభంగి రంజితచక్రనిర్వక్రమగుచు
రమణీయ ధారాధరద్వారమునుబోలి చిరతర కేతుసంస్థితమగుచు
గలధౌతభూమిభృత్తిలకంబుగమరిక రాజావతంసాభిరామమగుచు
జంభాసురారాతికుంభిరాజముభంగిఁ గల్యాణకుంభవిఖ్యాతమగుచుఁ
బరఁగెనచ్చోటకోహణభర్మశైల। రంగదుత్తుంగశృంగారశృంగదివ్య
మంగళవిలాసభూసురభంగనూత్నరత్నహేమమయంబుసద్రధచయంబు

క॥ హరిఁగటకటినటుల్వ్రాఁడుదు। దరిముఱిగిరులెగురనై తురతిసత్వములన్
బారిషారి బిరుదులుగలిగిన। కరిపురవరవీరభటులు కలహారభటులై

ఉ॥ చాలుగ నొప్పుచుండు నవచందనకుందతమాలతాలహిం
తాలరసాలసాలవటదంతశరామ్లలవంగలుంగత
క్కోలకదంబముఖ్యతరుకుంజగముజ్జ్వలపుష్పమంజరీ
జాలసుగంధబంధురవిశాలమహావనపంక్తు లప్పురిన్ 98

సీ॥ వంకెలు జవ్వాజివంకెలు పొన్న శ్రీ
రాజనాల్ పువ్వుపూరాజనాలు
మల్లెశ్రీగంధులు మదనగంధులు రామ
బాణముల్ మన్మథబాణములును
గర్పూరములు పచ్చకర్పూరములు జున్నుఁ
బాలవల్లులు ముద్దుఁబాలవల్లు
గుత్తులు వ్రామిడిగుత్తులు బంగారు
తీఁగియల్ పగడాలపూఁదీఁగియలును
మోహనసతులు లక్ష్మీమనోహరాలు
భారతీభూషలును గొంగుఁబాలు గౌరి
కుంకుమలు నను పేళ్ళగోఁగూడి వల్లు
తఱచుగాఁబండు నచటి కేదారములను॥ 99

వ॥ వెండియుఁ దత్పుటభేదనప్రకాండంబఖండోద్దండవేదండగండస్థలపరి
చ్యుతానూనదానధారాసమాకలితభూమండలాఖండలకోటీరకోటికుటి
ఘటితశతకోటిభృచ్ఛిలాద్యఖిలమాత్న రత్నసందోహానోన్యసంఘృష్ట
ణవిగళద్రజఃపుంజరింఖత్తురంగఖాణరింఖాణసంఘాతసంఘట్టనాత్యంత
పంకిలంబులగు రాజమార్గంబులవలననుకోహణీకాంతాకాంతకాం
తోపలసౌధయూథవిహారమాణభూకాంతశుద్ధాంతకాంతాక్రాంత

సమర్పితాసితాగరుధూపధూమస్తోమసంజనితాదభ్ర శుభ్రేతరచ్ఛా
యాభరితాభ్రవిభ్రమాంగీకృతరంగత్తాండవాఖండకేకిప్రఫుల్లకలాపక
లాపికలాపసముల్లసితోపకంఠకలకంఠకంఠపంచమకుహూకారకోలాహ
లనినదోద్య దుద్యానాభ్రంకషవిశ్వంభరాజాతసంజాత శాఖోపశా
ఖాశిఖాంతర కులాయప్రవర్ధమానశుంభత్కీరడింభసంగ్రస్తప్రశస్త
సవ్యదివ్యవిమానయాతాయాతసుధాంధస్సౌగంధిక గంధిజనమధుర
మధురసాసారచమత్కారగంభీరవిలాసవాగ్విశేషంబులవలనను, సం
గీతభరతకళాశాస్త్రప్రవీణవారశోణాధరితాండజ్వాజృంభణవాచాల
రత్నతులాకోటికంకణకింకిణీక్రేంకారచరద్గంధబంధుర సింధురకంధ
రాబద్ధరణద్బృంహికాఘణఘణాత్కార భూరిభేరీధణంధణాత్కార
కోలాహలపిచండిలపుండరీకభవాండభాండంబులవలనను, నితాంత
దిక్కీమంతినీసీమంతసిందూరతిలకాయమానబహుళప్రభాభాసమానార
విందరాగశిలాసందోహసంఘటితప్రశస్తహస్తాంచలాంచితకాంచనపాం
చాలికాసంచయంబులవలనను, సల్లలితమల్లికావల్లికామతల్లికావేల్లిత
సాంద్రచంద్రకాంతాలవాలవిశాలబాలరసాలసాలతాలహింతాలతక్కో
లతమాలప్రియాళు నారికేళసరళవకుళముఖనిఖిలతరు వరనికరనివసిత
నీలకంఠకలకంఠిక పోతశారికాకీరికా బహుళబకాది నానావిధపత్త్రర
థయూథనిర్నిరోధకలకలారావాభంగశృంగారవనంబులవలనను, అంబర
చుంబి మహోన్నతసేతుసమాయతతటాకప్రసృతనీరధారానిరంతరఫలి
తశాలిసస్యమంజరీపుంజపింజరీభూతకేదారంబులవలనను, సారస కారం
డవ రథాంగ చక్రాంగ ముఖపయోవిహంగమిథునసంధువనకేళీసమాక
లితవిమలకమలకుముదసముదయమకరందబిందుతుందిలేందిందిరసుందరీ
ఝుంకారవిస్తారసారసాకరంబులవలనను, సంతతోత్సవంబై వైకుంఠ
నగరంబురీతి నమరావతీపురంబుభాతి భోగవతీపట్టణంబుగతిహరిప్రకాశ
మానంబై వర్షాకాలంబుపోలికఁ జంద్రమండలంబులీలఁ బుష్పవాటివి

ధంబున సారంగాభిరామంబై కమలాకరంబుభంగి నిశాహంబులచా
డ్పున రాజహంసవిరాజమానంబై యలకాపురంబుబాగున లంకాపురం
బులాగునఁ బుణ్యజనేశ్వరాధారంబై యయోధ్యాపట్టణంబుచొప్పున
ద్వారావతీనగరంబుడంబున రామాభిరామంబై వారుణదానధారాప్ర
వాహబహుళంబయ్యును వారణదానధారాప్రవాహబహుళంబై వనీప
కామితార్థసంధాయకంబై కమలప్రపూర్ణకమలాకరంబయ్యును విమల
ప్రపూర్ణకమలాకరంబై భువనవర్ణనీయంబయ్యును భువనవర్ణనీయంబై
సంపదలకుఁబుట్టినిల్లును సౌభాగ్యంబునకుస్థానంబును నగుచు వసుంధ
రాపురంధ్రీరత్నకటకంబై యొప్పు నక్కటకంబున 100

మ॥ కలఁడాఖండలతుండితుండసదృశాఖండోరుదోర్దండనో
జ్జ్వలకాండాసనకాండభృద్భవదృఢాంచచ్చండకాండచ్ఛటా
జలధారాళమిత్రోగ్రవిగ్రహమహాత్సాహాహితోద్దండభూ
షలసచ్ఛౌర్యధనంజయుం డల ప్రదీపక్ష్మామహేంద్రుండిలన్॥ 101

సీ॥ ప్రాభవానంద మహాభోగజిష్ణుండు
రంజితతేజో ధనంజయుండు
సౌభాగ్యనిరుపమోజ్జ్వలసత్యధర్ముండు
ద్యుచ్ఛాయపుణ్యజనోత్తముండు
వరశౌర్యగాంభీర్యవాహినీశ్వరభర్త
భాస్వత్పరబలప్రభంజనుండు
భూరితరాంచితోద్ధారధనేశుండు
శాశ్వతైశ్వర్యమహేశ్వరుండు

గీ॥ బళిర! యీతండసంగనోప్పరుఁ గుధర
వలయితనతద్వయాద్వీపకలితలలిత
సర్వసర్వంసహాభరాశ్రయనిధాన
జన్యకేళి ప్రదీపరాజన్యమౌళి॥ 102

సీ॥ పద్మినీపద్మినీ పద్మినీరమణుండు
శతకోటిశతకోటి సితశరుండు
కువలయకువలయ కువలయమిత్రుండు
హరిపుత్రహరిపుత్ర హరిమూర్తి
వాహినీవాహినీ వాహినీనాథుండు
బలహారబలహార ప్రాభవుండు
మణిరాజమణిరాజ మణిరాజహాసకుండు
కలధౌతకలధౌత కుంధరధృతి
యనఁగనుతికెక్కె నంబీరహారతార
తారవిందారిమౌళిమందారసార
కాండపారదశారదకందకుంద
చారుకీర్తి ప్రదీపరాట్చక్రవర్తి 103
తే॥ అతనిభార్య సునంద నేత్రారవింద
చారుసమ్మోహనాక్ర ద్విలాసరసకుంత
మధురవాగ్జితమకరంద మహితరూప
సురుచిరానందసంభృత సుగుణబృంద 104
క॥ కుందమ్ముల బృందమ్ములు
యందమ్ముఁ గెలుచు విద్రుమవాధరి రదముల్
కెందమ్ముల చందమ్ముల
మందమ్ములుగాఁ గణించు మానిని పదముల్ 105
తే॥ చంద్రబింబాస్య ముఖవిలాసంబునకును
సరసపుష్కరవిభవంబు జలదరించు
సారసానన రమ్యతరోరువులకు
సరసపుష్కరవిభవంబు జలదరించు 106
ఆ॥ పాముగోముగొబ్బు బలువైనచీమ
బారుతీరుగేరు నారుపోరు
మేటితేటికోటి పాటింప దలపుష్ప

చాపుతూపు రూపుమాపు చూపు 107

సీ॥ విరిరీతినిరహించి కరిజాతిని హసించి

ఘొడలును నడలును బెడగుచూప

పగడాలజిగిఁ దేలి మగరాలవగఁ బోలి

పదములు రదములు బాగుమీఱ

వలయమ్ములను గేరి జలజమ్ములను మీఱి

శ్రోత్రముల్ నేత్రముల్ సొంపెసంగ

వరభృంగతతినొంచి సురథాంగగతిమించి

వేణియు శ్రోణియు వింతదనర

రమణఁగన్నట్టిసుందరీరత్నమునకు

సాటియే యెన్న వరనరసాధ్యనాగ

గరుడగంధర్వసిద్ధకింపురుషయక్ష

కాంతలైనను గీర్వాణకాంతలైన 108

సీ॥ నెలతాల హారిసిలములఁ జాలఁ గన్పట్టు

కమనీయకృతకాద్రికందరముల

నిగరాల మగరాల జిగిగ్రాల నభ్రంక

షములైన వరచంద్రశాలలందు

హేరాళమారాళధారాళగతిరూఢిఁ

దిలకించు కాసారతీరములను

జందనస్యందనకుందనవరసాల

నరసాలశృంగారవనులయందు

మహితలీల సునందతో మదనకదన

గతులఁ దేలుచుఁ బరిరంభచతురవచన

రచన లలవడ భోగాప్తి రహిఁ వహించెఁ

జామమూర్తి ప్రదీపరాట్చక్రవర్తి 109

క॥ ఈరీతిఁ గొన్ని దినములు

నారాజన్యుండు సంతతానందములన్

నారీమణి నేలుచు సుకు
మారుఁడు లేకునికి తలఁచి మది నిట్లనియెన్ 110
తే॥ "నందనుఁడు పితృజనుల కానందనుండు
పుత్రుఁడు గురుప్రమోదైకపాత్రుఁ డరయ
సూనుఁ డనిశంబు కులవర్ధమానుఁ డుర్వి
సుతుఁడుగలతండ్రి విబుధసన్నుతుఁడు కాడె 111
చ॥ జిలిబిలిముద్దుమాటలును జెక్కుటఁదొట్రిలు లేఁతనవ్వుసం
కులు పులిగోరు నేవళము గొప్పగుగజ్జెలు చిన్ని మద్దికా
యలు జిగిమించు టుంగరము లందెలు గల్గి చెలంగి యాడుచున్
వెలసెడిసూనుఁజూడ సరవిన్ మదిఁ దండ్రికి నెంత వేడుకో 112
సీ॥ జిగిగబ్బిగుబ్బలబిగువు కొఱంతయ్యుఁ
బొంకమ్ముగాఁ గనుబింకమొప్ప
మంజులసత్కళామగ్నతగలిగియు।
బహుళలీలావాప్తి ప్రబలియుండు
అతులితనవయౌవనారూఢిఁ బాసియు
మహితమోహన మహామహిమ వెలయు
పొగడొందు మేనిసోయగము తక్కువయయ్యు
శృంగారవిస్ఫూర్తి చెందియుండుఁ
దల్లి కుల్లాసముగ నుండఁ దత్సతీమ
తల్లిమానసమను పాలవెల్లి కెంచి
చూడ జాబిల్లిగా చిన్నిసుతుఁడు ధరను
వరుసఁ గోఁ బుత్రలాభంబె పరమహితము 113
తే॥ సకలసామ్రాజ్యవిభవంబు చాలఁగలిగి
నందనశ్రీవహింపని నరునిబ్రదుకు
దళలతాంతగుళుచ్ఛసంతానమగుచుఁ
గాపుఁబట్టనివృతుంబు కరణిగాదె॥ 114
క॥ తగ మది నశ్రాంతంబును। జగతీస్థలి నెంచిచూడ సరవి" సపుత్ర

స్వగతిర్నాస్తి "యటంచుఁబ్రనిగమంబులువల్కు వేవినిర్మలమహిమన్॥

ప్రతీపుఁడు తీర్థయాత్రఁబోవుట.

వ॥ అనితలపోయుచు మంత్రులపై రాజ్యభారంబునిచి బంధుమిత్రగురుబుధానుమతంబున సుముహూర్తంబునఁ బురోహితుండును గొందఱుతైర్థికులును సునందాసుందరీరత్నంబుఁ దాను నమందానందకందళితహృదయారవిందుండై ప్రదీపవసుంధరారమణుండు తీర్థావగాహనోత్సాహంబునఁ జనిచని యచ్చటచ్చట నెదుర్కొని విశ్వంభరాభర్తలొసంగు కానుకలుగైకొనుచుఁ బుణ్యతరంగిణీనివహంబుల సుస్నాతుండగుచు యజనయాజనాధ్యయనాధ్యాపనదానదానప్రతిగ్రహషట్కర్మనిరతులగు భూసురోత్తములకు గోభూహిరణ్యసాలగ్రామాది దానంబు లనేకంబులిచ్చుచు యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణాసమాధ్యష్టాంగయోగవిశారదులగు యోగీశ్వరుల సందర్శించి సాష్టాంగదండప్రణామంబులాచరించి వారలొసంగు బహువిధాశీర్వాదంబులుగైకొనుచు నార్యజనంబులచేత సావధానంబుగాఁ బురాతనపుణ్యకథావిధానంబులు దెలియుచు రోహిణీకాంతకాంతాలవాలసంస్తూయమానగోస్తనీకాయమానవిభ్రాజమానంబులగు వనంబుల స్వచ్ఛతరచ్ఛత్రోపమానశీతలతరుచ్ఛాయలఁ బరిశ్రమంబుపాయ విశ్రమింపుచు నగణ్యాభయదమృగశరణ్యంబులగు గిరివరేణ్యంబుల గడచుచు దుర్గమస్థలంబుల నిర్గమింపుచుఁ జనిచని సంతతామోదమేదురవిమలకోమలకుముదకువలయబృందమకరందతుందిలభృంగీసంగీతస్వానానుషంగయు నుభయకూలస్థితదేవర్షిబ్రహ్మర్షిరాజర్షికృతప్రసంగయు రంగదంభస్తుంగితరంగయు నగు గంగంగనుంగొని యారాజపుంగవుండు నిజకులాంగనకిట్లనియె॥ 116

గంగానదివర్ణన

లయగ్రాహి॥ అంగన! ముదంబునఁ గనుంగొనుము శాబకకు
రంగహయధూతవరభంగచయసంగ
రంగ దరవిందగతభృంగరవపల్లవిత

తుంగతటభూరిహృదయంగమకుడుంగఁ
జంగమకులాచలనిభాంగఘనజీవనమ
తంగజభయానహారధాంగకవిహంగఁ
మంగళపవిత్రజలసంగతసరస్వతిప
తంగతనయామిళదభంగగుణ గంగఁ 117

సీ॥ ఈసరస్వతికి మత్తేభేంద్రగామిని!
పురుషోత్తముని యంఘ్రి పుట్టినిల్లు
ఈమహాప్రవాహిని కెలనాగ! మదనసం
హరుజటాజూటంబు మందిరంబు
ఈతరంగిణికిఁ బూర్ణేందుబింబానన!
యమునాసరస్వతు లనుఁగుఁజెలులు
ఈనిమ్నగామిని కేణాక్షి! జనపాత
కోత్కరహరము ప్రయోజనంబు
ఈస్రవంతికి నెన్న మృగేంద్రమధ్య!
భాస్వరాఖర్వసర్వసుపర్వసిద్ధ
సాధ్యభుజగాళి సేవకిసము దయంబు
దీనిమహిమంబు బ్రహ్మకుఁ దెలియఁదరమె” 118

వ॥ అనిపలికి తత్తీరంబున 119

క॥ నిలిచి నమస్కారంబులు। సలలితముగ నాచరించి సంభ్రమమొప్పఁ
లలిఁ బులకాంకురపాళీవిలసితతనుఁడగుచు మఱియువిభుఁడిట్లనియెఁ

సీ॥ “ఈరాజహంసంబు లిభకుంభకుచకుంభ!
నీగమనంబుతో నేస్తమాడు
ఈచక్రవాకంబు లిందిందిరాలక!
నీదుపాలిండ్లతో వాదులాడు
ఈజలజాతంబు లేణాక్షి! నీముఖ
చంద్రబింబంబుతో సరసమాడు

ఈయుత్పలంబులు హేమాంగి! నీదీర్ఘ
లోలనేత్రములతో మేలమాడు
ఈమృణాళంబు లెన్నఁగా నింతి! నీదు
బాహువులతోడఁ జెలరేగి పంతమాడు
విని నెల్లను వేర్వేఱ విశదముగను
వేడ్కఁ గనుఁగొంటె గంభీరవేదిగమన!" 121

మ॥ అని భూకాంతుఁడు పల్కుచుండఁగను గంగాభంగరంగత్తరం
గనికాయప్రచలత్ప్రఫుల్లకమలౌఘస్వచ్ఛగంధానుషే
లనరాజన్మధులిట్స్తనంధయకులశ్లాఘ్యోల్లసద్గానని
స్వనముల్ క్రమ్మఁగ నేగుదెంచె వరచంచత్సైతవాఃకూలముల్ 122

క॥ ఈగతిఁ జనుదెంచిన బహు
ళాగతసంమోదుఁడగుచు నతివయుఁ దానున్
వేగమె కైదండఁగొనుచు
భాగీరథితరఁగలందుఁ బరమప్రీతిన్ 123

తే॥ స్నానములుచేసి యంతటఁ దానంబులుచేసి హరికథాశ్రవణమునన్
మానసముప్పొంగఁగ నమ్మానవపతియుండెఁ గొన్ని మాసములచటన్

వ॥ అటఁ గదలి నీలాచల భద్రాచల మంగళాచల సింహాచల గరుడాచల శేషాచల ద్వారకాపురి మధురాపురి ధర్మపురి కాంచీపుర మారకాపుర శ్రీరంగ శ్రీకూర్మ హరిక్షేత్రాది వైష్ణవక్షేత్రంబులును కేదార త్రిపురాంతక శ్రీశైల చిద్గగన గోకర్ణ జంబుకేశ్వర రామేశ్వర కాశీ కాళహస్త్యాది శైవక్షేత్రంబులును గనుంగొని యమునా సరస్వతీ గోదావరీ చంద్రభాగా గండకీ కృష్ణవేణీ కుముద్వతీ వేగవతీ వేత్రవతీ వేదవతీ శుక్తిమతీ తుంగభద్రా సౌభద్రా శతభద్రా భవనాశిని నర్మదా తామ్రపర్ణీ కావేరీ ప్రముఖ పుణ్యతరంగిణీనివహంబులఁ గృతస్నానుండై పద్మసరసి యింద్రసరసి బ్రహ్మసరసి మానససరసి మొదలగు సరసుల నవగాహనంబు సేసి శార్ఙ్గకోటియుఁ జక్రకోటియు శంఖకోటి

యుఁ జంద్రకోటియు ధనుష్కోటియుఁ గనుంగొని మజ్జనంబాడి దండ
కారణ్య నైమిశారణ్య బదరికారణ్య చంపకారణ్యంబులు వీక్షించి
కృతకృత్యుండై క్రమ్మరి నిజపురంబగు గజపురంబునకేతెంచి ధరణీ
పాలనంబొనర్చుచుఁ గాంతయుం దాను నిష్టోపభోగంబు లనుభవింపుచు
సుఖంబుండె, 125

క॥ రతిబంధప్రతిబంధము। రతికూజితవైభవాంతరాయము విలస
త్ప్రతిపతియుద్ధవిరుద్ధం। బతులితగతి సతికి గర్భమంతటనిలిచెన్ 126

.సునందగర్భోత్పత్తి.

సీ॥ బంగారమునకు మెఱుంగు వెట్టినరీతిఁ
గాంచనాంగి శరీరకాంతి మెఱసె
తెలికల్వరేకులఁబోలుచు వెన్నెలఁబోలి
చానకన్నులఁ దెల్పు చాలఁదనరె
కులధరంబులమీఁది జలధరంబులమాడ్కి
నాతిచన్మొనలంచు నలుపుగలిగె
పుట్టపైఁ జరించు భుజగంబుచాడ్పున
సతినాభిపై నారు సాంద్రమయ్యె
గంధగజయాన లేఁగౌను గాననయ్యె
భాసురాంగికి వేవిళ్ళు బహుళమయ్యె
మానినీమణినడ యతిమందమయ్యె
చంద్రబింబాస్య వళు లదృశ్యంబులయ్యె 127

తే॥ అబ్బురపు గుబ్బమొనలు కృష్ణాప్తినొందఁ
గలికినెమ్మొగ మర్జునఖ్యాతిగాంచె
సహజసన్మిత్రవిభవంబు సంఘటిల్ల
దౌహృదము కామినీమణి దాల్చునపుడు 128

ఉ॥ "సొమ్ములుదాల్పవేటికిఁ గృశోదరి! సారెకు వాపులేర్పడన్
మమ్ములఁజీరవేటి కణుమధ్య!"యటంచుఁ బ్రియాళు లెక్కస

క్కెమ్మొగనాడ సోగకనుఁగ్రేవల లేనగవంకురింపఁగాఁ
గొమ్మ మొగంబు వ్రీడమెయిఁ గొంతటు వ్రాల్చెఁ బ్రపూర్ణగర్భయై
వ॥ అంత, 130

చ॥ కలశపయోధివీచి యలకల్పకముం గనినట్లు వేడ్క మైఁ
గలశపయోధకూర్మిసుత శంతనునిం గన్నటు లిం దపంచమ
త్కలశపయోధిపొంగఁగఁ దగన్ శుభలగ్నమునందుఁ గాంచె న
క్కలశపయోధరీమణి సుఖస్థితిమీఱఁ గుమారచంద్రునిన్ 131

క॥ జగతీశ్వరుకళనుద్భవుఁ
డగుచిన్నికుమారుకాంతి యంతఃపురమొ
ప్పఁగ వెలిఁగెన్ విధుఁడుదయిం
పఁగఁ దగ వెలుఁగొందుపూర్వభాగమువోలెన్ 132

క॥ మధురాపురివర్ణితముగు। బుధుబాలునిగనెడివేళ భువి వనరాసుల్
మధులోపాముద్రావర। విధూదయశ్రీల సంహ విభవముతగ్గెన్ 133

క॥ దిక్కులు తెలివి రహించెను
ప్రక్కలవానలురహించె శ్రావ్యముగఁ బయో
ముక్కులుఘోషించెను దివి
నక్కులదీపకుని మంగళాభ్యుదయమునన్ 134

ఆ॥ మనసిజాతు మారమణిగన్న యట్లు వా
మను సుఖాప్తిఁ గనిన యట్లు
మన సునంద చిత్రముగ సునందనుఁగనె
మనసు నందుయ్యె మనకు నెల్ల 135

వ॥ అని జనంబెంచుచుండ నప్పుడు, 136

శా॥ "సూనుం డుద్భవమయ్యె"నన్న విని విస్ఫూర్తిం బ్రదీపప్రభుం
డానందంబున సూతికానిలయమధ్యక్షోణికింబోయి వే
తా నా నందను నాననంబు పొలుపొందంజూచి మిన్నందుచున్
స్నానంబాడి సుతోద్భవోత్సవము హెచ్చుం జేసెనుత్సాహియై 137

సీ॥ ఘనమాణిక్యరత్న ప్రకరములిచ్చెను జన
స్తోత్రులైనట్టి సన్మిత్రులకును
వరకిరీటములిచ్చె గురుతరోద్భటబల
వంతులైనట్టి సామంతులకును
ధవళాతపత్రముల్ తగనిచ్చె సత్కృపా
సింధువులైనట్టి బాంధవులకు
పట్టాంశుకములిచ్చెఁ బతిభక్తిసంతతో
త్స్వాంతలైనటువంటి కాంతలకును
స్వర్ణశైలతులాపురుషస్థిరాక్ష
శైలమహీధరధవళాశ్వధేనుహస్తి
రజతలింగాదిదానముల్ రమ్యలీల
నిచ్చె భాసురులైన మహీసురులకు 138

క॥ నరపతి పౌత్రాండవవా
నరముఁ బుణ్యాహమొసఁగ నలిపె సుతునకున్
వరజన్మవేళజనులకు
నరవిన్ సుఖమిచ్చుకతన శంతనుఁడనియెన్ 139

వ॥ ఇత్తెఱంగున నాభూమండలాఖండలుండు నిజకుమారరత్నంబునకు జాతకర్మ నామకరణాన్నప్రాశన చౌలోపనయనాదులు క్రమక్రమంబునఁ గావించి యనంతరంబ యక్షరాభ్యాసంబు మొదలుగ ఛందోగీతకావ్యనాటకాలంకార వేదశాస్త్రపురాణేతిహాసప్రకారంబు లెఱింగించి మాతంగతురంగశతాంగారోహణ ప్రవీణత్వంబును ప్రాసకుంత తోమర పరశుపట్టిస భిండివాలశూలగదాంకుశప్రముఖ వివిధాయుధాభ్యాసంబు గావించునంత శైశవం బతిక్రమించి,

తే॥ సకలబాంధవలోచనోత్సవకరంబు
కామినీజనసంమోహకారణంబు
వైరిజనచక్రచక్రాంగవర్షసమయ
మలరె నృపతికి నవయౌవనాగమంబు 140

సీ॥ అకలంకనవయౌవనాదభ్రసుకుమార
సుందరాంగస్ఫూర్తిఁ జెందుటకును
సకలకాలములందుఁ బ్రకటితాఖండ దృ
ష్టాంతవైభవలీల నలరుటకును
వృద్ధిక్షయవికార విరహితసంపూర్ణ
లలితవిలాసంబు గలుగుటకును
మహితవిశ్వంభరా మండలీనృపపాద
కమలవిన్యాసంబు గాంచుటకును
మరుఁడు కుసుమాకరుఁడు సుధాకరుఁడు వేల్పు
రాకొమరుఁ డేకమూర్త్యభిరాములగుచుఁ
గలగుణవిశేషములు గన్నగతిని నృపకు
మారుఁ డొప్పారె మోహనాకారుఁడగుచు 141

చ॥ సరసకలాఢ్యుఁడౌ నృపతి చంద్రుని నిద్దపుఁజెక్కులందు సుం
దరముగ నంకురించు చిఱునవ్వు తనర్చుఁ దదీయసన్మనో
హర రసనాంచలస్థలవిహార నిరర్గళ దివ్యభారతీ
సరసిజనేత్రి ముద్దుతెలిచాయలు కోపుల గ్రమ్మినట్లమై 142

తే॥ తరుణులకు వాని సరససౌందర్యరేఖ
వీక్షణముచేయ సాత్త్వికావేశ మొదవు
శ్రీవరాంశోదితుండగు నృపతిగన్న
సాత్త్వికావేశమాట వైజంబకాదె 143

ఉ॥ కాయజసుందరున్ నృపశిఖామణిఁ దప్పకచూచి ముగ్ధలేఁ
బ్రాయపుజవ్వనుల్ విరహభారపరిశ్రమభిన్నచిత్తలై
తీయకవెచ్చనూర్పుచును దీనతచే “ నపచారమెద్ది, మే
మాయతదండనార్హులల ”మటంచును ప్రార్థనమీఱఁ దత్సతుల్

క॥ అరినారీజనములకున్ । గురుసంభ్రమకరములగుచుఁ గువలయపతి భా
సురభుజవదనాంబుజములు । కరమలరెం జంద్రహాసకలనాఢ్యములై ॥

క॥ రాజును దినరాజుగ దిన । రాజును రాజుగ సదంతరసమయములఁ ద

ప్రాజమశీతిప్రశౌర్య! భ్రాజత్కీర్తిలోలా! మాఱుపలుచుం దరుసై
తే॥ వాని వితరణసంతతిగాన లేక
శాఖయొప్పారె సంతానసంజ్ఞచేఁ ద
దర్థమై తలఁపొంది చింతామణిప్ర
సిద్ధనామము సురమణి చెందియొప్పె॥ 147
వ॥ అనినవిని "తదనంతరకథావిధానం బెఱింగింపు" మనుటయు.
చ॥ అనుపమచక్రశుక్రశలభాయితశాత్రవగోత్ర! గోత్రభృ
ద్ఘనబలశర్మనిర్మితశతక్రతుచోదితవారిదోదితా
శనిశకులీకుళీరకదృమత్ప్రపదాతిఁగఘోషభామినీ
జనవరగోత్ర! గోత్రతనుజాతనుజాతవినూతనార్చితా! ॥ 148
క॥ గారనారదితగుణ! హరి! దూరీకృతాఖిలాంహోధారి!
శౌరి! మారిచారి! హరి! శ్రీవెంకటాచలాగ్రవిహారి!॥
తరల॥ వనచరద్విజరాజపోషణవైభవోన్నతదండకా
వనచరద్విజరాజభూషణవశీత్యుగ్రపరాక్రమా!
వనచరద్విజరాజభీషణమైనతేయమహోజ్జ్వల
ద్వనచరద్విజరాజదూషణధర్మబద్ధవివాహనా! 149

గద్య

ఇది శ్రీవెంకటేశ్వరకరుణాకటాక్షసంప్రాప్తకవిత్వవిద్యావిచి
త్రాపస్తంబసూత్ర హరితసగోత్రపవిత్ర వెంకటనరస
యామాత్యపుత్రాన్నమరాజాన్వయపయఃపా
రావారసంపూర్ణపూర్ణిమాసుధాకర స
కలగుణరత్నరత్నాకర విద్వజ్జన
విధేయ రమణయనామధేయ
ప్రణీతంబైన
శంతనురాజ
చరిత్రంబను
మహాప్రబంధంబునందుఁ ప్రథమాశ్వాసము.

శంతనురాజచరిత్ర

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీమదలమేలుమంగా।శ్యామాసంకుమదపంకసంకలితోద్య
త్కోమలకుచకలశీశిఖ।రామూల్యాభరణ వెంకటాచలరమణా॥ 2

వ॥ అవధరింపుము జనమేజయవసుంధరారమణునకు వైశంపాయనుం డిట్లని చెప్పందొడంగె.

—హిమవదృతువర్ణనము—

ఉ॥ అంత ననంతవైభవమహాద్భుతలీల ధరిత్రిఁ దోఁచె హే
మంతము సస్యశాంతఘనమానవతీకుచకుంభసంభ్రమ
త్కాంత మశాంతదంతురితకాంతులతాంతశరచ్ఛిదాఖ్యగ
స్వాంత మతాంతకైరవవిశాంతరణత్ప్రియదాళికాంతమై 3

ఉ॥ నిత్యజగత్త్రయీవిజయనిష్ఠురశాసనశంబరాంతకౌ
ద్ధత్యమునన్ బగల్ సురతతంత్రవిలాసములొందఁగోరు నా
సత్యవతీపరాశరుల సాంద్రమనోరథసిద్ధి కెద్ది యౌ
చిత్యగతిం దనర్చె ధరఁ జత్రత నత్తుహినంబు రాజలోన్ 4

మ॥ సకలస్థావరజంగమంబులకు లో సంస్థాయియైనట్టి త్ర్యం
బకు జామాతగఁ గాంచితిం గడఁకఁ దద్బాహ్యస్థలవ్యాపకా
త్యకలంకస్థితి నాకుఁ జెల్లునని సీతాహార్యమూర్ధన్యము
త్సుకత న్నిండిన రీతి మించు దనరెన్ సూచీముఖాభేద్యమై 5

తే॥ మహితవిస్ఫూర్తిమీఱ హేమంతసమయ
మాంత్రికుం డుత్తరానిలమంత్రమునను
శీతభూతంబు తగఁ బంపుఁ జేయ నార్తి
జడియుకైవడి లోకంబు వడఁకఁ జొచ్చె 6

క॥ పాండురహిమసంఘాతము। నిండినతద్వనసరముల నీరేరుహజా
తాండంబులవీక్షింపఁగ। వెండికరండములరీతి విలసిల్లెఁ దగన్ 7

క॥ హిమబిందుకందళాశ్రయ। సుమనోగుచ్ఛములు మిగులఁజూపట్టె రతి
శ్రమజనిత ఘర్మకణభృ। త్కమలముఖీలసదురోజ కలశాభములై

తే॥ సాంద్రశశ్వదవశ్యాయసలిలబిందు
కందళంబులు దశదిశల్ గప్పుకొనఁగ
నగములెల్లను దేవతానగములయ్యె
నగములెల్లను ఖర్జూరనగములయ్యె 9

క॥ సరసస్థితిఁ బద్మిని యన। కరసంగతిఁజెందకున్న గాసిలదె ధరన్
సరస్థితిఁ బద్మిని యన। కరసంగతిఁబొందకున్న గాసిపడదొకో 10

సీ॥ మృగనాభికాపంక మిళితకాలాగరు
చందనగంధ పర్వావిశేషముల
సలలితస్నిగ్ధాన్న భక్ష్యవ్రాతశాక స
ద్గోఘృతప్రముఖ సద్భోజనముల
జాతీఫలమనోజ్ఞ పారిభద్రరాగ ర
సస్ఫురత్తాంబూల చర్వణముల
నవమోహనాంగ సుందరలతాంగీవృత్త
శృంగారకుచభరా శ్లేషములను

తే॥ చండసద్ధూమభీమ జాజ్వల్యమాన
ఘనతరపటిష్ఠనిష్ఠుర రాంకారితార
విలసితహసంతికానూన వీక్షణముల
భోగులకు నింపొనర్చె శీతాగమంబు॥ 11

వ॥ ఆసమయంబున, 12

శా॥ ఖద్యోతాహ్వాయ మర్కకీటమణులం గాఢస్థితింజెంది నై
జద్యోతాంతరమైనలీలఁ దన కాశాదేశ రాజాళి కు
ద్యద్యుక్తిం దగ నామమాత్రము సమంబై చెల్లఁగా నిస్తులా
భేద్యస్ఫూర్తిఁ బ్రదీపుఁ డేలె నిఖిలోర్వీమండలం బయ్యెడన్॥ 13

—ప్రదీపుఁడు గంగాస్నానమునకు బోవుట—

వ॥ ఒక్కదినంబునఁ బ్రభాతంబున మేల్కాంచి గంగాప్రవాహావగాహనోత్సాహియై చని కృతస్నానుండై శరచ్చంద్రధవళవస్త్రధారుండై చంద్రికాసాంద్రధవళశీతలసైకతప్రదేశంబున, 14

సీ॥ మానితనియమ సమారూఢవైఖరి
చెలఁగి పద్మాసనాసీనుఁడగుచు
దేహంబు వక్రసంస్థితిమీఱ నొందించి
కమనీయలీల మొగంబువంచి
నాసాగ్రదృష్టి విన్యాసంబుగావించి
మానసవృత్తులు మట్టుపఱచి
లాలితాక్షసరంబు కేల సారెకుఁద్రిప్పు
చెలమిమంత్రజపాను కలితుఁడగుచు
స్వప్రకాశోరునారాయణప్రశస్త
శబ్దవాచ్యస్వయంభూత జగదఖండ
నిరుపమానందసంపూర్ణ నిత్యసత్య
సిద్ధవస్తువు ధ్యానంబు సేయుచుండ 15

గంగ నరకన్యయగుట

వ॥ ఇట్లు చేయుచుండ, 16

సీ॥ జగములు మోహింపఁ జరియించు మన్మథ
సరస మోహన మంత్రశక్తియనఁగ
స్థిరసంపదవహించిధరణీస్థలంబున మెలఁగెడి క్రొక్కారుమెఱుఁగనంగఁ
జిత్రలీల లెసంగ జీవకళల్ పూనిక్షితిమించు చిత్తరు ప్రతిమయనఁగ
నవయువసౌభాగ్య హారిమూర్తిధరించి
రహినొప్పు శృంగారరసమనంగ

హావభావవిలాసంబు లచ్చుపడఁగ
భూరి నవ యౌవనాంగ దీప్తులు చెలంగ
నొఱపుగల దివ్యమహిమంబు లుజ్జగించి
గంగ నరకన్యకాకృతి గాంచె నపుడు 17

సీ॥ కటిచరణంబులై కనుపట్టఁగాఁబోలుఁ
పులినంబులును శోణనలినములును
భుజకుంతలంబులై పొలుపొందఁబోలు మృ
ణాళముల్ మత్తరోలంబములును
నేత్రకుచంబులై నిలువఁబో లండజా
నీకంబులును జక్రవాకములును
ప్రపదరోమాళులై భాసిల్లఁబో లూర్మి
జాలముల్ రుచిరశైవాలములును
గాక యుండిన నాకొమ్మ కటితటాంఘ్రి
బాహుకచవీక్షణస్తనప్రపదరోమ
రాజి సౌభాగ్యములు నరరాజనాగ
యక్షకిన్నరరాజకన్యలకుఁ గలదె 18

క॥ భంబులుమదబంభరశిం।భంబులునఖరములుకురులుపటురంభాస్తం
భంబులును త్రిద్విపకుం।భంబులుపద్మాక్షితొడలుపాలిండ్లహహా 19

ఆ॥ నీరజాయతాక్షి నెమ్మనుకను సంభ్ర
మించు మించుమించుమించుము
శారదేందువదన చక్కనిగిళము సుం
దరము దరముదరముదరముదరము 20

తే॥ బాలవాలిండ్లు చక్కని పైఁడిగిండ్లు
చెలువనూగారు నల్లని చీమబారు
తెఱవనునుమోవి తీయని తేనెబావి
పొలఁతిమైతావి కమ్మకప్పురపు దీవి 21

ఆ॥ కనకనగము నెంచుఁ గాలాహి నదలించు
వీణ నెంచుఁ దమ్మివిరుల నెంచు

సార సారశారదాబ్జ బింబానన
శ్రోణి వేణి వాణి పాణియుగము 22

క॥ ఇటువంటిభువనమోహనపటుతరలావణ్యవిభవభాసితయగా న
కుటిలాలకసఖులై యుత్కటముగ నిరువంకలం గదుగు బలు గొలువన్

ఉ॥ అందెలుఘల్లుఘల్లుమన నభ్రపువేణి పిఱుందుమీఁదటన్
జిందులుద్రొక్క నిబ్బరపుసిబ్బెపుటంబులగుబ్బదోయిత్రో
వందపుదీవిమధ్య మసియాడఁగఁ బయ్యెదకొంగు దూఁగఁగా
నిందునిభాస్యవచ్చె ధరణీశ్వరుఁడున్న సమీపభూమికిన్॥ 24

గంగ రాజును వర్ణించుట

వ॥ ఇట్లరుగునఁ జనుదెంచి గంగాకురంగేక్షణ రాజపుండ్రేక్షుకోదండు సరసతారుణ్యలావణ్యగాంభీర్యచాతుర్యవిశేషంబులకు నత్యాశ్చర్యధుర్యయై యవ్వసుంధరామండలేశ్వరుని నిజాక్షీణవీక్షణామృతధారాసారంబున నభిషిక్తుం జేయుచు నొక్కవయస్యావతంసంబున కిట్లనియె, 25

శా॥ కాంతా! గన్గొనవమ్మ లీలమెయి భూకాంతుండొ రాకానిశా
కాంతుండో రతికాంతుండో యలశచీకాంతాత్మజాతుండొ యే
కాంతోద్యత్ప్రభ నిల్చె నితఁడుం గొంకింత లేకుండినన్
గాంతారాంతరచంద్రికావిభవముల్గావే సమస్తాఖ్యముల్ 26

క॥ నరసురవిద్యాధరకిన్నరఖగగంధర్వయక్షనాగకుమారో
త్కరముల గన్గొన నీపురుషునిశోభా సాటిసేయఁ గానఁగునె చెలియా

చ॥ చిలుకలకొల్కి! యీపురుషసింహుని నేఁ గనుగొన్నమాత్రనే
చిలుకజరాగుఁ డానిపయిఁ జివ్వన పువ్వులఁ జొక్కలించి బ
ల్కలువపరంగు రాహుతుఁడు హాహాహాళిగాఁ దేలరేగ యార్చుచున్
దలిరుకటారిఁ బూని వెడిదమ్ముగ రొమ్మున గ్రుమ్మె జొచ్చెనే 28

ఆ॥ కుందరదన! చూడ మోము నిశాపతి
కాము మోముగోము సోమునోము
ఇందువదన! కంటి వేవిసియమృతంపు
దీవి కావిమోవి తావిదీవి 29

వ॥ అనివర్ణించి యాచంచలేక్షణ రాజహర్యక్షు దక్షిణోరుభా
గంబునంగూర్చుండిన సమాధినిష్ఠఁజాలించి యక్కన్యకాలలామంబునిరీ
క్షించి యత్యంతాద్భుతరసాక్రాంతస్వాంతుండును విస్ఫురితామోదమే
దురవికసిత హృదయ కమలుండును నై తనలో నిట్లనియె. 30

క॥ "రతియో యీగుణవతి భా। రతియో యీమంజువాణి రహిఁగన్పడు పా
ర్వతియో యీశ్యామరమా। సతియో యీకమలపాణి చర్చింపంగన్

తే॥ మెఱుఁగుపొంగారు బంగారుమించు రేకు
కరువుమురువుగఁగట్టి శృంగారరసము
రాశిగూరిచి మన్మథోగ్రప్రతాప
శిఖిని బుటమిడి విధి దీనిఁ జేయఁబోలు 32

తే॥ కలికిగాదిది చిలుకలకొలికిగాని
కొలికిగాదిది మరుని పూములికిగాని
ములికిగాదిది రతిచేతి చిలుకగాని
చిలుకగాదిది మరువంపు మొలకగాని 33

తే॥ బళిర యీకొమ్మ నెమ్మేనిపరిమళంబు
చందనామోదమో ఘనసారగంధ
సారమో మృగనాభికాసారభంబో
కమ్మతావులు గమ్మన గుమ్మరిల్లె 34

సీ॥ మేలైన హరినీలజాలముల్ గాఁబోలు
సొంపొందుదీని సిద్దంపుఁగురులు
అందముల్ గల కురువిందముల్ కాఁబోలుఁ
దళుకుచూపెడి దీనిదంతములును
తగ డాలుగల జాతిపగడాలు కాఁబోలుఁ
గాంతంబులగు దీనికరపదములు
వగఁ గ్రాలుచుండు మేల్ మగఱాలుగాఁబోలు
మిసమిసల్ గల దీనిమృదునఖములు

ఉత్తమంపు సొంపాణిక్రొ మ్ముత్తియముల
తెగయగాఁబోలు దీనిలేనగవు, పల్కు-
లేలపెక్కులు, నిజము, రత్నాలరాశి
సందియములేద యీశరచ్చంద్రవదన! 35

క॥ అద్దిరదీనిచొకాటపు ముద్దులచెక్కిళ్లు ముకురములె, నిజమనఁగా
వద్దా, కాకుండినధరఁ గద్దా ప్రతిబింబమిటులఁ గానంబడుటల్ 36

తే॥ అవురయీకాంత గమనమధ్యాస్యచికుర
వచనకుచములవర్ణింప వశమెనాకు
సారసాశనహరిసోమ నారదశుక
పర్వత ముఖులనెంతయుఁ బరిఢవిల్ల" 37

మ॥ అని భూపాలవతంసుఁ డిట్లు మదిలో నత్యంతహర్షంబునన్
వనజాతాయతపత్రనేత్ర మిగులన్ వర్ణించి నెమ్మోమునన్
దన దృక్పంకరుహద్వయంబునిచి "కాంతా! యస్మదంకస్థలం
బునఁ గూర్చుండినహేతువేమి? విలసత్స్ఫూర్తిం దగంబల్కుమా

చ॥ ఎవరికుమారివీవు? శరదిందునిభానన! యక్షకాంచనాం
గివో గరుడాంగనామణివొ కింపురుషోత్పలపత్రనేత్రివో
నవసుతవిద్రుమాధరివొ నాగవధూటివొ కాక సిద్ధరా
డ్యువతివొ సాధ్యరాజసతివో చెపుమా మన ముల్లసిల్లెడిన్ 39

శా॥ సారంగేక్షణ!నీ వినీలచికురాస్యంబుల్ మృదూక్తుల్ బళీ
సారంగాబ్జహరిస్తుతంబులు, నడల్ సత్కంఠరోమావళుల్
సారంగాబ్జహరిస్తుతంబులు, దృగంచత్పాదమధ్యంబులున్
సారంగాబ్జహరిస్తుతంబు లహహా చర్చించివర్ణింపఁగన్ 40

ఉ॥ మోవి మహాజపాకృతిని ముఖ్యతగాంచెఁ, బయోధరంబులు
న్గేవలకుంభకాంతధృతి నిల్పె, నఖంబులుతారకాప్తి నా
రా వహికెక్కె, నెమ్మొగము రాజవిభూతినెసంగె, మేలుమే
లోవనజాక్షి! నిన్గనిన యోగకళావిదు లిచ్చమెచ్చరే 41

క॥ సొగసగునీకటితటమును। దగనొప్పెడిలేతగాను తళుకగుమొగముం
నగరాజో మృగరాజో। తొగరాజో తెలియరాదు తోయజనేత్రీ!

తే॥ అతివ! నీదుచనుంగవ యులమహీంద్ర
యుగళమా కాదు వరతారహారగగన
సింధుబంధురధవళకబంధరూప
ఘనఝరీగతమేరు శృంగయుగిగాని” 43

తే॥ అనుచు నారాజదేవేంద్రుఁ డభినుతింప
రంగుబంగరుచేలచెఱుం గురోజ
కుంభములమీఁదఁ జక్కఁగాఁగూర్చుకొని త
గంగఁ బలికె జగన్మోహనాంగ గంగ 44

గంగపుట్టిన వృత్తాంతముదెల్పుట.

సీ॥ పాలమున్నీటిలోఁ బవ్వళించెడిభోగి
చరణాంబుజంబు నాజన్మభూమి
మంచుగుబ్బలికూఁతు మించివరించిన
దేవునిశిరము నాదివ్యగృహము
భవనాశినీ తుంగభద్రాసరస్వతీ
నదులు చేరిభజించు నాదుచెలులు
కిన్నరనరసుర పన్నగయక్షాది
జనులు నాసేవకసముదయములు
క్రతుభుగండజమనుజ లోకత్రయంబు
రమణమీఱిన నావిహారస్థలంబు
గంగయనవొప్పుదును రత్నగర్భయందు
రాజవంశాబ్జ వనహేళి! రాజమౌళి 45

మ॥ ధరణీపాలక! నీవిలాసమును సౌందర్యంబు చాతుర్యముం
వరభాస్వద్విభవంబు సంపదయు భావప్రౌఢి గంధర్వకి

న్నరయుత్సౌమరసూనులందుఁ గనుగొన్నన్ లేక మోహంబునన్
దరుణీరూపముదాల్చివచ్చితిని దాత్పర్యంబునం బ్రోవుమీ 46

క॥ కేళీవనపాళి పాంథాళికకరాంబుజాకరాచన్నాళీ
కాళీ సుమధూళీ మత్తాళిధ్వానము విరాళి నలమట వెట్టెన్. 47

శా॥ జ్వాలాభీలవిశాలహాలహలభాస్వద్వీతిహోత్రోజ్వల
త్కీలాసంఘునిమేళనంబు, మలయాద్రిప్రాంగణోద్యన్మహో
త్తాలాకీర్ణపటీరకోటరతలోద్వాంతాహిదంష్ట్రానట
చ్ఛీలం బీమలయానిలంబు నను దాక్షిణ్యంబునంజూచునే 48

క॥ పలుగాకులతో సంగతిఁ బలుగాకులనంగఁ బక్షపాతములోదవన్
బలుగములుగూడికోయిలఁబలగములువియోగవహ్నిపాలుగ జేసెన్

ఉ॥ ఎక్కడదాతునీవలపు నిందుకులాంబుధిపూర్ణచంద్ర! యా
చక్కరవిల్తు శ్రీచరణసారస యుగ్మముతోడు, నామనం
బక్కట తెల్పరానివిరహాంబుధిలోన మునింగె నయ్యయో
చక్కరమోవిగ్రోలి నను సౌఖ్యరసంబున నోలలార్పుమీ" 50

మ॥ అని కాంతాతిలకంబుపల్కవిని యాహా యిట్టిచిత్రంబు నే
వినియుం జూచి యెఱుంగ మున్నెచటఁ, బృథ్వీమండలిన్ లోకపా
వని భాగీరథి, మర్త్యకన్యయయి విశ్వవ్యాప్తిం జిన్మయున్
మనమందూహ యొనర్ప నూరువునఁ బ్రేమన్ మన్మథోగ్రేషుసం
జనిత ప్రాకటవేదనాభరపరిశ్రాంతిం గతభ్రాంతయై 51

వ॥ నిలిచెనని మృదుమధురసరసవచన రచనల సబహుమానం
బుగా నవ్వరారోహకిట్లనియె 52

క॥ "అతినా! లోకులపాటిగ। జితేంద్రియుఁడనై ప్రసిద్ధశీలతఁదగి సూ
నృతలీల నేకపత్నీ। వ్రతమూనిననన్ను నంటవచ్చుటతగునే" 53

తే॥ అనియిటులరాజుపలికిన నంబుజాక్షి
పలికెఁ బలుకులఁ దేనియల్ చిలుకుచుండఁ

దావిచక్కరమోవి చెంగావిరవి
ముత్తియపుముంగరనుగూడి ముద్దుగులుక 54

ఉ॥ "ఓతరుణీమనోహర! యహా విను తొల్లిఁ బురూరవుండునా
భూతలనాథచంద్రుఁడొగిఁ బొల్పుగ నూర్వశివచ్చి వేఁడినన్
బ్రీతిరమించెఁగాదె, కలరే యిలలోఁ దముఁగోరివచ్చు మే
ల్చేఁత మిటారిగుబ్బెతల లీల వరింపనివార లెచ్చటన్" 55

వ॥ అనినఁ గాంతకు భూకాంతుండిట్లనియె. స్త్రీభాగంబగువామోరుప్రదేశంబునఁగాక పుత్రార్హంబయిన దక్షిణాంకస్థితవగుటంజేసి మదీయకుమారుండగు శంతను పాణిగ్రహణంబుసేయుము. మృగయావినోదార్థంబుగా నితాంతవిశ్రాంతానంత పుష్పంధయస్తనంధయామందబంధురరవాత్యంతనిరంతరీకృత దిగంతరాళంబైన వసంతకాలంబున సల్లలితసహకారపల్లవతల్లజ ఖాదనాకుంఠితకలకంఠకంఠగళత్పంచమకుహూకారంబైన యిచ్చటికాంతారంబునకు నాత్రిభువనమాకందారామవసంతుఁడైన కుమారకంఠీరవుం డవశ్యంబేతెంచు. తత్సమయంబున నీయభిమతార్థంబుసిద్ధించు, అతండు పుండ్రేక్షుకోదండ భాస్వత్సౌందర్యవంతుండును శ్రీమంతుండును, సారధునీహీరమణి నారదనీహారఘృణిక్షీరఫణీంద్రరమణీపారదసిత్యయశశ్శకిర్మీరఖండపిచండిల బ్రహ్మాండకరండ మధ్యభాగుండును, మహాభాగుండును, కామధుక్కల్పభుగ్రత్నదముల్పధారుకసహస్రదృక్సర్వంసహాజాత రోహణమహీధరపయస్సముద్రసన్నిద్రభద్రానూనదానధారాసారపరివర్షితసఖిలయాచకసారంగమండలుండును మహాభోగతిరస్కృతాఖండలుండును, అహార్యవర్యస్థైర్యధైర్యుండును దర్పాంధపరిపంథికంధి మంధవసుంధరాధరాయమానానివార్యచోక్షౌర్యుండును, ఆతఁడేనుపరింపం దగదుకాని మదీయగుణవిశేషంబులకన్న నెక్కుడగు గుణవంతుం"డని చెప్పి యొడంబఱిచిన నక్కన్యకాలలామంబు సంతసించి తత్కాలనిరీక్షణంబుసేయుచు హిమవన్నగప్రాంతోద్యానంబునఁ జెలికత్తియలు దాను విహరింపుచుండె

అంత సమాధినిష్ఠ చాలించి ప్రదీపక్షమాకాంతుండు నిజపురంబున కేతెంచి యత్యంతవైభవోపేతుండై సుఖంబుండి యేకాంతంబునఁ బుత్రునకిట్లనియె. 56

పంచచామరము.

మరాళయాన నంబుజాంఘ్రి మంథసానుభృత్పయో
ధరం బ్రవాళహస్త నంబుదప్రకాశకైశిక
కురంగశాబకాక్షిఁ బుష్పకోమలాంగి నోర్తు నే
సురాపగాతటంబునందు సొంపుమీఱఁగాంచితిన్ 57

సీ॥ కలికియానను జన్నులు కౌను కన్నులు
సారంగధరహరి శ్రీరహించె
నలినాక్షినూగారు నఖరముల్ జడ నాభి
పున్నాగసద్ఘనస్ఫురణనెసఁగె
పణఁతిపీనులు మేను పల్కులు చెక్కులు
నవచంద్రఖండ సుందరతగాంచె
వనితకంఠము కటి వాతెఱ నెమ్మొగ
మజ్జారిబింబలీలాప్తిఁదనరె
కరి గిరులు సింగ మేణంబు హరి భములు జ
లదము తుంగంబు తొమ్మిదు లైపుఁడి చక్క
రలు కపురము దరంబు చక్రంబు దొండ
పండు శశిఁగూర్చి విధి సృజింపఁగఁబోలు 58

చ॥ చిలుకల కల్కి పల్కుల నిసీయనుఁ బల్కులతీపు, కంతుపూ
ములుకులవంకదీర్పు నవమోహనమౌ నిడువాలుచూపు, మేల్
కొలఁకుల నళ్కుఁజేయు నల కోమలవృత్తగభీరనాభి, హా
చిలుకలకొల్కితోడ సరిచెప్పఁగ ముజ్జగమందుఁ గల్గునే 59

తే॥ రమణినునుపల్కు తీరు కీరమణి గేరు
లలన లేనవ్వుజిగి వెన్నెలలను నవ్వు

చెలువచన్కట్టు గట్టులచెలువుఁ దిట్టు
నెలఁతమోమును దగు నెల తలనుబూన 60

క॥ ఇన్నేలచెప్పఁ బుత్రక! కన్నియనెఱికొప్పుకప్పుకన్నన్ హెచ్చై చ.
చెన్నారు నారుతీ రా। పన్నగపతిచాలఁ జౌర ప్రణతుల్ సేయన్ 61

వ॥ ఇట్లు జగన్మోహనాకారంబుతోడ నమ్ముద్దియ గ్రద్దన నొద్దికతోడ నేతెంచి మదీయదక్షిణోరుభాగంబున సుమశరనిశితనిష్ఠురవిశిఖవిసరజర్ఘరితశరీరయై కూర్చుండి హెచ్చుగాఁ బిచ్చలించు మోహంబచ్చుపడఁ "గ్రన్ననఁ దన్ను మన్ననం గనుంగొని వరింపు"మన నేను "నేకపత్నీవ్రతస్థుండ నదియునుంగాక మదీయపుత్రార్థంబైన దక్షిణాంకసంస్థితవగుటం జేసి నీవాకుమారతిలకు పాణిగ్రహణంబు సేయుము మృగయావినోదార్థంబుగా వసంతకాలంబున నీతుషారాచలపరిసరోద్యానంబునకుం జనుదెంచు"నని చెప్పిపుచ్చితి,నీ వవ్వసంతాగమంబునం జనియప్పరాగోహన్ వివాహంబుగ"మ్మని చెప్పి రాజ్యాభిషిక్తుం జేసి మఱియు నిట్లనియె 62

—ప్రతీపుఁడు శంతనునకు రాజనీతులు చెప్పుట—

క॥ సప్తవ్యసనవివర్జితు। సప్తాంగధురీణుఁ గలితశక్తిత్రితయునిన్
సప్తాశ్వసత్ప్రతాపుని। సప్తద్వీపప్రభుత్వసంపద చెందున్ ॥ 63

క॥ వలయునిలు ధాన్యఘృతతైలలవణపిష్టాదిపుష్కలంబయి జాగ్ర
ద్బలయుతములైన భువన। స్థలగిరిదుర్గములవలె రసాతలపతికిన్ ॥ 64

క॥ జలకేళిని వనకేళిని। లలనలతో నిష్టలీలలన్ మెలఁగెడివే
ళలఁ బానసుప్తిసమయం। బుల రక్షణవలయుఁ జుమ్మి భూమీశునకున్ ॥

క॥ బలవంతునితో సామం। బలవడఁ గావించుటయు జయాలోలమతిన్
బలహీనుని దండించుట। బలహరునకు నయిన నీతిపథముకుమారా ॥66

ఉ॥ చతురోపాయచతుష్టయాశ్రయుమహోత్సాహున్ రహస్యక్రియా
హితమర్మజ్ఞుని మంత్రరక్షణకళాహేలున్ సుశీలున్ నయా

ద్భుతునిఁ స్వామిహితైకతత్పరు నమాత్యుంగాఁగొనం జేని భూ
పతి తద్రాజ్యము నూతికట్టపసిపాపండౌటగాదే సుతా!॥ 67
చ॥ పతిహితకార్యభార మనపాయతనూననివాఁడు మంత్రియే
మతిఁబరీకింపఁ దత్కృతకమంత్రమునమ్మినవాఁడు మేదినీ
పతియె, యతండుసంతతముపాలనఁ జేసెడి దెన్న రాజ్యమే
వ్రతముగనచ్చటంగలుగువారిది సంపదయే కుమారకా!॥
క॥ ధనమూస నేలినాతని।పనిభంగముఁ జేసి పొసఁగఁబఱతెంచిన దు
ర్జను నిమిషమైననుంచక।తనరాష్ట్రము వెడలనడువఁదగు నరపతికిఁ॥
క॥ తగురీతిని బ్రజఁ జేకొనఁ
దగు పరికిలకలిమి నెల్లఁ దగు నేకొనఁ బా
లొగి నేర్పుమెయినిబెకుకక
యగు నెఱుఁదవుపొదుగుకోసి యమరంగొనఁగన్॥
తే॥ సకలవర్ణజనరింబులు త్మాదివిజుల
గురుమతినిభక్తిసేయుట వరుల దార
లనుసరించుట నృపదండమున నెకాక
వేదవేత్తల సద్ధర్మవిషసులనవునె॥ 71
తే॥ పాపవర్తనమన్నించి పనులుగొనుట
తనయుఁడైన మిగుల విగతనయుడఁగుచుఁ
దప్పొనర్చినచోఁ దగ దండనంబు
మానియుండుట నృపతికిహానిఁ జేయు॥ 72
క॥ పరదేశపతులు పంపిన
గురుమధురఫలాదు లొరులఁగుడువఁబనిచి సు
స్థిరగతివారల కరుగుట
యొఱఁగి మఱిభుజింపనగు మహీశున కెందున్॥ 73
తే॥ రఘుయయాతిభగీరథ రామభద్ర
జనకభరతాదులగు పురాతనమహీశ

వరులు చతురబ్ధిముద్రితధరణిచక్ర
మేలుటలు నీతిదక్షులై యొసగఁ గాదె" 74

వ॥ అనిచెప్పి తపోవనంబునకుం జనియె నంత 75

క॥ శ్రీకరమై బహుసుజనా। నీకకృతోద్యత్స్నమస్తనిరుపమపరధ
ర్మాకరమై రాజనములు। కాకరమై శిశిరసమయ మవనిం దోఁచెన్ ॥76

—శిశిరర్తువర్ణన—

మ॥ సకలద్వీపసముద్రముద్రితధరాచక్రావనైకోల్లస
త్ప్రకటద్వాదశపుణ్యవాసరకృతోదాత్తప్రియాభ్యంజనా
స్వకరోర్వ్యాగతవైకృతం బణఁగిపో స్నానంబులన్ సల్పుదుఁ
న్మకరార్కోజ్జ్వలమాఘవేళ జనబృందం బిష్టసంసిద్ధికై॥ 77

తే॥ భువనజాతమ్ములకు సదా మోదమమరె
చిరపలాశవిభూతి నిశ్శేషమయ్యె
తగనపుడు భావిమాధవోదయమహాను
భవము మునుమున్నె యొగిఁ దేటపఱచెననఁగ॥ 78

వ॥ ఇట్లత్యంతసౌకర్యాలవాలంబై శిశిరకాలంబు ప్రవర్తించు
సమయంబున శంతనుం డఖండవైభవాభిరాముండై సుఖంబుండి యొ
క్కనాఁడు. 79

—శంతనుఁడు దిగ్విజయమునకు వెడలుట—

క॥ స్రగ్వనజరాగ జీవన। ముగ్వాహననీలమణి విభూషాదుల స
మ్యగ్విభవ వ్రాన్న తీఁదాలిచి। దిగ్విజయంబునకు నేగఁదివురుచునుండెన్॥

చ॥ ఘనమణిసంచయస్థగితకాంచనకుంభయుతంబు ఘంటికా
ఘణఘణనాదమేదుర మఖండమహోద్ఘటచక్రసింహకే
తనపటురాజితం బగు రథంబు ఘనాశ్వచతుష్టయంబుఁ బూ
న్చి నగుమొగంబుతో నెదుటనిల్చినసారథిఁ బూనిమెచ్చుచున్॥ 81

వ॥ సంతోషస్వాంతుండై యమ్మహీకాంతుండు బాణబాణాస
నతనుత్రాణతూణధారుండై సచివపురోహిత గురుబంధుమిత్ర బుధ

జనంబులచేతననుజ్ఞవడసి పుండరీకవనబాంధవుం డాఖండలహరిద్గిరీం
ద్రోత్తుంగశృంగం బలంకరించు తెఱంగున నిజశతాంగంబునకుఁ బ్రదక్షి
ణంబొనర్చి యారూఢుండై సూతవందిమాగధకవిగాయకకైవారంబు
లు చెలఁగఁ బుణ్యాంగనలు మౌక్తికాక్షతప్రసూనంబులు సేసలుచల్ల
ననుకూలగతిఁబఱతెంచుగంధవహాదిశుభశకునంబులు వీక్షింపుచుఁ జను
సమయంబున,

క॥ భేరీతమ్మటకాహళ, భూరిధ్వానములు భూనభోభాగభిదా
స్ఫారగతినడర నాశా। ఘారణములుప్పొంగ్గ మర్ని వారణ చెలఁగఁగ॥ 83

వ॥ అప్పుడు 84

సీ॥ జంభారికుంభీంద్ర శుంభద్విజృంభణ
గంభీరవేదిసాగవ్రజంబు
గాంధారబాహ్లీక సింధుదేశోద్భవా
జానేయకంఖాణసముదయంబు
కల్యాణభూధరాగ్ర సమగ్రరుచిమహా
రజతకల్పిత లసద్రథగణంబు
కంఠీరవశ్రేష్ఠ లుండనాకుండ స
త్పటుపరాక్రమ వీరభటచయంబు
బలసి యత్యుత్కటోద్వేలభారచలిత
సర్వసర్వంసహాచక్రధూర్వహాను
భావసముపేతుఁడై కదుంబ్రబలియుండు
పుడమిఱేఁడదళంబు నల్గడలనడచె॥ 85

వ॥ అయ్యెడ 86

క॥ సింధువులుగలఁగఁ బంకజ
బాంధవబింబంబు చెదరఁ బటురభసమునన్
బంధురసింధురరథభట
గాంధర్వోత్కరముతోడఁ గలహాబాత్సుకుడై॥ 87

క॥ మాళవకళింగశక నే। పాళకరూశాంగవంగ బర్బరకురు బం
గాళముఖనిఖిలవసుధా। పాలకగణ మేఁగుదెంచెఁ బ్రస్ఫుటఫణితిన్ ॥౪౪

—శంతనునియుద్ధము—

వ॥ ఇట్లేఁగుదెంచి యయ్యుభయసైన్యంబు లన్యోన్యజయకాంక్షులఁ జంద్రవ్యూహంబులువన్ని సంవర్తసమయసముజ్జృంభితసముద్రంబుల రౌద్రంబున నవక్రవిక్రమప్రక్రియం బొంగి తలపడి పోరుసమయంబునఁ దదీయాయోధననిరీక్షణకుతూహలాధీనమానసులై చతుర్ముఖపంచముఖ షణ్ముఖ శతముఖ ముఖ నిఖిలబర్హిర్ముఖ రక్షో యక్ష సిద్ధసాధ్యులేతెంచి రయ్యెడ భేరీ వారణ వీరభట భాంకార ఘీంకార హుంకారరావ బధిరీకృతాష్టహరిద్గంధేభశ్రవఃకోటరంబయ్యె నందుఁ గఠోరకుఠారకతారాసిప్రాసకరవాలశూలభిండివాలాదిసాధనంబుల నసాధారణావక్రవిక్రమవిహారంబు మెఱయ నక్షుద్రరౌద్రనిర్నిద్రప్రమదమహోక్షంబులడంబున నఖండోద్దండప్రచండమండితగండభేరుండంబులకైవడి నకుంఠితపరాక్రమకంఠీరవంబులవీఁక ననూనగంధబంధురసింధురంబులవిధంబున నత్యున్నతోద్రేకదుర్దమశార్దూలంబులలీలం దలపడి సింహనాదమేదురంబుగాఁ బోరువీరభటులును జంచత్పంచధారాకరాళంబులై రింఖాసంఘాతఘాతోద్ధూతవిశ్వంభరాపరాగచ్ఛటాచ్ఛాదితవిద్యోతమానఖద్యోతమండలంబులై కల్యాణపల్యాణబద్ధయుద్ధసన్నద్ధంబులగుచు రాహుత్తులతో విరోధివరూధినీసందోహంబులపైనురువడించు పటుజవతురంగంబులును నుద్దండదండాదండప్రచండంబులై ప్రతిపక్షమండలీకృత కాండాసన ముక్తకాండప్రకాండ స్రవద్రక్తధారాసిక్తాంగంబులై ధాతునిర్ఝరకలితనీలకుల కుధరంబులవిధంబున నాధోరణప్రేరణాతిదారుణదుర్నివారణంబులగుచు శతాంగతురంగసూతధ్వజసుభటగణంబుల నొక్కటఁ బడల్పడఁజేయు దంతావళంబులును ననూననేమినిస్వానంబుల భూనభోంతరచరజంతు నివహశ్రవఃపుటంబులు విక్షోభింప

సుభటగణంబులపయిం దోలినం జను రథంబులును గలిగి సంగ్రామం బతిభీమంబయ్యె నందుఁదెగినకాళ్ళును దునిసినవ్రేళ్ళును దుమురైన యెముకలును బ్రోవులైన ప్రేవులును వెడలురుధిరంబులును విఱుగుతొడలును దునుఁగుమెడలును బగిలినచర్మంబులును బఱియలైనమొగంబులును దునిసివ్రేలెడికర్ణంబులును దిరుగుకబంధంబులును బ్రక్క డొక్క ప్రక్క ముక్కు చెక్కు మెడ తొడ కన్ను వెన్ను కేలు కాలని నిరూపింపరాక కొండలవలె వండందఱిఁగినరీతిం బహు మాంసఖండంబులును వివిధాయుధహస్తులై నిలువున గతాసులగువారును హుమ్మని పేర్చియార్చి రోషభీషణాకారంబులంతోఁ బెటపెటఁబండ్లుకొఱుకుచుం గవిసి విపక్షకౌక్షేయకఖండితహస్తమస్తకశిరోధిమధ్యప్రదేశంబులుగలిగి ధనుశ్శరమాత్రంబునఁ దన్నుకొనుచుఁ బ్రాణంబులు విడుచువారును రాహుత్తులమొత్తంబులఁ దుత్తునియలుగా మొత్తియుఁ బక్కెరలుచించియుఁ గంఖాణరింఖాసంఘాతసముద్ధూతపాంసుపటల సంజాత బహుళాంధకారంబుఁ బ్రచండమార్తాండమండలోపమాన భాస్వత్కరగతఖడ్గమయూఖపుంజంబుల నివారింపుచు విజృంభించి మహోద్దండశుండాలదండవిఖండితమధ్యులై నిర్వక్రరథచక్రమార్గంబులంబడివాపోవుచు నీల్గువారును శిరంబులు తెగినకరంబుల శిరంబులువిడువకదురంబున న రి పీ రు ల మ ర ల జ ము ని మం ది రం బు న క ని పెదమనురీతి నిలువంబడి యేనుఁగులు పీనుంగులై పయింబడఁ బుడమిఁబడుమొండెంబులును మాతంగతురంగకళేబరంబులక్రిందఁజొచ్చి హెచ్చినభయంబునఁ జచ్చినవారలంబలె మచ్చరంబులువిడి ముచ్చుముసంగి వెచ్చనూర్చుచు రిచ్చలుచెడి యచ్చటచ్చటఁబెచ్చుపెరిఁగి విచ్చలవిడి కయ్యంబులుసేయుచు సంచరించు జోదులం గనువిచ్చిచూచి యచ్చోటువాసి కాళ్ళునడవడవణఁక నోడలెండ వికలశతాంగంబులక్రింది కేగియుఁ బదాతిగణశవంబులు మీఁదికిఁద్రోసుకయు దైవంబునకు వగచువారును బక్కెరలుచినిఁగియు ఖలీనంబులుతునిఁగియు వా

లంబులువిఱిగియు వాహకులొరగియు విచ్చలవిడిందిరుగు గుఱ్ఱంబులును నొగిలినదంతంబులును బగిలినకుంభంబులును ఖండంబులైనతుండంబులును శీర్ణంబులైనకర్ణంబులును ప్రీలినవాలమూలంబులును గలిగియాధోరణులతో మారణంబునొంది మ్రంది పుడమింబడి వారణంబులును జక్రంబులుశకలంబులయ్యె ఘోటకంబులు భగ్నంబులయ్యె సారథులుగూలియు రథికులుమూర్ఛిల్లియుఁ గేతనంబులు రజంబులయ్యె శాతకుంభకుంభంబులుకుంభినింగలిసియు నఱవఱలైనశతాంగంబులును దుత్తుథుములైనకంకణంబులును బుడమింబడు కేయూరంబులును దునియలైనకుండలంబులును బొడిపొడియయినకిరీటంబులును బెండియైన హారంబులును దిలలంతలై రాలినఛత్రంబులును భూమింగలసిన చామరంబులును బంక్తులేర్పడి బహువిధమాంసాహారంబులఁ దృప్తింజెంది శిరఃకందుకక్రీడాపరాయణత్వంబు నవి చరించు శాకినీఢాకినీనివహంబులును గలిగి ముఖంబులు పద్మంబులు శిరోజంబులు శైవాలంబులు బాహువులు మృణాళంబులు కంధరంబులు శంఖంబులు తురంగంబులు తరంగంబులు రక్తప్రవాహంబులు జలంబులు ఛత్రంబులు ఫేనంబులు చామరంబులు హంసంబులు బాణాసనంబులు గ్రాహంబులు ద్విరదపదతలంబులు కచ్ఛపంబులు నేత్రంబులు శక్తులు భల్లాదిసాయకంబులు మీనంబులు హారరజఃపుంజంబు సైకతంబు గాఁ దదీయాహవరంగంబు కమలాకరంబుననుకరించె నాసమయంబున॥ 89

ఉ॥ సారథిఁజూచిశంతనుఁడు చండపరాక్రమలీల నిట్లనెన్
"తేరు విచిత్రవైఖరి నతిత్వరగం జనని మ్మఖర్వదు
ర్వారకఠోరఘోరశరవారవిదారితవీరశూరవి
స్ఫారభుజాబలుండనయి భండనకేళియొనర్తు"నావుడున్॥ 90

వ॥ "అట్లకాక"నియ వాఁడు తదీయస్యందనంబు పెలుచం దఱిమె నయ్యెడ, 91

క॥ భేరీభాంకారంబులు,
వారణఘీంకారములును వరహయహేషల్
వీరభటార్భటులును బహు,
ఘోరంబై చెలఁగ భూతకోటులు బెదరన్॥ 92

వ॥ అప్పుడు 93

క॥ వాహంబులు కుంజరసం,
దోహంబు లభేద్యమానతుంగశతాంగ
వ్యూహంబులు వీరభటస
మూహంబులు భూమిపాలు మొనయుచుఁదాఁకెన్॥ 94

వ॥ ఇట్లు తాఁకి 95

చ॥ "విడువుఁడు పట్టుఁ డేయుఁడు నవీనమహాగ్రతఁ జుట్టుముట్టుఁడీ
పొడువుఁడు కట్టికొట్టుఁడు నృపున్ వెస"నంచుఁ జెలంగి యార్చుచున్
బెడిదపుటంపరంబఱపి భీమముగా రథరథ్యసూతులన్
గడువడికప్పియుప్పతిలి కయ్యముచేయఁగఁ గ్రోధమూర్తియై॥ 96

ఉ॥ పంతము మీఱ భాస్కరుఁడు బంధురభానుసహస్రలీలచే
ధ్వాంతము మాయఁ జేయుగతి ధర్మవిముక్తనిశాతనిష్ఠురా
నంతశిలీముఖంబుల ఘనంబుగఁ దచ్ఛరపంక్తి నంతనే
యంతము నొందఁ జేసి విమతాగములన్ విదళించి వెండియున్॥ 97

ఉ॥ బంధురశౌర్యమేర్పడఁగఁ బక్కలు పిక్కలు ముక్కు లక్కులున్
కంధరముల్ శిరంబులును గాళ్ళును వ్రేళ్ళును గోళ్ళు కళ్ళునున్
సంధులు చేతు లూరువులు జానులు వీనులు కౌను లుగ్రని
ర్గంధగవృత్తితోసటికె మార్కొనిభూపతి దర్పమేర్పడన్॥ 98

వ॥ ఇట్లు నఱికిన బలంబులు విగతబలంబులై చలంబులుదక్కిచి
క్కుపడినం గనుంగొని, 99

—కాళింగునియుద్ధము—

క॥ కాళింగుఁడు నిశితోగ్రజ్వాలాజాలాతిభయద శరసంఘాతం
బాలోనభూమిపతిపైఁగోలాహలమెసఁగ నార్చి కొంకక యేసెన్॥100

వ॥ ఇట్లేసిమఱియును 101

క॥ సూతుని నెనిమిది నెనిమిదిఁ గేతువు నైదైదు నగ్నికీలలు గ్రమ్మన్
శ్వేతాశ్వంబుల నాల్గిఁట నాతతగతి నేసి ధనువు నఱిముఱిఁదునిమెన్॥

ఉ॥ ఒండొకచాపమెత్తి నృపుఁడుజ్జ్వలరోషకషాయితాస్యుఁడై
దండధరాకృతిం బొలిచి దర్పమెలర్పఁగఁ బేర్చి యార్చి యు
ద్దండతఁ జండకాండములఁ దద్ధనువుం దునుమాడ వే గదా
దండము వైచె వాఁడు సురదానవమానవకోటి భీతిలన్॥ 103

క॥ గదవైవఁ దనదుగదచేఁ గదనావనిభాగమునను గడిఖండములై
చెదరిపడ నేసి శక్తులు పది నెనిమిది వైచె భూమిపాలుఁడు పేర్మిన్॥104

చ॥ అవి నిశితార్ధచంద్రవిశిఖౌఘములన్ నురుమాడి వాఁడు మా
నవవరుమీఁద నార్చుచు ఘనంజయకీలలు పర్వ శూలమున్
బ్రవిమలభంగి నేయ నది పార్థివశేఖరుఁ డేడుతూపులన్
దివిజులు చూచి మెచ్చఁగ నతిత్వరగం బొడిచేసి వెండియున్॥ 105

క॥ ఖరకరవరకిరణసముత్కరనిష్ఠురశరము లేర్చి గాఢాకర్ణ
స్ఫురితములుగాఁ గదిగి చియుబరువడిఁ దద్రథము నెల్లభగ్నము చేసెన్॥

వ॥ ఇట్లువికలరథుండై 107

క॥ కాళింగుఁడు క్రోధాగ్నిజ్వాలలు కన్గవఁ దొలంగ సముదోద్ధత శుం
డాలారూఢుఁడయి జగత్కోలాహలలీల మరలె దోర్బల మెసఁగన్॥

వ॥ ఆసమయంబున 109

సీ॥ దానధారాయుక్త దంతావళంబులు
గురుతరోద్భటవృత్తిఁ గోటివేలు
ప్రబలమహామనోబలసంయుతములౌచు

ఘనత కెక్కిన ఘోటకములులక్ష
కాదంబినీసమాకలితసుందరములై
మొనసినరథములు మూడుకోట్లు
పటుసింహవిక్రమప్రకటవిస్ఫూర్తిఁ జేఁ
బరఁగెడిరణవీరభటుల నేకు

గీ॥ లుక్కుమిగిలి తదీయమహోగ్రగంధ
సింధురమున ల్గడలనిల్చి బంధురాస్త్ర
శస్త్రసంహతిశంతను స్యందనంబు
పొదవి రుష్ణాంశునిహిమంబుపొదవినట్లు॥ 110

తే॥ పొదవిన బలంబు చెడక బెబ్బులివిధమున
హుంకరింపుచు నాతఁడత్యుగ్రమెసఁగ
నాశుగాశుగమేసి తదాశుగముల
నాశుగతిరూపుమాపె లో నరులుతలఁక॥ 111

వ॥ ఇట్లు వేసి యయ్యతిరథసింహుండు సింహవిక్రమంబు మెఱయ శాత్రవచమూమధ్యంబునఁ బుండరీకాకరంబునఁ గేళిసలుపు శుండాలంబు పోలికిఁ గోదండపాండిత్యంబు నెఱపుచుఁ బడల్పడఁజేసిన సింగంబుగనుంగొని భంగంబులై పాఱు సారంగంబుల తెఱంగునఁ దత్సైన్యంబు దైన్యంబునొందినఁ గాళింగుం డుత్తుంగమాతంగంబుఁబఱపి. 112

క॥ అక్షీణఘోరభిదుర సదృక్షుంబో ధల్లమొకటి దిటిజాదితిజా
తేక్షణవర్గము బెదరఁగ వక్షమునాటిచన భూమివల్లభు నేసెన్॥ 113

వ॥ ఇట్లేసినఁ గల్పావసానసమయసముద్దండదండధరరేఖం గడుమీఱి శంతనుండు 114

శంతనునిచేతఁ గాళింగుఁడు చచ్చుట.

చ॥ కరిశిర మొక్కబాణమున ఖండితమై పడ నేసి యుల్లస
చ్ఛరములఁదొమ్మిదింట ఘనచాపమునుగ్గుగఁ జేసి తీవ్రతన్

గరములు రెండురెండువిశిఖంబుల భూస్థలిఁ ద్రుంచివైచి వి
స్ఫురదురురత్నకుండలవిభూషితశీర్షము భల్లమొక్కటన్
ధరణికిఁ ద్రోల్లనేసె మునిదైవసమూహము సన్నుతింపఁగన్. 115

ఉ॥ అగ్రజుపాటుఁ జూచి మహితాగ్రహమేర్పడ వానితమ్ముఁడ
త్యుగ్రతఁ దేరుదోలి తనదోఃకుశలత్వముఁ జూపి బాణముల్
విగ్రహముచ్చిపోవ నృపవీరుని నేయ నతండు వే మదో
దగ్రత సంచలింపక ముదంబున నిట్లని పల్కె నవ్వుచున్. 116

ఉ॥ "ఇంతకుమున్న క్రోధమున నిందఱు చూడఁగ నీదుపూర్వజుం
డంతకుచెంతకుం జనియె నట్టులె నీవును బోవనేల యో
రింతటనైన నుండొలఁగు మీసునఁ బైఁ జనుదెంచితేని క
ల్పాంతఘనంజయోజ్జ్వల మహాస్త్రములం దలఁద్రుంతు" నావుడున్.

ఉ॥ అంతటఁ బోక వాఁడు విలయాంతకు భంగిఁ జెలంగి యార్చి దు
ర్దాంతనిశాతబాణసముదాయము పై నడరింప వాని నిం
తింతలు చేసి భీషణతరేషుచయంబులు నాటనేసె భూ
కాంతుఁడు వానిమేన సురకాంతలు మిన్నున సంతసింపఁగన్. 118

శా॥ సూతున్ ధాత్రికిఁ ద్రెళ్లనేసి ధనువుం జూర్ణంబుగాఁ జేసి వి
ఖ్యాతిన్ వాహచతుష్టయంబు శిరముల్ ఖండించి కోటీరమున్
గేతుస్యందనముల్ వెసన్ నఱకినం గ్రోధాత్ముఁడై ఖడ్గమున్
జేతంబూనుక రాఁగ వేగ దునిమెన్ శీర్షం బుదగ్రంబుగన్. 119

వ॥ ఇట్లు కళింగనాథానుజుండు పడినఁ దదీయవరూధినిఁ జేరుగలిగిన యోధు లాయోధనంబున నమ్మహీధవు "వధింత,, మని మధుమథనునిపయిం బఱతెంచు పూర్వగీర్వాణులవిధంబున దశదిశాంతరాళంబులు నిండ నార్చి పేర్చి వీఁకం దాకిన నమ్మేటిమగండు గండు

మీఱి శరాకర్షణసంధానమోక్షంబు లేర్పరింపరాకయుండఁ బ్రచండ మండలీకృతకోదండదండంబు మెఱయ నిశితార్ధచంద్రభల్లకౌక్షేయకాదిసాధనంబులఁ జతుష్షష్టిసహస్రసంఖ్యలన్ వసుంధరకుంబలిఁజేసె నప్పుడు. 120

సీ॥ మృగమదఘనసార మిళితవక్షోజముల్
నెఱిమించునఖముల నిమిరినిమిరి
మహితవీటీరాగ సహితములై యొప్పు
చక్కెరమోవులు నొక్కినొక్కి
దరహాసచంద్రికాంకురకపోలంబులు
పెంపుంశోడుత ముద్దుపెట్టిపెట్టి
ఫణిపద్మబద్ధ్వాణపాశబంధంబుల
లీలతో రతికేళిఁదేలితేలి

గీ॥ రమణ రంభాదినిఖిలాప్సరఃకదంబ
కాంతతరదివ్యభర్మహర్మ్యాంతరాళ
కల్పసుమకల్పితానల్పతల్పములను
పీరులుండి రనేకు లవ్వేళయందు. 121

—శంతనుమీఁదికి సాళ్వుఁడు యుద్ధమునకువచ్చుట—

వ॥ ఆసమయంబున. 122

క॥ శకసాల్వమహీపతు లత్యకలంకన్ సంతసముల నలరుచు నిశితాం
బకసంహతిశంతనుపైఁ బ్రకటంబుగఁగదిసిచలముబలమున్గదురన్.

వ॥ ఇట్లనిరి. 124

చ॥ "చలమున నొవ్వ దివ్యశరజాలముఁ నేసి వరాభియాతిదో
ర్బలవిభవంబుమాన్పి పటుబంధురశౌర్య మవార్యమైతగన్

తెలిసిన వారమేము పృథివీపతులందు,తొలంగు పిన్న వృ
జ్వలబలదర్పశౌర్యములు చాలవునీకు రణంబుసేయఁగన్. 125

సీ॥ బంధుమిత్రామాత్యసింధురగాంధర్వ
రథతమోభాస్వత్కిరణము రణము
అశ్రాంతరాజమానానంతనిర్నిద్ర
ఘనసుఖదుఃఖకారణము రణము
స్ఫుటతరమానసాంభోజసంభవలస
త్ప్రకటరోషానలేంధనము రణము
చిరకాలసంచితాంచితమహోన్నతపుణ్య
రమణీయమార్గవారణము రణము
ప్రబలకిల్బిషవిసరశరణము రణము
ప్రథితబుధలోకకలితగర్హణము రణము
ప్రకటధర్మక్రియాబ్జవారణము రణము
ప్రమదకౌటిల్యదుర్విచారణము రణము. 126

ఉ॥ కావున నెట్టివారికిని గయ్యము నెయ్యము సేయనేర్చునే
నీవుతొలంగు బాలుఁడవునిత్యముసత్యముతప్పకుండ నా
త్మావనిపాలనంబు ముదమార నపారనదీనదీనత
స్థావిగఁజేసికొమ్ము నిమ నేరములెన్నము కాచి ముందరన్". 127

వ॥ అనినవినిశంతనుండుక్రోధహాసభాసురముఖారవిందుండై యిట్లనియె.

ఉ॥ "పిన్నబలంబుపెంపు మఱి పెద్దలశౌర్యము తెంపు నాజిలోఁ
గన్నులఁజూతు రందఱును,కష్టపుమాటలకేమి,లోకమె
ల్ల నుతిసేయ నాదు కరలాఘవమిప్పుడుగానవచ్చుమీ
కెన్న నిమేషమాత్ర మిటుదేర్పడనిల్వుఁడి నాదుముందరన్. 129

తే॥ చండతరమద్ధనుర్ముక్తసారఘోర
నిష్ఠురామోదఘుమఘుమనినదభూత
బాణనిర్ఘాతసంఘాతబహుళభటాత
ములకు బ్రహ్మాదులైనను నిలువఁగలరె. 130

వ॥ అదియునుంగాక. 131

ఉ॥ ఇంతకుమున్ గళింగపతి యేర్పడఁ దమ్ముఁడు తాను కూలుటల్
పంతమెసంగఁజూచియును బాహుబలంబుచలంబులొప్పఁగా
శంతనుపైకివచ్చుటలు జన్మఫలంబటుగానకుండు రం
డంతకుఁగొల్వఁగాఁజనుదు''రంచు శరంబులు నాటనేసినన్. 132

• సాళ్వశంతనులయుద్ధము •

క॥ శకభూపాలుఁడు క్రోధో
త్సుకుఁడై వానాములమూట నూతుబదింటన్
బ్రికటాంగంబులునాటఁగ
నకుటిలగతి నేసి పేర్చి యాఱనికినుకన్. 133

తే॥ శక్తివైచినదునుమాడె జనవిభుండు
నరికెఁ బదిశక్తులేసిన సురసముండు
శక్తిశతమేయ ఖండించె శంతనుండు
మించి వెయిశక్తులడరింపఁ ద్రుంచెనతఁడు. 134

వ॥ ఇట్లు త్రుంచి. 135

క॥ పదులు పదిపదులు వేలునుబదివేలును నూఱువేలు బంధురశరముల్
గుదిగ్రుచ్చినట్లునాటెనఁ జదికిలఁబడి లేచిపాఱె శకవరుడంతన్. 136

మ॥ చటులభ్రూకుటిదుర్నిరీక్ష్యుఁడగుచున్ సాల్వుండు వేగంబ వి
స్ఫుటరౌద్రానలతీవ్రకీలల మహాంభోరాసులం గ్రాచు ను

ద్భటశూలంబు త్రిలోకభీకరముగాఁ బైనేయ ఖండంబులై
యటభూమింబడ నేసె శంతనుఁడు శాతాస్త్రస్ఫురచ్ఛక్తిమై. 137

వ॥ సాల్వుండు 138

క॥ నిటలాంబక విటలాంబక
చటులాంబక మేర్చియార్చి క్ష్మాభుజుభుజముల్
దటుకున నాటఁగ నేసిన
జోటజోటరుధిరంబు దొరఁగె సురలు తలంకన్. 139

ఉ॥ కోపముతోడ శంతనుఁడు గొబ్బున హుమ్మని భల్ల మొక్కటన్
జాపమునుగ్గుగాఁదునుమ సాల్వుఁడు వేఱొకచాపమెత్తి పృ
థ్వీపతిమేన బాణములు తీవ్రత నాటఁగ నేసి వేడ్కఁ ద
చ్చాపము చక్కఁగా నటికెం జండభయంకర తీవ్రమూర్తియై. 140

వ॥ మఱియును 141

క॥ చండధనుర్దండముగొని మండలపతి క్రోధఘూర్ణమానానూనో
ద్దండస్వాంతుండై బల్కాండంబునఁ బెలుచ సూతుకంఠము దునిమెన్.

వ॥ ఇట్లు సారధిఁ జంపి మఱియును 143

క॥ బాణంబుల నాల్గిటఁ గంఖాణంబుల తలలు దునిమి కాండాసన మ
ర్ధేణాంక శరమునఁ దనుస్త్రాణకిరీటములు భల్లతతి విదళించెన్. 144

వ॥ అంతటఁ బోక సాల్వుండు కల్పితస్యందనుండై నృపతిపురందరుపయింగవిసి నిశితవిశిఖవిసరంబులు దశదిశలు నిండ నేసి పేర్చి యార్చిన. 145

క॥ మార్విమొరయించి బాహా! గర్వం బేపార నృపుఁడు గంధవహాస్త్రం
బుర్వగఁ దగులఁగఁ నేసిన,! బర్వతబాణమున వాఁడు భగ్నముఁ జేసెన్ ॥

క॥ నాగాస్త్రమేసె భూపతి

వేగమె సాల్వుండు గరుడవిశిఖాభిహతిన్
భాగమఱితునియఁ జేసెను
ప్రేగుఁగఁడిమి రాస్త్రమేసె విభుఁ డుత్కలికన్॥ 147

శా॥ చండక్రోధమహోగ్రమూర్తియగుచున్ సాల్వుండు వేగంబ మా
ర్తాండాస్త్రంబడరింపఁ ద్రుంచి సురదైత్యశ్రేణియార్వంగ ను
ద్దండప్రక్రియ శంతనుండడరి గాంధర్వాస్త్రముల్ వైవ సా
ల్వుం డింతింతలుచేసె నిర్జరవరాస్త్రోత్సాహసంరంభతన్॥ 148

క॥ ఇవ్విధమునఁ దనశరములు
క్రొవ్వాడినిరూపుమాపఁ గుత లేశు డులో
నివ్వటిలు క్రోధమెసఁగఁగ
నవ్వుచునిట్లనియె సాళ్వనర నాయకుఁ శోన్॥ 149

మ॥ "వినురామూఘుఁడ! సాల్వభూరమణ! నీవిస్ఫూర్తి నేఁగంటి నేఁ
డనిలో నిందఱుచూడ నీదుశిర మత్యంతోగ్రబాణత్రయం
బునఖండింపుదు, లేకతక్కినఁ బ్రదీప్తోర్వీతలాధీశసం
దనుఁడంచున్ ననుఁబల్కనే"లని మదోద్ధత్యంబు వాటిల్లఁగన్॥ 150

క॥ అర్ణవసంఘములఁగఁగ। స్వర్ణాద్రిచలింప దోడ్డశరమేర్చి మహా
దీర్ణత నెక్కిడ విల్లా। కర్ణాంతముగాఁగఁదిగిచి కడువడినేసెన్॥ 151

క॥ మింటనుమంటలుగ్రమ్మఁగఁ
గంటకమున నేగుదెంచుఘనబాణము క్రే
గంటను బాఱఁగఁగను గొని
తుంటలుగాఁ జేసెవాఁడు దోర్బలమలరన్॥ 152

ఉ॥ ఒండొకబాణమేర్చినృపుఁ డోయనిమింట సుపర్వులార్వఁగాఁ
జండధనంజయార్చులు దిశాతతులన్ వడిఁగ్రమ్మ నుల్లస

ద్దండధరాకృతింగనలి తప్పక నేయనతండు మార్గణా
ఖండపటిష్ఠలీల గడికండలుచేసె విచిత్రమేర్పడన్॥ 153

వ॥ ఇట్లు సాయకద్వయంబు నిరర్థకంబయిన మహీనాయకుండు కలంగక దుర్వారబాహాఖర్వగర్వసంపన్నుండై తొల్లి గంధపుష్పాక్షతాలంకృతంబగుచుం బసింహీయొరం బెట్టిన యమ్మహాసియశక్తి సమంత్రకంబుగాం గైకొని యం దాదిమధ్యాంతంబులం గల్పాంతసమయానల్పకేళీవిహారధటచ్ఛటారవస్ఫురత్స్ఫులింగభూన భ్రాంతరాళకరాళత్రిశూలపాణియగుశూలపాణియుం బ్రళయవేళాసముజ్జృంభమాణకీలాపభాస్వరుండగు వైశ్వానరుండును సంవర్తసమయసముద్దండదండధరుండైన దండధరుండు నుండునట్లుగా ధ్యానంబుచేసె 154

క॥ "దానము సద్గురుభక్తియు
జ్ఞానము జపముం దపంబు సత్యంబు హరి
ధ్యానము నాయెడఁగలిగిన
మానుగనీశక్తి సాల్వు మహిపయిఁగూల్చున్ "॥ 155

వ॥ అనిపలికి యేసిన 156

క॥ పిడుగులుటక్కు-లఁబడియెను। దడఁబడెఁబద్మాప్తు తేరి ధారాటంబుల్
గడగడవడఁ కెజగంబులు। వడిచెడెనింద్రాదిదివిజవర్గముమనముల్॥

సీ॥ ఘంటికాసాహస్రఘణఘణోద్యద్ధ్వాన
పరిపూరితాజాండభాండమగుచు
బంధురోగ్రప్రభాపటలవిద్యోతిత
ప్రస్ఫురద్దశదిశాభాగమగుచు
వర్ణితాంభోజసంభవనిర్జరేంద్రాది
నిఖిలకమప్పాలనివహమగుచుఁ

జలితలోకాలోకశైలావృతోల్లస
త్సర్వసర్వంసహాచక్రమగుచుఁ
జటులశతకోటికోటినుస్సహానిశాత
ఘోరతరకీలికీలికాకులితసర్వ
జంతుసంతానమగుచు వే సాల్వుమీఁద
నరుగుదెంచిననాతండు బిరుదు చెడక॥ 158

—శంతనునిచేత సాల్వుఁడుచచ్చుట—

తే॥ వడి రథమునుండి పలుకయు వాలుఁ బూని
మంటపైనేగు వీరసింహంబుమాడ్కిఁ
బయిఁగవియ రత్నకుండలప్రభ వెలుంగు
తచ్ఛిరమ్ముద్రుంచె విమతులుతల్లడిల్ల॥ 159

—శతకవచుఁడు యుద్ధమునకు వచ్చుట—

వ॥ ఇట్లుసాల్వుండు తత్క్షణంబ తీక్ష్ణంబగుశక్తిచేత నిహతుం
డైనఁ గనుంగొని వానితమ్ముఁ డుత్తుంగాభిరామంబును గామగమనోద్దా
మంబును శాత్రవచమూభీమంబును నగు తేరునడిపించి 160

క॥ శతకవచుఁ డుగ్రవైఖరి। శతకోటినిశాతవిశిఖసంతతులు మహీం
శతమన్యుమీఁదనేసెను। శతధృతిముఖలేఖగణమునన్నుతిసేయన్॥

వ॥ అవియును శంతనుం డనర్గళమార్గణాసారంబున వారించి 162

క॥ మెఱుఁగడరు నంపగమిచే
నురువడిఁ దచ్చాపదండ మురుఖండములై
దొరఁగంగఁజేసి హయముల
నఱువది బాణములగప్ప నాఱనికినుకన్॥ 163

వ॥ సాల్వానుజుండు వేఱొకవిల్లెత్తి 164

క॥ దండధరచండధామా। ఖండితపరాక్రమముతోడఁ గాండోఘము భూ
మండలవల్లభు మేనన్। నిండారఁగ నాఁటు నేసె నిర్జరు లడలన్॥ 165

ఆ॥ మరలజమునిచూపుధరఁగొనుతూపుల
నాగ్రహమున నృపునివిగ్రహంబు
గరిమఁ దూఱనేసె నురువడిఁ బాములు
పుట్టలోకినేగుపోల్కిఁ దోడ॥ 166

వ॥ ఇట్లేసి సింహనాదంబుచేసిన నవ్వసుంధరామండలాఖండ
లుండు దండతాడితపుండరీకప్రచండంబుడంబునన్ గండుమిగిలి బెండు
పడక॥ 167

శా॥ ఆస్ఫోటించి ప్రచండదావదహనవ్యాభీలకీలాచ్ఛటా
ప్రస్ఫీతేక్షణలీలఁ బోల్చి నిబిడక్రోధోష్మమార్గప్రభూ
తస్ఫారారవపూరితోర్వీధరమాద్యత్కుంభిరాట్కర్ణుఁడై
విస్ఫూర్జత్స్ఫుటవిస్ఫులింగచయముల్ వే కన్నులం గ్రమ్మఁగన్॥ 168

వ॥ విజృంభించి। 169

చ॥ పిడుగులఁ బోలు బాణముల భీమముగాఁగ నృపాలశేఖరుం
డడరిపదేనువైవఁ గవచాభిహతిన్ వడి బిట్టమోఘమై
పుడమిఁ బడెన్ మహోగ్రతను భూపతి క్రమ్మఱ భల్లసప్తకం
బుడుగనిచేవ నేయ నవియుం దొరఁగెం గతశాతసంపదన్॥ 170

వ॥ అయ్యెడ॥ 171

క॥ శతకవచుఁ డుగ్రసాయక। వితతిన్ భూపాలుమార్వి విచ్ఛేదముగాఁ
గ్రతుభుక్సంఘము మెచ్చఁగ। నతులితగతి నేసి యార్చె నంబరమగలన్॥

వ॥ అంత శంతనుండు॥ 173

చ॥ చిటచిటవిస్ఫులింగములు చిందఱవందఱలై కనుంగవన్
జొటజొటరాల వేఱొకటి శూరత నారినమర్చి వేగమే
పటుతరరుక్మపుంఖయుత భాస్వరసాయకతీవ్రపావక
స్ఫుటచటులప్రభాపటల పూరితసర్వదిగంతరాళుఁడై॥ 174

క॥ పదిపదులు నైదుపదులును। బదినూఱులు లక్ష కోటి పద్మానీక
ప్రదరములు మరల నేసినఁ। గడనంబున మొనలువిఱిఁగి ఖండములగుచున్

చ॥ అవియును నట్టె గాఢకవచాభిహతిం గడునక్కజంబుగాం
భువిఁబడియెం బదంపడి విభుండు శితార్ధశశాంకబాణముల్
జవమునఁదొంబదేయ నవి సర్వజనంబులు చిత్రమందఁగాఁ
బ్రవిమలరీతి వ్రాలె రణరంగమునం దగఁ బూర్వవైఖరిన్॥ 176

వ॥ శంతనుండుమఱియును ననేక నిశితశరపరంపరలుగురిసిన
భిన్నంబులై విపక్షక్షమాభృత్పక్షవిక్షోభంబుసేయనేరక తద్దంభోళి
కోట్యమోఘనిష్ఠురకవచాభిఘాతంబున వ్రాలినం గనుంగొని చేయునది
లేక దురంతచింతాక్రాంతస్వాంతుండై యిట్లనివితర్కించె॥ 177

ఉ॥ మాయయొ యింద్రజాలమొ సమాయతశాస్త్రవగర్వభేదనా
పాయమొ మంత్రసిద్ధియొకొ భావభవారివరప్రభావమో
స్తోయతర త్వగింద్రియపృథుస్థిరపాటవమొక్కొ భారతీ
నాయకకల్పితంబొ యిది నాకుఁదలంప నసాధ్యమెంతయున్॥ 178

శా॥ కల్పాంతాగ్నిసమానఘోరములు నిర్ఘాంతస్ఫురద్భీషణా
నల్పంబుల్ చటులాంతకప్రకటదండక్రూరముల్ భూరిసం
కల్పోద్భూతహరత్రిశూలనిశితాఖండంబు లస్మచ్ఛరం
బు ల్పొల్పొందఁగ వీనిఁదాఁకి పొడియై భూమిస్థలిన్ వ్రాలెడిన్॥ 179

ఉ॥ ఏమివిధంబునం గెలుతునీతని న్నుగ్రరణాంగణంబునం
దేమియుపాయమింక, మను జేశ్వరమాత్రుఁడుగాఁడువీఁడు, సం
గ్రామమిఁకెట్లుచెల్లునొ శరప్రకరం బడరించి మద్భుజో
ద్దామపరాక్రమక్రమమడంగెను వైరివధం బిఁకెట్లొకో॥ 180

వ॥ అని తలంచుసమయంబున గగనభారతి యిట్లను "నిఖిలకవచనిర్భేదినియను శక్తి సురేంద్రదత్తంబై భవదధీనంబగుటం జేసి యన్యశస్త్రాభేద్యంబులగు వీనికవచంబులు నూఱు నిమిషమాత్రంబునఁ జూర్ణంబులగు, అంతటం గ్రాలియు, దానిం బ్రయోగింపు"మని చెప్పి యూరకుండె నంత శంతనుం డత్యంతకుపితస్వాంతుండై యమ్మహానీయశక్తి ప్రయోగించిన॥ 181

• శంతనునిచేతిలో శతకవచుఁడు చచ్చుట. •

క॥ అవిరళగతి సురలార్వఁగ। భువనము లాకులతఁజెంద భూరిస్ఫురణన్
రవికోటిసన్నిభోన్నతిఁ। గవచంబులునూఱు రజముగతిఁగావించెన్॥

వ॥ ఇవ్విధంబునఁ గవచంబులుచూర్ణంబులుచేసి యంతలోన॥

క॥ భగ్నస్వాంతుండై పతి। మగ్నుండై సర్వలోకమండలి తలఁకన్
భగ్నముగఁజేసె ఘననిశి। తాగ్నేయాస్త్రమునవిమతునరదంబెల్లన్

వ॥ ఇట్లు కవచస్యందనంబులు భగ్నంబులైన నతండు పక్షరహితంబైన విహంగంబుకైవడి బలశౌర్యంబులడంగి పైకినేతెంచి గదాదండంబువైచిన॥ 185

క॥ గదదునిమి వజ్రనిశిత। ప్రదరంబున దేవచయము ప్రస్తుతిసేయన్
గదనస్థలిఁ బడనఱకెను। ముదమారంగ శత్రుమూర్ధము వేగన్

వ॥ ఆసమయంబున॥ 187

♦ శంతనునికడకు నారదుఁడువచ్చుట ♦

సీ॥ ప్రాచేతసవ్యాసభట్టారకులకు న
వ్వానిబుద్ధి ధరిత్రి వన్నె నెఱపెఁ
బుండరీకస్తూర్తిపొసఁగఁ జక్రికిఁ జక్రి
వరుఁడిచ్చు శిరము లెవ్వానిపాట
కౌత్తానపాది ప్రహ్లాదుఁ డెవ్వనిఁ గార
ణాచార్యవర్యుఁగా నాత్మఁదలఁతు
రెవ్వఁడు రాయంచనెక్కుడు తెఱగంటి
పెద్దకు ముదమిచ్చుముద్దుపట్టి
జగతి నెవ్వఁడు వైష్ణవచక్రవర్తి
మొఱఁదురుచిరాంగనిర్భర్జితేందుకుంద
శరశరన్నీరదుం డట్టిసారమౌని
నారదుఁడు సర్వవిద్యావిశారదుండు॥ 188

వ॥ పాడచూపిన నప్పుడమిఱేఁడు వినయభయభక్తితాత్పర్యం
బుల నమస్కరించి సుఖాసీనుంజేసిన నారదుండిట్లనియె॥ 189

క॥ “కోకారివంశపావన! నీకబ్బెన్ విజయలక్ష్మి నిస్సీమగుణ
స్తోకత ధరణీమండల। మేకాతపవారణముగ నేలుము” మహిమన్॥

వ॥ ఇంక నృపతివధంబుడుగుము, “అహింసా పరమోధర్మః”
యను వచనంబెఱుంగవె” యనిపలుకునప్పలుకుచిలుకలకొలికిపటపుకా
యనిపట్టికి రాజతిలకుండిట్లను ‘మహాత్మా! భవదాశీర్వచోవిశేషంబున
ననల్పసంకల్పసిద్ధుండనౌట కద్భుతంబేల, “రాజవధంబుడుగు” మనిపలి
కితిరి యప్పనికిసమ్మతించితి, మిమ్మునొక్కవిచిత్రంబడిగెద నానతిండు॥

క॥ శతకవచనృపతిసమర। క్షితిరంగమునన్ మదీయసితశరపాశా
ళితినింతకుమునుకూలెను। శతధృతిముఖలేఖగణము సన్నుతిసేయన్॥

చ॥ అవిరళబాహుశౌర్యమహిమాతిశయంబున నస్త్రశస్త్రవై
భవమున దివ్యతేజమునఁ బార్థివకోటులు వీనిసాటియే
భువి నదిగాక శాత్రవసమూహముచే నిరపాయమొందు నీ
కవచశతంబు మేననెటుగల్గెను దేవమునీంద్ర! తెల్పవే॥ 193

◆ నారదుఁడు శతకవచునిపూర్వవృత్తాంతము చెప్పుట. ◆

తే॥ అనిన నంభోజసంభవతనయుఁడనియెఁ
గుంభినీజంభభేది కుజ్జృంభమాణ
సారగంగాతరంగగంభీరభూరి
ఘుమఘుమారావమధుర వాగ్గుంభనమున॥ 194

క॥ అత్యంతసుందరంబై ప్రత్యక్షశ్రీవిలాసభాసితవిభవా
న్నత్యేక్షూపరతంత్రా దిత్యంబై జగతి సాల్వదేశంబలరున్॥ 195

చ॥ కలదొక రాజధాని శశికాంతశిలామయసర్మ్యహర్మ్యమం
డలవరకూటకోటిఘటితస్ఫటికస్ఫుటదీధితిచ్ఛటా
కలితవిచిత్రవృత్తహరకాంచనసౌధమణిప్రభాళియై
విలసితసర్వసంపదల విశ్వధరిత్రిని శ్రీపురంబనన్॥ 196

క॥ ఆనగరంబేలెడిపృథి వీనాథుఁడు ఘోరశత్రుతిమిరౌఘోద్య
ద్భానుఁడు శశ్వద్బాహాక్షీణపరాక్రముఁడు చంద్రశేఖరుఁడలరున్॥

సీ॥ రాజతాచలధామరమణీయధృతిగాంచి
వహి సర్వమంగళావాసుఁడయ్యె
పుణ్యజనేశ్వరాగణ్యమైత్రివహించి
సకలలోకప్రియ సరణిగాంచె
అతులితానంతసాయకరూఢిఁ జెన్నారి
వరధర్మవిజయ సంభరత నెసఁగె

గరిమ మహేశ్వరఖ్యాతిచే,గన్పట్టి
కమనీయశుచిసమాఖ్యను జెలంగె
నవతరామిత్రపురభేదనంబొనర్చి
విబుధవర్ణితసద్గుణవిఖ్యాతిగనియె
చంద్రశేఖరుఁడౌనని జనులువొగడఁ
జెలఁగె నిమ్మహి నా నృపశేఖరుండు॥ 198

ఉ॥ ఆతనికుద్భవించిరి హిమాచలధైర్యధురీణు లస్త్రవి
ద్యాతతనైపుణుల్ విమతదారుణభూరిపరాక్రమక్రముల్
ప్రీతభయుల్ జయోన్నతులు విశ్రుతనిర్మలసాంద్రకీర్తిసం
జాతులు సాల్వుఁ డీతఁడును సర్వజగత్త్రిపుణుప్రసిద్ధులై॥ 199

వ॥ ఇంతకుమున్నె కయ్యంబున నీచేతఁగూలినవాఁ డీశతకవచాగ్రజుండు నాల్వుండనువాఁడు సురాసురాభేద్యమానానూనదుర్వారబాహుశౌర్యసంపన్నుండై తమతండ్రియనుమతంబున రాజ్యపాలనంబు సేయుచుండె, శతకవచుండును ద్వాదశవత్సరంబులునిండినయనంతరంబ తపంబు సేయువేడుకం జనిచని॥ 200

చ॥ కనియెన్నృపాలనందనుఁ డఘూతగభీరకనద్దరీఝరీ
ఘనతరఘోషభీషణవికస్వరతుంగతరంగసంభ్రమ
ద్వనగజరాజరాజినిబిడగ్రహణాగ్రహవిగ్రహోన్నతా
వనతమదేభశత్రుకులవైభవచిత్రము పారియాత్రమున్॥ 201

వ॥ అప్పర్వతోపకంఠంబునందు॥ 202

సీ॥ ద్విరదవిద్విడ్వ్రాత తీవ్రఘోషప్రతి
ఘోషిత దశహరిత్కుహరముఖము

కుహనాగహననాగ కోట్యుగ్రనిగ్రహ
　　చకిత నానామృగసంగతంబు
వాహద్విషచ్చమూ వాహప్రోత్సాహస
　　న్నాహధూర్వహాచల న్మహితలంబు
త్సబ్ఘరోమస్తోమ సాంద్రఘుర్ఘురరావ
　　కంపితానేక శాఖామృగంబు
స్వచ్ఛమధురసపానాల సాచ్ఛభల్ల
భల్లసఖముఖ నిర్దళద్బహుళ నాకు
రంధ్రనిర్గత గూఢపాద్రటకుదార
హారిభుగావళియగు నరణ్యమును గనియె ॥ 203

వ॥ అందు 204

సీ॥ పాకాలపాంకురా స్తోకాంగసుఖచక్ర
　　వాకాంగనాచయ శ్రీకరంబు
భేకాళి ఘోషణా నీకాంబరోద్గతా
　　నేకార్భక బకౌఘనిరుపమంబు
నాళీకవిగళ న్మధూళీభ్రమద్భ్రమ
　　రాళీకలస్వనాభ్యంచితంబు
లోలీభవద్భృంగకేళీగత లసన్మ
　　రాళిషణీచక్రవాళయుతము
రంగదుత్తుంగ యజ్ఞాంగ తుంగనాగ
రంగ నారంగ కట్వాంగ లుంగ మాతు
లుంగక లవంగ సుకుదుంగ సంగతోరు
తీరమిాక్షించె నెదుటఁ గాసారమొకటి॥ 205

వ॥ అమ్మహాసరోవరంబునందుఁ గ్రుంకి భూతిరుద్రాక్షమాలికా
ధరుండై యమనియమంబులుగలిగి స్వస్తికాసన పద్మాసన సిద్ధాసన
మయూరాసన భద్రాసన కపాలాసనసింహాసన వీరాసనాది నానాసనం
బుల మూలోడ్యాణ జాలంధరబంధంబుల సుస్థిరుండై యాధార స్వాధి
ష్ఠాన మణిపూరకానాహత విశుద్ధాది నానావిధచక్రానుగతంబైన ప్రా
ణాపానవ్యానోదానసమానాఖ్యలంబరఁగిన పంచానిలంబులఁ జంద్రసూ
ర్యాగ్నిసంజ్ఞలంబరఁగిన యిడాపింగళాసుషుమ్నా నాడికోటరంబుల రేచ
క పూరక కుంభకంబులు సేయుచు వాయుజయంబుగలిగి నిర్మలంబును
నిశ్చంచలంబును నైన చిత్తంబునఁ జిత్తజారాతి నారాధించుచుఁ బం
చరాత్రంబుల కొక్కమాఱు బదరీఫల శ్రీఫలఫలాది వన్యఫలంబులుభ
క్షించుచు మాసంబుగడపి యంతటనుండి దశరాత్రంబుల కొక్క నాఁ
డు పత్రభక్షణంబు సేయుచు రెండవమాసం బుత్తరించి యంతటఁబక్షం
బునకొక్కమాఱు కరతలప్రమాణోదక పానంబు సేయుచు జఠరాగ్నిన
డంచి మూడవమాసంబుగడపి యంత నిరాహారుండై యచేతనంబైన
కులధరంబుకరణి నిశ్చంచలుండై యుండె నాసమయంబున॥ 206

• గ్రీష్మర్తు వర్ణన •

క॥ ఉష్ణాగమ మెసఁగెఁ ధర
నుష్ణమయూఖోజ్జ్వలన్మయూఖపరిభవా
త్యుష్ణాప్తిగ జనమై మృగ
తృష్ణైకసమేధమాన తీవ్రస్ఫురణన్ ॥ 207

క॥ వడిఁదీవఁజొచ్చె భోరునఁ । బడమటిగాడ్పులు మహోష్ణభరణక్రీలన్
జడనిధిసంభృతభాస్వ । ర్బడబానలశిఖలఁగలసి పఱతెంచెనన్ ॥208

తే॥ గరిమ నఖిలర్తువుల వేయికిరణములను
బూనికను సర్వజంతువితానదేహ
దాహమునకయి యవ్వేళఁ దాల్పఁబోలు
ననినకైవడి వేడిమి నినుఁడుమెఱసె॥ 209

క॥ మెండుకొనిపుండరీకో । ద్భవాండకరండములనిండి యతిచండంబై
యెండ వడిఁగాయఁజొచ్చె న । ఖండంబుగ నగ్నిగురియుకైవడిఁబుడమిన్ ॥

తే॥ వరుస సరసుల జీవనస్ఫురణ మెడలె
నహరహముఁ గుందెఁ గువలయం బార్తిచేత
నినుఁడపుడు పంకజాతమైలని మహోగ్ర
తేజమునమీఱ నిటులౌట నైజమొకద॥ 211

క॥ పరిలోకతాపకృద్భా । స్కరకరసాంగత్యమునకు శ్వసనాశనరా
డ్గరళాగ్నులు చనుదెంచెడి । సరణులగతిఁ జిట్లుటలు రసాస్థలి నెఱసెన్ ॥

తే॥ భవ్యుఁడుతగవిష్ణుఁడవిష్ణుపది జగాంత
రముననుంచుట యయ్యుష్ణశమముకొఱకె
పద్మనాభుండు జలరాశిభవనుఁడౌట
పరఁగనయ్యుష్ణమునకును వెఱచికాదె॥ 213

చ॥ స్తనహిమశైలముల్ ఘనభుజాబిసముల్ కచశైవలంబులున్
వినుతవళీతరంగములు నిర్మలనాభిసరోవరంబులున్
గనదధరామృతంబులు వికస్వరభాస్వరహాసచంద్రికల్
తనువులుచల్లసేయ సతులం బతులొంది సుఖించిరత్తఱిన్ ॥ 214

తే॥ సకలజనముల తృష్ణోపశాంతిసేయు
తక్రమవ్వేళఁ బానీయధామములను
బరఁగనొనరించె బహుజలపాన మింక
నితరులగుప్రాణుల విదాహ మెన్నవశమె॥ 215

సీ॥ తొడలపైఁ జేర్చుక తోరంపుఁబాదముల్
సిరియు భూదేవియుఁ జేరియొత్త
భాసురేందీవరప్రస్ఫురద్విగ్రహా
వరణసంపద హరిద్వస్త్రమమర
వేత్రదండముఁబూని సూత్రవతీభర్త
యమరుల కోలాహలమునుమాన్ప
వేయిఱేకులుగల్గు వెల్లతమ్ములతోడ
హొయలుఁజూపెడు నేత్రయుగముమూసి
నిద్రఁజెందెఁ దగంగ నిర్నిద్రరత్న
ముద్రితాత్ముఁదదుగ్ధసముద్రమధ్యఁ
గాద్రవేయఫణాతల్పకంబునందు
మాధవుండు తదాషాఢమాసమునను ॥ 216

శా॥ జీమూతాఖ్యవహించె భాసురశిరస్సీమావతంసంబుగా
జీమూతంబులుపూనెఁ దద్భవనదశ్రీనాత్మఁగాంక్షించి మ
న్నామంబూనినబర్హికోటిక శరణ్యం బేర్చెదన్ వీని నే
వేమాఱిత్తఱినన్నలీల శిఖి యుర్వీధ్రాళి హెచ్చెంగడున్ ॥ 217

సీ॥ శాత్రవచయసమిజ్జయఘనాభ్యుదయాప్తి
నలరారి హరిసహాయత్వమొంది
కీచకహరిబలాక్షీణలీలఁజెలంగి
పున్నాగజాలవిభూతినణఁచి
సుందరకాంచనస్యందనచక్రము
లుర్విపాల్చేసి మాయలనడంచి
బాణాసనశరాళి భస్మంబుగావించి
పరవీరవరుల పీ రరుదుచేసి
రన్యకీలాలసద్గతి రహిఁదనర్చి
మేలిమిప్రతాపదీప్తుల మిన్నుముట్టి

సంభ్రమస్ఫూర్తితో ధనంజయుఁడు మెఱసె
నెనరన వ్వేళఁదగ మహావనులయందు॥ 218

మ॥ జలతృష్ణన్ క్షితిభృద్గుహాచయములో సంతాపముంబొందుచున్
గలభద్విట్కుల మష్టదిక్కులదరన్ గర్జిల్లియార్వంగ మ
ర్త్యులకుందోఁచుఁ బ్రచండదావమున నాయుర్వీధరాష్యంబులు
జ్వాలరాద్రోద్ధతి నార్చెనోయనఁగ భీష్మంబైన గ్రీష్మంబునన్॥ 219

వ॥ ఆసమయంబున॥

క॥ పంచాగ్నిమధ్యమంబునఁ బంచాననునింగుఱించి భక్తిని భూభృ
త్పంచాస్యనందనుండు ప్రపంచము వెఱఁగంద ఘనతపంబొనరించెన్॥

శా॥ ప్రావృట్కాల మమోఘమేఘపటలీప్రత్యగ్రజాగ్రద్ద్యుతి
శ్రీవిద్యుద్వరపుంజసంజనితనిస్సీమాగ్రగర్జార్భటీ
భావాసహ్యపరద్విపద్విషదురుప్రారంభగంభీరఘో
షావిర్భూతజయోద్యమాద్రిబలహార్యక్షుంబుతోడన్ దగెన్॥ 221

చ॥ ధళధళదివ్యకాంతుల నుదారములైతగెఁ జంచలాలతల్
పెళపెళతీవ్రనాదముల భీష్మములయ్యెను మేఘఘోషముల్
గళగళనిస్వనంబుల జలస్థలులం గనుపట్టె భేకముల్
సలలితలీల వర్షదివసంబులయందు విచిత్రవైఖరిన్॥ 222

క॥ అభ్రమ్ముగప్పెనభ్రము లభ్రసరిజ్జూటకంఠహారినీలతమా
లభ్రమరాంజనభూభృద్విభ్రాజదదభ్రకాంతివిభవములగుచున్ 223

సీ॥ సురసరిర్ఝురచర ద్వరహారిత్కరకర
స్ఫూర్తిరాలిన నీరుబుగ్గలనఁగ
భటులగర్జామహార్భటినుల్కి దివినుండి
తనరంగ దుల్లిన తారలనఁగ
దధిమహోదధి పయోధరమాని వెడలంగఁ
గ్రక్కిన తత్ఖండగణములనఁగఁ

ప్రావృట్సమయము మహారమ్యవంశాటవి
నందుండిపడిన ముత్యంబులనఁగఁ
జంభభిద్వనపుష్పోపచయవిరాజ
దనిమిషానిమిషేక్షణాహస్తవారి
జాతగళదుల్లసత్పారిజాతవికచ
పుష్పములనంగఁ గరకలు భూమిఁబడియె॥ 224

క॥ మండితవనభృన్మదవే దండలసద్గండరీణదానముక్రియ ను
ద్దండగతివృష్టిగురిసె నఖండముగాఁ బాము ప్రేలఁగట్టినలీలన్॥ 225

సీ॥ తతబహిస్థ్సలకృతాంచితతపస్సామ్రాజ్య
యతికోటి యమృతాప్తి నతిశయిల్లె
వర్ణనీయాఖిలవనకదంబంబులు
పరిపూర్ణఘనపుష్పభరములయ్యె
సురుచిరసారసాకరసమూహంబులు
స్థిరకమలోల్లసచ్ఛ్రీలఁదనరె
కమనీయసానుమత్కటకభూభాగముల్
శంబరాడంబరోజ్వలములయ్యె
సాంద్రసేతూన్నతతటాకసముదయంబు
భూరిజీవనజాతవిభూతిఁదనరె
ధరణి నేమనిచెప్పఁ దత్సమయమందు
సరవి శ్లేషార్థరతులు నైజంబెకాఁగ॥ 226

తే॥ కర్షకహలాగ్రభేదనోత్కటకఠోర
రత్నగర్భాంతరోద్వాంతనూత్నగారు
డాశ్మసంతతులనఁగ సస్యాంకురములు
నవ్యరేఖానుగతులఁ గానంగఁబడియె॥ 227

తే॥ నారదాగమవేళ స్వాంతము లిగుర్చె
సత్కదంబంబులకు ధరాస్థలమునందు

నారదాగమవేళ స్వాంతములిగుర్చు
టలు నిజంబెకదా సత్కదంబములకు॥ 228

క॥ గురుతరపదగమ్యములై సరవిఁ నవరసగభీరశబ్దాకర్ణ
స్ఫురణల సరస్వతులుతగ స్థిరనపుఘు సరస్వతీవిశేషములొదవఁ॥

ఉ॥ స్ఫారములయ్యెసస్యము లసారములయ్యెబకావళుల్, వృథా
ధారములయ్యెహంసము లుదారములయ్యెనదుల్, సుగంధవి
స్తారములయ్యెగేదగులు, సారములయ్యెనుశాద్వలప్రబల్
త్రోరములయ్యెమాలతులతోఁటలు వార్షికవేళ భూస్థలిఁ॥ 230

వ॥ మఱియువర్షాకాలంబు మందీకృతనిఖిలప్రకాశంబయ్యు నమందీకృతశిఖిప్రకాశంబై విద్యోతమానఖద్యోతప్రకరంబయ్యు నవిద్యోతమానఖద్యోతప్రకరంబై స్ఫుటనవామోదమేదురరాజీవంబయ్యు నస్ఫుటనవామోదమేదుర రాజీవంబై విభ్రాజమానాభ్రసౌందర్యంబయ్యు నవిభ్రాజమానాభ్రసౌందర్యంబై యర్జునకదంబవర్ధనంబయ్యు ధార్తరాష్ట్రికదంబవర్ధనంబై విజృంభితమహాశరంబయ్యు నఖండహరిముఖరవముఖరితదిఙ్ముఖంబై మహోత్పలాకరసదాప్రేక్షణీయమహోత్పలంబునుజీమూతన మాశ్లిష్టజీమూతంబును జీమూతవాహనహరిన్మరుత్ప్రగంపరావిరాజితంబునునై యొప్పారె. నప్పు డప్పుడమితేసిపట్టి బహిఃప్రదేశంబుల నిశ్చంచలుండై తపంబుసేయుచుండె నంత॥ 231

—♦ శరదృతువర్ణనము ♦—

క॥ ధారాధరాగమంబుఁ భూరిస్థితిగడచె, నిఖిలభువనశ్రేణి
స్ఫారానందకరములై। శారదదినములుపొసఁగెఁ జారువిభూతిఁ॥

సీ॥ సానుమత్తుంగాగ్రసంస్థితవరనీల
కంఠవధూ కలగానముడిగె
కాండభృద్వేష్టితాఖండరుగ్మండల
ప్రకటవిద్యుల్లతాప్రకరమణఁగె

భవ్యనీలప్రభాభాసమానానూన
వితతఘనాఘనోన్నతి తొలంగె
కూలంకషాభంగ ఘోషణోద్యద్భంగ
నిరుపమవాహినీగరిమ దూలె
తే॥ చిత్రనిస్తంద్రసాంద్రరుచిరప్రకీర్ణ
జంభభిత్కార్ముకాంచద్విజృంభణంబు
సమసె సంతతభాసురోత్సవములగుచు
లాలితములైన యాశరద్వేళలందు॥ 233

మ॥ అలరెన్ శారదవేళలన్ ఫలితసస్యాయాతనీడోద్భవా
వళిసంతోష్యదభీక్ష్ణరమ్యతరశుంభత్సిధ్వసైకప్రదో
జ్జ్వలసష్టాపదకంకణాకలితమంచప్రాంతరస్థాంచదు
త్పలగంధీజనశస్తహస్తతల విభ్రాజచ్ఛపేటార్భటుల్॥ 234

సీ॥ భంజితాంతరఖేదరంజితేందిందిర
శింజితాంచత్కుంజపుంజములను
లలితార్భకానిలచలితాగమాంత వి
గళితాసవోద్యానతలములందు
రాజితాబ్జాసనభ్రాజితాంసలహంస
కూజితోద్వత్సరిత్కూలములను
నింద్రాశ్మవైడూర్యచంద్రోపలప్రభా
సాంద్రామితోత్తుంగసౌధములను
సరసచతురవచోవిలాస రస హాసవ
నవ్యపరిరంభణామోదభవ్య సద్వి
హారకేళీవినోదవిస్ఫారగతుల
సతులుపతులొప్పి రా శరత్సమయమందు॥ 235

సీ॥ జయశబ్దపూర్వకోచ్చైస్స్వనంబున మేలు
కొలుపులు వైతాళికులువచింప

మనవులు తగఁ జెప్పుకొనవచ్చి మందిరాం
గణభూమి నిర్జరుల్ కాచియుండ
నీళాదికామినీనికురుంబములు పూర్ణ
కనకకుంభంబులు ఘనతఁ దాల్ప
గార్యభారము పూను కర్త్రాయితంబుగ
సైన్యాధినాథుఁ డెచ్చరిక నిల్వ

నిద్ర మేల్కాంచి కలశాంబునిధికుమారి
కలికిచూపులు తననేత్రకమలములకు
భవ్యశకునైకకల్యాణభరములొసఁగ
శౌరి కర్చాండె నా శరత్సమయమందు॥ 236

సీ॥ ధర రత్నగర్భయౌ టీరువంద లోనుండి
వెడలిన మగరాల వెలుఁగులనఁగ
హరి మేలుకొను శుభాహములని నిర్జరుల్
గురిపిన సురశాఖివిరులనఁగ
బహుకళాధ్యుండైన పట్టిగన్గొని వెల్లి
విరిసిన కలశాబ్ధి తరఁగలనఁగ
అజుఁడు మానవులకు సృజియించినట్టి మేల్
తెలిచల్వపైగిణివలువలనఁగఁ

గనఁ దనర్చె సురౌఘము కమలనాభు గర్భ
వనజభుగ్వాతభుగ్వర వాగ్విళక్షు
రుగ్విషమదృగ్విశదగు కన్దదృగ్విశాల
కోమలస్ఫూర్తులను తెల్లుగుంపులపుడు॥ 237

క॥ పంకంబులిగిరి కన్నులు। పంకములయ్యెఁ సుగంధబంధురవికస
త్పంకేజరజఃపాళీ। సంకీర్ణములగుచుఁ బిదప శారదవేళన్॥ 238

సీ॥ ఘనసార లామజ్జక లవంగసలిలముం
                    తస్నీమఁ జల్లఁగాఁ ద్రావిత్రావి
బంధురసౌరభ్యపాటీరపంకంబు
                    లలిఁబూసుకొనఁగంగ నలఁదియలఁది
మాలతీసుమమిళన్మహితతల్పంబులఁ
                    బూర్ణవిభ్రాంతిచేఁ బొరలిపొరలి
మధుకరశుకపికమధురకోలాహల
                    స్వనములు చెవిసోఁక వ్రాలివ్రాలి
భాసురమనోజ్ఞనర్మగర్భప్రశస్త
వచనరచనల జీవితేశ్వరవితతికి
బరఁగ సకియలచేఁ జెప్పిపంపిపంపి
విరహిణీలోక మొప్పు నవ్వేళయందు॥ 239

వ॥ మఱియు నా శరద్వాసరంబులు సల్లలితభిల్లహల్లకపాణీసంగతసంగీతజాతచేతోమోదవిస్ఫురద్గూఢపాన్మిళిత లలితమలయవలయపటీరతరునికరసుకరబంధురసుగంధధురంధరమంధరగంధవహాస్తనంధయపరంపరాపరికంపమానకబంధజాతసౌగంధికబృందనిష్యందమానమధురమధురసపారణపరాయణ రంగద్భృంగీసంగీతరవానుషంగ చక్రాంగరథాంగ విహంగకులకోలాహలవిరాజమాన నాళీకాకరతీరనితంబినీనితంబబింబవిడంబమాన సాంద్రచంద్రాతపసదృశాఖండపాండుర శీతలసికతాతలంబులవలనను, సికతాతలంబుల సుస్నాతులై సిద్ధాసనంబుల నుండిమంత్రలయహఠరాజయోగంబు లనుష్ఠించుయోగీశ్వరులవలనను

నీశ్వరార్పణమనస్థైర్యోర్వీగీర్వాణకృతాభిరామహోమధూమాక్షు
తాంతరిక్షవీక్ష్యమాణాఖండ పాండుర కాండభృన్మండలాదభ్రశుభ్రేత
రచ్ఛాయాచ్ఛటాచ్ఛురిత స్వచ్ఛతర పునరాయాతప్రావృడ్జీమూతవిభ్ర
మతాండవకేళీవిలోలశిఖండిప్రకాండంబుల వలనను గాండజాతషండ
వికాసలక్ష్మీవిమోచనంబులై జీవంజీవదంపతిమనఃప్రమోదకరంబులై
మందారకుందారవిందారి శేఖరశతానందసుందరీసుందర ప్రభాభాస
మానంబులగుచు బ్రహ్మాండకరండంబునకు వెండినీటిపోతభాతిం దగు
పండువెన్నెలవలనను దపనహిమాంశువంశ సంభూతవిశ్వంభరాకాంతా
కాంతదంతావళశ్రవణకోటరబాధిర్యవిరచనానూనప్రభుస్థాన భేరీధయం
కరభాంకార రవాకలిత తదీయమాతంగతురంగశతాంగవీరభటోద్వేల
కోలాహలంబులవలనను శతపత్రతులసీదళపున్నాగకరవీరమాలతీచంప
కమాతులుంగంబుల నకలంకమానసాంబుజులై సహస్రనామంబు లుచ్చ
రింపుచు లక్ష్మీనారాయణోమామహేశ్వరపూజలొనరించు పుణ్యా
త్ములవలనను దుష్కృతాంధతమఃపటలనిర్భేదన దిగ్వధూటీసీమంత
సిందూరరజఃప్రశస్తతేజోవిరాజమానంబులగుచుం గన్పట్టు కార్తిక
దీపికాచయంబులవలనను గోభూహిరణ్యసాలగ్రామ కన్యాదానాదిదా
నంబులాచరించు వదాన్యులవలనను నత్యంతమనోహరంబులై యొప్పె
నాసమయంబున 24)

సీ॥ కల్పకసంతాన కమనీయతరుచయం
బుద్యానవనములై యుండునెచట
మందాకినీనామ మహితవిఖ్యాతిచే
విష్ణుపదీనది వెలసెనెచట
మొనసిజ్యోతిష్టోమముఖమహాయజ్ఞముల్
చేసినఘనులు వసింతురెచట
గంధర్వసురసిద్ధ ఖచరకిన్నరయక్ష
సంతతుల్ రూఢి వర్తించునెచట

నట్టిస్వర్గంబు నివసితాహావపటిష్ఠ
ఘోరకుంజరవర్గం బుదారసార
ఘోరపరవీరభటరథకుంజరాశ్వ
దుర్గమం బొప్పు భాగ్యసంసర్గమగుచు॥ 241

సీ॥ జంత్రగాత్రంబుల శైలముల్ గరగించు
నప్సరోజనముల కాలయంబు
కలశాంబునిధిఁబుట్టి కప్పు లేక చెలంగు
యుచ్చైశ్రవంబున కుండు నెలవు
కొండల ఱెక్కలు ఖండించు మేటికిఁ
బ్రాభవంబొనఁగూర్చు రాజధాని
అచ్యుతాంశోదితుండైన ధన్వంతరి
సొంపుమై తెచ్చిన సుధకు ఠావు
మహితనీలప్రభాభాసమానచిత్ర
వరవరణసౌధయూథసుందరితరాల
యప్రశస్తము సన్నుంటపప్రకాండ
గోపురము పొల్చు నమరావతీపురంబు॥ 242

ఉ॥ బాపురె యంచుఁ జూపరులు ప్రస్తుతిసేయఁగ నొప్పె లక్ష్మికిన్
గాపురమై సురేంద్రమణిగారుడరత్నహిరణ్యవిస్ఫుర
ద్గోపురమై విదూరభవకుట్టిమనిర్మలనర్మహర్మ్యమై
గోపుర మెన్నఁగా వశమె గోత్రరుణీపతికైన వేడ్కచేన్॥ 243

వ॥ అందు, 244

సీ॥ ఒకవంక మంజుఘోషోర్వశీహేమాది
నిఖిలాప్సరోవధూ నృత్యమొనఁగ
ఒకచాయ గంధర్వనికరకిన్నరయక్ష
సంగీతవిద్యాప్రసంగమొనఁగ
ఒకమూల బలజంభవికటోగ్రిపలలభు

గ్విజయాంకములు వందివితతి పొగడ
ఒకచక్కి సకలధర్మకథావిధానంబు
లవధానమున గురుం డానతీయ
గురుతరాభ్రమతంగజకుంభయుగళ
జిన్మనోహరవృత్తశచీతుషార
కరముఖీస్తన లిప్తసుగంధపంక
సరసరేఖాప్రశస్త వక్షంబు మెఱయ॥ 245

మ॥ శిఖిధర్మాసురపాశివాయుధనదశ్రీకంఠగంధర్వయ
క్షఖగామర్త్యశిఖాకిరీటఘటితాంచద్వజ్రముక్తాఫలా
ద్యఖిలామూల్యమణీఘృణిప్రకరనాట్యారంభపాదోజ్జ్వల
త్సుఖుఁడై యుండె నిలింపనాయకుఁడు చింతారత్నపీఠస్థలిన్॥ 246

వ॥ ఇట్లు కూర్చుండి యాఖండలుండు తన్నృపకుమారాత్యుగ్ర
తపోభంగప్రారంభమన, ఉత్సుకుండై కొండొకతడవు విచారించి॥ 247

ఆ॥ పురుషుచిత్తమనెడి భూరిచంద్రోపల
శకలమునకు జ్యోత్స్న చాననవ్వు
తెలియఁ బంచజనుని ధృతియనువల్లికి
వాయునిహతిగాదె వనితపొందు॥ 248

వ॥ అదియెట్లంటేని, 249

మ॥ భామారత్నము నూర్వశిం గని తపోభంగంబులం జెందినా
రామిత్రావరుణుల్, మహామహిము మేనాబ్జేక్షణం గూడి వి
శ్వామిత్రుండు సమాధినిష్ఠఁ దొఱఁగెం, జర్చించి వేగ్రి రా
సోమాబ్జాననయా తిలోత్తమకునై సుందోపసుందుల్ భువిన్॥ 250

వ॥ కావున, 251

కం॥ అమరీజాలములోనన్। జమరీవాలసమవేణి సౌందర్యోద్య
ద్భ్రమరీలోలేక్షణ వి, భ్రమరీతిం దనరు రమణి రంభయ కాదే॥ 252

వ॥ అక్కాంతం బనిచిన మదీయకార్యంబ వార్యచాతుర్యధుర్యయై

తత్క్షణంబున సిద్ధింపఁజేయువను వేత్రహస్తుల "రంభం దోడ్కొనిర"మ్మని పనిచిన॥ 253

ఉ॥ వారు "మహాప్రసాద" మని వందనముల్ ఘటియించి యేగి వి
స్ఫారమహేంద్ర నీలవరచంద్ర శిలాప్రతిభాప్రభాసమా
నోరురత్నసంఘనుయహర్మ్యతలంబున యక్షసూనుతో
వారక జూదమాడు శుకవాణిని రంభనుగాంచి వేడుకన్॥ 254

వ॥ ఇట్లనిరి॥ 255

క॥ "రంభా! హారాంచితకుచ, కుంభా! లసదూరుహసితకోమలరంభా
స్తంభా! వీక్షణజితమృగ, డింభా! మాపలుకువినుము దృఢతరభక్తిన్
ఉ॥ దేవకులాధినాయకుఁడు దిక్పతి మౌళిచిరత్నరత్నశో
భావృతపాదపంకరుహుఁ డవ్యయలీల సుధర్మయందు సం
సేవితరీతినుండి నినుఁ జిత్తమెలర్పఁగఁ బిల్వఁబంచినన్
దేవరయాజ్ఞఁబూని యతితీవ్రతవచ్చితి"మన్న వేడుకన్॥ 257

వ॥ విని వికసితవదనారవిందయై డెందంబున సమోదానందంబు సందడింప నిజమనోహరుఁడగు నలకూబరునితో నిట్లనియె॥ 258

క॥ "నలకూబర! నను సురపతి
కొలువునకుం బిలువఁబంచె గురుమతిఁబోవన్
దలఁచితి, నే నటుపోయిన
బలువిడియేపనికి వేడ్కఁ బంచునొ వేగన్" 259

వ॥ అనిన విని యత్యంతమోహావిభ్రాంతచేతస్కుండై నలకూబరుండు రంభకిట్లనియె॥ 260

సీ॥ "కమలాక్షి! నీచూపుగమితోడసరిఁబోర
దర్పకుబాణముల్ తలఁకుఁగాదె
విమలాస్య! నీమోము వీక్షించిచూడంగ
సంపూర్ణచంద్రుండు జంకుఁగాదె
చిలుకలకొలికి! నీపలుకులతో వాదింపఁ

జిలుక లేకాలంబు నులుకుఁగాదె
నీలాభ్రవేణి! నీ నెరులతో జగడింప
హిందోళములు భయంబొందుఁగాదె
యిట్టి నినుఁ బాసి మధుధాటి కెట్టులోర్తు
పర్వచంద్రుని కేనెట్లు భంగపడుదు
చిలుకపలుకుల కేరీతిఁ గలఁగకుందు
అళులచే నెట్టు కాలంబు నపనయింతు"॥ 261

కం॥ అని సంమోహా భ్రాంతిని
దనుఁ బల్కెడి ప్రియుని విరహతాపంబాఱన్
గనుగవలనవ్యాలోలఁకఁగ
వనజాననయిట్టులనియె వాక్ప్రౌఢిన్॥ 262

తే॥ "కాంత! నినుబాసియుండిన యంత నిమిష
మబ్ద మబ్దము యుగమును నయ్యుగంబు
తనరుఁ గల్పాంతమయి కాన తడయ నేల
పోయివచ్చెద దయయుంచు భూరిగతిని"॥ 263

వ॥ అనిన నలకూబరుండిట్లనియె॥ 264

సీ॥ "పండ్లుగొఱ్ఱుచునుండు బాలకీరములతో
బద్మాక్షి! యేమంచుఁ బలికెదొకొ
కన్ను లెఱ్ఱఁగఁ జేయు కలకంఠములతోడ
ఘనసారగంధి! యేమనియెదొకొ
వైషమ్యగతినున్న వనజాస్త్రశరముల
తోడఁ జేడియ! యేమి చెప్పెదొకొ
మటగప్పుచువచ్చు మలయానిలంబుతో
సీమంతినీ! యేమి చెప్పెదొకొ
నన్ను నేఁచంగవలదని సన్నుతించి
మీనకేతను శ్రీపాద మాననెట్టి

పోయి వేవేగ రమ్ము సంపూర్ణపూర్ణ
మానిశాకాంతవిభ్రాజమానవదన!" 265

వ॥ అనినఁ బ్రియునకుఁ బ్రియంబుదోఁప రంభ యిట్లనియె॥ 266

క॥ "చిలుకల గూఁటను వేయుదు। కలకంఠుల నడవిపాలుగాఁ జేతును హా
వలరాజు శరంబులకున్। వెలచేసి శమింతు, గాలి వెగ మఱంతున్ ॥ 267

క॥ అటుగాన నీదుమదిలోఁ
కొటిలక యుండు,, మని చెప్పి ప్రియము లారన్
దటుకునఁ గంకణఝణఝణ
పటురావములొలయ మ్రొక్కి పాణియుగము చేన్॥ 268

ఉ॥ కేవిదలిర్పవిట్టులఁ బటీరసుగంధి తగంగ మ్రొక్కినన్
వావిరి గుబ్బి యెత్తి కరుణన్ మనసారఁగఁ గౌఁగలించి సం
భావనఁ జేసి విడ్కొలుప బంధురహాసవిభాసితాస్యయై
జీ వనజాయతేక్షణలు చిత్తమెలర్పఁగఁ దన్నుఁ గొల్వఁగన్॥ 269

తే॥ మందయానంబుఁ గోడ నామందయాన
యంతిపురమున కేగి యత్యంతహర్ష
మేర్పడఁగ వేడ్కమైఁ దాను సింధువదన
లలరఁ బన్నీటఁ బోలుపొంద జలకమాడి॥ 270

ఉ॥ రంగుమెఱుంగుబంగరుచెఱంగులచీనిసుణాంగుగట్టి చ
క్కం గనుబోగలందు నెఱిఁగాటుక రేకలు దీర్చి క్రొజ్జడన్
జెంగలువల్ ధరించి ముఖసీమ మృగీమద రేఖదీర్చి చ
న్నుంగవమధ్యభాగమున నూతనహారములన్ ఘటించి యు
ప్పొంగుచుఁ బైరిణీరవిక పొల్పుగఁ దాల్చి ముదంబెలర్పఁగన్॥ 271

క॥ మాణిక్యమండితోజ్జ్వల, వీణామర్దనముఖ ప్రవిమల మనోజ్ఞా
నూనసుసాధనసంచయ, పాణులగుచుఁ గొంద ఱోలిఁ బఱతేరంగన్

వ॥ అచ్చటఁ గదలి, 273

* రంభ యింద్రసభకు వచ్చుట. *

సీ॥ తనయాన గాంభీర్యమును గాంచి గజములు
లీలతో నిద్దుర లేక యుండఁ
దనయూరుయుగముతోఁ దార్కొనియరఁటులు
పరఁగంగ నాకులపాటునొందఁ
దనవృత్తగురుపయోధరకుంభములు గాంచి
చక్రములో జడవృత్తి సంభ్రమింపఁ
దనకన్నుఁగవఁ గాంచి తలఁగిసారంగముల్
భూరివనస్థలిఁ బూరిగరవఁ
దనదుమోహనమూర్తి సాంద్రరుచిరేఖఁ
గాంచికనకంబునిరుగాఁ గరఁగుచుండఁ
దనదుముఖకాంతిఁగనుగొని తామరసము
లులికితమ్ములనఁగను గొలిచియుండ॥ 274

సీ॥ కమనీయతపనీయకరకంకణధ్వనుల్
ఝుణఝుణఝుణఝుణఝుణయనంగ
మాణిక్యనిర్మితోద్యానఘంటాతతి
ఘణఘణఘణఘణఘణయనంగ
లలితతాటంక కిలాపకాంతిచ్ఛటల్
ధగధగద్ధగధగద్ధగయనంగ
గురుపయోధరకుంభ వరణాంశుకప్రభల్
నిగనిగన్నిగనిగన్నిగయనంగ
జనియె సురపతియాస్థానసదనమునకు
లలితమన్మథసామ్రాజ్యలక్ష్మియనఁగ
నెసఁగఁజరియించు శృంగారరసమనంగ
రమ్యకుచకుంభ లాస్యసంరంభ రంభ॥ 275

క॥ అనిమిషనగసమకుచయుగ
ననిమిషలోలాయతాక్షి నాశ్చర్యమునన్

గనుఁగొనుసురకోటులకవు
డనిమిష భావంబు సౌఖ్యమాపాదించెన్॥ 276

మ॥ చని వేవేగ జొహారుచేసి తనలాస్యప్రౌఢి నద్దేవసా
ధునకుం దేటపడంగఁజూపి విలసత్తోషాంచితస్వాంతయై
వనజాక్షీతిలకంబునిల్వఁ గని నవ్యస్మేరసంపూరితా
ననుఁడై యిట్లనె లేఖనాయకుఁ డనూనస్థైర్యవాగ్గుంభనన్॥ 277

ఉ॥ "హాసముచేయు నంచగమి యానము, చిల్కలపిండు కఠరా
భ్యాసముచేయుఁబల్కులల బంతుల గంతులణాచు గుబ్బలు
ల్లాసము మాన్పుఁ గెంపునకు లాలితభూరిసుధాధరోష్ఠ మో
హాసరసీరుహాంఘ్రియుగ! యొప్పగ నీసరిఁబోల్ప శక్యమే॥ 278

క॥ అండజయానా! నీపా! లిండ్లుతలపోసచూడ లీలహసించెన్
బెంగుల కడాసిబంగరు!కుండల మారేడుపండ్లఁ గొండలనెల్లన్॥ 279

క॥ నీచతురత నీలాస్యము!నీచక్కదనంబు సొబగు నీయానమున్
జూచితిమే!కలలోనను!నేచంద్రాననలయందు నిభరాడ్గమనా!॥ 280

సీ॥ అతివ! నీకొప్పుకప్పరసిభయంబొంది
రహి నీలములు తృణగ్రాహులయ్యె
అంబుజాతాక్షి! నీయారుతీరుతలంచి
భోగికులంబెల్లఁ బుట్టకెక్కె
కోమలి! నీచూపుకోపారసితలంకి
హరిణసంచయమెల్లఁ నడవిఁ జేరె
ముదితాలలామ! నీమోముగోమీక్షించి
నీరజాతంబులునీటఁగలసె
నవలతాతన్వి! నీదుయానంబుగాంచి
మత్తగజములు నెమ్మోములెత్తమఱచె
ఏమిచెప్పుదు నీసాటియిందువదన
యహాహా! పదునాల్గులోకంబులందుఁగలదె॥ 281

వ॥ అనిపలికిన నక్కలికిచిలుకలకొలికి కులుకుపలుకుల నమ్మృతంబుచిలుక మొగంబున మొలకనవ్వు లొలుక సురవల్లభునితో నిట్లనియె॥ 282

క॥ "దేవర! ననుబహురీతుల। వేవర్ణింపంగనేల వినుఁడీ మీ సం
భావనచే సర్వగుణ। ప్రావీణ్యముఁ జెందఁగంటి భద్రస్ఫూర్తిన్॥ 283

వ॥ నన్నుఁ బిలువఁబంచిన కారణం బేమి" యనిన నద్దేవతాసార్వభౌముం డిట్లనియె॥ 284

సుగంధి॥ "రాజశేఖరుండనంగ రాజుపొల్చు భూమి నా
రాజశేఖరాత్మజుండు రాజితప్రకాశుఁడై
రాజశేఖరుంగుఱించి రమ్యనిష్ఠచే సుధీ
రాజశేఖరుల్ గణింప రత్నగర్భనుండెడిన్॥ 285

వ॥ అట్లుగావునఁ దదీయకార్యనిర్వాపణావార్యచాతుర్యగాంభీర్యలావణ్యతారుణ్య కళావిభ్రమ విలాసలక్షణ విచక్షణవగు నిన్నుఁ బిలువఁబంచితి, నీకుఁదక్క వేఱొక్కచక్కెరబొమ్మచేఁ దత్ప్రయోజనం బసాధ్యంబు గావున మదీయవచనంబుఁ దప్పక తపోభంగంబు సేయవలయు, నీనేర్పుమాత్రముకదా? ఆగోత్రాకాంతపుత్రుండు పారియాత్రగోత్రపరిసర వనాంతరంబున నున్నవాఁ"డని పలికి మఱియు నిట్లనియె॥ 286

క॥ "చంచలనయనా! యిప్పని। కొంచెంబనిమదినిజూడకుమి,యెట్లనినన్
చాంచల్యరహితధైర్యో। దంచితహృత్సాహసుం డతండు తలంపన్॥

—రంభను ''శతకవచునితపస్సుభంగముచేయు" మని
యింద్రుఁడుంపుట.—

వ॥ అనినవిని రంభ నూత్నరత్నకంకణఝణంఝణక్వణనశస్తహస్తతలసంఘటితాంశుకపయోధరకుంభయై శుంభత్సంరంభంబుతో జంభవైరికిట్లనియె॥ 288

సీ॥ "ధారుణీధరములనీరుగాఁగరఁగించు

నొకపాటచాలదే యుక్తచరిత!
మించిదారువు లంకురించునట్టులఁ జేయు
నొక మాటచాలదే యురుగుణాఢ్య!
వలరాజునైనను వలలఁబడం జేయు
నొక చూపుచాలదే ప్రకటధైర్య!
మునిసమూహము నెల్ల మోహింపఁగాఁ జేయు
నొక నవ్వుచాలదే యుగ్రచరిత!
గీ॥ పద్మజముకుందహరులకు భ్రాంతిసేయు
నొక్క నాట్యంబుచాలదే యోగివినుత!
రాజనందనుఁడన నెంత రంభకిట్లు
తృణము మేరువుగాఁ జెప్పనేల దేవ! ॥ 289

చ॥ విరసములైనపండ్లు సువివేకముగల్గనివానియొండ్లు సం
గరమునఁగానివిండ్లు బలుకమ్మనినిద్దపుఁదావిలేసిమే
లరవిరిచెండ్లు చక్రములనందముఁ జెందనిబండ్లు పూరుషుల్
బోరివశుఁ జేయలేనివిరిబోండ్లు సురేశ్వర! యేలమొన్నఁగన్ ॥ 290

క॥ మగవాని వశునిజేయని। మగువలసౌందర్యసౌకుమార్యము లేలా
పొగడంగన్నులుచన్నులు। మొగముందగురూపమాటబొమ్మకు లేవే॥
వ॥ అనిన నింద్రుండిట్లనియె॥ 292

సీ॥ "అలనారదస్ఫూర్తి గలఁగదే భామ! నీ
యొప్పారుకీల్జడ హొయలుచూడ
పుండరీకస్ఫూర్తి పొలియదే కొమ్మ! నీ
తెలివాలుగన్నులు తేఱిచూడ
అత్రేయవిస్ఫూర్తి యణఁగదే చాన! నీ
సొగసైననగుముద్దు మొగముఁజూడ
పర్వతవిస్ఫూర్తి పాయదే రమణి నీ
బిగువైన వక్షోజయుగముఁజూడ

రాజనందనుఁడననెంత రాజమండ
లాస్య! త్రైలోక్యమోహనంబైననీదు
మూర్తిఁ గనినంత నేవశవర్తియగుచు
దాసుఁడై కొల్చియుండఁడే తపముమాని 293

వ॥ అదియునుంగాక, 294

క॥ పాటలగంధీ! యమృతపుఁ। దేటలనంబరఁగునీదు తియ్యనిసొలపుం
బాటలముద్దులమాటల। నాటలనాకొమరుమనముహరియింపు వెసన్ ॥

తే॥ సనత గోరంతయాలస్యమునకుఁ దలఁచి
చూడఁ గొండంతపనిచెడుసారిదివిన వె
జగతి "నాలస్యమమృతంవిషం" బనంగఁ
గాన వేవేగఁ గదలుము కమలనయన"॥ 296

వ॥ అనిపల్కి కల్పకల్పితానల్పాకల్పచిత్రాంబరామూల్యమాల్యాదులు బహుమానంబుచేసి పంచిన మించినవేడ్కనచ్చించలేకుఁ గాక టాకొంచలంబుననవ్వునివ్వటిల్లహల్లకపాణులుందానునుదక్షిణంబకదలి.

ఉ॥ నందనపారిజాతసుమ నవ్యసుగంధధురీణుఁడై జనా
నందమిళిందబంధుర నినాదలసత్స్వరదీర్ఘకోర్మికా
బృందవినిర్గతామల కృపీటకణాతిశయావకీర్ణుఁడై
మందకురంగవాహనుఁడు మార్గపరిశ్రమమెల్లఁబాపఁగన్ ॥ 298

వ॥ భూలోకంబునకేతెంచి మాల్యవ ద్వృష్యవ ద్రుతువ ద్ధిమవఁతంబులుగడచి గంధమాదనహేమకూటమహేంద్రశుక్తిమంతంబులు చూచుచుఁ దన్నికటప్రకటలవంగమాతులుంగలుంగతుంగనారంగనారికేళనాగపూగచంపకచందన మాకందమాలతీకుటజకుద్దాలతాలహింతాలతమాలకేతకీవనంబులవీక్షింపుచుఁ దన్మధ్య సల్లలితోత్ఫుల్లహల్లకకుముదకువలయబిసప్రసూననిష్యందమానమకరందపానానంద భృంగీసంగీతవిద్యాప్రసంగరంగత్సరోవరంబులుఁ గనుంగొనుచు నమందానందంబు డెందంబునం గ్రందుకొనఁ జనిచని, 299

ఉ॥ కాంచిరి దేవకాంతలు వికస్వరభాస్వరనీరరుడ్వనీ
చంచలచంచరీకకుల ఝుంకృతినాదసముల్లసర్ఝరీ
సంచయకూటఝాటతట సంజనితోత్కటభూజరాజశా
ఖాంచలసన్నిగూఢ లసదంబుజమిత్రము పారియాత్రముం॥ 300

వ॥ కాంచి తదుపకంఠసల్లలితపల్లవవిచిత్రచారుకోరకరాజమాన ప్రసూనశలాటుఫలగుళుచ్ఛ లతావితానవిభ్రాజితమందారకుందచందన సాలరసాలతమాలఖర్జూరనారంగనారికేళపున్నాగ చంపకవకుళకుద్దాల మాలతీమధూకసల్లకీభల్లాతకజంబూప్రముఖ నిఖిలతరుపుంజరంజితంబగు వనంబు ప్రవేశించి కలకంఠపంచమస్వనంబులు కేకుల కేకారవంబులు కలరవకలరవంబులు హిందోళఝుంకారనినాదంబులు బకకోలాహలంబులు శుకరుతంబులు శారికాకూజితంబులు మరాళమధురమణితంబులు చెవుల పండువులు సేయఁ గొంతతడవు విశ్రమించి చిత్తంబున నిట్లని వితర్కించె. 301

క॥ సురపరివృఢుసంముఖమున।బరునడిపంతంబులాడి పఱతెంచితి నే
నఱలేక వీని విభ్రమ।పగవశుఁగాఁ జేతుననుచు బహుభాషలచేఁ॥

క॥ నాచన్నులగమకంబును।నాచక్కని మొగములీల నాసుందరముం
నాచాతుర్యము బాగును।సూచింపఁగఁ దెలియునిచట సురుచిరఫణితిం

చ॥ "రమణులలోనఁ జక్కనిది రంభ"యటంచనిపల్కు దేవతా
రమణునికల్కిపల్కునకు రమ్యత వన్నియవెట్టినట్లుగా
రమణ మదీయవిభ్రమవిలాసకళామహిమంబుచే మహీ
రమణకుమారు నాదువలలంబడఁ జేయుదు నన్నిభంగులం॥ 304

ఉ॥ రాజకుమారు నెమ్మనము రాజితవజ్రగిరీంద్రతుల్యమై
యోజఁదలిర్చు నిశ్చలతనొందిన గ్రావముచేసి యంతటం
త్మోజముచేసి సత్ఫలముగాఁ దగఁ జేసి సలీల సూనమై
రాజిలఁ జేసి చారుమకరందముచేసి కరంతు నీరుగం॥ 305

వ॥ ఇట్లమ్మధురాధరీతిలకం బయ్యుత్తమతపోనిధిసన్నిధికే తెంచి మహీధరంబుచాదంబున నిశ్చలుండై యున్నఁ గనుంగొని కనుంగొనలనవ్వునివ్వటిల్ల నల్లనల్లనఁ జేరంజని, 306

సీ॥ గవిసెనసడలించి కమనీయవిస్ఫూర్తి
నిగనిగలలరాలు నెఱయఁదుడిచి
తనరుదక్షిణహస్తమున దండమొనరించి
జిగిదేరుమేలిసోయగపుఁగాయ
లపరంజికుండలనపహసించెడిగుబ్బ
కవదాకఁ దంత్రులుకలయదీటి
యొనరుమెట్టులుచక్కనొత్తి రాగవ్యాప్తి
నొనరించి తాళలయోరుగతిని
మంద్రమధ్యమతారనిస్తంద్రరూఢి
వెలయ గీతప్రబంధముల్ చెలువుమీఱఁ
జేతనంబు లచేతనస్థితివహింప
వీణవాయించె లీలాప్రవీణయగుచు॥ 307

క॥ ఆనలినాక్షీతిలకము । గానంబత్యంతసౌఖ్యకరమై ఘనమై
వీనులవిందై వెస బ్ర । హ్మానందంబగుచునలరె నతులితఫణితిన్॥

క॥ మృగములుచొక్కవహించెను
నగములుమిక్కిలిద్రవించె నానాగతులన్
ఖగములువిభ్రమమొందెన్
జగములహా!భూరిచిత్రసంస్థితిఁదనరెన్॥ 309

తే॥ పొంకముగ సారదారువు లంకురించె
చిత్రవై ఖరిఁ జిత్రముల్ జీవకళలు
దాల్చె నేమన వచ్చు నత్తలిరుబోణి
యతులగాంధర్వగీతవిద్యానిరూఢి ॥ 31

వ॥ ఇత్తెఱంగున నామెఱుంగుబోణి తనసంగీతప్రసంగంబుకొంత తడవు సేయాపి మనంబునంగరంగక చట్టుంబోలి యెప్పటియట్టు నిట్టట్టు కదలకయున్న యప్పుడమితేనిపట్టి దిట్టతనంబును మనంబునంబాగడి మగుడి విలాసవచనరచనాచమత్కారలాస్యకేళీనైపుణ్యంబు లేర్పఱించి వేసరి చిత్తంబుత్తలపడ నత్తలోదరి తనపొత్తుకత్తియలతో నిట్లనియె,

* రంభ శతకవచునితపస్సు భంగపఱుపలేకపోవుట *

క॥ "అండజయానా! యీముని। మండను నెమ్మనములీలమది నేచంగాఁ
జండతరస్థాణువో బలు। కొండయొకా కిట్టులుంట కుంభినిగలదే॥ 312

ఆ॥ కలికి! యడవిలోనఁగాసిన వెన్నెల। పగిదియయ్యె నాదుపాటయెల్ల
నకియ! చెవిటివద్దశంఖంబుఁబట్టిన। మాడ్కియయ్యె నాదుమాటలెల్ల॥

సీ॥ జోరీఁగ మందారసుమగళన్మకరంద
మాధుర్యమెఱుఁగునే మధురవాణి!
పరిపక్వసహకారఫలరసమాధురి
శలభ మెఱుంగునే జలదవేణి!
రమణీయసంగీతరసపరిపాకంబు
రాసభమెఱుఁగునే రాజవదన!
పసిబాలుఁ డేర్పడఁ బర్వచంద్రుని కళా
సౌందర్యమెఱుఁగునే కుందరదన!
యిట్టిమూర్ఖుండు నన్నెట్టులెఱుఁగనేర్చు
నెన్నిపల్కినఁగాని యీసన్నుతాంగి!
తపునెయిఁటువంటియెడలకుదివిజనాథుఁ
డనుప మముబోటివారల నలరుబోణి! 314

• రంభ యింద్రుని దూఱుట •

సీ॥ జడదారిమవ్వంపుజవ్వనితోఁగూడి
శాపమొందిన దురాచారిగాఁడ
చేతులతేఁటవోఁ జిడిముడిపాటుతోఁ

గొండలనఱకిన కుమతిగాఁడె
పొలసుతిండుల నెల్లఁ బోరిలో దయలేక
బలునిద్రపుచ్చిన చిలిపిగాఁడె
తనజముదాళికై తపసికన్నియ వేడి
ఘనతఁ బ్రాణముగొన్న కష్టిగాఁడె
పరఁగ గాధేయు నుగ్రతపంబు చెఱుపఁ
బంచి నను రాయిఁ జేసిన భ్రష్టుగాఁడె
యిట్టిదుర్మార్గుఁడనుచు మున్నెఱిఁగి పనుప
నేలవచ్చితి నయ్యయో లోలనయన!" 315

వ॥ అనిపలికి 316

క॥ "ఆడుటొ రాలుగరంగఁగఁ। బాడుటొ చౌశీతిబంధఫణితిఁ రతులఁ
గూడుటొ యీతనితపమును। వేడుకఁ జెఱుచుటలు మనకు వింటే చెలియా!

వ॥ కావున నెప్పటినెలవునకుంబోద"మనిపలికి యక్కలికి చెలువలుగొలువ మఱలిచనియెనంత 318

—శివుఁడు శతకవచునికిఁ బ్రత్యక్షమగుట—

సీ॥ కదలిఁబండినవాఁడు, గాలితిండుల ఱేఁడు
నమ్ముగా సొమ్ముగా నలరువాఁడు
వేలుపువిడిమట్టు వెల్లనిబల్గట్టు
విల్లుగా నిల్లుగా వెలయువాఁడు
చలిమలదొరపట్టి సత్తిపట్టినజెట్టి
యాలుగాఁ జాలుగా నమరువాఁడు
జముతండ్రిజముకోడె చక్కని తెలికోడె
పూవుగా మావుగాఁ బొసఁగువాఁడు
మేలుగలవాఁడు జేజేలనేలువాఁడు
మించువాఁ డల్ల వీనులఁద్రుంచువాఁడు

మీఱువాఁ డెల్లతపసులుగోరువాఁడు
దండివాఁడు విసంపుమేత్తిండివాఁడు॥ 319

క॥ గోపతిగోపతిగోభా। మాపతిగీష్పతిమునీంద్రమానసవినుత
శ్రీపాదాంబుజయుగళుఁడు। మాపతిప్రత్యక్షమయ్యె మానికిఁబ్రీతిన్॥

వ॥ ఇట్లు చేసికంటివేలుపు కట్టెదురంబొడకట్టిన రాచపట్టి పట్టం
జాలని తోషంబున నవ్వృషధ్వజు మకరధ్వజసంహారు పాదపద్మంబు
లకు సాష్టాంగదండప్రణామంబులాచరించి లేచి ముకుళితకరకమలుండై
యిట్లని స్తుతియించె. 321

సీ॥ భూషణీకృతసర్వభూభరణభుజంగ
జంగమస్థావరాంచత్ప్రపూర్ణ!
పూర్ణిమాచంద్రికోదీర్ణనిర్మలకాయ!
కాయజాఖర్వ దుర్గర్వహరణ!
రణకళావిభవ నిర్దళితగజాసుర!
సురలోకవిస్తులసుభగదక్ష!
దక్షకన్యాపయోధరమనస్సంచార!
చారణగేయ భాస్వత్ప్రతాప!
భావనిశ్చయముక్త విపక్షపక్ష!
పక్షిరాడ్ధ్వజ దివ్యప్రభావబాణ!
బాణగీర్వాణరిపుముఖభక్తవరద!
వరదయాకర! శివ! శర్వ! శరణుశరణు॥ 322

సీ॥ తీరైనకడియంబు తెల్లనిపాముగా
మీఁటినసామి! జోహారునీకు
అల్లిబిల్లగురాణి తెల్లనియేఱుగా
మీఁటినసామి! జోహారునీకు
మొల్లమైఁదనరావు తెల్లనిగట్టుగా
మీఁటినసామి! జోహారునీకు

తేజైనతలపువ్వు తెల్లనిగాముగా
మీఱినసామి! జోహారునీకు
తెల్లతేజీవజీరల్లతెల్లతపసి
తెల్లయేనుఁగురాహుత్తు తెల్లదీవి
యెల్లగలవెల్లుపొగడఁగ నుల్లసిల్లి
మీఱుతెల్లనిసామి! జోహారునీకు॥ 323

క॥ నల్లనివన్నియదుప్పటి। నల్లనిదొరవిడిదిదొనయు నల్లనియాలుర్
నల్లనికుత్తుకగలిగిన। చల్లనిమాతాద్రి! నీకుశరణుమహేశా! 324

వ॥ దేవా!నీవు జగదుద్భవస్థితిలయకారణుఁడవై రాజససాత్త్విక
తామసగుణంబులగుఱియించి తానందగోవిందరుద్రరూపంబుల వర్తిం
తువు, సర్వభూతాంతర్యామివి, సర్వేశ్వరుండవు, పురాణపురుషుండవు,
కాలమూర్తివి, ఆదిమధ్యాంతరహితుండవు, అవ్యయుండవు, అక్షరుం
డవు, అగోచరుండవు, ఇట్టినీకునమస్కరించెద"నని పల్కి మఱియు॥ 325

సీ॥ "శ్రీకరద్యోధునీస్నిగ్ధజటాతతుల్
రమణీయచిత్రపత్రములుగాఁగ
రంగదుత్తుంగవిరాజితస్వర్ణదీ
భంగకణములు పుష్పములుగాఁగ
ఘనతరామృతమయూఖప్రాంచదుత్పల
బాంధవఖండంబుఫలముగాఁగఁ
ప్రాలేయభూమిభృద్భవలసద్దేహంబు
వెల్లితపల్లీమతల్లిగాఁగఁ
కలిగిమదభీష్టఫలములుగలుగఁజేయు
కల్పకంబీవయగుచు సాక్షాత్స్వరూప
మునను జనుదెంచినట్టులఁ గనఁగనయ్యె
శస్తగోపతిగోపతి! శరధిశరధి!" 326

వ॥ అనిపలికిన నంతకాంతకు డత్యంతసంతోషస్వాంతుండై తన యమందవచోమకరంద బిందుబృందంబుల నారాజసంక్రందననందను డెందంబునకు నత్యానందంబుఁబొందుపఱచుచు నిట్లనియె, 327

క॥ "తపమునకుమెచ్చితిం గృప। నృపసుత!నీకెద్దియైననిచ్చెదఁ గానఁ
నెపమిడకనీదుకోరిక । చెపు"మననిట్లనియెఁ జంద్రశేఖరుఁగోర్కెఁ॥

వ॥ "దేవా! నిఖిలాభియాతిదుర్లంఘ్యవిరాజత్తేజోవిశేషంబును నఖర్వదుర్వారశాశ్వతైశ్వర్యంబునుసురాసురాభేద్యమానానాస్త్ర శస్త్రవిద్యానవద్యనైపుణ్యంబును గామగమనంబుగా శతాంగంబునుని" మ్మనిపలికి మఱియును, 329

తే॥ "సరవిమాతండ్రి చంద్రశేఖరుఁడు పేరు
గలుగఁజేసెను వెస శతకవచుఁడనుచు
రూఢి నయ్యర్థమున కనురూపముగను
గవచములునూఱొనర్చు నాగాత్రమందు॥ 330

వ॥ అవియును విపక్షదుర్నిరీక్ష్యంబులును నత్యంతగుంభితంబులునుబరశస్త్రాభేద్యంబులునై యుండునట్టుగాఁ గరుణసేయు"మనిప్రార్థించిన నవ్వరంబిచ్చి చిచ్చరకంటిసామి తననెలవునకుంజనియె నంత, 331

తే॥ శతకవచుఁడటఁ జాసి విశ్రుతసమస్త
విస్తులైశ్వర్యయుక్తుఁడై నిజపురంబు
కేగి యత్యంతవిభవమహేంద్రుఁడగుచు
నుండి దిగ్రాజనికరంబు గండణంచె॥ 332

వ॥ ఇట్లు దిగ్విజయంబుచేసి, 333

సీ॥ మందరసుందరకందరభూములఁ
కైలాసపర్వతకటకములను
మంజులహేమాద్రిమణిశిఖరంబులఁ
బృథులనందనచైత్రరథములందు

మలయాగనిలయోరుమలయజచ్ఛాయల
రాజితోద్యానాంతరంబులందుఁ
కాంచననవరత్నకలితహర్మ్యములందు
సలలితకృతకాద్రితలములందు
సారసోత్పలకల్హారషండహారి
భూరిశృంగారకాసారతీరములను
గామగమనశతాంగంబుగడఁకనెక్కి
ప్రేయసియుఁదాను విహరించుఁబ్రియమెలర్ప॥ 334

వ॥ ఇట్లు యథేచ్ఛావిహారంబుల దినంబులుపుచ్చుచుండెనంత.

—మణికంధరునికథ—

క॥ మణికంధరుఁడనుయక్షుఁడుఘశిరాడ్వైవేయునకునుబరమప్రియుఁడౌ
ధనదునిమిత్రుఁడు వైభవఘనుడై మణినగరమందుఁగాపురముండున్॥

తే॥ అతనిపుత్రిక మహితాపరావతార
మోహినీదేవి త్రైలోక్యమోహనాంగి
తతనిరీక్షణమాలికాజితకురంగి
శ్రీహరికుమారు వజ్రాంగిమోహనాంగి॥ 337

ఉ॥ చక్కని మేల్మికుందనపసల్ సరిపాలుగఁదూచి నిద్దపుం
జుక్కలతేనిచాయలొగి సొంపుగనందులమేళవించి పెం
పెక్కెడుక్రొమ్మెఱుంగులు పయిందిగఁబాఱఁగఁగమ్మిచేసెఁబో
యక్కనకాంగి నబ్జభవహాటకకారుఁడపూర్వవైఖరిన్॥ 338

తే॥ ఆత్మవిద్వేష విషమాంబకాఖ్యఁదనరెఁ
దలఁపఁదన్నామధేయంబు తననుజెందె
ననుచు నాఱవశరముగ మనసిజుండు
చేసికొనఁబోలు నక్కన్యఁ జిత్రఫణితి॥ 339

సీ॥ ఇరులతో నీలంపుసరులతోఁ దుమ్మెద
గరులతో వెసఁబోరుఁ గురులతీరు

చెండ్లతో మారేడుపండ్లతో బంగారు
గిండ్లతోఁ దివురుఁ బాలిండ్లసారు
చిలుకతోఁ గవురంపుఁబలుకుతో విరితేనె
కాలఁకుతో జగడించు బలుకుసంచు
పూలతో సలువగుత్తాలతోఁ గళ్కువ
జాలతో నిక్కు హాసంబుటెక్కు
ప్రాపు మరుతూపునకుఁ దళ్కుచూపు చూపు
మీఱుఁ జీమలబారుఁ జెన్నారు నారు
రవి యమృతంపుబావి చెంగావి మోవి
ముదితరూపంబు త్రైలోక్యమోహనంబు॥ 340

సర్వలఘుగీతము॥ అవుర!పలుకఁగనలవియె హరిణనయన
బెడఁగునునుజిగిబిగితొడ లొడలు నడలు
మనమునకుఁ దెలియవశమె వనజవదన
ఘనవదనరదనపదనఖములసొబగు"॥ 341

వ॥ అనినవిని "తదనంతరకథావిధానం బెఱిఁగింపు"మనుటయు,॥

క॥ స్వామిరిస్తుత!సద్గుణ భూమీ! భూమిముఖపంచభూతసదాంత
ర్యామీ! చామీకరభ!శ్రీమహిళాకామి! శేషశిఖరస్వామీ!343

సుగంధి॥ జారచోరవీరవార! సారచారువర్తనో
దార! తారహార! హీరతారకోరుకీర్తివి
స్తార! ఘోరభూరివైరి! వారణాతిదారణా!
స్ఫారశూర!ధీరచిత్తసారసప్రచారణా॥ 344

గద్య॥ ఇది...అన్నమరాజాన్వయపయఃపారావార సంపూర్ణపూర్ణిమా
సుధాకర సకలగుణరత్నాకర విద్వజ్జనవిధేయ రమణ
యనామధేయ ప్రణీతంబైన శంతనురాజ
చరిత్రంబను మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

శంతనురాజచరిత్ర.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీమత్కౌస్తుభరత్నో
ద్దామ! ధగద్ధగితభాస్వితశ్రీవత్సాం
కామలరుచిసమ్మిళిత! కో
మలదరహాస! శేషకుధరనివాసా! ॥ 1

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డనుకం
పాన్వితచిత్తుండై యిట్లనియె. 2

మణికంధరునికొమార్తె వనవిహారమువచ్చుట

ఉ॥ అచ్చపలేక్షణాతిలక మంత వసంతము వింతమీఱి రా
నచ్చరలీఁగెబోండ్లఁ బరిహాస మొనర్చు విలాసినీమణుల్
చెచ్చెర నిచ్చ ముచ్చటలు చెప్పుచుఁ దోఁజనుదేరఁ బచ్చరా
గుచ్చులహెచ్చుడాలు వగగుల్కెడి పల్లకియెక్కి వేడ్కచేఁ॥ 3

వ॥ శృంగారోద్యాన కేళీవిహార సంరూఢభావయై చనిచని
ముందర. 4

క॥ వనజాక్షీతిలకంబటఁ
గనుగొనెమాకందకుంద ఖర్జూరలస
త్పనసాశోకశమీవట
ఘనతరతరునికరచిత్రతరమగుదానిఁ॥ 5

వ॥ ఒక్క యుద్దామాభిరామంబగు నారామంబు ప్రవేశించి
కించిన్మధ్య యచ్చట యానంబుడిగ్గి యొక్కచెలియ కైదండగొని
యచ్చటచ్చట వర్తింపుచు. 6

* వసంతఋతువర్ణన *

క॥ "శుకవాణి! చూడుమివ్వని
శుకగేయస్ఫూర్తిఁ జక్రసుందరనియతిం

ప్రకటతరహంసనివ[illegible]
త్సుకవైఖరి నీలవర్ణసాలుగువ [illegible]॥ 7

వ॥ అదియునుంగాక. 8

సీ॥ తావిగుప్పుచునొప్పు మావిగుత్తులచొప్పు
వలిగబ్బిగుబ్బల చెలువుగాఁగఁ
గల్కిచిల్కల సొరుగుల్కుపల్కులతీరు
పొలుపుచూపెడి ముద్దుపలుకుగాఁగ
మదికినింపులునింపు కొదమయంచలగుంపు
డంబైన మందయానంబుగాఁగ
నెలమినీలపుడాలుగలుగు తుమ్మెదజాలు
కప్పుగుప్పెడు గొప్ప కొప్పుగాఁగ
సొగసునులిపచ్చిపగడంపుఁ బొగరుచిగురు
ఠివివిలసిల్లు చెంగావిమోవిగాఁగఁ
గలిగియున్న యవ్వనకన్యవోలెఁ
గాననయ్యెను గనుగొంటె కమలవదన!॥ 9

క॥ సురసాలముగాంచితె చెలి!
సురసాలముగతి నభీష్టశుభఫలదము భా
సురసాలము గనుగొంటివె
సురసాలముకొమ్మలంటి శోభిలెఁగొమ్మల్॥ 10

సీ॥ మన్మథనామసమారూఢినో సుమ
నోబాణసంభృతి నుతులుగాంచెఁ
బురుషాభిధానతఁ బొలుపుమీఱుటనేమొ
శ్యామానుగతమున సంచరించె
నర్జుననామధేయప్రశస్తినో కాశి
కగురువిస్ఫూర్తిచే ఘనతగాంచెఁ

గాంచననగసమాఖ్యనుమీఱుటను బహు
పాదసంగతిగల్గి పరిఢవిల్లె
సురుతరోద్యచ్ఛివాహ్వాయాభ్యుదయమునను
నాగధరభూరివైభవప్రాప్తులుగాంచె"
ననుచుఁ గరమునఁ గరము గీల్కొనఁగఁ జేసి
చెలియ కెఱిఁగించెఁ జిలుకలకొలికియపుడు॥ 11

వ॥ ఇత్తెఱంగున సమ్మోహనాంగి కురంగమదగంధబంధురప్రహర్షార్ణవంబు వెల్లిగొన నయ్యారామాభిరామమహీరుహవిశేషంబులు ముద్దుచెలియ కెఱింగింపుచుఁ బంకజాక్షు లిరువంకలఁ గొంకులేక సేవింప నచ్చటచ్చట వర్తింపుచు వనలక్ష్మి తమరాకల కలరి యడుగులకు మడుగులుపఱచినకైవడిఁ బుడమి నెడలేక నిండిన గొప్ప కప్పురంపుఁదిప్పలపై నుప్పరవీధిగప్పుకొని యొప్పులుగలతావులు గుప్పుచు విప్పుగల పూవుచప్పరంబుల యిమ్ములఁ గొమ్మల తోరమ్ములగుకుచమ్ములఁ బోలుపఱచుచుఁ దఱచు ఫలమ్ముల విఱ్ఱవీఁగు కొమ్మలుగల నిమ్మలు గనుంగొని సంతసిల్లుచుఁ గొదమతుమ్మెదకదుపులరొదలఁ బొదలు పొదలమొదల వదలక యల్లిబిల్లిగ నల్లికొన్న మొల్లంపు టల్లికల కుల్లసిల్లుచుఁ బాలకడలిపట్టి తోఁబుట్టుచట్టుల గట్టిగఁగట్టిన మెట్టుల నిట్టట్టు గొట్టుపడక నెట్టన గట్టుననుండి బోరనం బాఱు పూవుఁదేనియవాఁకలు చొచ్చి విచ్చలవిడి విడివడిన పచ్చవిల్తుని మదపుటేనుంగుగుంపులపెంపున నీదులాడు బోదరాయంచలంగాంచి వంచించి పట్టందలంచుచు విహరించుచున్న సమయంబున, 12

శతకవచుఁడు వనమునకువచ్చుట.

క॥ రతిపతిసంహారదత్తో, న్నతచారుశతాంగమెక్కి నానాశిలలం
జతురతఁ ద్రోవ తిఱంపుచు, శతకవచుం డేఁగుదెంచెఁ జయ్యననటకున్॥

తే॥ ఏగుదెంచితదారాను మెల్లచోట్లు
గాంచి ఘనరోహిణీకాంతకాంతరత్న
సంకలితభూరివేది విటంకములను
నిలిచినిలిచివిహారంబు సలిపిసలిపి॥ 14

వ॥ అంత నొక్కయెడఁ దారకామధ్యగతయైన చంద్రరేకవిధం
బున సఖీనికరాంతస్థితయైన యమ్మోహనాంగి మనోహరాంగినిం గనుం
గొని వినిశితశంబరాంతకనిర్ఘాతసంఘాతోపమానవిభ్రాజమానప్రసూన
శిలీముఖబాధ్యమానమానసుండై నితాంతచింతాకూపారాంతర్నిమ
గ్నాంతరంగుండగుచుఁ దనలోనిట్లనియె॥ 15

క॥ "ఈలోలేక్షణ మరునిల్లాలో లేకెన్నిచూడ నచ్చరలేప్రో
యాలోకా దీనికిపరి భూలోకమునందుఁబోల్పఁ బోలఁతులుగలరే॥

సీ॥ చక్రపరీహాససౌందర్యమునమీఱెఁ
గలికికుచంబులు కటితటంబు
కమలవిదూరహఃక్రమమున నొప్పారెఁ
గనకాంగి నెమ్మోము కన్నుగవయు
కాంచనవ్రీడాకృదంచితస్థితిమీఱె
నలినాస్యమైజిగి నాశికంబు
పున్నాగసాధ్వసస్ఫూర్తిఁ దోఁగనుపట్టె
నంగనయానంబు నారుతీరు

భాసురతరప్రవాళవిభ్రాజమాన
గతినలరెఁ గొమ్మకరములు కావిమోవి
యౌర! యీతన్విఁ గనుగొన్న నతనుఁడైన
మోహవారాశిలోపల మునుఁగకున్నె॥ 17

సీ॥ తమ్ములమీఁదటఁదనరారుచున్నట్టి
కమలగర్భంబులఁ గమలగర్భ

ములమీఁద సనఁటుల లలి ననంటులమీఁద
మేదిని మేదినిమీఁదఁ బొన్న
విరి పొన్నవిరిమీఁదఁ దరఁగలుతరఁగల
మీఁదను జాళువామేనిగిండ్లు
వానిపై వలమురి వలమురిమీఁదను
విండ్లు నావిండ్లపై విధుని విధుని
పై మొగులు తగుల్కొనఁజేసి పద్మభవుఁడు
పొసఁగఁ గ్రొమ్మించుమించుగఁబొదలి తనదు
శిల్పవైఖరి దెలియంగఁ జేసినట్టి
ప్రతిమగాఁబోలు సిద్ధమీ పద్మనయన॥ 18

సీ॥ అబ్జాక్షికటిచక్ర మాక్రమింపఁగఁగల్గ
నవనిమండల మేలినట్లుగాదె
కుసుమకోమలి కుల్కుగుబ్బలు చేపోఁక
నల్ల మేరువునందినట్లుకాదె
అంగనమోవి నొక్కంగఁగల్గినను ది
వ్యాహారమబ్బినయట్లుగాదె
పూఁబోణినెమ్మను పొదలిపట్టగఁగల్గఁ
నమితకాంచన మబ్బినట్లగాదె
కాన యీముద్దుగుమ్మ యీకలికిచిలుక
యీజగన్మోహనాకార యీకుమారి
యీమనోహరసౌందర్య యీలతాంగి
నన్నుఁగృపఁజూడ భాగ్యంబునాదికాదె"॥ 19

వ॥ అని యక్కుసుమకోమలి సౌందర్య సౌకుమార్య చాతుర్య విశేషంబు లశేషంబుగా వేఱువేఱవర్ణింపుచుఁ దత్సమీపమ్మునకేతెంచునవసరంబున॥ 20

కం॥ కనుగొనియె మోహనాంగుని
వనజేక్షణభూరిరూపవైభవజితత
ద్వనజాంబకు వనజాంబక
హాననకృపాలబ్ధతేజు నల శతకవచున్॥ 21

వ॥ అయ్యెడ 22

క॥ అయ్యారె! చెలువనత్తఱిఁ। దియ్యనివిలుఁబూని విరులతెగలశరాళిన్
గయ్యాళిపచ్చతేజీ।యొయ్యారివజీరు తగ మహోద్ధతి నేసెన్॥ 23

తే॥ కంటికిదిసింపనట్టివాఁడంట కందుఁ
డమ్ములనె కొమ్మనెమ్మది హాళిఁ జూచి
యమరఁజెందించె,ధర మెత్తనైనచోట
వరుసఁగలపోయ గుద్దలివాఁడిగాదె॥ 24

వ॥ అంతనచ్చోటఁ దనకోటి మేటిబోటికి వసుంధరాభృచ్ఛత
కోటిధరుంజూపి యిట్లనియె. 25

ఉ॥ "గెంటనిచాయకుందనము గేలియొనర్చెడిమేను నోటలే
యింటిలోనొక్కటేనుగలదేయని తమ్ములనవ్వ నెమ్మొగం
బంటినకందుహస్తములు నమ్మకచెల్లి! మఱెన్నియైన వా
ల్గంటులు వీనిఁజూచినను గంటికి నిద్దురవచ్చునే చెలీ!॥ 26

క॥ కాంతా!యలవియె యీభూ,కాంతుసతో నిష్టగోష్ఠి గడపుచుఁదా నే
కాంతమున నుండఁగలిగిన। కాంతామణిజన్యఫలము గణుతింపంగన్॥

తే॥ కండచక్కెర పూఁదేనె కలయఁగలపి
యజుఁడుచేసిన పీనధారామృతంబు
గుటుకుగుటుకున గుటుక్కునఁ గ్రోలఁగలుగు
దానదేమిమి భాగ్యంబు తరళనయన!॥ 28

తోటకము॥ కంతుజయంతులఁ గాంతుము,తారా
కాంతు వసంతుని గందుము ని భూ

కాంతునితో సరిగానపు పోల్పన్
వింతగు నెంతయు నీరదవేణి! 29

క॥ తొలిజన్మంబుల నేతపములు చేసెనో నిష్ఠ మణులు ముఖ్యాకల్ప
స్థలసంఘటితములగుచున్ జెలియా! యీనృపుని దేహసీమన్ నిలువన్॥

క॥ కొమ్మా! యీకన్నుల యానమ్మా యీనృపుని జూచినది యాదిగ నా
నెమ్మనమునఁ బరితాపము నిమ్మ కెరువు వేసినటుల నెఱసెఁగదమ్మా!

క॥ మకరాంకుబాణపంచక మకటా! నిర్ఘాతజాత మటుగాకున్నన్
సెకచల్లుచు మద్ధైర్యము సకియ! వకావకలు చేయఁజాలునె తలఁపన్॥

ఆ॥ మోహనాంగి! పొసఁగ ముల్లు నాటినచోఁట
గొట్టుగొట్టినట్లు కుమతియగుచు
నన్ను నేచఁజొచ్చెఁ బన్నుగా వలిగాలి
తొలుత వీనిచర్య ధూళిగాను॥ 33

క॥ జాలిం బెట్టఁగఁజొచ్చె నుజాలగ నీశుకపికాళి జలజాస్త్రుబలో
ద్వేలాట్టహాససన్నిభ కోలాహలనాదమిపుడు కోకిలవాణి॥ 34

క॥ అరియరియై శిఖిశిఖియై హరిహరియై యాశుగము మహాశుగమై శం
బరభంజనుండు తగ శంబరభంజనుడై యొసంగె బరిభవము చెలీ!॥

వ॥ అనిపలికి మఱియు నిట్లనియె. 36

తే॥ "అమ్మ నే చెల్ల! భూరిమోహప్రతాప
మంతకంతకు నగ్గలంబై చెలంగ
ఏమిచేయుదునింక నో యిగురుబోణి!
ఎట్లుగానున్నదో కదా యీశ్వరాజ్ఞ॥ 37

వ॥ ఇందిందిరబృందసుందరాలకా! యీసుందరీకందర్పపూర్ణి
మాసుధాధామబింబంబునకు క్షీరపారావారంబునుం బోలిన యన్వా
యంబును, జందనగంధీ! హరిచందనంబునకు సంక్రందననందనంబునుం బో

లిన యీతనిజనకునామంబును, గుందరదనా! కుందంబునకు సౌరభంబు
నుం బోలిన నీని విమలాభిధానంబును, వేఱువేఱ నెఱుంగవలయు” ననిప
లుకుచున్న సమయంబున నన్నరవరకుమారమాకుమారుం డక్కుమారి
సమీపంబునకే తెంచి మృదుమధురవచనరచనాచాతుర్యధుర్యుండగు
చుఁ గంతుని మదదంతివింతందనరు నయ్యింతికిట్లనియె, 38

సుగంధి॥ చంద్రసన్నిభాస్య! యేను జంద్రవంశజాతుఁడన్
జంద్రశేఖరావనీశచంద్రు కూర్మిసూనుఁడన్
జంద్రశేఖరోల్లసత్ప్రసాదలబ్ధతేజుఁడన్
జంద్రికాబ్జహారహీరచారుకీర్తిఁ గుంతుఁడన్॥ 39

తే॥ శతకవచుఁడంద్రు నాపేరు జగతియందు
చల్లకనివచ్చి ముంత దాచంగనేల
యేను వచ్చిన కార్యంబు నెఱిఁగికొనుము
నిజము చెప్పెద నుత్ఫుల్లనీరజాక్షి॥ 40

శా॥ నీలావణ్యము నీకళావిభవముల్ నీవిభ్రమాకారముల్
నీలాలిత్యమనోజ్ఞయౌవనము హా! నేఁగన్నమాత్రాననే
బాలా! పుష్పధనుర్విముక్తవిలసద్బాణావళిన్ మద్ధృదు
ద్వేలాప్రాభవమెల్లమాఱ్చెమరుఁ డుద్రేకప్రతాపోగ్రుఁడై॥ 41

కం॥ వనజానన! నీచూపులు నను సోకినయంత మదను నారాచంబుల్
తనువున నంటెను గొమ్మల! కనుసన్నల మెలఁగుఁగాదె కాముని శరముల్।

తే॥ ఎంతఘాతకుఁడకట! లతాంతకుంతుఁ
డతని శరములు సూనంబులనుట దగదు
కనుఁగొనఁగ ధాత చేసిన కమ్మపూల
పేరిట నెసంగు బలువైన పిడుగులగును॥ 42

మన్మథదూషణ

తే॥ మామగారిని గురుకాంతమరఁగఁ జేసి
యగ్రజుని గూఁతునంటుకొనట్టుచేసి
కోర్కెఁ బెదతండ్రి మునిపత్నిఁ గూడఁ జేసె
నిట్టికంతుఁడు నన్నేల యేచకుండు"॥ 44

వ॥ అని పలికి॥ 45

ఉ॥ "కన్నియ! నిన్నుఁ జూడ నరకాంతవిధంబుకనంగరాద హా
కిన్నరకంబుకంధరవొ, కింపురుషాంబుజపత్రనేత్రవో
పన్నగభామవో, దివిజపల్లవపాణివో, యక్షకన్యవో
యున్నదియున్నయట్టుతగ నొప్పుగ నాకెఱుఁగంగఁ జెప్పుమా॥ 46

క॥ తలిదండ్రు లెవ్వ రెచ్చట! నెల విచటికి నేల రాక నీవిధ మొల్లన్
బాలుపుగఁ దెల్పుము మధుకరాళులమేచకవేణి! పూసగూర్చినగీతిన్॥

• శతకంఠుండు మణికంధరుకొమార్తెను వర్ణించుట •

సీ॥ తరలాక్షి! నీమోము తామరసంబని
గెంటక ద్విజరాజు నంటరాదె
కనకాంగి! నీయూరు కస్తూరిచాలని
పన్నగాఁ బెనుపాముఁ బట్టరాదె
బాల! నీహస్తముల్ పల్లవంబులటంచుఁ
దమ్ములమీఁదుగా దాటరాదె
తరుణిరో! నీగాను తారాపథమటంచుఁ
బరఁగ హరిని జూచి పల్కరాదె
సరసిజానన! నీకటిచక్రమనుచుఁ
గోర్కెభూదేవి నరచేతఁ గొట్టరాదె
సిద్ధముగ నెన్ని బాసలు చేయవచ్చు
సమదగజయాన! రతిరాజుచరణమాన॥ 48

సీ॥ నీడలుచూడనా నిజముగాఁ జెక్కులు
అద్దంబులౌఁగదా ముద్దుగుమ్మ!
మీటఁ గంగునట్లోయి మేలిమిగుబ్బలు
తాళంబులౌఁగదా తలిరుబోణి!
కళలు తేరుచునుండు కలికిముద్దుమొగంబు
చందమామాగదా కుందరదన!
తీయనై యొప్పారు తేటైన కెమ్మోవి
పులఖండమౌఁగదా పుష్పబోణి!
యిచ్చకముతోడ నంతయుమెచ్చులౌలుకఁ
బలుకుటలుగాదునిజమహో భాసురాంగి!
యిట్టినినుగన్న మరుధాటి కెట్టుతాళ
వచ్చుఁ బురుషుల కయ్యయోం వనజగంధి'॥ 49

ఉ॥ భామిని! నీదుకన్బొమలు భావజుసింగిణిమిండ్లు నేత్రముల్
కామునిచిల్కుముల్కులు మొగంబు రతీశ్వరుమామ పల్కులా
హా మకరాంకుఘోటకముల ట్లగుటం బురుషుల్ నిజంబుగా
వేమఱునిన్నుఁజూచి మరువేదనజొక్కరె నీకుదక్కరే" ॥ 50

వ॥ అనిపలికిన విని యామృగమదామోదప్రమోదమోహాతిశ యంబులుగనఁబడ శరద్రాకానిశాకరబింబప్రతిబింబనైసర్గిక శోభావిభాసమానంబగు ముఖంబువంచి మఱుమాటపలుకక యూరకున్నఁ గ్రమ్మఱనమ్మహీపతి యిట్లనియె॥ 51

చ॥ చిలుకలనేతితేనియలు చిల్కెడిపల్కులుపల్క వేల వె
న్నెలదొలకించులేనగవు నీకగునే మరుపొందఁజేయఁ ద
మ్మలసిరిబాపువాని నగుమోమటువంచఁగనేల యయ్యయో!
చిలుకలకొల్కి!నన్నునిటు సేనకు వేఱుగఁజేయఁ బాడియే॥ 52

తే॥ మాఱుమాటాడకటువేయు మారుపువ్వు
టమ్ములటఁదూరిచనియె నాయమ్ములెల్ల

నీయొయారంబుగన్నంత నోయొయారి!
యీవయో నాకుఁగౌఁగిలి యీవదేల॥ 53
తే॥ తియ్యపూదేనియలనిగ్గు తీయఁజాలి
కండచక్కెరలప్పలఁగాసిచేసి
యలరునీపల్కునాఁడఁ బలుకఁదగదె
చెలువ! నీనోటిముత్తెముల్ చిందిపోన॥ 54
క॥ చిలుకలకులుకము పలుకులకలవలనగుముద్దుపలుకు కరుణం జెపుల౯
జిలుకంగఁ జేయరాదే పలుకో కుందనపుబొమ్మ! బంగారమటే॥ 55
సీ॥ ముద్దుగట్టగవచ్చుముద్దుచిల్కల కెల్ల
నేర్పుగాఁబల్కులు నేర్పరాదె
పాదపద్మంబులఁబడు నంచబోదుల
కేర్పడ నడలొగిఁ దీర్పరాదె
వెనువెంటఁబాయని వింతనెమిళ్ళకు
నొప్పుగా నాటలు చెప్పరాదె
ప్రియములుపల్కెడి పెంపుకోయిలగమి
కరుదుగాఁ బాటలుగఱపరాదె
యెద్ది ననుగన్నయంతనే యున్ని వదలి
ముదముదిగనాడి లేనవ్వు మొగము వాంచి
యూరకుండుట కయ్యయో కారణంబు
కొమ్మ! యేమందు నా యభాగ్యంబునకును॥ 56
క॥ నగుమొగము మొగమునందిడి
బిగికౌఁగిటఁబట్టి అవికపిక్కటములునై
జిగికుల్కు నీదుగుబ్బలు
తగనాయెదనొత్తరాదె తాపముదీఱ౯॥ 57
క॥ అంగజుఁడు రతియు నాడెదు
బంగరుబొంగరము లేమొ బటువై కుల్కై

శృంగారరసము కుల్కెడి
నంగనా! నీగబ్బిగుబ్బలంటుదునటవే॥ 58

క॥ ఇంతీ! రతియాడెదు! మేల్బంతీ! నీబంగరుగుబ్బపాలిండ్లహాహా
బంతులు సొంపౌ చేతులఁ జింతింపక పట్టియాడ సెలవీయఁగదే॥ 59

తే॥ పసులపాతరవైతోఁచు కుసుమధన్వ
సైన్యకలకలమునకేను జంకి నీదు
శరణుఁజొచ్చితి ననుఁగావఁజనును నీకు
ప్రాణదానంబు పరమధర్మంబుగాదె"॥ 60

వ॥ అనిపలికి॥ 61

ఉ॥ "లేమ! భవత్సమాగమము లేక యిఁకెట్లుచనంగ నేర్తు నా
హైమవతీమనోహరజటాగ్రతలస్థితబాలచంద్రరే
ఖామహితాతపాక్రమితకందరరాజితరాజకోరుభృ
త్సీమకు మన్మనోరథముదీరవిహారరమాభిలాషినై॥ 62

తే॥ తరుణి! నీకుచదుర్గముల్ దాపులేక
చందనాచలములకేను జనినయపుడ
తలఁపఁదత్పర్వతోపరిస్థలనిశాంత
గంధవహాకందళములునన్ గలపఁకున్నె॥ 63

ఉ॥ మాటలు వేయునేటికిఁక మత్పుటభేదనమేనుజొచ్చి యీ
హాటకరత్నసంఘటితహర్మ్యతలంబుల రాత్రియామముల్
బోటుకుఁగొల్వ సంతసముఁబొందుచునుండఁగ నెట్లుగల్గునో
పాటలగంధి! చందురుఁడు పాల్పడనాయి కాచియేచెడెన్॥ 64

తే॥ వెలఁది! మత్కేళికోద్యానవీథులందుఁ
బోరినైసర్గికోద్యద్విహారరతిని

జనినయంతఁదదంతరస్థలమయూర
శుకపికానీకములునన్నుఁజుట్టుకొనవె॥ 65

వ॥ కావున భవదీయకరుణాకటాక్షవీక్షణామృతలహరీపూజం
బులవలన మదీయతాపజ్వరనివారణంబుచేసి మన్మనోరథంబుసిద్ధింపంజే
యందగు"ననిన॥ 66

క॥ `లకలరకింతిమోహమున|జిలుగుక వెలఁతిఁగెంగపుచెందమ్ముగులుకన్
కులుకుంబలుకులనమృతము|చిలుకఁ రాసుతునకనియెసిగ్గుగొలంకన్|

క॥ 'రాజకుమార!దివిజ|ద్రాజకుమారరతిరాజరాజద్రజనీ
రాజకుమారకుమార|శ్రీజయసౌందర్య!మచ్చరితమొగివినుమా॥

క॥ మణిపురమనుపురిభూపతి|మణికటకకలాపవిలసితయగునా
మణినగరమేలుచుత్తము|మణికంధరుండనెడివాఁడు మహితప్రీతిన్॥

క॥ ఆ మణికంధరునకుఁద|ద్భామామణియైన కమలపాణికి సుతనై
ప్రేమన్ బుట్టితి నన్నా|న్మామమువిను మోహనాంగినరపతితిలకా॥ 70

వ॥ వనవిహారాభిలాషిణినై చనుదెంచితి, వీరలు మదీయసఖీ
జనంబు"లనిపలికి యక్కలికి తనవలపుతెలుపక మఱుఁగువెట్టి చిలుక
రాతువిరి చిలుకుములుకులకఘుకు రాట్తిలకున కిట్లనియె॥ 71

క॥ తలిదండ్రులయాజ్ఞను నే|మెలఁగుట మదితలఁచెఁ గింక మీనాంకశరో
జ్వాలతాపయుక్తినన్నిటు|పలుకఁగధర్మంబెనికుఁ బార్థివతిలకా!॥ 72

వ॥ అదియునుంగాక॥ 73

క॥ ప్రబలులుధరణీనాయకు|లబలలమేమెన్నిచూడ నట్లగుటనిలన్
బ్రబలులతో సాంగత్యం|బబలలకుఁ దగునెచేయ నవనీపాలా!॥ 74

క॥ పురుషులు మాయాశీలురు
పురుషులుచాంచల్యగుణులుః పురుషులుకుటిలుల్

పురుషులు సత్యవిహీనులు
పురుషులనమ్మంగరాదు పొలఁతులకెందున్ ॥ 75

వ॥ అది యెట్లంటేని॥ 76

సీ॥ అడవిడింపఁడె రాముఁ డతిగర్భదుర్భరా
విర్భావవైభవాన్విత సీత
చంపబూనఁడె హరిశ్చంద్రభూమీంద్రుండు
సాంద్రసద్గుణవతిఁ జంద్రమతిని
చీరెచించుక నిద్రఁజెంద నలుఁడుపాసి
పోవఁడా సద్గుణ భూమిపైని
కాఠిన్యచిత్తుఁడై ఖండింపఁజేయఁడే
రేణుక జమదగ్ని మౌని పూని
అగ్నిదేవునినాక్షిగానటువరించి
ముగ్ధలౌ కామినుల నిట్లుమోసగించి
మర్దశలనొందఁజేసిరి నిర్దయతను
పురుషులకు సత్యమెచ్చటఁ బోల్పఁగలదె॥ 77

క॥ మనమునఁ దావలచినచోఁ
జనువిచ్చుంజెనటియగుచు సరసతనాత్మన్
తనువలచిన నిన్నారం
బునఁజూచును రంభనైనఁ బురుషుండహహా" ॥ 78

వ॥ అని యిట్లుపలికినవిని సౌందర్య శౌర్యతిరస్కృతరమాకు
మారోమాకుమారుండగు రాకుమారుం డక్కుమారికిట్లనియె॥ 79

క॥ కొమ్మా! నామనవినిగై! కొమ్మా నిక్కముగ నీదుకోమలచరణా
బ్జమ్ములుపాయకనీచి! త్తమ్మురువచ్చునటులేను దగఁజరియింతున్ ॥

తే॥ నాదుసంపూజ్యరాజ్యంబు నావిభూతి
నిజము యీశ్వరుసాక్షిగా నీదిసుమ్మి
నీవుపనిగొన్నఁ జేయుదు నేటనుండి
కౌఁగిటనుబట్టినన్నేలు కమలనేత్రి!" 81

క॥ ఓచంద్రబింబవదనా!, యోచందనచారుగంధి! యోతరలాక్షీ!
నీచిత్తము నాభాగ్యము, నేఁజిక్కితిఁ బుష్పచాపునిశితాస్త్రములన్

ఉ॥ ఏగతిఁగాచెదో సరసిజేక్షణ! మన్నన నన్ను నీ"వనన్
దీఁగెమెఱుంగు లేనగవు తీయనిచక్కెరమోవి గ్రమ్మఁగా
సోగమిటారికన్నులను జల్కఁగఁ దేలఁగఁ జూచి యిట్లనెన్
నాగసమానయాన తననవ్యవచోవిభవంబు దెల్పుచున్॥ 83

వ॥ "నరనాయకా! యట్లయిన నస్మద్వచనక్రమంబున నెన్ని దినంబులు మెలంగుదు నన్నివాసరంబులు భవదధీననై యుండుదు, మదీయవాక్యోల్లంఘనంబుఁ జేసిన క్షణంబున నెడఁబాయుదు, ఏతత్కృత్యంబున కొడంబడుము" అనిన రాజనందనుండు సమ్మతించి॥ 84

క॥ మనమున మన్మథు డోహో
యనియార్వఁగఁ బట్టె మృదులహస్తము వీరన్
మణిఘృణిభాస్వత్కంకణ
ఝణఝణితాగణితరణితసంపదనిగుడన్॥ 85

వ॥ ఇట్లు కరగ్రహణంబుఁ జేసి యమందసుమనిష్యందమరందపానానందితమిళిందసుందరఝంకారరవపరిపూరితంబును రోహిణీకాంతాకాంతకాంతమణికాంతఘృణినిశాంతనితాంతసంజాతశీతలోపేతశాతకుంభశుంభద్వితర్దికావిరాజమానంబును నత్యంతరమ్యంబును నైయొప్పు ప్రాంతమంజులనికుంజాభ్యంతరస్థలంబునఁ బూపాన్పుఁ జేర్చి॥ 86

క॥ చెక్కిలిముద్దిడి నిద్దపుఁ జక్కెర కెమ్మోవినొక్కి సారస్యమునన్
జక్కనివలపుచెలంగఁగఁ దక్కకమరుకేళిఁ దేలె ధాత్రీశుఁడొగిన్॥87

క॥ మరు కేళీవైభవమును
డిరవుగ నళిపతులకమహా యింపుఘటింపఁగ
బరివలపులైన కూటమి
కరయఁగ నెన యైన సౌఖ్య మవనింగలదే॥ 88

వ॥ ఇట్లమ్మహీనాయకుం డసమసాయక కేళీలోలాత్ముండై జవ్వనింగూడి యవ్వనిం గొన్ని దినంబులుండి యంత నక్కన్నియం దోడ్కొని తనపురంబునకేతెంచె నంతటఁ దద్వృత్తాంతంబంతయు నెఱింగి మణికంధరకమలపాణులు బహువిధంబులఁ దుఃఖించి రంతఁ దల్లియగు కమలపాణి యిట్లనియె॥ 89

* మణికంధరకమలపాణులు కొమార్తెనుగుఱించి దుఃఖించుట *

క॥ హా కూఁతురా నినుఁ జూడక, యేకరణిం నిలుచుదాన నెట్లోమీఁదన్
నీకొఱకు నోములెన్నియొ నేఁ నోచితి నోచికటి నిన్నుఁ గుమారీ॥ 90

సీ॥ ఆహారమింపుగా దయ్యయో నాముద్దు
కూఁతురు పొత్తునఁ గుడువకున్న
నడవఁగాళ్లాడునే తడబడకనుచాల
ప్రమదంబుతో వెంటరాకయున్న
నిద్దురవచ్చునే నిజముగాఁ గూరిమి
పట్టి నా ప్రక్కలోఁ బండకున్న
నిలువగా మనసొప్పునే కనుమొక్కఁ జోఁ
గనికి కన్నియ దండ నిలువకున్న
ఏమిచేయుదు నింక నేనెందుఁ బోదు
నక్కటా నీమోము లేక శోకాంబురాశి
నెల్లుతరియింతు నాకునింకేదిదిక్కు
బాపురే దైవమా" యని పలువరించి॥ 91

వ॥ మఱియు నిట్లనియె॥ 92

తే॥ "సీతా యను సీదు తండ్రి "యయోధ్యాకుమారి!
రావదే" యని శోకింప రావదేమి?
తల్లిదండ్రులపై నలుక తగునటమ్మ?
వద్దు రావమ్మ తగనీటు గద్దటమ్మ॥ 93

సీ॥ ప్రొద్దుప్రొద్దున లేచి ముద్దుటంచల కాట
లేర్పడ నేర్పువా రెవ్వ రింక
చెక్కిలిగొట్టి రాచిలుకపిండుకుఁ బల్కు
లింపుగాఁ జెప్పువా రెవ్వ రింక
ఉపవనాంతరములనుండు పూఁదీవెల
హెచ్చుగాఁ బెంపువా రెవ్వ రింక
సరసత సంగీతచాతుర్యమున వీణ
మెసఁగ వాయించువా రెవ్వ రింక
ఇంక నెవ్వరు నాకోడఁ గొంకికొంకి
కలికిపలుకులుతిన్నగాఁ బలుకువారు
నిగనిగని రత్నకాంతులునిగుడుచున్న
తూఁగుటుయ్యాల లింకెవ్వ రూఁగువారు॥" 94

వ॥ అని బహుప్రకారంబుల విలపించె, అంత మణికంధరుండు
బంధురరోషాక్రాంతచిత్తుండై యిట్లనియె. 95

క॥ "గురుతరగతి మత్పుత్రిని।బరువడిఁగొనిచనినయట్టిపాపాత్ముఁడు వి
స్ఫురదుగ్రాహవమండలి।హరిహరకమలాసనాదు లడ్డంబైనన్॥ 96

క॥ భూమిన్ శశికులజలనిధి।సోముండగుశంతనూగ్ర నునిశితభాస్వ
ద్భీమామోఘశరంబుల।చేమరణముజెందు"ననుచుఁ జెలఁగి శపించెన్॥

వ॥ తదీయశాపాగమనంబెఱుంగక యాశంతకవచుండు బహు
వాసరంబు లమ్మోహనాంగి మనోహరాంగిం గూడి యనంగకేళీపరా
యత్తచిత్తుండై నానావిధసుఖంబులనుభవించి కాలవశంబున నేఁడు
రణంబునకేతెంచి భవదీయనిశితవిశిఖశిఖాకలాపంబులఁ బతంగం
బు తెఱంగున ద్రుంగె" నని చెప్పి నారదుండు శంతనుతో వెండియు

* నారదుండు శంతనునకుఁ దత్త్వోపదేశము సేయుట *

ఇట్లనియె, నరేంద్రా! పృథివ్యప్తేజోవాయ్వాకాశమయంబులై కామక్రోధ లోభమదమాత్సర్యాలయంబులై క్రిమికీటకమలమూత్రరక్తశ్లేష్మవాత పిత్తసంగతంబులై క్షణభంగురంబులగు దేహంబుల నమ్మి హింసాదిరంసాపరాయణుండవై యుండం బాడియే? ఇదియునుం గాక మహాభంగభంగ సంగతంబులగు తరంగిణులంబెక్కులగు కాష్ఠంబులు నొక్కదిక్కు బ్రోవగుచు విచ్చుచందంబున సంసారంబునఁ బుత్రమిత్రకళత్రభ్రాతృబాంధవ రూపంబులం గూడి యింద్రియసుఖంబులం దగిలి జంత్రపుబొమ్మలవిధంబున వర్తింపుచుఁ గాలవశంబునఁ జచ్చుచుఁ బుట్టుచు నందుఁ బూర్వభవకృతసుకర్మంబువలన జ్ఞానదీపాంకురంబులయిన దేహంబులును దుష్కర్మంబువలన సూకరశునకగార్దభాదిహీనజంతుజన్మంబులును గలిగి వర్తిలం తురదియునుంగాక, 98

లయగ్రాహి.

ఘోర మతిదుష్కృతవిచారము వినూత్నభవ
సారము విమోహనవికారము విచిత్రా
ధార మరివర్గసదపారము లసత్సుఖవి
దారము మహోగ్రగుణపూరము ప్రచింతా
గార మురుపుణ్యశిఖిసీరము జరామరణ
భారము మనోఘనసమీరము మిలలోసం
సార (మిటువంటిదని) యారయక నెమ్మదిసి
మేరువుగ నమ్మటిది మేర యె నృపాలా! ॥ 99

మ॥ కుటిలత్వంబు శిరోజరాజి గురువక్షోజంబులన్ బంధురో
త్కటకాఠిన్యము చూపులందు నతితైక్ష్ణ్యం బక్షులన్ సంతత
స్ఫుటచాంచల్యము పూని నైజగరిమం బూబోండ్లు వర్తింతు ర
క్కట! (తత్స్వాంతము) లిట్టివంచుఁ దెలియంగా రాద యెవ్వారికిన్ ॥

సీ॥ అకలంకచంద్రాస్య లతివలటందురు
సూఖముల రక్తంబు మొనయ లేదొ

పుండరీకాక్షులు బింబోష్ఠులందురు
కన్నులందునఁ బుసుల్ గారలేదొ
కాంచనాచలకుచ ల్కాంతలటందురు
నరయఁ జన్నులు మాంసమానికావె
సైకతశ్రోణులు జలజగంధులటంద్రు
మలమూత్రములు కటిస్థలుల లేవె
ఔర! భూమండలంబందు ననఁగ వలెనె
బంధురస్తోకనిస్తులబహుళచతుర
ఫణితినొప్పు కవీంద్రుల ప్రాభవములు
వారికేమి, పరంకుశుల్ గారె కవులు॥ 101

చ॥ కలుగక కొన్ని నాళ్లు సరి కల్గినయంతట భూరిరోగదు
ర్బలములఁ గొన్ని నాళ్ళు పటుబాధురదుష్టతఁ గొన్ని నాళ్ళు పిం
పలరెడితండ్రి కెప్పుడును హాళిగ దుఃఖముసేయునట్టి పు
త్రులు తగ మిత్రులంచనుచు, శోషముఁ జెందఁగ నేల ధాత్రిలోన్॥

తే॥ పుత్రులను మానసమున నమిత్రులనుచు
సూనులను సంతతంబు దుర్మానులనుచుఁ
గొడుకులను నెమ్మది బలు తుండుకులనుచుఁ
దలఁపవలయునుజనులు తథ్యంబుగాను॥ 103

చ॥ ధన మిలఁ గామరోషముఖదారుణశాత్రవభూరిశౌర్యసా
ధనము, మహోగ్రపాపసముదాయవిశాలధనంజయోజ్జ్వలేం
ధనము, పరిస్ఫుటప్రచురధర్మసుకర్మవినూత్నమార్గబం
ధనము, తలంచిచూడఁగను దంధన మౌర! వసుంధరాస్థలిన్॥ 104

వ॥ కావున సర్వంబును బరిత్యజించి యనంతంబును నచ్యుతంబును నవ్యయంబును నమృతంబును నక్షరంబును నప్రతర్క్యంబును నాదిమధ్యాంతరహితంబును సర్వంబును సర్వపాలకంబును సర్వాతీతంబును సర్వాధారంబును సర్వపరిపూర్ణంబును నిరంజనంబును నిష్కళంబును నిరాభాసంబును నిరుపమంబును నిరుపద్రవంబును నిరాలంబంబు

ను నిర్గుణంబును నిత్యంబును నిగమాంతవేద్యంబును నైన పరబ్రహ్మ
స్వరూపంబును హృదయకమలకర్ణికామధ్యంబున ధ్యానంబు సేయవల
యు"నని చెప్పి మఱియునిట్లనియె, 105

సీ॥ సర్వసర్వంసహాచక్రజనస్తుత్య
సత్యనిత్యుఁడు హరిశ్చంద్రుఁడేడి
నిర్మలసత్కీర్తి నిఖిలసుపర్వాది
నాయకుండైనట్టి నహుషుఁడేడి
అష్టదిగ్విజయ బాహాటోపమైపుణి
విఱ్ఱవీఁగిన కార్తవీర్యుఁడేడి
భూరివిజ్ఞాన విస్ఫూర్తి శీతోష్ణముల్
సమముగాఁబరఁగిన జనకుఁడేడి
వినుతదశకంఠ కంఠలుంఠనమహోగ్ర
చండకోదండసర్ముక్తశాతవిశిఖ
భాసురుండైన శ్రీరామభద్రుఁడేడి
కాలవశమునుబొందిరి గాదెయధిప!॥ 106

వ॥ కావున నిట్టిదేహంబుకొఱకు రాజవధంబు సేయనేటికి శాం
తింబొందు" మని చెప్పి నారదుండు స్వేచ్ఛాగతింజనియె నంత॥ 107

తే॥ సింధునాథుండు భంగంబుఁజెందెఁ గుంత
లుండు తగఁ జిక్కుపడె మాగధుండుహరిని
వినుతులొనరించె నడి మత్స్యవిభుఁడు వనము
ధామముగనిల్చె భూపాలుధాటికులికి॥ 108

తే॥ అతనిశరపాళికగపడినట్టివారు
నగపడనివారు తగ నిలింపాప్తిగొనిరి
అతనిపదగతిగనినవా రతులలీలఁ
గననివారు నరేంద్రులై ఘనతమనిరి॥ 109

వ॥ మఱియును. 110

సీ॥ కొందఱుభూపాలకు జరుల్ భీతిచే
రజిల్ల నమ్రశిరస్కులైరి
సిగ్గునఁబాఱి రాట్సింహులుకొందఱు
శైలకందరనివాసములమనిరి
హర్షముల్ విడిచి రాజర్షభుల్ కొందఱు
గాంభీర్యమునఁ దృణగ్రాహులైరి
రూఢిగా నృపతిశార్దూలురుకొందఱు
కాంతారచయములఁ గలసిచనిరి

మఱియుఁగొందఱురాజులు మణివిచిత్ర
పేటికాకోటికా సవధూటికాతి
ధాటికాఘోటికాస్వర్ణశాటికాదు
లుచితముగనిచ్చి వైభవయుక్తులైరి॥ 111

వ॥ మఱియుఁ గొందఱు ధాత్రీసుత్రాములు తమతమభూములు గీములు వదలి యత్యంతసౌందర్యాభిరామలగు రాములంగూడి చనిచని,

సీ॥ కుటిలనానామృగోత్కటభీమగహనముల్
శృంగారవనములభంగిమెలఁగి
సంలితపంక సంకలితసరిత్తతి
కేళీసరోలీల నోలలాడి
వరకంటకాఖండ వల్లిమతల్లికల్
నూఁగుటుయ్యెలలఁగా నూఁగియూఁగి
అస్తోకతర కర్కశాయతోర్వీస్థలుల్
ప్రసవతల్పములుగాఁ బవ్వళించి

కాకఘూకోత్కరాద్భుతకలకలములు
బాళి శుకసూక్తులుగను వేయాలకించి
యాత్మపురములభంగి గా నమరియుండి
రవుర! ఏమనవచ్చు భూధవునిధాటి॥ 113

ఉ॥ కొందఱుమౌనులై మునులఁగూడిచరించిరి మోక్షసక్తులై
కొందఱు దేవదేవు హరిఁగూర్చి తపంబులొనర్చి రున్నతిన్
కొందఱు బంధముక్తులయి కోరికఁ జెందిరి యోగనిష్ఠ సం
క్రందనసన్నిభుండగు ధరాపతికోడి వనిన్ మహీపతుల్॥ 114

మ॥ శబరీసంఘముతోడఁజెప్పుదురు రాజన్యావరోధాంబుము
ఖ్యబరీసంతతు లాత్మనాయకు లుదగ్రక్రోధదుర్వారులై
ప్రబలుండైన వసుంధరాధిపునితోఁ బంతంబులం బోరి ఘో
రబలోద్రేకముఁజూపి తమ్ముఁగని యారణ్యోర్వికిన్ వచ్చుటల్॥

వ॥ మఱియు క్షోణీకాంతులుకొందఱు నిజకాంతలంబాసి కాంతారమ్ములు నిశాంతమ్ములుగామెలంగుచు నితాంతదురంతలతాంతకుంతసంఘాతఘాతజాతవిభ్రాంతస్వాంతులై॥ 116

సీ॥ కొదమరాసింగమ్ము లెదురుగాఁజనుదేరఁ
దరుణులమధ్యముల్ తలఁచితలఁచి
తెలిదమ్మికొలఁకులఁ గలువరేకులఁజూచి
లలనలకన్నులు తలఁచితలఁచి
కపురంపుటనటులు ఘుమ్మునవాసింపఁ
జెలులమైతావులుదలఁచితలఁచి
గుజ్జులేమావుల క్రొంజిగురులఁగాంచి
మెలఁతలచేతులు తలఁచితలఁచి
కలికిచిలుకలకులకంబు కానఁబడిన
జలజనేత్రలపలుకులు తలఁచితలఁచి
యవనినాయకు లాత్మకాంతాతివిరహ
పూర్ణితాత్యంతదుఃఖులై పొరలిపొరలి॥ 117

వ॥ మఱియు బాలరసాలసాలసరసకిసలయవిసరగ్రసనాకుంఠితకలకంఠకంఠకుహరగళత్పంచమకుహూకారకోలాహలకూజిత ప్రమోహాక్రాంతవిరహిస్వాంతంబులగు వసంతంబులును సంధ్యాకాలసల్లలితోత్ఫుల్లాత్ఫుల్లకమల్లికాప్రసూనసారసౌరభాత్యంతభీష్మంబులగు గ్రీ

ష్మంబులును సానుమత్కూటతటపటునటన్నీలకంఠకామినీయూథా
నూనగానారవసంపూరితదశదిశాంతరాళంబులగు ప్రావృట్కాలం
బులును జీవంజీవసంజాతాజవంజవసంజీవకమంజులరుచిపిచండిలాఖండ
పుండరీకరిపుమండలప్రభూతకాశసరిత్కాశప్రతీకాశసాంద్రచంద్రికానిచ
యంబులగు శరత్సమయంబులును గడపుచు నిందిరానందనేందింది
రేందీవరమిత్రచైత్రమందానిలమరాళమయూరకీరశారికాకలకంఠప్ర
ముఖామిత్రపక్షంబు నిందింపుచు నుండి రివ్విధంబున॥ 118

కం॥ శ్రీకరమై దిగ్భావర।భీకరమై యఖిలవిబుధబృందవినుతభా
గ్యాకరమై భూస్థలి న।స్తోకత నృపుదండయాత్ర శోభిల్లె వడిన్॥

శతరుడు దిగ్విజయముచేసి మరలి పురంబునకువచ్చుట.

క॥ నాకేశనిభుడు రాజా।నీకములిచ్చుకానుకలు వినిర్మలమతియై
కైకొని యాహవవిజయ।శ్రీకైకొనిమరలెఁ దనదు సేనలుగొల్వన్॥

వ॥ ఇట్లుమరలియేతెంచి నిజపురంబునకు గజపురోపకంఠంబున ని
లిచి పట్టణాలంకరణాది శుభోచితక్రియలొనర్ప ప్రధానామాత్యులకుం జెప్పిపు
చ్చిన వారలు తదాజ్ఞ శిరంబుననిడుకొని పురంబుచాటించినఁ బౌర
జనంబులు॥ 121

ఉ॥ రచ్చలు వీధు లంగడులు రాజగృహంబులు నర్మహర్మ్యముల్
మెచ్చులుగుల్కు వేదికలు మిద్దెలు చప్పరముల్ కురుంజలున్
హెచ్చుగుచావడుల్ విశదమేర్పడఁగానొనరించి యిచ్చమై
నచ్చుపుఁబచ్చకప్రమున నల్కి యొనర్చిరి రంగవల్లికల్॥ 122

వ॥ వెండియుఁ దత్పుటభేదనప్రకాండంబు నానావిధవిచిత్రంబు
లు నెరయమెఱయ జంభారికుంభీంద్రకుంభశుంభత్పయోధరల యొర
పుగలిగి మెఱుఁగులుపరఁగుచిఱుతొడలవడుపున బెడఁగుగలకదవన్న
పసిఁడియనఁటికంబంబులు డంబుమీఱఁగెలంకులఁబొంకంబుగా నలంకరిం
చి సముంచితహరిత్త్వభావిభాసమానరుచిరమరకతమణిగణపరికల్పితాన
ల్పకళ్యాణకారణంబులగు తోరణంబులుగట్టి భూమిభృద్భిదుపలనీల
కబరీభారల కపోలఫలకంబులపొలుపు తెలుపుచు......తళుకులుచిలుకు

మకరాలనిలువుటద్దంబులఁ నిల్పించి కుందరదనల సుందరమందహాస
కందళంబుల కెత్తువత్తుమను బిత్తరంపుఁ గొప్పత్తము త్తియమ్ముల నత్తు
ద్రిసర్వతోభద్ర నాగబంధఛత్రపద్మగుచ్ఛశంఖచక్రగోమూత్రికాది
నానావిధచిహ్నితంబులగు రంగ వల్లికలుదీర్చినం బొలుపొందు ప్రతిగృ
హద్వారంబులవలనను బహువిభాకరప్రభాకరబింబవిభ్రమకృచ్ఛాతకుం
భకుంభప్రశస్తనిస్తులశశికాంతశచీకాంతసిలకీలితానర్ఘభర్మహర్మ్యోత్తుం
గశృంగభాగభాగనర్ఘమణిపాంచాలికాసంచయంబులవలనను బురలక్ష్మీ
ప్రతిభుగరినగరీనగరాట్పయోధరాతిలకంబులసాహాయ్యంబునకుఁ గరం
బులెత్తి చీరుతెఱంగున నభ్రంకషరత్నగోపురంబులనొప్పారు నూతన
కేతనంబులవలనను బంధురపరిమళమిళితమృగమదసంకుమదచందనపం
కంబులనొప్పుగల పూగుత్తులచొప్పు దెప్పసిబ్బరంపుగబ్బిసిబ్బెపుగుబ్బలజొ
బ్బిలమెత్తిమేఘమండలంబుపొందుఁబాసి వసుంధరకుంజనుదెంచినతొల
కరిమెఱుపులయొరపునఁ జెఱకువింటిదొరయొఱఁ బెఱికి కఱకుపదసిడి మెఱ
పించినమెఱయు నగవిరిములుకులచెలువునఁ బుడమినడుగిడి నడువ
నేర్చిన మాణిక్యపుబొమ్మలవిధంబున లోకంబుల మోహపెఱుప నలువ
చెలువపంచిన మోహినీదేవతలరీతుల నగణ్యలావణ్యతారుణ్యచా
తుర్యధుర్యలయికనుపట్టు వారవిలాసవతులవలనను ముక్తాఫలాక్షత
ప్రసూనంబులు మాణిక్యదీపకళికలు పసిండిపళ్యెరంబులనిడికొని మంద
స్మితసుందరవదనారవిందంబులతోఁ జెలంగు పుణ్యాంగనాజనంబుల
వలనను భేరీమృదంగపటహతమ్మటడిండిమఢక్కాది బహువిధానవద్య
హృద్యవాద్యఘోషంబులవలనను నత్యంతమనోహరంబై యొప్పె
నప్పుడు, 123

ఉ॥ పౌరులు మంత్రులుఁ బుధులు బంధుజనంబులు మిత్రకోటియుఁ
సూరిజనమ్ము తన్నుఁగని శోభనలీలలఁ గానుకల్ తగఁ
బోరుననీయఁ గైకొని ప్రపూర్ణసుధాకరసాంద్రచంద్రికా
సారపటీరహీరసితసౌధతలంబుల నిల్చి వేడ్కతో
నారులుక్రొత్తముత్తెములు నవ్యసుమంబులు సేసఁజల్లఁగాఁ॥ 124

క॥ శుభలగ్నంబునమఘవ। న్నిభుఁడగుభూజాని రాజనికరము మంత్రు
ల్ప్రభువులు నల్దిక్కులరా। విభవోన్నతిగేహమునఁ బ్రవేశించెఁదగన్

వ॥ ఇట్లుప్రవేశించి తల్లియగు సునందా సుందరీరత్నంబునకు నమస్కరించి దీవనలుగైకొని సకలజనంబులఁ దమతమనికేతనంబుల కనిచి యిష్టవినోదంబులనుండె॥ 127

వసంతఋతువర్ణన.

క॥ అంత సమాగతమయ్యె వ। సంతము సంతతనికుంతసంతానరవా
క్రాంతదిగంత మనంతల। తాంతనిరంతరలసద్వనాంతంబగుచున్॥

తే॥ వనరమాదేవి జీవితస్వామియైన
చైత్రుఁడే తేర మలినవస్త్రములుదిగిచి
తలపఁ జెంగావిచీరెలుదాల్చెననఁగ
జీర్ణపర్ణంబు(లెడలి) లేఁజిగురువ్రేడమె॥ 128

తే॥ మానకవనులఁగొమ్మలు మధురసాప్తిఁ
బల్లవనురాగసంపత్తిబరఁగెనౌర!
మానకవనులఁగొమ్మలు మధురసాప్తిఁ
బల్లవనురాగసంపత్తిఁ బరఁగుటరుదె॥ 129

క॥ కోరకములొప్పెఁ జైత్ర శ్రీరామునకింపు(తోడఁ)జెలువొందఁ(గనా)
క్షీరనిధిభూరిమౌక్తిక। హారంబులుకాన్కఁ దెచ్చెనన నవ్వేళన్॥ 130

శా॥ కాంతోద్యద్గతి మాధవాగమ వయోగాంభీర్య మొప్పారఁగాఁ
గాంతాశేందిరనూత్నపుష్పవతియై కన్పట్టెనన్ విస్ఫుర
త్సంతోషప్రథితాళినీనివహసఝ్ఝుంకారనాదార్భటిన్
గాంతామంగళగానముల్ చెలఁగె రంగత్కౌతుకావాప్తిమై॥ 131

తే॥ రూఢి శిశిరర్తువనునమిత్రుండు సిరులు
చూఱఁబుచ్చిన నవలతాసుందరులకుఁ
జైత్రనృపుఁడిచ్చురత్నభూషణములనఁగ
ఫలములొప్పారె లలి వనస్థలములందు॥ 132

తే॥ తనరుసద్ద్విజచయము మాధవుని సేవ
నిష్టఫలములనొంది సంతృప్తిమీఱె
తనరుసద్ద్విజచయము మాధవుని సేవ
నిష్టఫలములనొందుట కేమియరుదు॥ 133

ఉ॥ మారుజయప్రదేశములొ మన్మథుమోహనబాణశాలలో
వారిధికన్యకాసుతుని వైభవసీమలొ కంతుకేళికా
గారములో వసంతసఖు గానినివాసములో యనంగ శృం
గారగతిం జెలంగె సహకారముల త్తతి సౌఖ్యదంబులై॥ 134

చ॥ హరిహయధర్మవిక్రమవిహారము పెంపువహించె జాతిసం
కరమొగి(లేకయే)సుఖము ఖద్విజరాజికిఁగల్గె నుల్లస
ద్గురువిభ(వుండు) మాధవుఁ డకుంఠమహావనమండలంబునఁ
గరము పలాశభేదన మొనర్చి నిజాభ్యుదయంబు దెల్పినఁ॥ 135

సీ॥ చికిలికెంపులఁబోలు చిగురుటాకులడాలు
హాలహాలానలజ్వాలగాఁగ
బరువమైతనరారు విరులగుత్తులసొరు
పరిపూర్ణ చంద్రబింబంబుగాఁగ
సొగసైనమవ్వంపు సోగతీఁగెలగుంపు
లిందిరాసుందరి హేలగాఁగ
మధురసంపదనింపు మకరందముల పెంపు
రమణీయమగు సుధారసముగాఁగ
మాధవాగమమందరక్ష్మాధరేంద్ర
మథనపృథుయత్నమునఁ జాలమహితమగుచు
నఖిలభువనోన్నతస్థితి నమరుచున్న
మంజువనరాశివనరాశిమధ్యమొప్పె॥ 136

సీ॥ చూతముల్ పాంథహృద్ఘాతముల్ పల్లవ
జాతముల్ మిగుల రంజకములయ్యె

తుంగముల్ వాసనారంగముల్ మోహనా
భంగముల్ వైభవాస్పదములయ్యె
కుందముల్ మాధవాళిందముల్ వికళన్మ
రందముల్ ఘిగులంగ నంద్రగించె
వకుళముల్ సందీప్తముకుళముల్ మన్మథా
స్త్రకుళముల్ మిక్కిలిరహివహించె
సమదసంభ్రమసంభ్రమచ్చారుచంచ
రీకదళకీరికాశారికాకదంబ
ముఖరముఖరితదశదిశాముఖములగుచు
వరుసఁగన్పట్టు కాంతారవసతులందు ॥ 137

ఉ॥ పారములేని క్రొవ్విరులపంక్తులు పాపటచేర్లుగాఁగ భృం
గీరవ మొప్పుపాటలుగఁ గొందలిరాకులు జాతికెంపురా
యారతిపళ్ళెరంబులుగ నాశుగకంపితముల్ లసద్గతుల్
గా రహిఁజెందెఁ జైత్రనృపుకట్టెదురం బ్రతతీసతీతతుల్ ॥ 138

సీ॥ పాటీరనగశిరఃకోటీతటపటీర
వాటీస్థలమున భవమ్ముగాంచి
యేలాలతాళిందహేలాగతపుళింద
బాలాకుచసుగంధపాళినాని
సారసకల్హారసారసాకరనీర
సారసీకరములజలకమాడి
హృద్యబంభరగీతవిద్యానవద్యాత
తోద్యానమకరంద నుగ్గుద్రావి
రంజితనికుంజపుంజాభిరామ కోమ
లోల్లసితమల్లికావల్లి కోసుచారు
డోలికామాలికల హాళి లాలియూఁగి
యలరె నామసిగంధవహార్భకుండు ॥ 139

చ॥ సుమముల వ్రచ్చివ్రచ్చి పరిశుద్ధగళన్మకరందబిందుబృం
దముచవి మెచ్చిమెచ్చి(సునితాం)తలతాంతసుకాంతపుంజవు
న్జములను జొచ్చిచొచ్చి వికసద్ఘనకాంచనదర్శనమ్ముచే
గములొగివిచ్చివిచ్చి కనఁగాఁదగె షట్పదపంక్తు లావనిన్॥ 140

ఉ॥ సాలములెక్కి లేఁజిగురు సంతసమొప్పఁగ మెక్కి సన్నపున్
గాలికి స్రుక్కి మోహములఁ గాంతలకౌఁగిళులందుఁ జిక్కి హే
రాళసుఖాప్తి నిక్కి సుకరస్థితి భేదముదక్కి వింతయా
ఖేలనలీలఁ జిక్కి చెలఁగెన్ మదకోకిలపంక్తు లావనిన్॥ 141

చ॥ ఫలములఁ గోరికోరి పరిపక్వములౌనవి కాంచికాంచి త
త్ఫలరసమానియాని సురతక్రియలన్ లలి మీటిమీటి యిం
పలరఁగఁజొక్కిచొక్కి మధురాయతభాషల మించిమించి తా
ర్విలసితభంగినొప్పెఁ బృథివీస్థలి నప్పుడు కీరదంపతుల్॥ 142

సీ॥ బింబముల్గని చంద్రబింబాననల తావి
చెంగావిపెదవుల చెలువులెన్ని
సారంగములఁగాంచి సారంగయానల
విపులవీక్షణవిలాసములుపొగడి
పున్నాగములఁగాంచి పున్నాగవేణుల
నాభివిశేషవర్ణనలుచేసి
కాంచనమ్ములఁగాంచి కాంచనాంగుల తనూ
లతలబంధురగతులుమెచ్చి
సరసు లాచైత్రవేళల సరసలీల
లతిశ(యింపఁగఁ)జౌశీతిగతులరరతుల
నతులవాసంతికా నికుంజాంతరముల
గలసిమెలసిరి రహిఁ వనస్థలులయందు॥ 143

వ॥ శ్రీఖండభూభృత్పరిసరస్థలచర ద్భిల్లపల్లవాధరీజన కాఠిన్యప
యోధరపరిలిప్త కురంగనాభికాసారభసంకలితాగమనశమనహారిస్మరు

త్పరంపరాపరికంపిత కేసరకుసుమ కేసర ధూళిధూసరితదశదిశాముఖంబులవలనను, భూదేవతాజనంబులకు భక్ష్యభోజ్యలేహ్యచోష్యపానీయ సంపన్నంబులగు శాల్యోదనంబులొసంగి తాంబూలంబులిచ్చి ప్రశస్తాభరణాంబరధారులంజేసి ఘనసారగంధసారపంకంబులలంది తాళవృంతంబులవిసరి చరణ(రక్షా)దులొసంగి వైశాఖపూజలొనరించు సుకృతాత్ములవలనను, లతాంతకుంతమండలీకృతోద్దండపుండ్రకోదండవిముక్తపుష్పకాండప్రచండవేదనాదోధూయమానమానసంబుల నాహారంబులు వనవిహారంబులు దూరంబుసేసి మోహావికారంబులంబొరలు రాజకుమారులవలనను, అప్పాలుగుప్పాదొర యొప్పుగుల్కు చొప్పుదెప్పు కప్పుగల గొప్పవిప్పకొప్పులముడుచు పువ్వులు నవ్వులు దవ్వులుచేసియుం బాటలాటలుమాటలుడిగియు సాటిలేనిపుష్పవాటుల నందంబగుచోటులందిరుగుచుం గలికిరాచిలుకల పలుకులు చెవులకు ములుకులక్రియం దాకిన సొలయుచు బహుభంగులంగన్పట్టు రాజన్యకన్యకాకదంబంబులవలనను అందమ్ములుగల కెందమ్ముల మరందమ్ములకై నిలుచుమిళిందమ్ములుగల పొందమ్మికొలంకుల కెలంకులం దావులుగుప్పు పూఁదీవపొదరిండ్ల జెన్నుగలకన్నెమావులతావులం జెంగలువబావులక్రేవల నొప్పుమిగిలి గొప్పలగుకురువేరుచప్పరమ్ములయిమ్ముల బహువిధసరసవిలాసకేళీపరతంత్రములై చూపట్టుమిథునంబులవలనను మనోభిరామంబగు నానమయంబున॥ 144

—♦ గంగ శంతనురాక కెదురుచూచుచు విరహవేదనపడుట ♦—

క॥ గంగాకురంగవీక్షణ। శృంగారవతీలలామ సీతాంశుముఖుల్
పొంగుచుఁగొలువఁగ హిమవ। ద్దంగత్పరిసరవనాంతరంబున వేడ్కన్॥

వ॥ నిలిచి యారాజకుమారరమాకుమారురాకకై దినంబులు గడుపుచు॥ 146

కం॥ కుసుమాకరంబురాకయుఁ
గుసుమాయుధుఁ డస్త్రవితతిగురియుటయు లస

త్కుసుమాయుధనిభుఁడగుపతి
వెసరాకళుఁదడయుటయు వివేకించిమదిన్ ॥ 147

వ॥ ఇట్లువితర్కించె॥ 148

మ॥ "కలకంఠార్భటు లుల్లసిల్లె మధువిద్గంభీరఝంకారసం
కులకోలాహలనాదముల్ చెలఁగె బ్రూకుల్ పత్రపుష్పావిచే
ఫలసంఘాతముఁశోడనొప్పెసఁగె శుంభద్వైభవోపేతలై
చెలువల్ కాంతులఁగూడు వేళ లివె వచ్చెన్ జైత్రలీలాగతిన్ ॥ 149

కం॥ పదనిడిన పూవుటమ్ములు
చెదరనివాచఫ్రలునింపుసింగిణీనిడి తా
మదనుఁడునుదమొదవఁగ నిది
యదనని పాంథులను వేఁటలాడంజొచ్చెన్ ॥ 150

సీ॥ సరససల్లాపసంజనితహర్షస్ఫూర్తిఁ
గీరదంపతులారా! మీఱఁజొచ్చె
ఈనుజోడుగఁగూడి వేడుకలుప్పొంగి
పికదంపతులు (హ్రాదు) త్సుకతనొందె
సురతసంగతులచే శోభిల్లిమదభృంగ
జాయాపతులు చాలసంభ్రమించె
నిరుపమమోహాప్తి నిండారుకౌఁగిళ్ల
రాయంచమిథునముల్ రహివహించె

ఇట్టిమధువేళనొంటినే నెట్టులుందు
నక్కటా! శంతనుండిటకరుగుదెంచు
ననుచునేనెన్ని దినములో యతనికెదురు
చూడఁజూడంగ వయసెల్లఁజూఱఁబోయె॥ 151

కం॥ సగమయ్యె ధైర్యమియ్యెడ
జగతీతలనాథతిలకు చందురుకెనయై

సొగసైన ముద్దులేనగు
మొగమైననుజూడనైతి మోహాముదీరన్ ॥ 152

ఉ॥ ఏల ప్రదీపభూపుకడ కేగితి నేగిన నన్నుఁజూచి తా
నేల“సుతున్ వరింపుమిట కెన్నఁగ నామనివచ్చు”నంచు సం
శీలతఁబల్కె, నంతటనె చెప్పఁగ రానటువంటి ప్రేమ నా
కేలజనించె, వాఁడిటక దేటికివచ్చుటమానె నక్కటా! 153

చం॥ రమణ మృగవ్యతత్పరత రాజశిఖామణియైనయట్టియా
హిమకరవంశవార్ధిశశి యెన్నటికిచ్చటికేగుదెంచునో
తమకము హెచ్చఁజొచ్చె నిఁక దారుణకీరమయూరశారికా
ప్రముఖమనోజసైన్యముల బాధకు నేగతినోర్తు దైవమా! 154

ఉ॥ చెక్కుటఁజెక్కుఁజేర్చి జిగిసిబ్బెపుగుబ్బ లురస్థలంబునన్
గ్రక్కునమోపి గాఢముగఁ గాఁగిట బిగ్గరఁబట్టి కాంతు నుం
జక్కెరమోవి తేనియలు సారెకు నామనసారఁగ్రోలి పెం
పెక్కెడుభాగ్యలక్ష్మియిఁక నెన్నడుగల్గునో నాకుదైవమా! 155

కం॥ భూకాంతుఁ డెన్నిచూచిన
నేకచ్ఛత్రాధిపుండు హితమతి నాహా!
యేకరణిఁగల్గునాతని
తోఁగూటమినాకు వలపు తుందుడుకెడలన్ ॥ 156

ఉ॥ ఎన్నడు వేఁటమార్గముగ నిందుకులాగ్రణి యేగుదెంచు, న
న్నెన్నడు వైభవంబొదవ నిష్టముగాఁదగఁ బెండ్లియాడు నే
నెన్నడు భర్తతో నగుచు నింపెసలారఁగఁ గాఁగలింతు నా
కెన్నడు సౌఖ్యవారినిధి నేర్పడఁ దేలఁగఁగల్గు నక్కటా! 157

ఉ॥ అక్కట! యేమిచేతు, విరహానలవార్ధికిమేరయేది, నే
నెక్కడనుంతునీవలపు నీగతి దైవమదేల వ్రాసె నా
చక్కెరవింటిబోయ తనసాధన వేగమ చూపఁజొచ్చెన
మ్మక్క యిఁకెట్టుతాళుదును, హా! మది పాయదు తాపముగ్రమై

చ॥ తరమగునమ్మ మోహపరితాపముమాన్పఁగ నమ్మచెల్ల! యే
తెఱఁగున వాఁడు వశ్యుఁడగుఁ దెల్పఁగ రానిమనోజబాధ కే
వెఱవుననోర్తు నన్నుఁ బృథివీవరుఁగూర్చెడిప్రాణబంధులె
వ్వరుగల రయ్యయో! యిఁక నవారణలీల నుపాయమెట్లొకో,,
వ॥ అనిపలికి 160
సీ॥ కలకంఠముల కుహూకారముల్ వినకుండ
సంగుష్ఠములు వీనులందుఁజొనిపి
తళుకొత్తు లేమావితలిరులుగనకుండఁ
దగఁ దర్జనుల నేత్రయుగమునూసి
బంధురసుమబృంద గంధముల్ జొరకుండ
ఘ్రాణయుగ్మ మనామికలనుబట్టి
ఘనతరస్థితిదోఁషఁ దనయున్నచోప్పు పెం
పొనరుచుండెడి సుఖాసనముగాఁగఁ
గలిగి తలఁపించెనప్పు డక్కాంత కాంతు
సద్గురువరోపదిష్టితసరణి ధరణి
ధవపరిబ్రహ్మసౌఖ్యానుభవముకొఱకుఁ
దారకస్థిరషణ్ముఖి దాల్చెననఁగ॥ 161
కం॥ అంతట లతాంతకుంతుం
డెంతయుసంతోష మాత్మ నిగురొత్త మహా
నంతశకుంతకులారవ
సంతతియనుగమనభేరి జరిపించెఁదగన్॥
సీ॥ మెఱుఁగైన పచ్చగన్నెరుదండ(సిగను) మీఁ
ఱఁగఁజుట్టి కల్వతురాయిఁబెట్టి
చాయమొల్లలమేల్కుళాయి పొం(గుచుఁదొడ్డి)
తలిరాకుజరబాబు దట్టిగట్టి
కురువేరు (పగడంపు) బిరుదుగాబిగియించి
రంగుగేదంగి నరంగమర్చి

తెలుగుమంకెనపూల చెంగావిపైఁగప్పి
మీఱినసంపంగికటారిఁబూని
మెచ్చుగుల్కాడియవిసెపూముచ్చె లడుగు
లందుఁబొందుగఁదొడిగి సాహసమెలర్ప
జెఱకుసింగిణిదొరయ న్వజీరుతాను
అబలపైనెత్తిచనఁగాఁ బ్రయాణమయ్యె॥ 162

వ॥ ఇట్లు దండయాత్రోత్సాహదుర్నివారుండై॥ 163

సీ॥ ముందరఁబాయక మొనచూపుశారికా
కాహళనాదముల్ గ్రమ్ముకొనఁగ
వెనువెంట బిరుదుమ్రోఁగనుపట్టు హిందోళ
భూరిభేరీధ్వనుల్ బోరుకలఁగ
కణఁగికోపులమీఱు కలకంఠమాగధ
కైరవరావముల్ గ్రందుకొనఁగ
వలనొప్పఁజుట్టును బలసియే తెంచిమేల్
పారువనంమంచ పౌజుగొలువ
గరుడపచ్చలఁగేరు చొక్కంపురెక్క
జీనుగల చిల్కతేజిపైఁబూనిచౌక
ళించిఘాత్కార నిర్ఘోషలీలస్వారి
వెడలెనామనిదళవాయి వేడ్కగాదె॥ 164

వ॥ అయ్యవసరంబున॥

సీ॥ నాతికి వరచూతపోతాగ్రకిసలయ
బృందంబు కాలాగ్నిచందమయ్యె
మృగనేత్రికిఁ బటీరనగ సమాగతగంధ
వాహంబుగరళసమూహమయ్యె
పొలఁతికి సంపూర్ణపూర్ణిమాచంద్రుని
వెన్నెలల్ నిప్పులదిన్నెలయ్యె

చిలుకలకొలికికిఁ గలికిరాచిల్కల
పలుకులు బెడిదంపుములుకులయ్యె
కామినికి మత్తకలకంఠకంఠనినద
జాతమేషాఢ నిర్ఘాతపాతమయ్యె
చందనామోద కిబ్భంగి సౌఖ్యకరము
లహహా! దుఃఖకరంబులై యతిశయిల్లె॥ 165

తే॥ ఏణలోచనకనువిచ్చి యెచటఁగనినఁ
పాణితలమునఁ బచ్చపతాణికొత్తు
కలువనేజాధరించి హుంకారమెసఁగ
నవుడువడిఁగుమ్మి చిమ్మినయట్లతోఁచు॥ 166

చ॥ విలువదుకూర్మినెచ్చెలులఁజేరిడి, పెంపుకుముద్దుచిల్కలన్
దలఁపదు, పెక్కురీతులను దన్నుమనోహరలీలఁజీరఁగా
నిలువదు పూవుపాన్పుపయి, నెమ్మదిసారెకు నుల్కిపాటుతోఁ
గలువలనేలుసోయగపుఁగన్నులకల్కి వియోగవేదనన్॥ 167

క॥ ఆడదుచెలియలతోఁ గడు। వీడదు లోఁజింతపంతమే సరిపకుచున్
పాడదుముద్దులపాటలు। చూడదు ముకురమునఁదనదు సుందరలీలన్॥

తే॥ వలసివల్లమిసఖులతోఁ బలుకఁబాడ
గలయుగీర్వాణ భాషలోఁ దెలుఁగుభాష
సరసరాగంబునందు లాహిరిచెలంగు
నొకటిచేయంగఁబోవ వేఱొకటియౌఁచు॥ 169

వ॥ మఱియును॥ 170

సీ॥ రాకానిశాకర ప్రతిమానవదనకా
హారము లీలావిహారముడిగె
వికసితశతపత్ర విమలాయతేక్షణ
కాటలుసరసంపు మాటలుడిగె

స్వర్ణగాత్రికిఁ బ్రాణసఖులతో మేలంపుఁ
చేతలు గందంపుఁ బూఁతలుడిగె
నారీమణికిఁ గీరశారికాదులమీఁద
రక్తియు నై పద్య యుక్తియుడిగె
ఉడిగెనన్నియు నామృదులోరుయుగళి
కంతకంతకు సంతాపమతిశయిల్లె
కలికికన్నుల బాష్పముల్ గ్రమ్ముదోఁగె
మదనుఁ డుద్వృత్తిమెసారె మదిగలంప॥ 171

వ॥ ఇత్తెఱంగున దురంతంబగు విరహసంతాపంబునంగంది కుం దిన యయ్యంతింగనుంగొని సారంగకుంతలు లత్యంతచింతాక్రాంత స్వాంతలై మెల్లమెల్లనడాయ నేతెంచి తమలో నిట్లనిరి॥ 172

తే॥ “ఏటికిఁ బ్రదీపుకడకేగె నిందువదన
యేగినంత నెనుతువార్తఁ దేల చెప్పె
చెప్పినంత నెమోహంబుఁ జెందనేల
మోహ మొందినయంత నె సాహసమున॥ 173

తే॥ ఇఱుకులోఁ బోఁకు మంత్రముఁ గరణిమరుఁడు
చెలియనురువడి నిట్టట్టు చేయనేల
వెలయుఁదలపోసి చూచిన విషమసంధి
కీడుతలఁచుట నీచులజాడగాదె॥ 174

ఉ॥ కోమలిగుత్తపుఁ గులుకుకోడెచనుంగవ పైఁడిమెఱుంగుగా
భామినులార! పొందుపడఁబయ్యెదగప్పుఁడి, చక్రదంపతి
శ్రీమహితస్థితిఁ జెంగిశీతమయూఖుఁడుదీప్తిపూర్ణుఁడై
కౌముది పేరిటందనరు గాఢపుమంటలుగుప్పఁ బైఁబడున్ ॥ 175

ఉ॥ ఏగతిఁ దాళునమ్మ తరళేక్షణలార! పసిండిబొమ్మయో
నాగవమానయాన మదనస్ఫుటసాయకవహ్నికీలలన్

్రాఁగికరంగఁజొచ్చి వడిఘర్మకబంధ మిషంబుచేసెనో!
బాగుగదీనికిందగు నుపాయమికెట్లొకొ యాచరింపఁగన్॥ 176

తే॥ ఇఱుకుగుబ్బలనడుమ మేల్చెఱకువింటి
కఱకుపూటమ్ము లెక్కిడి కంతుఁడలిగి
చిత్తజల్లుగఁ గురియనేఁజెల్ల చిన్ని
బాలయేగతిఁ దాళంగఁజాలునమ్మ॥ 177

ఉ॥ పంకజగంధిపాదములు పల్లవముల్ సుమగుచ్ఛముల్ కురం
గాంక నిభాస్యచన్నులు సితాంబుజ పత్రవిశాలనేత్రి మే
ల్పొంకపు బాహులాలతలు పొల్పుఱునీసుమగంధియయ్యెనో!
యింకెటులోర్చుదుఁ దాపశిఖికేపడి యీవిరహాగ్ని హెచ్చఁగన్"॥

క॥ అని బహుభంగులఁగాంతా
మణులెంతయుఁ జింతవంతమదిఁగుందఁగ నే
ర్పున నందొకప్రౌఢాంగన
వనజాననకిట్టులనియె వాక్యప్రౌఢిన్॥ 179

తే॥ "సారసంపూర్ణ పూర్ణిమాచంద్రవదన!
చెలిమికత్తెలు నీకయిచింతనొందఁ
నించుకేనియుఁ బలుక వీవిట్టులున్న
దనుచుఁదెలుపవు నీ కిదిన్యాయమౌనె॥ 180

చ॥ కలకలనవ్వునంతనలుకన్ జిలుకన్ జులుకంగఁజూడకో
నలినసమానచారువదనా! మదనామదనాభుఁజేర్పఁగాఁ
దలఁచినమస్తకార్యముదితా! ముదితా మదిఁదాపమొందఁగా
వలదిఁకనిట్టులుండఁదగవామగువా! నగువారిఁగానవే॥ 181

క॥ అక్కరో! వేగమెతియ్యసి!
చక్కెరతినుపించుమంచుఁజనువునఁగదియన్
ముక్కుమొగంబును జూడక
చెక్కిలిగొట్టెదవు ముద్దుచిలుకందగునే! 182

క॥ మొగమెత్తి చూడవింతయు
నగవకటా! రూపలలితనవమన్మథుపైఁ
దగమనముఁజేర్చియీగతి
తగునవియోగాగ్నిఁగొమ్మ! తాపముఁబొందన్॥ 183

క॥ ఇన్నిదినంబులునన్నున్ మన్ననగాఁజూతువెపుడు మాటాడవయో!
కన్నియ! నాభాగ్యంబిటులున్నది నీవేమిసేయనోపుదువమ్మా॥ 184

తే॥ పిలిచిబహుమానమునమున్ను పలుకరించి
నీవుమన్ననగాఁజూడ నెలఁతలెల్ల
రమ్మపొమ్మనిమిక్కిలి రాజసమునఁ
బెద్దగాఁజూచెదరునిన్ను ముద్దుగుమ్మ॥ 185

క॥ ఇఁకనాక్రియలేలాగున నకలంకశశాంకవదన! యారయఁగల్గున్
బ్రకటముగస్వప్నమందుననకటా! తోఁచినపదార్థమగుటలుగాదే"॥

వ॥ అని యివ్విధంబున న్యాయనిష్ఠురంబులు కొన్నిపలికి యక్కలికి కలికిపీనులు చోరమి తెలిసి మరలి బుజ్జగించి మెల్లనఁ బ్రియవాక్యంబుల నప్పల్లవాధరీతిలకంబిట్లనియె॥ 186

ఉ॥ "కప్పురగంధి! నీచెలిమికత్తెలు నీకుహితంబుచెప్పుచోఁ
జెప్పఁగరాని ముచ్చటలుచెప్పిరొ నీదుమనోజ్ఞభావలన్
దప్పులుపట్టిరో ప్రియము తప్పమటేమివచించిరొక్కొ మా
యప్పవుగా పరాఙ్ముఖతనందిన కారణమేమిచెప్పవే॥ 187

క॥ గుటితప్పిమించనాడిరొ మఱుమాటలువల్కిరొ సమానగరిమకే
యఱమరలులేక నాతోఁ సరసముగాఁదెలుపవమ్మ చక్కరబొమ్మా॥

ఉ॥ దాఁగిలిమూతలాడుదమొ తప్పకవీణియఁబట్టి సొంపుగా
రాగముఎత్తిపాడుదమొ రంగగుబంగరు బొంగరంబులన్
బాగుగఁబట్టియాడుదమొ బంగరుకుందవుదారనంజ్ఞతన్
నాగవిలాసయాన! యిదినాకుఁబ్రియంబని తెల్పిచెప్పవే॥ 189

ఉ॥ పీడియమిత్తునో కథలువీనులవిందుగ విన్నవింతునో
వేడుక మేను పట్టుదునువింతనుగంధపుఁబూఁత పూఁతునో
నీడలుగానరానెదుట నిద్దపుటద్దముపట్టినిల్తునో
యాడిగ మెద్ది సేతుఁ బ్రియ మొప్పఁగఁ దెల్పఁగ దమ్మికోమలీ"॥ 190

వ॥ అని యివ్విధంబున నవ్విధుబింబవదన పలికిన మధురాధరియగున
వ్విధువదనాతిలకం బిట్లనియె॥ 191

తే॥ "అంగనామణి! యిట్లుపొల్పంగనీకుఁ
దగునెమితిలేని విరహసంతాపవహ్ని
నుడుకఁగానయ్యయో! పిడుగడఁచినట్టి
దానిఁగొఱవులఁగాల్చు విధంబుదోఁప"॥ 192

వ॥ అని పలికి యొప్పటియట్ల యూరకుండిన నయ్యండజయానం
గాంచి కించిన్మధ్యలికాక్రాంత శంతను భూకాంతునిపై స్వాంతంబుఁ జే
ర్చి దురంతంబగు విరహసంతాపంబున నలంతంబొందుచున్నది గావున
చింతాభరంబుడుఁగఁ జేయ నివ్వనాంతరంబునఁజరియింతమని యత్యంత
వసంత సౌభాగ్యసంప ద్విలసితంబై యొప్పారు నవ్వనంబునకు జవ్వ
నిందోడ్కొనిచని యందొక్క యిందీవరసుందరాలక మెల్లన హల్లక
పాణితో నిట్లనియె॥ 193

* గంగకుఁ జెలికత్తెలు విరహతాపంబుడుప వనంబున విహరించుట. *

సీ॥ నందీప్తకాంచనచ్ఛాయాచ్ఛటలతోడ
రమణీయకలకంఠరవముతోడ
ఘనతర వారణహాన నమధ్యముతోడ
నవఘనసార గంధములతోడ
కమనీయతిలక రేఖా విశేషముతోడ
సలలితపృథుల కుచములతోడ
బంధురసిత లసద్భ్రమరకంబులతోడ
విమలశృంగార పత్రములతోడ

సంబరావరణోరు లీలాస్థితోడ
సరసనిర్మల దంతసుందరతతోడ
తనరెజవ్వనిఁబోలి యవ్వనముకంటె
చంద్రమండలసంకాశ చారువదన!॥ 194

వ॥ మఱియును.

సీ॥ ఘనశీతకర శీతకరశిలావాలభా
సురసాలసురసాల సుందరంబు
తతమహోత్పల మహోత్పల భూరిరాజీవ
రాజీవిరాజిత రమ్యసరసి
కేసరకేసరకేసర స్ఫురితంబు
తరుణకదంబ కదంబకంబు
మందారమందార కుందామ్లకలితంబు
కాంచన కాంచనాభ్యంచితంబు
దంతశతదంతశరసుకాంతస్థలంబు
రమ్యకలకంఠ కలకంఠరావయుతము
నగుచు నారామమెంతయు నలరెఁగంటె
అబ్జవరపత్త్రజైత్త్ర కర్ణాంతనేత్ర! ॥ 195

తే॥ కాంచనస్యందన స్థితిఁగాంచి మావు
తెలమి సొప్పారి పున్నాగములు చెలంగి
చిత్రకరవీరతరులు ప్రసిద్ధి మెఱసి
పట్టణముఁబోలె నవ్వనిపద్మగంధి ॥ 196

మఱియును, 197

సీ॥ పన్నీటివాఁకలు బలుమావిమోకలు
చిత్తరుబొమ్మ లీక్షింపవమ్మ
కపురంపుదీవులు కన్నె మేలోఁకులు
నూటిముద్దులగుమ్మ చూడవమ్మ

కెందమ్మిబావులు కందవ్రుమావులు
ఘనలీలనోయమ్మ కనఁగదమ్మ
కాసినపూగముల్ పూసిననాగముల్
మించి చక్కనికొమ్మ కాంచితమ్మ
కొండగోఁగులు గోఁగులుగొప్పవైన
గంగరావులు రావులుగదిసియున్న
బొండుమల్లెలు మల్లెలు పూవుబోణి
దాడినిమ్మలు నిమ్మలు చూడవమ్మ॥ 198

చ॥ సరవిశిఖండచిత్రకర చంద్రకళాభరణప్రశక్తిచేఁ
గరముఁదలిర్చి రాజితనగస్థితిభాసుర కాళికాప్రమో
దరసనిగుంభనప్రచురతాండవలీల నెసంగెనిచ్చటన్
స్థిరమతినీలకంఠ వితతిన్ గనుగొంటె మరాళగామినీ! 199

క॥ లలినేత్రరాగలీలా।కలితంబై మధువిలోలగతిపంచమసం
కులరవమునఁదగె నీవిటగలకంఠవితతిచూడఁగదె కలకంఠీ! ॥ 100

మ॥ కలితక్రోధరసంబు ముక్కులనెసంగన్ బత్తుపాతంబులన్
ఫలభంగంబును జేయుచున్నదిదలిపర్ణం గొమ్మలం జెంది యీ
చిలుకల్ మాధవసేవనానుకలితాక్షీణప్రభావాప్తినో
కలికీ! చూడుశుకాఖ్యగాంచె, భగవత్కైంకర్యముల్ వ్యర్థమే॥

వ॥ అని పలికి పరిహాసంబుగా మఱియు నిట్లనియె॥ 102

సీ॥ "ఓకొమ్మ! వీక్షింపుమాకొమ్మ పల్లవ
రాగజృంభణగతిరహి వహించె
ఓరామ! చూచితే యారామభూమి భు
జంగసంగతయయి రంగుమీఱె
ఓశ్యామ! కనుగొంటె యాశ్యామబహువిట
పాయాథవైఖరి నతిశయిల్లె

ఓకలకంఠి! కస్మీకలకంఠితా
నన్యపున్నాగవాంఛాప్తిగనియె
అలర నోప్రమదామణి! యామదాళిఁ
గాంచితివె చారుమధుపానకలితయయ్యె
అనుచుఁ దగ నర్మగర్భలీలాతిచతుర
వచనరచనలఁ జెప్పె నవ్వనరుహాక్షి॥ 103

వ॥ మఱియు నొక్క మనోహరాంగి గంగాకురంగనయనాంతరం
గంబునం దురంగలించు దురంతసంతాపం బుడుగఁజేయుటకై చేయెత్తి
యిట్లనియె॥ 104

సీ॥ కన్నెరో! చూచితే పొన్నగున్నలదండ
రేవమీఱిన రావి క్రోవిమావి
గరితరో! చూచితే గరుగులమరుఁగులఁ
జాలఁ బ్రాలినపూల రేలపాల
కొమ్మరో! చూచితే గొప్పయిప్పలఁ గ్రేవ
లేగాలివడిసూఁగు గోఁగు రేఁగు
చెలువ! చూచితె తేనెచెఱువులపొగడల
నుద్దిగన్పడు కొద్దిమద్ది వద్ది
ముదితరో! చూచితే యల్ల మొల్లలెల్ల
తరుణిరో! చూచితే కోగెతాడి మేడి
చానరో! చూచితే నెమ్మిజమ్మినెమ్మి
పొలఁతిరో! చూచితే వీఁక పోకమ్రాక॥ 105

ఉ॥ ఈ యలతేటిమొత్తములు నీ మదకీరమయూరపంక్తు లీ
కోయిలపిండు హా కుసుమకోమలి! నీ నెఱికప్పు వెండ్రుకల్
నీయలరారుపల్కులును నీగమనంబును నీమెఱుంగు దాఁ
బాయక మెచ్చులీల ననవాయరవంబున మీఱెఁ గంటివే॥ 106

వ॥ అని బహుప్రకారంబులఁ బొందుపడ నిందీవరాక్షు లయ్యెం

దిందిరాలకాతిలకంబున కింపుపుట్టనట్టు లయ్యారామసీమం గలుగు విశే
షంబులు చతురవచనరచనాచమత్కారంబులఁ దెలుపుచు విహరణతత్పరలై
వచ్చి వచ్చి విశాలరసాలసాలముల లేందుకాంతాలవాలోద్గతాభ్యర్ణ సలిల
సూత్ర చిత్రజలశీకర పరంపరలం గాంచి చిత్రరంపుఁ గ్రొత్తముత్తియమ్ము
లని కొన్ని చిన్ని పన్నిదంబులు చఱవం జూచు ముగ్ధలగు చేడియలం గాం
చి ప్రౌఢతనంబున ముంగురువెంగురుల మొదళ్లఁ దొరఁగిన గొప్ప సుప్పాణి
ముత్తియమ్ములు కెందమ్ములచందమ్ములనందమ్ములుగల ప్రశస్తహస్తపు
టమ్ములం దెచ్చినఁ గురువిందబృందమ్ము లందురని తెలిచేలముల వలు
దచెఱంగులం గొని తెచ్చి సందేహంబు వారించుచు, కేళికాదీర్ఘికావీచికా
మాలికాడోలికావిలోలకలహంసబాలికాపాళికలం గాంచి వంచించిప
ట్టందలంచుచు, పంక్తిగుత్తుల మొత్తమ్ములు చిత్తమ్ముల కింపుసేయ ద్రా
క్షపందిళ్లసందులం దూఱిచూచుచు అందంబులై సందులేక పొందుగ
లుగు బండిగురువిందతీఁగె చప్పరమ్ములపై ముప్పిరినల్లుకొనిన మొల్లతీఁ
గియలం గాంచి యురుదందుచు, పూగంబులఁ గాంచుచు, నాగంబుల నెం
చుచు, వకుళంబుల డాయుచు, ముకుళమ్ములఁ గోయుచు, లుంగంబుల
నెనయుచుఁ, దుంగంబులఁ దనియుచు, సాలమ్ముల మీఱుచుఁ, దాల
మ్ములఁ గేలుచు బహుప్రకారంబుల విహరించి, మఱియును,

సీ॥ కన్నెమావుల వ్రేలు సన్నంపునునుదీఁగె
తూఁగుటుయ్యాలల నూఁగియూఁగి
తేటికోటల మేటిపాటల వాటమౌ
పూపొదరిండ్లపై మూఁగిమూఁగి
నెలరాదోసల మంచుచిలుకు గొజ్జఁగిపొదల్
బాగుగా తమవశి యూఁగియూఁగి
బోరున నెడలేక పాఱెడివిరితేనె
వాఁగులచెంతల డాఁగిడాఁగి
కప్పురపనంటిచెంగట నొప్పుమీఱు
బండిగురువిందతీఁగె చప్పరములందు

నెడ తెగని చల్లనీడల కేగి యేగి
కోర్కెఁ గ్రీడించి రింతులు కొంద ఱెలమి॥ 108

సీ॥ ఒకపక్వబింబోష్ఠి యొకకీరసల్లాప
నోనఁగూడి రాగాప్తి నుత్సహించె
ఒక నవ్యబిసబాహ యొకహంసగామిని
నొనఁగూడి కైదండ యొగి ధరించె
ఒక మహోత్పలగంధి యొక హస్తిహస్తోరు
నోనఁగూడి సామోదమునఁ జెలంగె
ఒకచక్రవక్షోజ యొకచంద్రబింబాస్య
నొనఁగూడి సరససంయుక్తిఁ గాంచె
గీ॥ క్రమతరసాంకవామోదఘనఘనాఘ
నాంచితాలకబృందసింహావలగ్న
లలితఫణిరాజరోమాళిలతలవలన
సాంద్రనిర్వృతి వనకేళి సలుపునపుడు॥ 109

సీ॥ కలకంఠియొక్కర్తు కన్నె కెందలిరాకు
గుజ్జుమావులను జేకొనికడంగ
లతకూనయొక్కర్తు వితతమంజునికుంజ
సంచయంబుల నావరించుకొనఁగఁ
బద్మినియొక్కర్తు పరువంపువలపు క్రొ
వ్విరిదుమారము సారె ధరణిరాల్ప
అలరుకొమ్మయొకర్తు బలితంపుఁదావుల
మకరందధార లుత్సుకతఁ గ్రోల
గీ॥ అపుడొకగయాళి 'రామనామాంగుళీయ
కాబ్జశయలార! స్మరచంద్రహాససత్క
టాక్షులార! రాజ్జముఖులార! దక్షిణాని
లోరునిశ్వాసలార! పై నురుకుఁ"డనియె॥ 110

తే॥ క్రొత్తచెంగల్వచిమ్మన గ్రోవినిండఁ
బూవుదేనియనింపి నేర్పుమెయి నొక్క
సకియ గుత్తంపుగుబ్బలసందు దగులఁ
జిమ్మ నొకకొమ్మ యన్నలఁ జేరనరిగె॥ 111

ఉ॥ కోరుచు నొక్కకాంత చనుగొండలు నారెకుఁ జౌకళింపఁగాఁ
బేరమువాఱె యన్నలను బెన్పొదఁ జొచ్చి పొసంగి ముష్టిచేఁ
గోరికెఁ బచ్చకప్పురము కొంచు వడింజని "యుత్కరమ్మునం
దారయ నేమియున్న యది యంబుజనేత్రలు! తెల్పుఁ"(డంచనన్)
వారలు వేఱె యొక్క ఘనవస్తువు తెల్ప హసించె నంతయున్॥ 112

క॥ ఈరీతి నాసఖీజనులా రామమునందు మిగుల నభిరామముగాఁ
గోరిక లీరికలెత్తఁగ భూరిస్థితిఁ గ్రీడసల్పి పొడమిన వేడ్కన్॥ 113

వ॥ పుష్పాపచయానురక్తిం దనరి తమలోన, 114

ఉ॥ "ఓకమలాభచారుముఖి! యోమదకీరవిలాసభాషిణీ!
యోకలకంఠి! యోరమణి! యోహరినీలవినీలకుంతలా!
యోకనకాంగి! యోసుదతి! యోమధురాధర! యోవిలాసినీ!
యోకలహంసయాన"యని యొండొరుఁ జీరుచు మీఱు చుబ్బుచున్॥

తే॥ "తరుణిరో! పూలనొప్పారెఁ దరువుఁగంటె
శ్యామరో! కోమలమ్ములౌ శ్యామ లివియె
కాంచనాంగిరో! యల్లవె కాంచనములు
కుందరదనరో! కనుగొంటె కుందములను॥ 115

రగడ॥ పొగడ పొగడఁగఁ దగ(గెచు)ముందటఁ బూవు పూవుంబోణిపట్టకు
నగకు నగకుచ! పన్నఁ(గనుగొని)నాతి! నా తిలకంబుముట్టకు
మాటిమాటికి వాదమాడుటమాని మానిని! యుండుమిచ్చట
పాట పాటలగంధి! ముద్దుగఁ బాడి పాడిగఁ దెల్పు మచ్చట
లేమ లేమఱియుండ నేటికి లేమ! లేమఱి యిచట మొల్లలు
రామ! రామదిరాక్షిపల్కులు రామరామ! తలంపఁ గల్లలు

ఈడ నీడను గంటినే నీ వేగి వేగను నెమకు కామిని!
వేడు వేడుకమీరఁగాఁ గురువేరు వే ఋణమిచ్చుభామిని!
కోకఁ గోకనదాంఘ్రిపట్టినఁ గోయ కోయలివేణి జాతులు
పోకు పోకు"మనంగ నేఁగిరి పొదలుపొదలకనంగ నాతులు॥ 117

సీ॥ శ్రీరామనామోర్మికారమ్యసంపత్తి
కలకంఠముల హాళాహాళులుమాన్చె
కమనీయసహజ సాంకవముదామోదంబు
చిలుకపంక్తుల వళావళియణంచె
కాంచనపుష్పప్రకాశ నాసాలక్ష్మి
గంటుతుమ్మెదల యఘాఘళము చెఱచె
నవమందహాస కందళచంద్రికాభూతి
స్థలపద్మముల వికాసంబుఁగూల్చె
సురుచిరసుగంధబంధుర సుమగుళుచ్ఛ
పిచ్ఛిలాచ్ఛాచ్ఛమకరంద బిందుబృంద
సుందరారామవీధి నస్తోకలీల
సతులుపుష్పాపచయకేళి సలుపునపుడు॥ 118

సీ॥ సరసిజానన హస్తాంగత్యమునమావి
వనితపాదస్థితి వంజుళంబు
మృగరాజనిభమధ్య నగినఁబొన్న ప్రఫుల్ల
జలజాక్షి మోమీయఁ జంపకంబు
మానినీమణి (గీత) మాధుర్యమునఫల
చేడియగుబ్బలఁ జేర్పఁదరటె
కలికి తేనియలొల్కఁ బలుకుపల్కఁగ గోఁగు
చెలువనిట్టూర్పుచే సిందుకంబు
వనజరాగోష్ఠి యుమియంగ వకుళశాఖ
తెలుపక నువిచ్చిచూచినఁ దిలకతరు వ

చేతనములయ్యెఁ బుష్పవిభూతిఁ దగెఁ, స
చేతనులఁ బూరుషుల నింకఁ జెప్ప నేల॥ 19

తే॥ అపుడు తత్తత్కుజంబులనలరు నలరు
లలరుబోణులు (గోయంగ నచోటుఁ) బాసి
తెలుప దరి లేని సమ్మోహపరవశమునఁ
జెలులవిడనాడి యవ్వలఁ జేరనరిగి॥ 120

సీ॥ అండజధ్వజవహ్నికుండవిభ్రాంతినిఁ
గెందమ్మికొలఁకు వీక్షించి స్రుక్కి
కందర్పనిష్ఠుర ఖడ్గవిభ్రాంతిని
సహకారపల్లవచ్ఛటలకులికి
పంచాస్త్రకాహళార్భటులవిభ్రాంతినిఁ
గలికిచిల్కలపల్కు లాలయనళికి
దర్పక (తీవ్ర) కోదండవిభ్రాంతిని
శితగురుత్కల సముద్ధతికిసొలసి
వినుతసంకల్పజాస్థానవిభ్రమమునఁ
గుంజపుంజస్థలుల నిల్వఁగోర కెలమి
నతులితోత్కటపరితాప మతిశయిల్లఁ
జేయునది లేక యచ్చటఁ జిన్నవోయి॥ 121

వ॥ ఒక్కరోహిణీకాంతకాంత కాంతాసనాసీనయై తదూర్ధ్వభాగావృత లవలీలతావితానానూన వినిర్గతధారాళతుషారధారాశీకరపరంపరలు శంబరాసురాంతకజ్వరనివారణంబుగఁ బైఁబైఁజల్లుపన్నీరుగఁ బ్రాంత గంధగిరిబంధు గంధవహప్రేంఖిభూత రంభానోకహానేకాస్తోక పలాశంబులు వీచుచామరంబులుగఁ గలిగి యయత్నశిశిరకృత్యంబులు తదీయస్థలంబున సమకూరఁ గొంతతడవు విశ్రమింప నంతట నక్కాంతలక్కాంతంగానక యచ్చటచ్చటన్వెదకి యొక్కయెడం గూర్చున్న యానాతింగనుంగొని డాయనేతెంచి యిట్లనిరి.

ఉ॥ "అక్కట మమ్ము నొక్క క్షణమైనను బాయని దాన విప్పుడీ
వక్కరో! యొంటి రాఁ దగునటమ్మ, తగన్ విరితేనెకాల్వలీ
దిక్కున లెక్కలేక మఱి తెంపున నేగతి దాటితమ్మ, హా
యెక్కుడు పుష్పధూళి పథమెల్లను నిండిన దెట్లు పాదముల్
పొక్కఁగ నోర్చె నమ్మ చెలి! పోలునె సాహసమిట్లొనర్పఁగన్"॥ 123

వ॥ అని పలికి ప్రియవాక్యంబులన్ బుజ్జగించి మించుబోడిం దోడ్కొని, 124

క॥ వనకేళిభవాయాసము। వనకేళిం బాయునని యువారిణమధులి
ద్వనరాజద్వనజాకర। వనశీకరమిళిత శీతవాతములొలయన్॥ 125

క॥ పాఱుచు నయ్యాటల నొ
ప్పారుచు లవలీలతాగృహాంతస్థలముల్
దూరుచు రానిలతాంగుల
దూఱుచు మొగములనునగవు తొలుకఁగ నంతన్॥ 126

క॥ ఆళీతతి నాళీకమ। ధూళీపరిమిళితపుష్పధూళీ మదహిం
దోళీ సుమరాళీ యుత। నాళీకారముఁగాంచి నందితలీలన్॥ 127

తే॥ "అబ్జచక్రాభ్యలంకృతంబగుచుఁ దనరి
యతులిత కువలయామోదగతి నెసంగి
భువనములు లోన నొప్పారి పొలఁతులార!
కొలనుగనరమ్మ శ్రీహరి చెలువుఁ దెలిపె॥ 128

వ॥ మఱియు నిప్పుండరీకాకరంబు కాంతారంబునుంబోలి విరాజమానపుండరీకంబై పుండరీకంబుకైవడి సదాభరితకువలయంబై కువలయబాంధవు వైఖరి నితాంతాంతరసమాకలితలలితశంబరంబై శంబరవైరి చెలువున నసమశిలీముఖప్రకాశమానంబై యొప్పెఁ జూడుము॥ 129

సీ॥ త్రైలోక్యమాతయైతనరారు నమ్మహా
పద్మకుఁగౌతుకపద్మములివె

తోరంపుఁదలయేటిదార వ్రాఁటిమేటికిఁ
బాటిల్ల జయమిచ్చు బాణములివె
పలుకుతొయ్యలి నెలి నలుమోములొప్పు జే
జేపెద్దకును జన్మసీమలివియె
నీరు(పాల్వీడఁదీయు) నేరుపుగన్న హం
సవతంసములకు భోజనములివియె
ఇవియెకనుఁగొనుఁడీమీర లింతులార!
పచ్చగుత్తాల నెఱరాతు కిచ్చమెచ్చు
వచ్చి కమలమ్ములనుబుట్టి వరలునట్టి
కమలములు, వీనిఁ గొనియాడఁగాఁ దరంబె॥ 130

మ॥ నిజజన్మాలయమౌ సరోజములకు న్మిత్రుండు మిత్రుండటం
చజహద్భానుసహస్రమిచ్చి తగ యాతాయాత గోషోడశం
బు జలేజారికొసంగెఁ దత్పగుఁడటం చుద్యత్కళాలీలఁ బ
ద్మజభాస్వద్రచనాచమత్కృతి తలంపం బక్షపాతంబుగా॥ 131

తే॥ పసిఁడితమ్ములుభుజియించి భారతీశు
తేజులై మిత్రుపేరిటఁ దేజరిల్లి
పాలునీ రేర్చఁగా నేర్పుచాలఁగలిగి
మించుహంసములివె సుండి మొలఁతలార!"॥ 132

వ॥ అని కాసారతీరంబునం జేరి కొనియాడుచుండ, 133

సీ॥ తనరారె నెఱులుగాఁ దనలోని చాదుశై
వాలముల్ మత్త హిందోళములును
స్తనములఁగతిమీరెఁ దనలోని చక్రవా
కకులమ్ములును బద్మముకుళములును
విలసిల్లెఁ గలికికన్నులలీలఁ దనలోని
యుత్పలమ్ములును నీలోత్పలములు
త(గెను) హాసశ్రీలఁ దనలోని దరవిభా
కాండముల్ ఫేనప్రకాండములును

బళిర! యేతద్గతినెసంగి కొలను మిగులఁ
గనఁగఁదగియుండె నొక ప్రౌఢకన్యపగిది
కచకుచప్రేక్షణస్మిత రుచిరలగుచుఁ
దననువీక్షింపనేతెంచు తరుణులకును॥ 134

మ॥ రమణుల్ బంగరురంగువ్రాఁతపని చేలల్ నేర్పుమై నూడ్చి క్రొం
జిలుగుంజందురు కావిపావడ లొగిం జెల్వొందఁగాఁ గట్టి హా
ర లతాళుల్ సడలించి యొండొరులు దోర్వ్యస్తోరుహస్తాబ్జులై
యలరారన్ నెలరాలమెట్టులఁ బదన్యాసంబు గావింపుచున్॥ 135

వ॥ మెల్లమెల్లనడిగ్గి, 136

క॥ "విషభవభవుఁ డమృతమును
విషామృతసమాఖ్యలొసఁగె వీనిని దలఁపన్
విషమనఁగా విషమంబగు
విషమముగా దమృతమనఁగ విషముఖులారా!"॥ 137

వ॥ అని యుత్తేజంబగు నమ్మత్తకాశినులయ్యంబుల సంభ్ర
మాయత్తచిత్తలై కొంతతడవు కొనియాడి,॥ 138

సీ॥ "కలకంఠకంఠితో జలకమాడఁగఁబోకు
పల్లవపాణివి పణఁతి! నీవు
బాలేందుఫాలతో నోలలాడఁగఁబోకు
పంకజనేత్రవు భామ! నీవు
ఇభరాజగమనతో నీఁదులాడఁగఁబోకు
రంభోరుకాండవు రమణి! నీవు
చంపకనాసతో సయ్యాటలాడకు
మత్తాళివేణివి మగువనీవు
సంకుమదగంధితో నీవు సరసమాడఁ
బోకు చిలుకలకొలికివి పొలఁతి"యనుచు
నొండొరుల కేర్పరింపుచు నొప్పుమిగిలి
రంబుజాకరనీర విహార వేళ॥ 139

శా॥ కేలం దమ్మిఁ ఘటించి యొక్కమదిరాక్షీరత్న మవ్వేళఁ దా
శ్రీలక్ష్మింబలె నంగుమీఱె, నొకరాజీవాస్య బల్కొప్పునన్
లీలం గైరవమూని చందురుని మౌళిందాల్చెఁ గన్ మీఱు మా
నాళీకేక్షణభంగిఁ బెంపెసఁగఁ గాంతాలోకమధ్యస్థలిన్॥ 140

తే॥ హారుఁ గుఱిచి మానె నదియొక్క బిరుదు దలఁప
విషము నేఁద్రావుకొనటంచు విస్మితముగ
వెలఁదియొక్కతె కరమున విషముఁబట్టి
యచ్యుతానంతగోవింద యనుచుఁ ద్రావె॥ 141

చ॥ కువలయవేణియోర్తు మెఱుఁగుల్ తగఁగుల్కెడి గొప్పకొప్పున
న్గువలయమేర్పడన్నిలుప గొబ్బున నిల్వక నీటిలోఁబడెన్
జవమునఁ దత్కుచంబు తనసాటికి రా వడిఁద్రోచియు నాత్మసం
భవమహానీయసీమఁ దనభంగము దెల్పఁగఁ బడ్డకైవడిన్॥ 142

సీ॥ దరికెక్కి మెల్లన సరసిజాకరములోఁ
దొలఁగక గుభగుభ దుమికె నోర్తు
కలువరేకులఁ(దెంపి)మెలఁకువ నొకకాంత
కలికివీనులమీఁద నిలిపె నోర్తు
కెందమ్మిపుప్పొడి కేలఁదాలిచి యొక్క
సకియగుబ్బలమీఁదఁ జల్లె నోర్తు
నడినీటిలో దూకి నారులెల్లనుజూడ
లీల నల్లంతటఁ దేలె నోర్తు
తెఱవలకు నెల్ల నుపమలు గఱపె నోర్తు
పంకజాళులఁ గని యబ్బపడియె నోర్తు
ముగుదఁ గనుగొని లేనవ్వు నగియె నోర్తు
కుటిలకుంతలపై నీరు గుప్పె నోర్తు॥ 143

చ॥ వెలఁదియొకర్తు కాండమున వెల్లకిలంబడి యీఁదనప్పుడా
జలజదళాయతాక్షి జిగిచన్నులు చూడఁగనొప్పె మన్మథుం

డల రతి పంతమాడి జలజాకరపుష్కరమధ్యమంబునం
దలరుచుఁ జిత్రవైఖరుల నాడెడి బంగరు బొంగరాలనన్॥ 144

చ॥ ఘనకుచయోర్తు శోణమణికల్పితముద్రిక నీటిలోఁబడన్
ఘనకచ నోర్తుఁ గాంచి కరకంకణమిచ్చెద దీనిఁ దెమ్మనన్
మునిఁగి జలాంతరస్థలిని ముద్రిక యుండినఁ దెచ్చియీయ వే
వనకణమిచ్చెఁ గొమ్మనుచు వారిజనేత్రి విచిత్రమొందఁగాన్॥ 145

తే॥ కలికియొక్కతె పుండరీకంబు లీలఁ
గేలఁ దాల్చినఁ దత్కరకిసలయారు
ణచ్ఛవిచ్ఛట లొగిఁ గ్రమ్మి నవ్యహల్ల
కాకృతిని గానఁబడ వెఱగందెనొర్తు॥ 146

క॥ ఏణాక్షీకుచలోచన। గానితవరదేహామిళిత మంజుహారిద్రా
నూనాంజనగంధాప్తిఁ ద్రి। వేణీసంగమము భంగి వెసఁగొలనమరెన్॥

క॥ తా గామలయజగంధులు। తా రామలనఖరఁ గాంచి దారుణతాపో
దాగతఁ గ్రాగుచునుండిన। నూరకమనమిట్టులుంట యొప్పదటంచున్॥

సీ॥ గుజ్జుమావులదండ గొజ్జంగిపొదరిండ్ల
విరిమంచు బోరునఁ గురియుచోట
అల్లిబిల్లిగ మొల్లలల్లుక తగనిరుల్
గుప్పెడు కురువేరుచప్పరముల
నీడచల్వలు దేరు నెలరాలదోనలకై
యేతెంచుపూఁదేనె యేఱుకాల్వ
దరిని జల్వగు బండిగురువింద లేతీవె
చవికెలపజ్జ ద్రాక్షలు పొసంగఁ
బైఁబెనంగిన యనఁటికంబములపొంత
కలువకొలఁకులఁ గెలకులఁ దొలుకనలరు
తమ్మి శాపుల తావులు గ్రమ్మ నఖముఁ
జంద్రకాంతవితర్దికాస్థలమునందు॥

తే॥ సారవిస్తారఘనఘనసార గంధ
సార కల్హార నీహార నీరపూర
సౌరభోద్గార చారుమందార వార
మధురమధురసములు దెచ్చి మసలకపుడు॥ 150

తే॥ చెలిమికత్తెలు పన్నీట జలకమార్చి
కనఁగనొప్పారు చలువలు గట్టనిచ్చి
పొసఁగఁ గర్పూరనామంబు నొసటదిద్ది
కొమరుచనుగవనడుమ హారము లమర్చి॥ 151

మఱియును 152

సీ॥ కుచముల బహుళ లికుచములంచని మాని
ఘనసారమలఁదంగఁ గడఁగి యొకర్తు
నేత్రముల్ శతపత్రపత్రములని మానె
శీతోదకము నిల్పఁ జేరె యొకర్తు
చికురబంధము భృంగనికరమంచని మానె
హేమదామముఁ జుట్ట నేగి యొకర్తు
సకలాంగములు శిరీషసుమములని మానె
వీవన వీవంగ (వెడలి) యొకర్తు
చందనామోద లిభ్యంగిఁ గొంద ఱెలమిఁ
బాలఁతి కుపచార మొనరింపఁ బోయినంత
నరయ నపచారమాచుండె ననుచు నూర
కున్న వారలఁ గనుగొని చెన్ను మిగిలి॥ 153

సీ॥ ఖరకరోదయముగాఁ గాశ్మీరపంకంబుఁ
జనుజక్కవల మొత్తెఁ జాన యొకర్తు
ఘనతమోగతిమీఱు మినుకు కాటుకరేఖ
కనుఁదోవలన దిద్దెఁ గలికి యొకర్తు
మకరందరస మొల్కు మందారదామంబు
కచభృంగతతిఁ జుట్టెఁ గాంత యొకర్తు

చలువలు వెదఁజల్లు మలయజసారంబు
తనువల్లిక నలందెఁ దరుణియోర్తు
సముచితోపాయపరలగు చంద్రముఖులు
భూరిశిశిరోపచార శృంగారవిభవ
కలిత లలితప్రకాశ మాంగల్యవిధులు
సలిపిరప్పుడు కొందఱు చక్రకటికి॥ 154

క॥ ఘనసారైలావరచం
దన లామజ్జక లవంగ నవసుమనోగం
ధ నిమేళిత హిమజల ము
వ్వనజాక్షికిఁ ద్రావ నొసఁగి వనితలు మఱియున్॥ 155

తే॥ చెలఁగి గొజ్జఁగినీరు పైఁ జిలికి చిలికి
కప్పురంపుగవల్ నిండ గుప్పి గుప్పి
కమ్మతావులుగలవిరుల్ గప్పి గప్పి
పొసఁగ సురటుల గాడ్పుగా విసరి విసరి॥ 156

వ॥ ఇవ్విధంబున శైత్యోదయంబునకై ప్రాణసఖులు సముచిత
శిశిరోపచారంబు లొనరించి రప్పుడు,॥ 157

తే॥ బాల కలఁదిన మలయజపంక నుతుల
విరహపరితాపశిఖిశిఖోద్వృత్తి నుడికి
వడిఁ బెటిలి మించుబోడులనడుమ యొక్క
చెలియగుబ్బలపైఁబడ్డ నులికిపడియె॥ 158

క॥ నలినాక్షి హారములు గు
బ్బలసెగ సలసలనుగ్రాగి బహుళశ్రమతో
య లహరిఁ దుకతుక నుడుకుచు
నలవత్తుము గప్పెఁ గపుర మలఁదినలీలన్॥ 159

క॥ కలికి చనుదోయి పొంగున
బలితముగా బిగిసి రవిక పక్కునఁ బగిలెన్

చిలుకపటాశివజీరుని
తలిరా కడిదంపువిసరు దాఁకెనసంగ॥ 160

క॥ అమ్మక్క! భూరివిరహ భరమ్మునఁ శాండిమమునోహాకస్థితి మేనన్
గ్రమ్మకొనినవెన్నెల కీలొమ్మయనఁగనవుదు పువ్వుబోణిచెంగన్

వ॥ అయ్యెడఁ బువ్వుబోణి బువ్వుబోణులు తప్పకచూచి శిశిరో
పచారంబునఁ దదీయపరితాపంబు పాయకుంటుటయెఱింగి, 161

తే॥ మానవతులంతఁ గేతకీసూనగర్భ
దళమునఁ దుషారజలకణమిళితలలిత
ఘనమృగీమద కర్దమమున లిఖించి
రతులనుకుమారు మారు శ్రీహరికుమారు॥ 162

* చెలికత్తెలు మన్మథునిరూపు లిఖించి పూజించి స్తుతించుట. *

సీ॥ దాపలికరమునఁ దరుణిసింగిణివిల్లు
వలపలికరమున నలరుశరము
అంకపీఠమ్మున నలరారురతిదేవి
వెనుకదిక్కునఁ బ్రభంజనకిశోర
మెసఁగఁ గోపుల వసంతసుధామయూఖుల
ముంగలఁ గలకంఠభృంగకీర
శారికారాజహంసప్రముఖోదార
బలసమూహంబుల విలసితముగ

పారసాత్ములు మన్మథస్వామి పదవి
మొగలిపూరేకున లిఖించి ముదముపొనఁగ
వరపదార్థము లొగిఁ గొనివచ్చి నమిచి
షోడశోపచారంబులచు బూజ లొప్పఁజేసి॥ 163

మ॥ శ్రీను తుస్తాపారాశిరాట్కన్యకా గర్భపయఃపారావార
శరత్పూర్ణపూర్ణిమా శర్వరీరమణోదయాయ, రతియువతీ
యోగక్షేమరక్షలవిన్యస్త ప్రశస్తామోద నిస్తులకస్తూరికా కుం

కుమసంకుమదపంక మకరికాపత్త్రచిత్ర లక్షణలక్షిత దోర్మధ్య
మధ్యప్రదేశాయ, మధురమధుర పారణపరాయణ విభ్రమద్భ్రమ
రపుంజసింజినీటంకార ఘోషవిభూషితాఖండమండలీకృతప్రచండ
పుండ్రకోదండసంసక్త ప్రఫుల్లమల్లికాశోకారవిందేందీవరమా
కందప్రసూన భల్లభగ్నహరిహరచతుర్ముఖముఖనిఖిలలేఖసము
దయాంతరంగాయ, శాంబరీకదంబాడంబరోజ్జృంభమాణ
శంబరాసురాఖర్వదుర్వారగర్వపర్వత గీర్వాణవల్లభాయ, పాఠీ
నధ్వజాయ, చైత్రసఖాయ, మన్మథాయ తుభ్యంనమః,, 164
వ॥ అని బహుప్రకారంబుల వినుతించుచుండి రంత. 165

సూర్యాస్తమయవర్ణన

తే॥ అంచిత రజోరుణావరణాప్తిఁ దనరు
పద్మినీనికర ప్రకాశత బయలుపఱచి
రహిఁ సహస్రాంగమ మొనర్చి ప్రత్యవాయ
మిగుర భృగుపాత మొందిన ట్లినుఁడు గ్రుంకె॥ 166

తే॥ విమలకమలాధినాథదిక్కమలవదన
యినసమాగమమున రాగ మునతగనియె
ఇనసమాగమమున రాగఘనతగనుట
కమలనేత్రల కుచితంబుగాదె ధరను॥ 167

మ॥ సమయద్వేషికి నోహటించి యినుఁ డస్తక్షోణిభృన్మౌళిధా
మముఁ జేరంగని యిందిరారమణి యాత్మస్వామి తాదృగ్విధా
క్రమణోదాత్తుఁడటంచు లోఁదెలిసి వీఁకన్ స్వాలయోద్యత్కవా
టము లొక్కుమ్మడి వేసెనాఁగ ముఖముద్రల్ దాల్చెఁబద్మావళుల్॥

చ॥ ఖరకరుఁ డస్తమింప నతిగాఢసమగ్రవిషాదయుక్తిఁ బు
ష్కరిణి వినీలభూరివిషసారకృతాంచితమాత్ర లుజ్వల
స్థిరగతితోన వక్త్రములఁ జేర్చినవైఖరి డింభకాళికో
సరసిజకుట్మలాంతర నిశాంతములన్ వసియించెఁ దుమ్మెదల్॥ 169

క॥ జలజాకరసంకేత
స్థలమున మత్ప్రియుని రాజు సాంద్రకళాసం
కలితుని బొందెదనని లోఁ
గలకలనగెఁ గలువ చెలువు గనుపట్టెఁగదా॥ 170

సీ॥ సురసుందరులు లేఖతరుపుష్పధూళిచే
గూర్చిన వెన్నెలకుప్పలనఁగ
తారాపథాతివిస్తారకేదారాంత
రంబున నొప్పు కైరవములనఁగ
సమయకుందక్షమాజాతాగ్రవిభ్రాజ
మానప్రసూనకుట్మలములనఁగ
గోత్రభిచ్ఛుండాల గురుపుష్కరోద్ధూత
గగనధునీక్షీర కణములనఁగ

అధ్వగానూనమానాపహాప్రయత్న
కీరఘోటకరతిశుభాకీర్ణమౌక్తి
కములనఁగ బ్రహ్మ మర్త్యులగణుతికెడ్డ
తళుకుసున్నంపుబొట్లనఁ దారలలరె॥ 171

ఉ॥ రంజితలీల సాంద్రతిమిరంబు పొసంగె దిగంతరంబులన్
గుంజర చంచరీక శతకోటిధరాశ్మ ఘనాఘ నార్కభూ
ఖంజన పత్త్రిపత్త్రిరథ కంధరవర్త్మ సుధామయూఖల
క్ష్మాంజన కాలకాలగళ హాలహలాభ విభాసమానమై॥ 172

తే॥ ఇక్షుకోదండధరుఁడు సమిద్ధశక్తి
విరహిజనములపై దండువెడల నెత్తు
నీలిడేరావిధంబున నిబిడకాంతి
నంధతమసంబు జగమెల్ల నాక్రమించె॥ 173

తే॥ అమరనిమ్నగ స్వర్లోకమాక్రమించె
నాత్మభూరిప్రభావత నవనిభువన
మాక్రమించెద నేనని యమున నిండు
కొనినకై వడి చీఁకటుల్ మొనసెదిశల. 174

తే॥ నిర్మలదిశానుభూతసస్నేహవిభవ
కలితభూరి తమోనిరాకరణసుప్ర
భావములఁ గులదీపముల్ పరఁగెఁజాల
నోజఁ గులదీపములకిది నైజమెకద. 175

సీ॥ ఘనపయోధరపూర్ణ కలశాంతరములకు
రమణీయ నీలహారములుగాఁగ
శకలితశశిబింబ చారుఫాలములకుఁ
గస్తూరికా తిలకములుగాఁగ
సచిరరుక్ప్రచుర సద్రుచిరాంగకములకు
లాలితాసిత నిచోళములుగాఁగ
శతపత్రవరపత్ర జైత్రాంబకములకుఁ
గజ్జలసార పంకములుగాఁగ
నీలకబరీభరముల కిందీవరప్ర
ధామములుగాఁగగాఢ సంతమసవిభవ
మభినవాలంక్రియలొసంగ నవ్వుఁజార
కీరవాణులుచనిరి సంకేతములకు. 176

మ॥ చరణన్యాసముగూఢమైయలర రాజద్వ(ల్గు)లీలాగతు
ల్బెరయన్ మెల్లననిల్చినిల్చిరొాద లోలింబొంచియాలించుచు
న్నిరముల్ వంచుకనందులందణఁగుచున్ నిద్రారతిఁజారులే
గిరితద్వేశభుజంగసంజ్ఞతగి సంకేతస్థలుల్ చేరఁగన్. 177

సీ॥ క(రరు)హరేఖలు గనుపట్టకుండమే
ల్కొమరుచన్నులుఁ బ్రేళ్ళ నిమురుమనుచు

పలుకెంపులెలమి నేర్పడకుండఁ సొంపుమై
సధరామృతంబును వానుమనుచు
మందాక్షరములుగా మణితముల్ మెల్లనఁ
జెలువంపువీనులఁ జేర్పుమనుచు
ఘననితంబాఘాత నినదముల్ ప్రకటంబు
గాకుండఁ దిన్నగఁ గలయుమనుచు
జారిణీతతిసంకేత సదనమదన
కదనసమయ (సముత్సాహ) గాఢరూఢ
చటులసంరంభగంభీర జారకోటిఁ
బలుకుఁదమజాడపరుల కేర్పడకయుండ॥ 178

కం॥ అంత శచీకాంతదిశా। కాంత నిశాకాంతపూర్ణగర్భాంతరమై
వింతహరువొందమోమున। తాం తేరవిభవలీలధవళిమదోఁచెన్॥ 179

వ॥ అయ్యెడ 180

ఉ॥ తమ్ములపాలిగొంగ కుసుదమ్ములచక్కిలిగింత చక్రవా
కమ్ములగుండెతల్లడము కైటభవైరిమఱంది దేవబృం
దమ్ములపారణమ్ము హరినందనుకూరిమిమామ యచ్ఛకో
రమ్ములజీవనౌషధము రాజుదయించెను దూర్పుదిక్కునన్॥ 181

సీ॥ సౌగంధికాననాభోగసంపత్కారి
తోయజశ్రీపశ్యతోహరుండు
మంజుజీవంజీవ సంజీవనౌషధం
బంధకారసమిత్కబంధయోని
జారచోరచ్ఛటా సంభ్రమప్రతిపాది
మదవిహంగరథాంగ హృదయభేది
పటుమహానటజటాపటలస్ఫుటసుమంబు
స్మరశౌర్యహుతవహసామిధేని

పాంథసంతాన మానశంబరనిధాన
మథనమంథానశిఖరి రమాహృదీశ
సత్యనేత్రాంగ ముకురకళాజననసీమ
చందమామ వెలింగెఁ బ్రాక్శైలమందు ॥ 182

వ॥ అయ్యవసరంబున 183

తే॥ వసదమార్గంబు పెంపారె వనముభంగి
తారకంబులువిలసిల్లెఁ గోరకముల
విమలగతి రాజమానమై కమలవైరి
బింబముప్పారె వికచపుష్పంబనంగ. 184

సీ॥ సకలపదార్థౌఘసద్గ్రంథటీక చ
క్రశ్రీమృణాళికా రాజహంసి
నిర్ధనికక్రియా నిశ్చలదీపిక
స్మరశౌర్యహవ్యభుక్సామిధేని
జారచోరచ్ఛటాచరణవల్లిమతల్లి
పాంథదవ్వారణ్యపరశుధార
తప్తచకోరకాధ్వన్యప్రపాసీమ
దంపతినిధువనతంత్రఘుటిక
భూరిశీతలసార కర్పూరకదళి
తోయజవికాసవిద్యాప్రదోషవేళ
భవ్యకైరవహర్షాబ్ధిపౌర్ణమాసి
పండువెన్నెల కన్నులపండువయ్యె. 185

వ॥ వెండియుఁ బుండరీకశాత్రవమండలంబున నఖండంబుగఁ బ్రభవించుపండువెన్నెలచండమహోద్దండాఖండలశుండాలశుండాదండోద్భూత రంగ ద్వియద్గంగాతరంగిణీసముత్తుంగతరంగపుష్కరపూరంబు వైఖరి, మేఘద్వారఘనసారరసాజాతసంజాతరజః పటలంబుపోలువున, నంధకారజగద్బాంధవకుమారికాప్రభేదనసమయ పూర్వగీర్వాణాభి

యాత్యుగ్రజాతవిగ్రహ ప్రభాపుంజంబు చందంబున, సుధాధామసందర్శనామందకౌతూహలాభ్రంకష పోద్వేలాయాత పయఃపారావారవీచికాసంఘాతంబు భాతి, నాళీకప్రభూతకలాద బ్రహ్మాండకరండసాంద్రీకృత కలధౌతమయనీరపూరంబు క్రియ, లోకంబులెల్లనిండి ప్రథమధరాధరాధిత్యకాభోగాభోగ సుందరలతా మందిరాళింద కేళీవిహారణపరాయణ పుళిందమిళిందాలకాలోక ధమ్మిల్లవేల్లనాతిత్థుల్ల కౌత్ఫుల్లవనమల్లికలకు నల్లిబిల్లియై వారలో కానోకకాలంబునం దమకునాటపట్టులగుసవిధవివిధపర్ణకుటీరమ్ముల గండకందూభరమ్ములం దీఱ నోరసికొని కాండవిహారంబునకై గండుమెఱసి నడగొండలవకువున బారులుతీరి సెలయేరులకేగు భద్రవేదండ వరాహప్రకాండమ్ములరాకలుం దదఖండపుండరీకభవాండభాండపిచండిల చండఘీంకారఘుర్ఘురనిర్ఘోషంబుల నెఱింగియమర్షోత్కర్షమ్ముల మృదుతరకరకాండజాతమ్ములం గోదండమ్ములెక్కిడి సంవర్తపుష్కలావర్తజీమూతసంఘాతస్ఫురితనిర్ఘాత చ్ఛటాఘోరంబులగు శబ్దభేదిశరానారంబు లపారసారవిచిత్ర నిపుణతాధోరేయంబులుకన్పడం దొరంగించి వేత్రదండఖండనాపూర్వకంబుగాం దదీయకుంభకుంభవిషాణనిర్దళనంబుగావించినం బెల్లుగా జల్లుజల్లునరాలు చిత్తరంపుం గ్రొత్తముత్తియంపురాలతోం బొత్తువాత్తించి గుహాకుహరముహుర్ముహురుత్సాహ నర్మనిగూహానాన్యోన్యాన్వేషణక్రియాస్తంభనంబులుసంభవించిన బహిర్నిర్గతలై తమలోం బొంక్చెంబులేనిమచ్చికల నిచ్చలు రచ్చలుసేయు మెచ్చువచ్చు నచ్చు ఎచ్చురాలచ్చుటచ్చుటనమర్చిన మృగాంకశిలావితర్దికావిటంకంబుల నకలంకవిలాసంబుల నాసీనలై నిరంకుశరఝుషాంక బిరుదాంకసంకలితహృదయంగమాభంగ మాంగళ్యశృంగారరసతరంగ రంగత్సంగీతభంగులంజెలంగు నయ్యురంగులచెఱంగులు కరంగి తెలినీరు జలజలనుదొరంగ మదీయహృద్యానవద్య గానవిద్యావిశేషంబుల ద్రుతంబులయ్యెనని ప్రాణవల్లభుల నుల్లసంబులాడు ముగుదలగు యక్షపక్ష్మలాక్షుల నిగనిగనివగ

జిగిబిగివెలితోఁగ తెగల మిగులనగునగవులీను కటాక్షవీక్షాప్రకాశధాళ
ధళ్యప్రభాధట్టంబునకుఁ జుట్టంబై నిర్నిరోధంబగుతారాపథఘంటాప
థంబున నష్టాపదప్రభాభాసమానంబులగు విమానంబులెక్కి యత్తుల్ల
కోల్లోలకల్లోలహల్లీసకసల్లలిత వియత్కల్లోలినీమతల్లికోత్ఫుల్లహల్లకవ
నీసదనంబుల మదనకదనంబుల సదమదంబులై ముదము లేదలఁబాదల
విహరించు వళక్షపక్షమిథున పక్షవిక్షేపణసముద్భూత శీతవాతపోత
మ్ములఁ బడలిక లెడల వేడుక కాండ్రఁగూడి క్రీడించు ప్రోడలగు తెరగం
టి తెలిగంటిమిన్నల చెన్నుగల కడవన్నెగుబ్బలియుబ్బుగెబ్బు
గబ్బిసిబ్బెంపు నిబ్బరంపుగుబ్బల నందందఁ దనరు వెలయెక్కు
డుమగరాలసరులసిరులతోఁ బొరలు లేనిమరులున ననంగిపెనంగి క్షీర
నీరనిధానాంతర నిరంతరానంత కాంతిదంతురానూన ఫేనసాంద్రచం
ద్ర శిలాచంద్రశాలాప్రదేశ ఖేలా విహారలీలాలోలకీలాల బాలాజాలాం
గకమ్ములకు సొమ్ములై చూపట్టు లేతమ్మితూఁడులకు సైదోడై,
యేలా చామంతికా వాసంతికా మల్లికా వల్లికా మతల్లికా కేళికా
డోలికామాలికలఁ గిన్నరబాలికాపాళికలతో జోడులుకూడి వేడుకల
నూఁగియూఁగి చిత్తంబులఁ దృప్తింజెంది కంటివింటిదంట దిట్టతనంబు
నఁ గట్టాయితంబై తుంటవింట వెన్నంటు కంటకంబున నేయువిరిశరము
లెఱికలఁ జుఱుకుచుఱుక్కుననాట నటనిలువనోపక సమీపమ్ముల
నిమ్ములై నిండారవిరిసిన బొండుమల్లియలఁ దండోపతండంబులుగా
మెండుకొసన గండుతుమ్మెదల గరుజ్జాతమరుజ్జాతమ్ముల సించుకకదలు
పూవుపొదల సతాంతలతాంతకల్పితా సల్పతల్పభాగంబులనుల్లసిల్లు
ప్రాణవల్లభుల నుల్లంబులఁ [illegible]ల్లవింపంజేసి యా భోగానురాగంబులెచ్చ
వా తెఱజుంటి తేనియసంట మొనపంట సగంబుకొఱికి సొంపుమెఱయ
నొసంగు కింపురుషచంపకామోదల చేతి తెలినాకుమడుపులవడువున
బెడంగుగాంచి కేళీసౌధచంద్రశాలాంతర హంసతూలికాతల్పంబులం
గూర్చుండి మధురమధురసమ్ములు తమకన్న నామ్రేడితంబులుగా

నొసంగి మదజృంభణంబులు రెట్టింప జంటముత్తియంపుఁ గుట్టుపనికంచు కంబులముల్లు సల్లించి ప్రతిమాలిన బయలుపడం జేయని యుబ్బురంపు గుబ్బచన్నులు చిసికివాడు కొనగోళ్ల గ్రుచ్చియు నివాఁడనని వేఁడుకొనిన మొనపంటనంటనీయని చక్కెరకెమ్మోవులు గంటులుగావించియుఁ బ్రార్థించిన నాదరంబున విననిశ్రవణపుటంబుల నిచ్చవచ్చినట్టు సచ్చెం బుగాఁ బచ్చిదేరుపలుకులు సోనిపియు నఖగులపయింబడి మ్రొక్కిన నించుకంతయు మెత్తవడినచిత్తంబులఁ బోఁకముడియొసంగని జిలుఁగు తెలిచల్వపైఠిణీవలువలు సడలించి యతిగాఢపాఁసధ్వజాయోధనమ్ము లఁ గలంచియు మద్యం బాత్మప్రాణత్రాణపరాయణత్వంబు భజించె నాసవనామంబు దీనికిఁ జెల్లు నని యుల్లంబుల సంతసిల్లు భుజంగులతో నెట్టకేలకు సొక్కుతక్కి యలుకవోడమినచిత్త మ్ముల మొగమ్ములు ద్రిప్పిమాటాడక యీతప్పు సైరింపుమని మంద మందభాషణంబులుగాఁ బలికి మ్రొక్కినఁ గెరలి తాడనంబుగావించు లేఁ బ్రాయంపు వెలమించుబోడుల చరణనఖరకాంతులపై దొంతరలు గొని దంభోళిధరకుంభినీధరపయోధరీపయోధరరుచిరుచిరకచభరాబ ద్ధస్నిగ్ధసుందరమందారవికచప్రసూనమాలికలకుఁ బోలికలు వాటించి వీతిహోత్రశతపత్రనేత్రీకర్ణపత్రవిచిత్రహీరగోపలచ్ఛవిచ్ఛటాప్రకాశం బులకుఁ బ్రతీకాశంబై కృతాంతశుద్ధాంతసీమంతినీకాంతసీమంతముక్తా మణీరామణీయకంబులతో వియ్యంబుగైకొని రక్షోధ్యక్షపక్ష్మలేక్షణా తిలకాళికఫలకఘనసారతిలకంబుతోఁ జెలువంబుఁ బూని సింధునాయ కనాయికావతంసకర్ణావతంసకైరవ ప్రభాశ్రేణులతో మేలంబు వాటించి గంధవహగంధసింధురగామినీగంధసారచర్చావిలాసంబుతో సౌమన స్యంబు ప్రకటించి రాజరాజానరోధ రాజముఖీకరాంభోజరాజన్మణిము కురబింబంబునకుఁ బ్రతిబింబంబై యంతకాంతకాంతఃపురకాంతామణికు చోపరిఘటిత ధవళచేలాంచలకంచుకంబులతోఁ దులదూఁగి సర్వసర్వం సహాధరంబులకు శర్వసర్వంసహాధర విభవంబు భసంబు నొందించి

సర్వద్వీపంబులకు శ్వేతద్వీపత్వంబు ఘటించి సర్వయోషాజనంబులకు భాషాయోషా విశేషంబుఁ జెందించి యొప్పారె, అప్పు డప్పెను రేయొం డతాఁకున కోర్వక బెండువడి గుండియ చెదరియున్న యయ్యండజపరి వృఢధ్వజకుమారిం గనుంగొని మెఱుంగుబోఁడుల కలకలంబు వారించి యొక్క ప్రౌఢయగు కురంగనయన సారంగాంకు దిక్కు మొగంబై విన యవినయవాక్యంబుల నిట్లనియె, 186

— * చంద్రదూషణ * —

సీ॥ "ద్విజరాజవయ్యు నందీ ప్తశుచిస్ఫూర్తి
సరసకళావిలాసంబుగంటి
గురులీల సర్వజ్ఞవరశిఖామణివయ్యు
విగతతమోగుణవిస్ఫూర్తిగంటి
అనుపమభవ్యలక్షణలక్షితుఁడవయ్యుఁ
బంకజాతవిదూరపదవిగంటి
సన్మార్గసంచారచారుశీలుఁడవయ్యుఁ
గువలయాకలితవైభవముగంటి
అహహా! యిటువంటిఘనుఁడవై యనపరాధి
నబల దుఃఖింపఁజేయుట న్యాయమటర
నయతఁ"బాపాయ పరపీడనం"బటన్న
సరసవచనంబు మఱచితే చందమామ! 187

సీ॥ విలసితశ్రీవత్స కలితాభ్యుదయమొంది
యరిధరకరలీల నందగించి
సారంగరక్షణోజ్జ్వలవిభూతివహించి
బుధగురువైభవస్ఫూర్తిగాంచి
అతులితలక్షణాంచితవిశేషముఁబూని
నీలాంబరవిహారనియతిదాల్చి

అర్జునవరవిగ్రహస్థితి నెసఁగి స
ద్బృందావనమనోజ్ఞవృత్తిఁ జెలఁగి
విధుఁడవై యించుకయును సాత్వికము లేక
అకట! దాక్షాయణీప్రియవ్యాప్తిఁ బూని
సోమవిఖ్యాతిఁ జెంది తమోమయాత్మ
కుఁడవుగా నేలచంద్ర! సద్గుణము పూను. 188

తే॥ మకరకేతనుపైఁగృప మరలకుండు
టల్లుఁడని కాదె, మా చెలి యరసిచూడ
ననుఁగుకోడలు నీకగు, నకట! యింత
నిర్దయత నేచఁ బాడియే నీరజారి! 189

క॥ హరిణాంక! ముగుద నయ్యో!
హరిహరి! హింసింపఁజూచు టది ధర్మము గా
దెఱుఁగవె యాత్మ “నహింసా
పరమోధర్మ”యనుపలుకు ప్రాజ్ఞులుపలుకన్॥ 190

వ॥ అనిపలికి కలికికలువల చెలికానివలన లలనవలవంత యావం
తయు శాంతిగాకుండుట యెఱింగి యంతరంగంబునం దురంగలించు
రోషావేశంబున నుపాలంభంబుగా నిట్లనియె॥ 191

ఉ॥ ప్రల్లదమాడెనే భువనబాంధవుజోక నెసంగియున్న నీ
కల్లవియోగులందు జలజారి! విరోధము పీడ లేదు మేల్
తొల్లిఁటి సీదునై జమది దూరముగాఁ జన నెట్టు నేర్చు, హా!
పుల్లలు కోడఁగాక తగఁ బుట్టిననాఁటి గుణంబు పోవునే॥ 192

మ॥ స్ఫుటపాదైకగతిన్ మహానటజటాజూటాటవీవాటిలోఁ
బటుఫాలానలభీమధూమపటలీ పానంబు గావింపుచు
త్కటగంగాతటినీసమీపమునఁ జంద్రా! బాల్యమందే తపం
బటుగావింపవె కామినీహననకార్యాకాంక్షివై ధీరతన్॥ 193

తే॥ చంద్ర! జైవాతృకౌషధీశ్వరసుధాక
రప్రముఖనామములు నీకు బ్రహ్మ పొసఁగ
నొసఁగె నొసఁగెఁ దదర్థంబు లుర్వియందు
రసికులెన్నిన నేతిబీరపసరుగాదె॥ 194

తే॥ అమృతకరుఁడనిజగతి ని న్నాదికవులు
సరసచతురతఁబల్కిరి చందమామ!
ఆదివర్ణవిహీనమై యలరునేసి
అదియ పాంథులపాలిటి కర్థమాను॥ 195

ఉ॥ శాపమొగిన్ గురుండిడినఁ జండభుజంగము పట్టిమ్రింగినన్
దాపసనాథపాంథవనితా జనతావినతాక్షివారివా
హాపతితోద్ధతోష్ణ సలిలాశని పాతమునన్ శశాంక! నీ
రూపమణంగకున్నయది రోహిణి మంగళసూత్రమెట్టిదో॥ 196

ఉ॥ హాహరిణాంక! నిన్ హాలహాలాభుని మ్రింగి హారింపలేక యా
రాహువు క్రమ్మఱన్ వెడలిరా వడిఁ గ్రక్కె, ననారతంబుగా
నాహరుఁ డెట్టు పొందుపడ నోఁడలఁదాల్చెనొ తుంగభంగసం
దోహసమగ్రశైత్యగతి ద్యోధుని జూటమునందు నుంటనో॥ 197

తే॥ పద్మినీమిత్రుఁడుండఁగఁ బద్మవైరి
నిను గురుద్రోహిఁ గుటిలాత్ము నీచవర్త
నుని ననాథాంగనాహింసకుని ధరించె
భూతపతి శీర్షమునఁ దనబుద్ధిపోనె 198

సీ॥ బల్గప్పునెమ్మేన శాయకయొసఁగుట
సాంకృతితోఁడ మిన్నంటియుంట
సరవి మధుప్రియసంగతిగాంచుట
పాంథజనమ్ముల బాధలిడుట
పగలైనదెల్విగోల్పడి కానఁబడకుంట
నుగ్రశేఖరలీల నొప్పుగనుట

రాత్రి మహాహాద్వృత్తి రంజిల్లి మెలఁగుట
శంబరవర్ధనోజ్వలతగనుట
యెఱిఁగియుండియు నిన్న యో! పరను లెల్లఁ
గల్పిఁగీర్తినిమరుగిడి ఘనత నేమొ
పచ్చిబోయ నిజంబని పలుకకిలను
రాజటందురు తెలియంగరాను చంద్ర!॥ 199

తే॥ ద్విజనయనజాత! ద్విజరాజ! ద్విజవిభూతి
యణఁచినందునఁబో పర్వదినములందు
ద్విజము ద్విజపాళిఁ బట్టి నీ తేజమణఁచు
కొంతచేసినవారికి నంతగాదె 200

తే॥ కలశవారాశిత్రిజగముల్ కాల్చునట్టి
కాలకూటంబుగనిక నెగ్రమ్మఱంగ
హాలహాలతుల్యుఁగామినీ హననునిన్ను
నీరజారాతి! తననిల్వునీరుగాను 121

తే॥ కలసిక్రీడించు జక్కవకవలను నెడఁ
బాపి శోఁబుట్టువుగృహంబు రూపుమాపి
మెలఁగ దోషాకరుండని పలుకఁదగదె
సభ్యవర్తననీ కేడ చందమామ! 202

తే॥ లోనహరిణాఖ్యచే విషంబూనియుండి
పైఁబయిని జిల్గువెన్నెలఁ బర్వఁజేసె
దవు మృగాంక! గళంబునఁ దనరువిషము
రసన బెల్లంబుగాదె దుర్జనుల కెందు” 203

వ॥ అని పొంపుపడ నిందింపిరవేణి చందమామను నిందించి,

—:మన్మథదూషణ:—

చ॥ చిగురుకటారు రాకొదమచిల్కలతేరు వియోగకోటిఁ
దిగులొనరించుపేరు తగఁ దెల్లనివేలుపుతోడిపోరు మేల్

వగగలతీరు పుల్గులదళంబులసౌరు పొసంగఁగల్గు న
య్యగణితశౌర్యసారుఁ గమలాలయ గన్నకుమారు మారునిన్ 205

వ॥ ఉద్దేశించి గంభీరమమకార చమత్కారంబులు గనంబడు
వాక్యంబుల నిట్లనియె, 206

ఉ॥ "మార! రమావధూప్రియకుమార! లసత్సుకుమార! కీరతు
ఖార! నిశాతపంచశరకంపితపన్నగహార! భూరిదో
స్సార! వివేకహార! ఘనశౌర్యవిశోషితపాంథలోకవి
స్తార! యిటు ల్మహోగ్రగతి సారసనేత్రఁ గలంపఁ బాడియే॥ 207

ఉ॥ భీమపరాక్రమస్ఫురణ భీముని గెల్చినవాఁడవయ్యు నీ
కోమలి ముద్దరాలబల ఘోరలతాంతశిలీముఖంబు లా
హా! మదిగాడ నేయుటది న్యాయమె ధారుణి, రామరామ! యో
కాముఁడ! దోసపం డినుపకట్టులకోర్చునె యెన్నిచూచినన్॥ 208

ఆ॥ బాపుమదన! నీవు వాసిమై స్త్రీ బాల
గోల లీలఁ బూలకోల లేయఁ
బేర్మిఁ బూనుటెల్ల బిచ్చుకమీఁద బ్ర
హ్మాస్త్రమేయఁబూను నట్లుకాదె॥ 209

తే॥ అన్నవై యుండి యయ్యయో! యాఁడుపడుచుఁ
దోడఁబుట్టువు నిబ్భంగి దుఃఖపఱచి
తిట్టుగుడుతురె మన్మథ! దీన నీకు
భూరికల్యాణవైభవస్ఫూర్తిగలదె॥ 210

చ॥ జలరుహబాణ! తావకనిశాతలతాంతశిలీముఖోజ్జ్వల
జ్జ్వలనశిఖాప్రతాపమున జాహ్నవి నౌదలఁదాల్చి బూదిమై
నలఁది పరేతభూమిగతుఁడై యటు తాళఁగఁజాల కాహలా
హలవిషమానె శంకరుఁడు హా! యిఁకనీదుప్రతాప మేమనన్"॥

వ॥ అని శశాంకముఖ మకరాంకు వేఁడుకొనిన నతండు ప్రసన

న్నుండు కాకుండుటయెఱింగి యత్యంతరోష కషాయితనేత్రయై యిట్లనియె.॥ 112

మ॥ "జలధిశాత్రిపతత్రిపఙ్క్తులకు సంజాతత్వముంగాంచుటన్
బలుబీజుండన నొప్పుచందురునితో బాంధవ్యముంగన్న నీ
కలఘుశ్రీగుణమెట్లుకల్గు, నతఁ డాహా! కాల్చెఁ దోఁబుట్టువి
ల్లు, లయంబుం బొనరింపఁ జూచితివిగా లోలాక్షి నీసోదరిన్ ॥ 213

సీ॥ మధుపగుణంబుచే మనునీకు జాతిఁబా
సినవానితోఁ దగఁ జెలిమిగలిగె
తృణధర్మవృత్తిచేఁ బెనుపొందునీకు దో
షాకరసామనస్యంబుగలిగె
అసదృగున్నతవిగ్రహస్థితిగలనీకు
గురువనప్రియబలస్ఫురణగలిగె
పాంథవిద్వేషివై పరఁగిననీకుఁ బ్ర
భంజనుండు బలాధిభర్తగలిగె
అకటకటశంబరారి! ని న్నాత్మ నెఱిఁగి
వేదజడుఁడౌటఁ గాలినవృత్తికోర్చి
ధాత దుస్సహవాసంబు తగులుపఱచె
విరహిణీలోకదుర్దశాభరముగాదె॥ 214

చ॥ లలితనిజాత్మజారతికళాకలితాత్ముఁడు నీదుపూర్వజుం
డలజడవృత్తివాఁడు భవదంబనుగన్నగురుండు, బాపురే
తలఁపననాథయోషి దతిదారుణవిక్రమశాలివీవు, నీ
యిలువరు సేమిచెప్పనగు, నించుకహ్రీవలదేమనోభవా!॥ 215

క॥ కట్టడివగునీ వంగజ!। యెట్టుజనించితివొ కరుణనెసఁగెడు శశితోఁ
బుట్టినచెలువకు హరికిని। గట్టా! విష మబ్ధిభవముగాంచినలీలన్ ॥

తే॥ విరహిణీమారణోపాయవృత్తినీవు
మెలఁగఁ గాంచి చతుర్ముఖుం డెలమి సార్థ

కముగనిడె మారుఁడనునామ మమరనీకు
మదన! కాకున్న నిన్నేల మారుఁడండ్రు॥ 217

సీ॥ హరివాహనుఁడనంచు నలుగఁబోకుము కరి
యానపైఁ జిల్కహుమాయిగాదె
అండజధ్వజుఁడనే నంచహికోమాళి
బాధింప కది మీనుపడగగాదె
సారంగబలసముజ్జ్వలినంచురంభోరు
నళికింప కది తేఁటిదళముగాదె
అబ్జాంబకధరుండనంచుఁ దమోవేశి
దొరయకు మదితమ్మితూపుగాదె
మదన! యిది సంకుమదగంధి మదరథాంగ
ఘనపయోధర కోమలకనకపువ్వు
క్రమనాసిక కలహంసగమన దీనిఁ
జెనకితేనియు నీదుసాధనము లణఁగు॥ 218

ఉ॥ హామకరాంక! నీ శరశరాసనముల్ విరులంచు భూరివా
చామహితప్రభావమున సారెకుఁ బ్రాజ్ఞులు పల్కుచుందు ర
య్యో! మహిళాళి నేఁచుకొఱ కుర్వి సుమాఖ్యల ధాత చేయఁబెం
పై మదియించు బల్విఁగులంచువచింప రదేమి పాపమో॥ 219

చ॥ పిడుగుల కోర్వవచ్చు, పటుభీమలలాటకృపీటయోనికిన్
వడి నెదుటం దగన్ నిలువవచ్చు, ప్రచండకృతాంతదండమే
ర్పడ నొడియంగవచ్చు, బడబాజ్వలనం బొగి నంటవచ్చు, నీ
బెడిదఁపుఁబూవుటమ్ములకు భీతిల కే నిలరాదుమన్మథా!॥ 220

సీ॥ ఈచంద్రబింబాస్య నేఁచంగఁబూనకు
మోహోరినీశర మాఱు మార!

ఈవనప్రియకంఠి నేఁచంగఁబూనకు
మోరోరి నీధర్మ మాఱు మార!
ఈకాంచనసునాన నేఁచంగఁబూనకు
మోరోరినీగుణ మాఱు మార!
ఈఘనాఘనవేణి నేఁచంగఁబూనకు
మోరోరినీబల మాఱు మార!
నెలతలనుబోలె మిక్కిలి చలముఁబూని
నెలతలనుదాల్చుకొన్న సామి లలినేఁచి
బేసికంటఁగనుంగొనఁ బేరణంగి
యవనిఁగూలవె నీరూప మాఱు మార!" ॥ 221

వ॥ అసియానారి శంబరారిం దూఱి తరళలోచనకు గరళంబు చందంబునం గనుపట్టు మందగంధవహుని కిట్లనియె॥ 222

ఁ గంధవహుని దూషించుట. ఁ

కం॥ పవనా! మలయమహీధరభవనా! భువనాద్భుతాదిబంధురభాస్వ
జ్జవనా! వర్తితసర్వోపవనా! యబలార్తి మదిని భావింపవనా!॥ 223

సీ॥ ధాత్రిఁ జిత్రతమిూఱి రాత్రితోఁచినయంత
శ్రీఖండకుధరాగ్రసీమడిగ్గి
దక్షిణకామినీస్తనలిప్తఘనసార
సారసౌరభలక్ష్మి సంగ్రహించి
మంజులఫలపుష్ప మంజరీనవలతా
సంజాతఘనవనస్థలుల డాఁగి
అఖిలధరాధీశ్వరాంతఃపురగవాక్ష
సముదయంబులను కన్నముల దూరి
మానవులకించుకంతయుఁ గానఁబడక
దొంగభంగి నెసంగి తిన్నఁగిలిచటఁ

జారధర్మము తెలుపుచు సారిదినేచ
మలయుటిదినీకుఁ దగున యోమలయపవన! 224

మ॥ పరభూభృచ్చలనంబొనర్చితివొ శుంభత్ఖ్యాతిమైమిత్రునిన్
శరభృత్సంఘము చేత బాధపడకుండం జేసితో చిక్కవో
యిరవొందన్ గతిలేకయుండెడి మహాహీనుండు లోఁగొన్నచో
వరజోవృత్తియకా మహాబలసమాఖ్యంజెంద నీకాశుగా! ॥ 225

ఆ॥ మూలఁబడియు హితునితో లోకమేఁచంగఁ
బూనునిను హరింపఁ బుట్టుగుడ్డు
పాపజేని చేతఁ బరఁగఁగాదని విధి
సన్నగాలి చేసె నన్న! గాలి! ॥ 226

తే॥ ఘనభయంకర కాలకింకరకరోర
ఘోరచేష్టితములుగాంచి క్రూరబుద్ధి
చెలఁగిపరతెంచునీకు దాక్షిణ్యమేల
కలుగనేర్చుఁ బ్రభంజన! లలనమీఁద॥ 227

తే॥ నీదుతూర్ణంబుచాలక నిష్ఠురముగ
రంగుమీఱఁ గురంగ తురంగమెక్కి
పొంగుచుఁ దరంగవళి నేఁచఁబూనివచ్చి
తేమిపాపంబుచేసెని కింత పవన! 228

క॥ సరసులసంగతిమెలఁగిన।సరవిన్ వడిసుళ్లొనర్చు చపలతమానన్
సరసులసంగతిమెలఁగియు।నిరవుగ వడిసుళ్లుమాన వీవుసమీరా!॥229

తే॥ బోటి వాటంబుగాఁ బిన్ననాఁటినుండి
యకట! మీయాజ్ఞ తగ శిరసావహించి
మెలఁగఁ గాంచియు నూరక చలముఁబూని
యేలయిపుడేఁచమీకుఁ జండాలులార!॥ 23

తే॥ ద్విజతఁ జెన్నొంది మధుపానవృత్తి విడువఁ
జాలకయు మలినాంగులై చపలబుద్ధి
పనుల నేప్రొద్దుఁ దిరుగుచుఁ దనరుమీకు
భృంగతతి! యెట్టురాఁ జేర్చుఁ బెద్దబుద్ధి" 231

వ॥ అని మధుకరంబుల నిందించి మధుకరచికురయగు చిలుకల కొలికి చెవులకు ములుకులై తాఁకు పలుకులం జెలువుమీఱు చిలుక లంగనుంగొని యిట్లనియె, 232

—♦ చిలుకల దూషించుట ♦—

తే॥ "శుకసమాఖ్యవహించి యస్తోకగతుల
శౌరి సారెకుఁ జేర్కొంచు సరసవృత్తి
మెలఁగుచుండెడిమీ కదో చిలుకలార!
కొమ్మపైనేల తగఁ బండ్లుగొఱుక నిటుల 233

క॥ చక్కెర లప్ప లొసంగిన
మెక్కి తగఁ బ్రతికి పెంపుమీఱియు విషముల్
గ్రక్కుచుఁ గీరసమూహము!
యక్కట! యిపు డబలఁ గలఁచుటర్హంబగునే 234

తే॥ మొకములెఱ్ఱఁగఁ జేసుక సెకలుచల్లి
బోటికడ మాటిమాటికి సూటి నోటఁ
గాయ వేయక కూయుచుఁ గాల్వఁ జేల
చిట్లుకొఱుపులుకదమీరు చిలుకలార!" 235

వ॥ అని నారి మీఱి కీరంబుల నిస్సారవ్యాహారంబులం దూఱి ప్రకటనికట రసాలసాల సరసకిసలయవిసరగ్రాస కషాయకంఠనిష్ఠ్యూత పంచమకుహూకారకూజితమ్ములఁ గలకంఠకంఠికిఁ గర్ణకఠోరంబొనర్చు కలకంఠంబులంగనుంగొని యిట్లనియె॥ 236

— కలకంఠముల దూషించుట —

కం॥ ఏకగ్రీవంబుగ మా। రాకాచంద్రాస్యఁ గూడి రహి నన్నాళ్లీ
స్తోకత నలరియు నిప్పుడు। పైకమ! నీకౌనె గోల బాధింపంగన్॥ 237

తే॥ కన్ను లెఱ్ఱఁగఁ జేసుక కనలి విసపుఁ
గూఁత చెవులందుఁ జిలుకుచుఁ గొమ్మపైని
బడు మింత్రైన లేక తాపం బొనర్ప
నకటకట! మీకుఁ దప్పునె యోపికకులంబ!" 238

వ॥ అని వనప్రియంబుల నప్రియవచనంబుల నిందించి యిందిందిరవిసిలచికురదిక్కు మొగంబై నెచ్చెలి ప్రియవాక్యంబుల ధైర్యంబు దెలుపుచు నిట్లనియె, 239

సీ॥ "ఒకకుతుకయి కూడియుండితిగాక నీ
పేరు చెప్పినఁ బాఱుఁ బికచయంబు
కన్నులఁ గప్పక గారవించితిగాక
ముక్కు చిట్లించినఁ జొక్కుఁ దేంట్లు
ప్రాణపదంబుగాఁ బరఁగిచూచితిగాక
లోనెట్టుగాఁదు గంధానిలుండు
మోవమాటమునిశంబుఁ బూసితిగాక నీ
త్రోవరాఁగలఁడె యాతోఁగలఱేఁడు
కాన భయమేల చెలి! కలకంఠములకు
కొమ్మ! తలఁగంగనేల యీతుమ్మెదలకు
బాల! లోఁగంగనేల ప్రభంజనునకు
(సకియ! భయమందనేల యాశశధరునకు). 240

వ॥ అదియునుంగాక 241

సీ॥ ఉరమందుసతతంబు గురులింగధారియై
హరశిరస్సులఁ బాయఁ డంబుజారి

రాజతాగారోహారమణీయధృతిగాంచి
పలకరరఖ్యాతి నెగడెనిప్డు
గళమున బిసమూలలి భద్రగతులచే
నలరారెనేఁప్రొద్దు హంసకులము
మొనసి మహాకాలమూర్తియై మధుకర
వృత్తిచేనొప్పార మత్తభృంగి
గరిమ బహిరంతరవ్యాప్తిఁ బరఁగిచాల
మహితసారంగధరలీల మసలెగాలి
యిట్టిపిరలువడిఁ జుట్టుముట్టుకొనిన
నతనుధాటికిభయమందకమ్మ కొమ్మ!" 242

వ॥ అనిపలికె నయ్యెడ, 243

ఉ॥ ఆలలనాలలామ నలినాహితమండలసాంద్రచంద్రికా
జాలదవాగ్నికోర్వక నిశామణిశీలో బురుడించు మోమునన్
జేలచెఱంగుహస్తమును జేర్చి ఘనంబుగ నేడ్చెఁ బ్రోజ్వల
ద్బాలరసాలసాలనవపల్లవఖాదనకోకిలార్భటిన్. 244

క॥ అప్పుడుసఖియలుకన్నియఁదప్పక కౌఁగిటనుజేర్చి ధైర్యోక్తులు పెం
పొప్పఁగఁ జెప్పుచునిట్లని "రప్పా! యిటుదుఃఖ మొంద నర్హంబగునే. 245

సీ॥ నిబ్బరంబగుగబ్బిగుబ్బజక్కవలూన
వదనాబ్జబింబంబు వాల్పకమ్మ!
అలరారుకెమ్మోవితలిరాకుపై సోష్ణ
నిశ్వాసపవనంబు నింపకమ్మ!
జిగిఁగుల్కు నిద్దంపుఁజెక్కుటద్దములపై
రహి సారెఁ గన్నీరు రాల్పకమ్మ!
వెలుపొందునేత్రాబ్జములమీఁదఁ జికురంపుఁ
జీఁకటుల్ చేరంగఁ జేయకమ్మ!

వనజదళనేత్ర! ఘనతనువర్ణ మునకు
నలఘుపరితాపశిఖిని బైఁగొలుపకమ్మ!
అమ్మ! నీవిట్టిధృతిఁ జెడి యలమటింప
నిచట ధైర్యంబు దెలుపంగ నెవ్వరమ్మ! 246

సీ॥ ఏటికి నింతవంత తరుణీ! ధరణీధవరత్న మెల్లి ని
న్నాటికి నేగుదెంచి నిను సుస్థిరతం దగఁ గావఁగలండు, నీ
వోటమి లేక మేల్సిరుల నుండెద వేటికిఁ గుందెదమ్మ! మా
మాటయె వేదవాక్యముగ మానక నమ్ముఁగదమ్మ! నెమ్మదిన్". 247

—• విష్ణుమూర్తివర్ణన •—

వ॥ అని బహువిధంబుల నూరడింపుచుండి రప్పు డత్యద్భుతంబును ననంతకల్యాణంబు నపారకౌతూహలంబు నస్తోకాభిరామవిభవంబును గనంబడె శంఖచక్రచంద్రధ్వజశతపత్రకలశప్రముఖనానావిధభాగ్యలక్షణలక్షితామ్నాయమణిమంజుమంజీరపుంజసింజానినాద విలసచ్చరణకమలయుగళంబును దశదిశానవకాశనిస్తంద్రసాంద్రచంద్రికాపారీంధమప్రబంధురధవళచ్ఛవిచ్ఛటాధురంధరతారకోదారకోమలపదనఖరుంబును బంచబాణాంచత్తూణీరశంకాకరజంఘాద్వయంబును గటిస్థలసంఘటితహాటకవసనశోభాప్రచ్ఛన్నశుంభచ్ఛాతకుంభరంభాస్తంభసంరంభవిస్రంభత్రిభువనోద్దండచండబిరుదాంకమకరాంకవిభ్రమకళాసంపాదకాభంగరంగన్మోహనాంగశృంగార సారవారవధూయూథనాయికాలోపచితోర్వశీనామపర్వశర్వరీనాయకముఖీజనస్మరస్థానోరుయుగళంబును బ్రవేష్టితపద్మరాగాద్యనర్ఘవినూత్నరత్నఖచితకార్తస్వరమేఖలాగుణఘంటికాఘణఘణధ్వానవిరాజమానకటిస్థలంబును జతుర్దశభువననిర్మాణవితానవిచక్షణాక్షీణపవిత్రచరిత్ర దాత్మజనభాగధేయసమాశ్రయశతపత్రమిత్రామిత్రనేత్రయుగయుగపద్వికచావికచసంపద్రుచిరప్రచురరుచిరుచియసమీచీనకంబుబింబోకలలితబంధురసుగంధ పరిలుబ్ధహర్షోత్కర్షదంగద్భృంగీసంగీతభంగీమాంగళ్యధురంధరధవళారవిందసుందరావర్తాయ

తోద్గంభీరనాభీవివరుండును రంగదభంగతరంగవిభంగకృత్త్రివళీవ్యాళీ
ఫకంకరవోత్కంఠాలుంఠనావలగ్నుండును నగనగరఖగమృగీభుజగవన
వదనదీనదీనవలానలానిలదనుజ మనుజమార్తాండకాండ జద్విపన్మండలా
ఖండలకుండలికుండలపుండరీకభవాద్యనంతకోటిబ్రహ్మాండభాండపిచండి
లుండును సౌధపాథోధిరాజన్యకన్యకాపయోధరస్థలపరిలిప్తఘుమ
ఘుమాయమానసారఘనసార గంధసారకుంకుమసంకుమదపంకిలశ్రీవ
త్సలాంఛనాచదచ్ఛచ్ఛవిచ్ఛటా పటలజటిలపటుతరోద్యన్ముక్తాహారవి
డంబమానవిశాలవక్షుండును వినీలనీలమణిఖచితకంకణవలయముద్రి
కాభరణోల్లసన్మయూఖపుంజసమంజసనిజభజనానురాగ జనాథయప్ర
దానప్రశస్తహస్తకమలుండును సమస్తవసుంధరాధురంధరోద్దండవే
దండశుండాదండదీర్ఘతరాజానుబాహార్గళచతుష్టయుండును సింధురా
ఙ్బాలికాకేళికాన్దోలికారాజద్వనమాలికా సంరూఢగాఢభావ్యత్తేజోవి
రాజమానకౌస్తుభరత్నాలంబిత్రిరేఖాయుక్తకంబుకంధరుండును రాజ
కీరచంచూపుటప్రణీతపరిపక్వబింబఫలప్రతిబింబారుణాధరోష్ఠుండును జం
చత్కాంచనసజ్జీప్రసూనప్రతిమాననాసాపుటుండును నఖండలమణికుం
డలఘృణిమండలమండితగండస్థలుండును శ్రీకారవర్ణాధిక్కరణనిపుణ
శ్రోత్రయుగళుండును భక్తజనసంరక్షణాక్షీణకరుణాకటాక్షవీక్షణాం
చత్ప్రభాతసమయసమున్నిద్రసహస్రపత్రపత్రజైత్రాకర్ణాంతాయత నే
త్రుండును కుసుమశరాసనప్రహసనసుందర భ్రూలతాద్వితయుండును
బంధురపరిమిళితలలితమృగమదతిలకరేఖాలంకృతఫాలఫలకుండును ని
స్తంద్రసాంద్రచంద్రికాప్రకాశమానశరద్రాకానిశాకరమండలోపమాన
మందహాసకందళితసుందరవదనారవిందుండును నుభయపార్శ్వసమా
యత్తవైమానికచామరగ్రాహిణీమణికంకణ క్రేంకారసంకులారావసంక
లితపాణిధవళచామరానిలవిలోలబలభిన్నీలాలకజాలకుండును ప్రచండ
రుచిపిచండిలమార్తాండమండలమండితపూర్వపర్వతసార్వభౌమ రామణీ
యకవిచిత్రపద్మరాగప్రభాభాసమానకోటీరవిలసన్మూర్ధభాగుండును న

కౌణరత్నశ్రితుండదీశోవిచతుశ్శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గాయుధోపేతుం
డును విద్యుద్వల్లికావేల్లితప్రావృషేణ్యపయోవాహోపమ్యజాంబూనదాం
బరడంబరాంచద్దివ్యమంగళ విగ్రహుండును ననంతానంతమణితేజోవి
రాజమానుండును ననంతకోటికందర్పసౌందర్యరేఖావిమోహనుండు
ను దిక్కామినీకుచస్తబకతారహారకలాపాయమానయశోవిలాసుండు
ను జయవిజయనందసునందాదిసేవితుండును నగుచు లక్ష్మీనగాకాం
తానహితుండై, 248

సీ॥ శ్రీమద్రమామనఃక్షీరవారాశిసు
ధాకరుం డసురేంద్రభీకరుండు
సంతతాశ్రితమానిసంతానచిత్తాబ్జ
రంజనుం డంహోవిభంజనుండు
బహుబలాగ్రహజలగ్రహవిగ్రహేభేంద్ర
పోషణుం డతులవిభవాఢ్యుఁడు
నిరుపమవరదానసివహాలయాంగణ
కల్పకుం డురగరాట్తల్పకుండు
కమలసంభవభవముఖాద్యమరలోక
నాయకుఁడు భుక్తిముక్తిప్రదాయకుండు
ప్రకటభువనత్రయత్రాణభవ్యగుణప
రాయణుండైన యాదినారాయణుండు 249

వ॥ కట్టెదుటం బొడఁగట్టిన, 250

గంగ విష్ణుమూర్తిని స్తుతించుట

క॥ చెలియలపింగును దానును
జలజేక్షణ భక్తివినయసంభ్రమముల నిం
పలరారఁ మ్రొక్కి ముందట
నిలిచి తగం గేలుమోడ్చి నిశ్చలమతియై 251

వ॥ దేవాదిదేవుండైన యమ్మహాదేవు నిట్లని స్తుతించె, 252

సీ॥ నీలమేఘముఁబోలు నిండిన మైడాలు
చెలువమైకనుపట్టు పులుఁగుడాలు
[illegible]లుసమీటు తుఁ సిఘాంసలపేరు
పాపములార్పఁగా నోపుపేరు
జడదాగులకోలంబు సరవిఁగాచె [illegible]ంబు
పచ్చనివన్నియపచ్చడంబు
రక్కసులను గాలుచక్కి కన్నుపువాఁలు
పాలుపొంద మున్నిటిపుట్టువాలు
నాలుగ [illegible]బుఁబూనినవాఁ[illegible] పట్టి
[illegible] గా[illegible]పుభుజ[illegible] [illegible]
[illegible]గిరంజలు [illegible]
[illegible]నియా[illegible] [illegible]మున 253

ఉ॥ పచ్చనిపట్టుపచ్చడము [illegible]యుఁ
బచ్చని[illegible] చెలి[illegible] [illegible]యుఁ
బచ్చని[illegible] లబల్గొర [illegible]
బచ్చని[illegible] [illegible]" 254

కం॥ అనివినుతించెడివృతిఁ
గనుగొని యమ్మది నపారకరుణదలిర్పన్
దనయంకపీఠమునవిడి
కొని శ్రీనారాయణుండు గొబ్బున వేడ్కన్॥ 255

క॥ చెక్కిలిముద్దిడిమెల్లన నక్కునఁ గీల్కొని కుఁదుడిచి యింపలరఁ గురుల్
చక్కఁగ నొనరిచి యిట్లనె "నక్కట యోపట్టి! యేలె యా-ర్తింబొందన్॥

ఉ॥ రాజకుమారమన్మథుఁడరాతిభయంకరుఁడైనశంతనుం
డోజదలిర్ప నీ (హిమశిలోచ్చయ) సన్నికటోర్వి సీమకున్
రాజితలీల వేటతమి రాఁగలఁ డెల్లి, నదేగుదెంచి వి
భ్రాజితపత్రపుష్పఫలపల్లవభాసితవృక్షహృద్యమై॥ 257

క॥ తనరారుసిద్ధనస్థలి
కనుపమవిభవాభిరాముఁ డానృపచూ-
మణి నొగుడెంచునిచ్చట
నినుఁగనుగొనితాళిగట్టు నిజము కుమారీ! 258

ఉ॥ కన్నియ! నీవు నానృపశిఖామణితో సతమైనకూరిమిన్
వెన్నెల చంద్రుఁడుంగలిసి విశ్రుతలీలఁ జెలంగుచాడ్పునన్
జెన్నలరంగఁ దాపి విరిఁజెంది తగం బొలుపొందుచెల్వునన్
వన్నియకెక్కఁగల్గెడి నవశ్యము నమ్ముఁగదమ్మ! నెమ్మదిన్॥" 259

వ॥ అని బొజ్జలో ముజ్జగంబులుగల మింటితెరువరియొజ్జ ముద్దు పట్టిం బుజ్జగించి యంతర్ధానంబునొందె"ననినవిని తదనంతరకథావిధానం బెఱిఁగింపుమనుటయు, 260

క॥ శ్రీలక్ష్మీధూసిళా! [illegible] భవ్యసుశీలా!
నీలవిశాలవిసిల వి[illegible]భ [illegible]! శ్రీ[illegible]శైలాలోలా!॥ 261

సీ॥ అవిరాజకా[illegible] [illegible]ను[illegible]కు శే[illegible]
[illegible] జకాండాసనా[illegible]! [illegible]
ఆవిపక్షభేదిసా[illegible]
[illegible]శుభ వరహాత!
అవిరాజదివ్యాంబ[illegible]
[illegible]కాలాం[illegible]బువా[illegible]!
అవిజయాపహారధా గాంచ[illegible]జాగ్ర[illegible]
యవిజయసహితభ[illegible]కసిలయ!
అవిబుధాబోధకావ్యయాత్మానుభావ!
అవికలజ్ఞానయోగి మనోబ్జభృంగ!
అఖిలకళానంద నిత్యసౌఖ్యానుభూత!
అవితథాభోగసంకల్ప! అహింసతల్ప! 262

పంచచామరము॥ మురాసురాద్యమృత్యు దోర్గ్రభూరిదోరసిద్వయా!
ధరాధరాధిరాడ్ద్విరాట్సుధారధైర్యబంధురా!
దరాజరార్వరాజభృత్సుధాయశోధురంధరా!
చరాచరాకరోదరప్రశస్తః స్తులాద్భుతా! 263

ఇది శ్రీమద్వేంకటేశ్వరకరుణాకటాక్షసంప్రాప్తకవిత్వ విద్యావిచిత్రా
పస్తంబసూత్ర హారీతసగోత్రపవిత్ర వెంకటనరసయామాత్యపు
త్రాన్నమరాజాన్వయపయః పారావారసంపూర్ణపూర్ణి
మాసుధాకర సకలగుణరత్నరత్నాకర విద్వజ్జన
విధేయ రమణయనామధేయప్రణీతంబయిన శం
తనురాజచరిత్రంబను మహాప్రబంధంబు
నందుఁ దృతీయాశ్వాసము.

శంతనురాజచరిత్ర.

చతుర్థాశ్వాసము.

క॥ శ్రీరమణీమణి వదనాం
భోరుహమద చంచరీక! భూకాంతావ
క్షోరుహ గతకర ! కరధృత
హారాంగద వలయ ! వేంకటాచల నిలయా!॥ 1

తే॥ అవధరింపుము జనమేజయక్షితీశ
వరునకిట్లను నమ్మౌనివంశకరుఁడు
ముద్దుకూఁతును నీగతి బుజ్జగించి
యాదినారాయణస్వామి యరుగునంత ॥ 2

తే॥ చెలువ కౌతూహలాయత్తచిత్తయగుచుఁ
బద్మమిత్రోదయముఁగోరు పద్మినిగతి
శంతనునిరాకఁగోరుచు సఖులుదాను
నాత్మ సుస్థలమునకేగి యలరియుండ ॥ 3

* సూర్యోదయవర్ణన *

సీ॥ పొలయుల్క లెడలి యుష్మలఁ బిన్నవయసుదం
పతులు ర (తీలోలు) గతులఁజిక్క
సంకేతములనుండి జారిణీజారు లొం
డొరులఁ బాయుటకునై యుబ్బుదక్క
సందుగొందులఁ బోవఁజాలక యున్న త
స్కరులు పేరెము లెత్తి కరము స్రుక్క
ప్రస్థానసముచిత పాథేయములుగొని
చనుపాంథులకు మహోత్సాహమెక్క
అంబరస్థలిఁగన్పట్టె నపుడె సమయ
ఫణిఫణా భోగభాగ భాఘ్మృణిసమగ్ర
జాగ్రదకలంక రత్నరాజంబవంగ
వింతరొురపుల కిక్క యవ్వేగుచుక్క॥ 4

తే॥ అరుణశేఖరతయుఁ జరణాయుధత్వ
మరయఁ గాలజ్ఞతయును మాయందె కలదు
సరిగనంచుఁ ద్విశుద్ధిగఁ జాటుకరణిఁ
గొక్కొరోకోయటంచని కోడిగూసె॥ 5

స్రగ్విణి॥ తెల్లనయ్యెన్ దగన్ దీపికాసంతతుల్
చల్లనయ్యెన్ నవస్త్రైణహారావళుల్
నల్లనయ్యెన్ మిళిందస్థితిం బద్మముల్
మెల్లనయ్యెన్ స్మరామేయమౌర్వీధ్వనుల్॥ 6

చం॥ జనితవియోగదుఃఖపటుసత్వరవిభ్రమ (ఘూక)దంపతీ
ఘృణులకలంకలీల నుడిఁగెన్ (మడిఁగెన్)గుహలందుఁ జీఁకటుల్
మనసిజుఁ డధ్వగప్రకరమర్మవిభేదనమాచరించితాఁ
గినుకదొలంగఁ గత్తికడిఁగెన్ ముడిఁగెన్ నవకైరవావళుల్॥ 7

వ॥ అంత 8

సీ॥ కరమునఁ బూర్వదిక్కమలాక్షి కేళిమైఁ
బట్టిన పికిలిపూఁబంతియనఁగ
సమయవసుంధరాజాని పైఁగనుపట్టు
బటువుమీఁటిన సూర్యపటమనంగ
ఉదయభూభృచ్ఛిఖరోపరిస్థలియందుఁ
గొమరారు జేగురుకుప్పయనఁగ
గగనలక్ష్మీనాథ కనదురోంతరమున
రాజిల్లు కౌస్తుభరత్నమనఁగ
నాకసరిదుదకేళికాధౌకమున
ఖేటకరివరకరసముత్క్షిప్తదీప్త
చటులవిస్ఫుటహాటకాబ్జంబనంగ
భానుఁ డుదయించె ఘనతీవ్రభానుఁడగుచు 9

వ॥ అప్పుడు, శంతనుఁడు కొలువుకూటమునకువచ్చుట.

సీ॥ తన కీర్తివల్లీమతల్లికి దశదిశాం
తరములు కాయమానములు గాఁగ
తన దయాసహకారవనవాటి కఖిలమా
ర్గణకోటి కలకంఠగణము గాఁగ
తన శౌర్యపద్మబాంధవునకు గర్వాంధ
పాంథతతి తమఃపటలి గాఁగ
తన విలాసజ్యోత్స్నకు నవవయస్స్త్రీహృ
దయములు చంద్రకాంతములు గాఁగ
తనభుజాభూరిసుషమామయ స్తంభమునకు
శుంభదంభోధివలయితక్షోణిరమణి
సాలభంజిక గాఁగ నిస్తంద్రవిభవ
సాంద్రుఁడై రాజ్యమేలుచు శంతనుండు 11

వ॥ కలిమబ్బులుగుబ్బలిలు బలు పులుదిండి రాబారిదూలమ్ముల
దెసమసలక మెసవుకొను సను తలంపున మిసమిసలనెసఁగు మేటికిరీటి
పంచరాయిరంగులఁ దురంగలించు నచ్చాఁవు జిగిపచ్చికలకు వచ్చి గ్ర
చ్చర మూఁకుకొను కేళికాకురంగ బాలికాపాళికలకు సద్మపద్మవహించిన
చికిలిమెఱుంగునగవు నెఱుంగున నెసఁగు నిగనిగనిదుగరాల మగరాల
తెలిచాయలను సోయగంపుఁ బాఁకువెన్నెలల నిండారనిరసించు చందు
వాచెందోవమొగడలవెడలి కడలికొను సాంద్రసౌరభ్యలహరికి మొందు
కొని తండోపతండంబులై చనుదెంచు గంధుతుమ్మెదముత్తమ్ములచె
న్నున మిన్నలముకొన్న కాలాగురుగురు ధూపధూమస్తోమంబులం
గనుంగొని యదభ్రశుభ్రేతరాభ్రవిభ్రమంబుల ససంభ్రమంబుగ
నఖండతాండవంబులుసలుపు నీలమయూరవారమ్ముల విప్పుగల
పింఛంబులఁ జొప్పుచెప్పు గొప్పకప్పు కీలుకొప్పులుగల చెలమొప్పుల
కుప్పల బెడంగున నెమ్మొగులును పటికంపుగోడల సొంపారు మాని
కంపుబొమ్మల ప్రతిబింబమ్ముల డంబుమీఱు ముకురబింబంబుల విధం

బించు చంద్రకాంతపుజగతుల నారజంపుఁబలుకుల చలువలుగ్రమ్మఁ
జేయు బకదారులు పొంకంబుగాఁ గనుపట్ట మణివిటంకమ్ములఁ బ్రేలు
జీవదంతపుఁబంజరమ్ములఁ గరమ్ము భరమ్ము లేక తమతమపోతమ్ముల
కాయతమ్ముగా భవ్యకావ్యనాటకాలంకారంబు లుపదేశించు ప్రౌఢకీర
కాశారికాసంచయమ్ములకు భయావహమ్ములుగా మార్జాలనేత్రమ్ము
లఁబోలు వైడూర్యమ్ములఁ జూపట్టు కవాటమ్ములుగల కొలువుకూటమ్ము
నకేతెంచి పొడువుకెంపుసొంపుసంపాదింపఁజాలు ప్రాగెంపురాచెక్కడం
పుసింహాసనంబున నాసీనుండై యఖండచండరుచిపిచండిలమార్తాండ
మండలమధ్యంబున నింపుకొలువున్న కుండలిప్రకాండశయను తెఱంగున
రంగుమిగిలి చింతామణిభద్రపీఠంబున నున్న తిగన్న వెన్ను నన్న చెన్ను
వహించి రాజచంద్రుండుగనుక మవ్వంపు నవ్వువెన్నెలల నశేషవిద్వజ్జ
ననేత్రోత్పలంబులకు నుత్సవంబుగల్పింపుచుఁ బ్రభుమార్తాండుండుగ
నుక మౌళిభాగభాగబ్జరాగప్రభాబాలాతపంబుల నిఖిలబంధుజనహృద
యపద్మంబులు వికసింపంజేయుచు నేవంకసరసులు నావంకరాజహంసం
బులు నేదిక్కువిబుధులునాదిక్కు గుజనంబులు నివసించియుండ నంగ
వంగ కళింగ బంగాళ కరహాట లాట సౌవీర సౌరాష్ట్ర మహారాష్ట్ర విద
ర్భవిదేహ నేపాళ వత్స మత్స్య కురు కుకుర సింధు గాంధార కొంకణ ప్ర
ముఖ నిఖిల దేశాధినాథులుగొని తెచ్చిన మణి హాటక పీటికా పేటికా
ధాటికా ఘోటికా శాటికా చేటికా కోటికాదులు కానుకలొసంగి
నిటలతటఘటితకరపుటులై కొలిచియుండఁ బులినంబులఁబోలు శ్రోణు
లు నలినంబులనేలు పాణులు మధుఝరంబులగేరు వాణులు మధుకర
మ్ములమీఱు వేణులుగల కొందఱు మందగమనలు వెలిచామరంబులు
వైవఁ జలుపావడలు వాలుగన్నులు గుబ్బచన్నులు గల కొందఱు
సుందరాంగులు కర్పూరవీటికాపేటికాదులు ధరియించి తత్తద్వినియో
గంబులకై వేళలరయుచుండఁ జక్కరమోవులు కపురంపుఁ గమ్మతా
వులు గల కొంద ఱిందిందిరాలకలు కరాంబుజంబులఁ దంబురంబు

లెత్తి తత్తదుచితలయస్వరతాళమేళనంబుల నవిస్తరంబులుగా గీతప్రబంధంబులు విన్నపించి సభారంజనంబొనర్ప నరవిందములఁబోలు పదములు కురువిందములనేలు రదములు గల కొందఱకలంకశశాంకముఖు లర్ధచంద్రారాళాశీవిషకపిత్థకటకాముఖశుకతుండపల్లవపద్మకోశప్రముఖ భరతాభినయనంబు తెలిఁగింప "చంద్రవంశాబ్ధిసంపూర్ణచంద్రోదయ! యవార్యగాంభీర్యచాతుర్యధైర్యశౌర్యవీర్యస్థైర్యసద్గుణగణవిశేష! శేష భాషా జిగీషామనీషాధురంధర! ధరారమణీమణీరమణీయతపనీయమహాఘృణికమనీయకేయూరశృంగార శుంభద్భుజార్గళవిహార! హారహీరనీహారకర్పూరపటీరమందారకుందారవిందారిభూరికీర్తిచ్ఛటాచ్ఛాచ్ఛచ్ఛాయాచ్ఛాదితదశదిశాంతరాళ! శంతనుక్ష్మాపాల! జయ విజయీభవ" యనివందిమాగధబృందంబులు హృద్యానవద్యగద్యపద్యంబులఁ గైవారంబులు సేయ నిండుకొలువున్న యవసరంబున, 12

శంతనుమహారాజుదగ్గఱకుఁ గోయదొరలు వచ్చుట.

సీ॥ ముక్కులపై నామములు నీలిచల్లడ
ములు బాహులందు డేగలును గఱుకు
కోఱమీసంబులు కురువంకసిగలును
బిగువైన కాసెలు పెద్దబొమలు
మొలలలోఁ దీరైన నెలవంకకత్తులు
దీర్ఘముఖా నీలదేహములును
వెడవెడనవ్వులు తడఁబడుమాటలు
నెఱ్ఱని కాంతిఁ జెన్నొసఁగు గ్రుడ్లు

గీ॥ భుజములను విండ్లు లమ్ములపొదులు గలిగి
పెంపుమీఱుచు దిక్కువీక్షింపు చలర
నుర్వీపాలకదేవేంద్రుఁడున్న పెద్ద
కొలువుకే తెంచి రప్పుడు కోయదొరలు 13

తే॥ ఏగుదెంచి మహీపాలు నెదుట నిలిచి
నయముతో వంకవంకదణ్డములొనర్చి
మంజుమృగమదగజకుంభమౌక్తికాదు
లందముగఁ గానుకలిడి యిట్టులనిరి పెలుచ 14
తే॥ సామి! దేవర తండ్రి! శ్రీ రామువంటి
దొడ్డదొరవయ్య మామాట నడ్డచేసి
బవుపరాకునన్నైన నేర్పడఁగ వేఁగఁ
జిత్తగింపుమి యివుడు విస్త్రితముగను 15
మ॥ పులులుం దుప్పులు జింక లిఱ్ఱులును మన్బోతుల్ (సివంగుల్ నెఱా)
యెలుగుల్ సింబము లేదు లేనుఁగులు నెంతే గుంపులై వాల్మొకం
బులుతోర్లన్ బలువేటకాండ్ర పనిసేర్పుల్ గట్టి పెట్టించి యే
మలగన్గొన్నను దామెయై మలయుమర్మన్ మత్తిల్లి కన్పట్టడే 16
తే॥ అయ్య! వాక్కేల మామనసైనయవుడు
మలలఁ దగసూసుసుండుము, మందుకైన
మెకముగనుపడ దెచ్చట నొకటి యుండు
మందలై యున్న విప్పు డమందగతుల 17
సీ॥ సింగముల్ కనుపడ్డ భంగంబులై పాఱఁ
దగఁజంపకున్న మాతల్లితోడు
ఏనుఁగుల్ గనుపడ్డఁ బీనుఁగులం జేసి
ధరఁగూల్పకున్న మాతండ్రితోడు
పందులుగనుపడ్డ మందుకు లేకుండ
హరియింపకున్న మాయన్నతోడు
ఇఱ్ఱులుగనుపడ్డ నఱ్ఱులు తెగవేసి
పొటివుచ్చకున్న మాగురువుతోడు
సిన్న మెకములు మాకింక సెప్పనేల
అయ్య! సలిసీములనుబట్టినట్టు పట్టి

ఉల్లఁజేయక యున్న మా కేటిపేరు
మలలకేతెంచి మా వేఁటకలయఁగనుడి 18

కం॥ అనిపల్కాడియాటవికులఁ
గనుగొని మందస్మితంబు కనుఁగవఁదొలుకన్
ఘనుఁడా రాజశిఖామణి
ధనవస్త్రవిభూషణములు తగనొసఁగి వెసన్ 19

వ॥ వారలం బోవంబనిచి యున్నయెడ 20

తే॥ గొరక లురిగోలలును దుపాకులు జిగురులు
వలలు బోనులు వాగురుల్ వాటమైన
చాటుతడకలు మొదలగు సాధనములు
వేడ్కఁ గొంచేగుదెంచిరి వేఁటకాండ్రు 21

సీ॥ కాలారిమోహాన మాలపెద్దఫిరంగు
బెబ్బులిబల్గుండు పెద్దతునక
బంగారుతీఁగె తుపాకిభైరవమాల
సింగిణిమణిరేఖ చిత్రరేఖ
చీఁకటిదొంగ కార్చిచ్చుమాలయదారి
మందులకొండఁడు మాలబంతి
మాటివెన్నలకుప్ప నేరెడుబండు దొం
గలమిండఁడను నామములఁజెలంగి

గీ॥ వైశ్యయుగ్మముకలహించుభాతి సారె
భాంకృతులొసర్చుచును దుర్నృపతులరీతి
బెట్టిదంబుగఁ జూచుచు వేఁటకాండ్రు
కుందనపుఁబట్టెడలఁ బట్టుకొనుచు రాఁగ
కదలె భైరవకంఖాణగణము లవుడు 22

—శంతనుఁగు వేఁటమార్గము వెడలుట—

వ॥ అయ్యవసరంబున 23

సీ॥ కులుకుగాఁ గస్తూరితిలకంబు నుదుటిపైఁ
దగదిద్ది సిగను సంపెఁగలమర్చి
వన్నెజాళ్వాపాగ తిన్నగాఁజుట్టి పై
మల్లెపూసిస్తు రుమాలగట్టి
కళ్కునుప్పాణిచౌకట్లు కివిగఁబెట్టి
యెసఁగ నందిటను దాయెతులువెట్టి
బలికెంపురవకెంపుఁ బతకంబు మెడవేసి
బంగారుప్రాఁత కబాయిదొడిగి
గీ॥ తళుకులీనెడిజరబాజుదట్టి మొల బి
గించి చొక్కపుబాకు ధరించిమించి
నిలువుటద్దంబులోపల నీడగాంచి
కంతువింతఁజెలంగె నాశంతనుండు॥ 24

వ॥ అప్పుడు. 25

ఉ॥ రంగుమెఱుంగువజ్రములరాజిలు పల్లము మేలిజాళువా
బంగరుసత్తలీనమును బచ్చ లమర్చిన మోముపట్ట యొ
ప్పంగనుపట్టఁ బాదరసముంబలెఁదిప్పిమ్మరు నొక్కతేజిఁ జే
రం గొని తెచ్చి సాహిణి పురస్థ్సలినిల్పిన నిచ్చమెచ్చుచున్॥ 26

క॥ నరపతి సమ్మదమొదవఁగ
సురపతి హరిపతిపయిం బ్రశోభితుఁడైన
ట్టిరవృంద దొరలు సచివులు
గురుతరముగఁగొల్వఁ దూర్యఘోషము లదరన్॥ 27

తే॥ హత్తి మొత్తములగుచు రాహుత్తు లెదుటఁ
గడఁగిచనుదేర వెలిజల్లిగడలమూకఁ
జేరి యిరుగడ లరిగెలవారు రాఁగ 28
వెల్లగొడుగులనీడ భూవిభుఁడుగదలె॥

వ॥ ఇట్లు కదలి చనిచని యాభూమండలాఖండలుండు ఖండోద్దండ
గండభేరుండ వేదండ రిపుపుండరీక శుండాలగండక కాండద్వీపిత్వ్రికాండ
మండల ప్రచండ భైరనారావవినిర్భేదితపుండరీకభవాండభాండంబును గీ
చకనిచయకర్షణజనితదవహుతవహజ్వాలికామాలికా దర్శనస్ప
ర్శనప్రశస్తఖవిస్థల లంఘనజంఘాలగంధవహవాహవ్యూహాదినిగ్రహ
వ్యగ్రభిల్లపల్లవాధరీ కరాకర్షణశరాసనవినిర్ముక్త వారుణశరాసారస
మాసాదితకాండవర్షాగమంబును నధోభువనశరణనిజకుల పరివృఢస
ముద్ధరణకరణోదీర్ణతా కర్ణేజపనిశిత ఖనిత్రసదృశపోత్రోద్ఘాతవాహినీ
సైకతాంతరోద్వాంతఘన లుబ్ధలబ్ధామోద మేదుర స్తబ్ధరోమస్తోమ
భీమభూమఘుర్ఘురనిర్ఘోషప్రతిఘోషితాసన్న హిమవన్మహీధరగుహాకు
హరంబును నరుణకిరణప్రవేశకలనాసంవర్ధమాననిరంతరనిబిడాంధకా
రనిర్గంధనధురంధరవిద్యోతమానజ్యోతిర్లతావితానసకుంజ సకుంజపుంజా
భ్యంతరంబును నానావిహంగమిధునశరణ్యంబును నగు నరణ్యంబునందు
సముచితప్రదేశంబులలో వలలెసంగించియు బోను లొడ్డించియు నురులు
పరగించియుఁ జోపుడుగోలలఁ జోపువెట్టించియుఁ జెలంగునప్పుడు, 29

కం॥ దిసమొలవేలుపుగుఱ్ఱము
లసమానప్రౌఢిలుబ్ధకావళి పఱపన్
కసిమసఁగి వాల్మికంబుల
వెసమసలకగిటణాచె విలయస్ఫూర్తిన్ 30

• శంతనుమహారాజు సైన్యము మృగములవధించుట. •

కం॥ వేఁపులుకోపాటోపతభూపునిముందటనుమృగసమూహముత్రుంపన్
చూపులుతీవులుగొనఁగా వేపునఁగని వేఁటకాండ్రుపీసరచేరన్ 31

వ॥ మృగంబులపయిం గవిసి 32

తే॥ "బైసుమాలకపోడువుమా బావ! నీవు
పిటికిఁబాఱకవఱకుమీ మఱఁది! నీవు

కడకుఁజరుగక చేఁటుమీఁ కొడుక! నీవు
తలఁగిపోవక చెంతుమీఁ తాత! నీవు 33

తే॥ ఏలయిన్నాళ్లు పెంచెమా నృపతిమిమ్ము
నేఁడుగా కెన్నటికిఁక మీనేర్పులెల్ల"
అనుచుఁదమలోనఁ బంతంబు లాడుకొనుచు
వసుధఁగూల్చిరిమృగముల వజ్జుగాను 34

చ॥ పులిపులి యేతునంచు నొకపోటరి యామృగయుండు గొబ్బునన్
బులిపయి కేగఁగా నదియు బోరున మీఁదికిఁ జౌకళింప న
త్యలఘురయంబునన్ దనకుమాన్ తనువందది దొడ్డబాకు త
ద్గళమునఁ గ్రుచ్చి చీల్చె నెసకంబున, వాఁడెటువంటి శూరుఁడో 35

చ॥ ఉరుజవమొప్ప నొక్క మృగయుండు మహోగ్రత నేగుదెంచు నూ
కరము నదల్చి బల్లెము నగర్భము వ్రేసినఁ గజ్జవోట స
త్వరముగ దంష్ట్రి రా భువికి వామకరంబున బల్లెమూఁది చె
చ్చెర వలకేలినాకిశిఁ జీల్చెగళంబు నృపుండు మెచ్చఁగన్ 36

వ॥ అయ్యవసరంబున నయ్యవనిపాలకుండు, 39

క॥ ఖడ్గమ్ములఁబడనఱకెను ఖడ్గమ్మున భూరిచిత్రకౌశలమున వి
ద్విడ్గహనదహనుఁ డహహా! రాడ్గణములు చుట్టునిల్చి స్తుతిసేయన్

క॥ తల్లడమందఁగ భార్గవ
తల్లజుఁ డత్యంతరోషతామ్రాక్షుండై
భల్లముల భూరి (బాహాభ
ల్లమ్ములఁ గసిమసంగె బలమేర్పడఁగన్)

వ॥ ఇత్తెఱంగున మృగయాలోలాత్ముండై యమ్మహాత్ముండత్యంతోత్సా
హంబు వొడమి యంతటం దనివితీరక మఱియునుం గడంగి, 40

మ॥ ధరణిం బంచముఖత్వమొందె శ్రుతివిస్తారాప్తి సామోదని
ర్భరదానోన్నతిగన్న సామజగతిన్ భంజించుచున్ మహా

శరబాక్రాంతదిగంతరాళుఁడగుచున్ సంరంభశుంభద్భుజా
త్స్యరుశౌర్యోద్ధతిమీఱఁజంపె నృపసింహుం డుగ్రసింహంబులన్ 41
తే॥ ఎన్నఁ జండాలులకు దానమిడు చవంత
కుంభినిసంభరణకేళిఁ గొమరుమిగిలి
నట్టి నిజగతి తగఁ బూని ననుచుఁ గెరలి
మత్తమాతంగములఁ గూల్చె మహిపమౌళి 42
తే॥ మనుపరిస్థలసంస్థితామంసితాబ్జ
పత్రనామాస్త్రిఁ గాంచి గోప్రాణహరణ
వృత్తి నేప్రొద్దు నలరె దుర్వృత్తులనుచుఁ
బుండరీకాళిఖండించె భూవిభుండు॥ 43
కం॥ హరివిద్వేషసమాశ్రయ
గురుచేతోవృత్తిఁ బూనెఁ గొసరక దీనిన్
ధరణికి బలి సేసెదనని
శరభంబులఁ ద్రుంచె నృపతి సరభసలీలన్॥ 44
కం॥ భూదయితుఁడనే నివియును
భూదారము లదియుగాక భువిఘునవృత్తుల్
నాదపు తెఱఁగునవీనిన్
ఛేదించెదననుచు విభుఁడు చెండెఁ గిరులన్॥ 45
తే॥ ఆత్మవంశాధిపతియైన యబ్జుఁకును
హృత్కళంకంబు పుట్టించి యులనెసంగె
కాన వీనిని వేకూల్ప నౌనటంచు
హరిణశశములఁ గూల్చె మహామహుండు 46
కం॥ హరిగతులమెఱయుచున్ శం
బరభంజన విలసనముఁ బరఁగుచు నతను
స్ఫురణ నలరంపగురియుచు
గరిమానిసఁగె నపుడు రాజకందర్పుఁ డొగిన్॥ 47

వ॥ అంత 48

కం॥ పురహరకరసారంగము
హరిణాంకహృదంతరాళ హరిణముదక్కన్
ధర నెన్న మృగము పచ్చక
పురమయ్యెన్ రాజతిలకు పొలుపగు వేటన్॥ 49

వ॥ ఇత్తెఱంగున నారాజపుంగవుండు నిరాఘాటవనంబున మేటిమృగంబుల గీటణంగించి వేటకాండ్రు కొనితెచ్చిన వ్యాఘ్రనఖంబులు చమరీవాలంబులు దంతావళదంతంబులు కిటిదంష్ట్రలు కస్తురిపీణియలు కైకొని వారికి బహుధనంబు లొసంగి పంది కుందేలు దుప్పి జింక మొదలగు మృగంబుల సరసతరసవిసరంబులు పాళ్లిడి యటఁ జనిచని ముందట, 50

—♦ శంతనుఁడు హిమవత్పర్వతమును వర్ణించుట ♦—

సీ॥ మదజాల పదజాల పదకూల మృదు బాల
పవననిర్గతతుంగ భంగసరసి
తతదరీ గత ఝరీ హితపరిస్థితహరి
ప్రకరసద్ఘూత్కృత చకితభిల్లి
గురు తుంగ తర శృంగ వరసంగత రథాంగ
శాత్రవ మిత్ర నక్షత్రపాళి
స్ఫుటదంత పటుదంత పుటకాంత తట నంత
త విహారకలితగంధర్వయుగళి
గీ॥ లలితపికమధుకరశుకకలరవముఖ
విహగకులకలకలరవమహితసరస
మృదులకిసలయకుసుమఫలదళవిలసి
తధరణిరుహాళి యత్తుహినధరమౌళి॥ 51

వ॥ కట్టెదురం గన్పట్టు నత్యంతసంతోషస్వాంతుండై కనుంగొని యగ్గిరికి నమస్కరించి, 52

చం॥ హరునకుఁ గూర్మిమామ తుహినాళికి సంభవసీమ మేనకా
గురుకుచపాళిసామ్య మతిశీకోటులకెల్లను దావలమ్ము భూ
ధరవరుఁ డంబికాసతి నుదారతఁ గన్నగురుండు బావురే
సరసనమ స్తసద్గుణనిశాంతము నీహిమవంతమం చొగిన్॥ 53

వ॥ తత్ప్రభావంబు వక్కాణింపుచు నటఁ బోవంబోవ, 54

శా॥ రంగద్రూపవినిర్జితాంగజునిపై రాజద్గతిన్ వీచె స
ద్గంగాతుంగతరంగలోల మధులిడ్గంభీరఘోషస్ఫుర
ద్గాంగేయాంబుజఫుల్లహల్లక లసద్గంధానుబంధాప్తి (సా
మ్యం) గొంపోయినరీతి గంధవహ మామోదానుసంధాయియై॥

వ॥ అంత ముందట॥ 56

ఉద్యానవనవర్ణన

సీ॥ కాంచనకాంచన కాంచనావాసంబు
పున్నాగపున్నాగ భూషితంబు
శ్రీఫలశ్రీఫలశ్రీఫలాగారంబు
మందారమందారమంజులంబు
సురసాలసురసాలసురసాల నిలయంబు
కేసరకేసరభాసురంబు
వంజులవంజులవంజులాస్థానంబు
చందనచందనబృందయుతము
మదనమదన సమూహ రమ్యస్థలంబు
దంతశఠదంత శఠసముదాయసదన
మగుచుఁగన్నులపండువై యలరునట్టి
వనముగనుగొనె మేదినీవల్లభుండు॥ 57

వ॥ కనుంగొని యవ్వనంబు చేరంజని యచ్చట నొక్క రమ్య
ప్రదేశంబున సైన్యంబుల విడియ నియమించి మృదుల తరపదకమలశ్రీలి

తరత్నపాదుకాయుగళుండై తన కత్యంతప్రియమిత్రుండగు విశారదుండను మంత్రినందనుకరంబు కరంబునంగీలించి యుద్యానవనాభ్యంతరస్థలంబున సంతసంబున విహరించు కంతువసంతుల వింతదనర్చుచుఁ జనిచని హిందోళసుందరీసందోహాగరుత్సంఘాతసంభూతవాతపోతోద్ధూతబాలరసాలమూలేందుకాంతాలవాలసన్నిహితప్రసవరససరిత్పూరసంవర్ధమానకాంతార వారశీర్యన్ముక్తాఫల రంగవల్లికాయమానాంగణరంజితనికుంజపుంజ జ్యోద్యచ్ఛ్రితచ్ఛాయాప్రవేష్టిత కాసారసంజాతకంజాతమంజుకింజల్కపుంజ సమంజసరథాంగచక్రాంగ విహంగకులకోలాహలప్రతిఘోషితానంత మణికాంతమణికుట్టిమప్రదేశంబుల నిలుచుచు వలితెమ్మెరలు గ్రమ్మకొనఁ గమ్మతావులు కుమ్మరిలు నిరంతరనీరంధ్రవాసంతికాలతానికాంతమ్ముల యిమ్ముల దొమ్మిగొని ఝుమ్మని నాదమ్ముల మోదమ్ములొసంగు మొకరితుమ్మెదలమొత్తమ్ముల చిత్తమ్ములకుఁ దత్తరమ్ములం గ్రమ్మఁజేయు తదుపరిభాగాచ్ఛాదితాచ్ఛకుసుమగుళుచ్ఛాభిరామ హేమాభ్రంకష శాఖోప శాఖాశిఖాంతర కులాయసమేధమాన రాజద్రాజకీర శారికానికరమధుర వచోవిశేషంబు లాలకించుచు గొప్పలై విప్పుగలిగి యొప్పుమీఱు కురువేరుచప్పరమ్ముల గ్రేవల నెత్తావులదీవులై రేవమీఱు పూవులంజూపట్టుకొవులం బెనఁగొన్న కన్నమావులపై మిన్నుముట్టి చెన్నుగలసురపొన్నగున్నలచాయఁ జల్లదనంబుల కెల్లనెల్లయగు మల్లియలననసి యల్లిబిల్లిగనల్లుకొనిన మొల్లతీవపొదరిండ్లపజ్జనిబుకొనిన గొజ్జంగిమావులపొదల బోరునం జిలుకు నీహారవారిపూరంబులు నిండి మెచ్చువచ్చు నచ్చపచ్చరాకట్టు దొనలచెంగట మాటిమాటికిఁ జెంగలువయాఁబెనూటినీటిపోటుచూపు కీరఘోటకుని మేటిథాటిగలిగి నిగనిగని తొగవ్రేని రాలంగట్టిన నిద్దంపు ముద్దుటరంగుల చెఱంగులఁ దురంగలించు మోహాంబుల నిధువనంబులఁ జెలంగు మయూర మిథునంబులంగాంచి హర్షింపుచునా రాజన్యనందనుండు విశారదుతోనిట్లనియె. 58

కం॥ ధరపురభిత్సురవనతరు
లరుదుగ నివ్వనము గన్నయవియాఁగాదే
ఉరుగతిఁ జెందఁగ నటికి
సరవిఁ నందనకుమారసంతానాఖ్యల్॥ 59

కం॥ శ్యామసదాళుల్ చెఁగఁగఁ
గోమలపురుషతిలకాప్తి గొనకొనియెనిటఁ
శ్యామ సదాళుల్ చెలఁగఁగఁ
గోమలపురుషతిలకాప్తి గొనకొనుటరుదే॥ 60

సీ॥ ఘనసారములఁబోలు ఘనసారములచాలు
బహుళనగారూఢపటిమగాంచి
సురసాలములఁబోలు సురసాలములచాలు
నిష్టఫలావాప్తి నేపుచూపి
స్యందనమ్ములఁబోలు స్యందనమ్ములచాలు
సుందరచక్రాప్తి నందగించి
పున్నాగములఁబోలుఁ బున్నాగములచాలు
స్థిరమహాభోగసంస్థితిరహించి
గీ॥ కంటివేనీవునర్మసఖా! మదీయ
సద్వచోగతి నాయాయిసాలములను
చిత్రశృంగార(చేష్టితా)శేషలీల
నలలితంబైన యివ్వనస్థలమునందు॥ 61

కం॥ అని వనిఁగని చతురోక్తులు
మనములరఁగఁబల్కు నృపకుమారమహేంద్రుఁ
గనుగొని యిష్టసఖుండును
ఘనవాగ్వైభవవిలాసగతి తేటపడఁ॥ 62

సీ॥ చిగురుటాకులపేరఁ జెంగావిఁగట్టి
ఫలములపేర భూషలుధరించి
విరులగుత్తులపేర మెఱుఁగునవ్వువహించి
పైకనాదముపేరఁ బాటఁబాడి
గురుపరాగముపేర సిరిగందమలఁది భృం
గావళిపేరఁ గొప్పలవరించి
పూఁదేనెపేర సంమోదాశ్రుగతినొప్పి
కలహంసములపేర గతులనొంది
వనరమాదేవి దేవ! భవత్సమాగ
మోత్సవంబున నెంతయు నుల్లసిల్లె
ఘనులు మీరేగుదెంచుటకంటె నెక్క-
డైన సంతోషభోగభాగ్యములుకలవె 63

చం॥ లలితవబిందుబాలక విలాసగతిన్ సుమకోటిగన్పడన్
గలితమదాంబుబిందువులకై వడిఁ బుష్పరసంబుజారఁగాఁ
జెలఁగుచుఁ జైత్రుఁ డంచితవిశేషరమం దగుమీఁకుఁ గాన్క-గా
నిలిపిన కుంజరమ్ములన నిర్మలకుంజములొప్పె నచ్చటన్ 64

మ॥ వనజాతాంబకరూపు లీ రిటకురా వాంఛన్ లతాసుందరుల్
వనజాతారిశిలాప్రకల్పితమహావారావళీకావ్యభా
జనసంఘంబుల (మల్లికాప్రసవ)గుచ్ఛస్వచ్ఛముక్తాళి పెం
పెనయన్ నించి విచిత్రభూతిని నివాళింపించినట్లొప్పెడిన్ " 65

వ॥ అనిపలుకుమంత్రినందను వచోవిలాసమకరందబిందుబృందమ్ములు కర్ణంబున కమందానందంబు పొందుపఱుప నారాజసంక్రందననందనుండచ్చటచ్చట నంచరింపుచు,

సీ॥ చెలులు చంద్రాస్యకు శిశిరకృత్యములు గా
వించిన శశికాంతవేదిఁజూచి
సకియలు కురువేరుచప్పరమ్ములనీడ
నయ్యాటలాడిన జాడఁజూచి
వనితలు మన్మథస్వామివైభవలీల
వ్రాసిపూజించిన క్రమముఁజూచి
మగువలూఁగిన గుజ్జుమావులవ్రేలాడు
నల తీఁగె తూఁగుటుయ్యాలలఁజూచి
తోయజాక్షులు పటికంపుదోనలునిండ
పచ్చరాకట్టుపణఁకుల నిచ్చలలరు
నలరుతేనియకాల్వల కడ్డమేయఁ
బాలుచుపుప్పొడికట్ట లింపొలయఁజూచి. 67

ఉ॥ ఇచ్చట నెవ్వరో సకియ లిందునిభాస్యకు శైత్యకృత్యముల్
మెచ్చఁగఁ జేసినా,రిచట మీనపతాకుని పూజచేసినా
రిచ్చటనిచ్చటన్ బహువిధేష్ట వినోదము లన్మెలంగినా
రెచ్చటివారొ నెచ్చెలులు నెవ్వతొ యవ్వనజాక్షి యెన్నఁగన్ 68

కం॥ కురువేరు చప్పరములఁ గ
పురమొగి నెడలేక నిండి పొలుపగు భాస్వ
త్సరణులఁ జేర్చిన లలనల
చరణాంకములౌర! మాయఁజన వించుకయున్ ॥ 69

కం॥ పుప్పొడివ్రాసిన వెన్నెల
కుప్పలుచెడ, వుర్వినిండ గుప్పినసుమముల్
విప్పుగ నించుక వాడవు
మెప్పుగ నిటమున్నె యిచట మెలఁగినవారల్ 70

తే॥ వారలిటనుండి యెచటికిఁ జేరఁజనిరొ
ఇష్టసఖ! చూచితే? యన, హితుఁడుపల్కె

"విరహాపరితాపశాంతికై వెలఁదిఁగూడి
సకియలిచ్చటవనకేళి సలిపిచనిరి. 71

కం॥ ఈనికటకుఞ్జస్థలి, మానినులుండుదు రనూన మానసనియతిచే
భూనాయక! మెల్లన "ఁజన్నిమానుగసీత్కృణము చేతమా?"యనునంతః

సీ॥ వదరెడురాయంచ కొదమలనదలించి
యలసయానముదీర్చునట్టిస్వనము
పెద్దగాఁదనరారు ముద్దుకీరములకు
నేర్పుగాఁబలుకులు నేర్పురుతము
గంధాంధభుజగభృగ్గణము వంకలుదీర్చి
నిద్దంపునటనలుదిద్దునినద
మెచ్చికోయిలపిండు మచ్చికతోఁజేరి
కలికిపాటలుచెప్ప కలరవంబు
క్రమకాంచనకాచకంకణవినూత్న
పాదకటకఝణంఝణార్భటులు పెలుచ
నొక్కబలుమ్రోఁతగా జెల్వలున్నకుంజ
వివరముననుండి బోరున వినఁగబడియె. 73

మ॥ విని భూపాలకమౌళిమంత్రిమణి పృధ్వీనాథుతోఁబల్కె "నో
యనఘా! వింటివె? యొక్కమ్రోఁత వినఁగానయ్యెన్ లసత్కుంజసం
జనితంబై, యట మానినీమణులు స్వేచ్ఛన్ నిల్వఁగాఁబోలు, త
త్స్వన మామానవతీకృతోల్లసితనాదంబౌ వితర్కింపఁగన్" 74

చం॥ అనవుడుభూమిపాలమణి యాత్మసఖుంగనియిట్లుపల్కె "సీ
వినదముఁజూడనేగఁ దరుణీమణులున్న లతాగృహంబు వే
కననగుఁగాన మానగతిగాఁజని మెల్లన యాలతాంగులన్
గనుఁగొనివత్తమే? మన మఖండకుతూహలమొప్ప నెచ్చెలీ!" 75

కం॥ నావుడుసఖుఁడను "మెల్లన
భూవర! యేనేగి చెలులఁబొడగాం చిటకున్

వేవేగవత్తు నంతకు
నీవిటనుండుము హితప్రవృత్తి నెలంగన్" 76

మ॥ అని రాజాజ్ఞవహించి నెచ్చెలిప్రమోదాయత్తచిత్తంబునన్
జనఁగా వీచెను సానుకూలగతిఁ జంచచ్ఛీతవాతూల మా
వినతానందనదుగ్ధపత్రరథముల్ విఖ్యాతిమై వానుభా
గనిరూఢోద్గతిచేమెలంగె నతిమాంగల్యస్థితుల్ దెల్పుచున్ 77
వ॥ చని చని తరుగణంబులోనం జొచ్చి 78

మ॥ కలితాహ్లాదమునన్ గనుంగొనియె భూకాంతాప్రియుం డచ్చటన్
గలకంఠిన్ గనకాంగిఁ గాంచనకుభృత్కాఠిన్యవక్షోరుహన్
గలహంసోత్తమయానఁ గంధరకచన్ గంజాతపత్రేక్షణన్
గలికిన్ గన్నియ నొక్కకామినిఁ గనత్కర్పూరమందస్మితన్ 79

ఉ॥ కాంచి దృగంచలంబులు వికస్వరభాస్వరలీలనొంద న
భ్యంచితహర్షబాష్పతతు లాననవిస్ఫుటహాటకాబ్జని
శ్చంచలసాంద్రసీమ విలసద్గతిఁ బూనినభంగసంపద
న్మించినకౌతుకం బెసఁగ నెమ్మదినెన్నగణంగె నెంతయున్ 80

ఉ॥ "ఎవ్వతొ యీవిలాసవతి యెవ్వతొ యీకలకంఠకంఠి తా
మవ్వపుఁబువ్వుఁదీవియల మంజులకుంజములన్ మనోజ్ఞమా
నివ్వనవాటిగో విలసితేష్టవినోదవిహారలీలచే
జవ్వనిపిండు లూడిగము సల్పుచుఁ జుట్లనెసంగ మీఱెడిన్ 81

కం॥ మణిహారములో నాయక
మణిభాతిని దారకానమూజమున నిశా
మణిరేఖగతి వయస్యా
మణికోటులలోన నీరమణిమణి యలరెన్ 82

సీ॥ అలరారుకళలూరు నెలగేరుచునుమీఱు
జిగిదేరు నీకన్నె మొగముతీరు

అలకప్పులలిగుప్పు చెలువుప్పుఘనుదెప్పు
మెప్పైనయీకొమ్మ కొప్పుదొప్పు
సిరిఁజూపువిరితూపుదొరతూపు గురియేపుఁ
బాపునీకోమలిచూపుకోపు
చెలువంపుబలుసొంపుగలకెంపువగఁజంపు
మురిపెంపునీయింతి మోవిపెంపు
గీ॥ నిక్కునువుబువ్వుదొక్కు నీనెలఁతముక్కు
మెఱుపుగమినేలు నీకాంత మేనిడాలు
కప్పురపుఁబల్కులొల్కు నీకలికిపల్కు
దీనినుతియింపవశమె వాగ్దేవికైన॥ 83

తే॥ కమలదళనేత్రి లేఁగౌను కరయుగంబు
కలికితొడలును బుష్కరగతివహించె
సుందరీమణికీల్కొప్పు సొలవుచూపు
మందయానంబు సారంగమహిమగాంచె॥ 84

తే॥ అబ్జపున్నాగవిఖ్యాతినతిశయిల్లె
సబ్జపున్నాగవిఖ్యాతినతిశయిల్లె
నబ్జపున్నాగవిఖ్యాతినతిశయిల్లె
నబలగళవేణిముఖనాభిహస్తగతులు॥ 85

ఉ॥ కన్నులతీరు మోవిజిగి కౌనుబెడంగు మొంగబుడంబుబల్
చన్నులఠీవి కంధరవిలాసము పల్కులతీవు చూపు మేల్
వన్నియకొప్పుచొప్పు కరవైభవ మంఘ్రులయొప్పయారె! యీ
కన్నెకెకాక లోకములఁగల్గినకాంతలయందుఁగల్గునే॥ 86

ఉ॥ కన్నులు పుండరీకగతిగాంచె, మృదూక్తి శుకాప్తిఁచెందె, బల్
చన్నులు పర్వతస్థితి ప్రశస్తిగనెన్, ఘనవేణి నారదా
భ్యున్నతివిరాజె, నట్లగు టహో తగ నీయొలనాఁగ గన్గొనన్
జెన్నసలారఁగల్గవె యశేషవిశేషరసప్రకాశముల్"॥ 87

మ॥ అని యశోకమాలి రూపవిభ్రమవిలాసౌన్నత్యముల్ మంత్రీశం
దనుఁ డానందరసాబ్ధిమగ్నవిలసత్స్వాంతాబ్జుఁడై వేడుకన్
వినుతుల్ చేసి తదీయవార్త క్షితిభృద్వీరావతంసంబు శ్రో
త్రనవాకల్పముగా వినన్ దెలిపి చేరన్ దెత్తునంచున్ జనన్॥ 88

మ॥ చని గోత్రాతలనాథుఁగాంచి బలభిత్సంకాశసద్వైభవా
భినవాడంబర! నీవుపంప విలసద్విఖ్యాతసమ్మోదనం
జనితప్రాభవలాలసుండనయి స్వేచ్ఛన్ బోయి యేనిమ్మహా
వని నానావిధచిత్రముల్ గనుచు రేవన్ మీఱుచున్ ముందరన్॥ 89

సీ॥ బాలానిలవిలోలదేలాలతావాల
కూలాంచితరసాలకోటిగడచి
సారసారివిహారసారసాకరతీర
సారవద్ఘనసారసమితిదాటి
చందన కృతమాల కుందనాగతమాల
చందనవరసాల చయముమీఱి
లలితసౌరభసారకలితసత్సహకార
ఫలితోరుఖర్జూరపటలిఁజూచి
లుంగములను లసన్మాతులుంగములను
పూగములను శ్రీకాశపున్నాగములను
తాలముల భూరిరుచిరహింతాలములను
జాజులను విరజాజుల నరవిఁగాంచి॥ 90

సీ॥ మావుల మకరాంకుమావులఁజెన్నారు
క్రోవుల లవలీనికుంజములను
రేఁగులఁ బూఁదేనెవాఁగుల నలకొండ
గోఁగుల సురపొన్నకూటములను
గురుగులఁ బనసలమరువులఁ బొన్నల
పొరుగులఁగల పోకమూకలందు

తావులు వెదజల్లు పూవులుగల మొల్ల
 తీవెలల్లిన గంగరావులందు
స్వచ్ఛతరజాయమానాతిసాంద్రశిశిర
గోస్తనీకాయమానప్రశస్తనిస్తు
లైందవోపలవేదికాఖండములను
వికచపద్మదళాక్షుల వెదకి వెదకి॥ 91

ఉ॥ అంత నితాంతభాస్వరలతాంతనితాంతసమగ్రసౌరభా
క్రాంతదిగంతరాగతనిరంతరసారసభృంగమంగళా
త్యంతవిలాసగీతనినదాకలితంబగు నొక్క కుంజగే
హాంతరసీమఁ గాంతతరహైమకరోపలవేదికాస్థలిన్॥ 92

మ॥ ఘనవిద్యుల్లతికాభగాత్రిల వలత్కంజోల్లసన్నేత్రలన్
ఘననీలోపలనీలవేణులను వీణామాధురీవాణులన్
ఘనసారోజ్జ్వలహాసలన్ దిలసుమాకారస్ఫురన్నాసలన్
గనదంభోరుహరాగపాణుల రథాంగశ్రీపృథుశ్రోణులన్

వ॥ అత్యంతవినయవివేకలక్షణవిచక్షణలగుమృగేక్షణాసహస్రం
బులం గనుంగొని తత్సభామధ్యంబున॥ 94

సీ॥ సంపూర్ణచంద్రుని సరసమాడఁగఁజాలు
 మొలకలేనగవొల్కు మోముదాని
క్రొక్కారుమెఱుఁగుల గుంపుపెంపెలయింపఁ
 జాలిన నెమ్మేనిడాలుదాని
జాతినీలమ్ముల నీతిగాదనిదెప్పు
 గొప్పమేల్కొప్పుకప్పొప్పుదాని
కలువరేకులగేరు కన్నులుగలదాని
 చివురులొత్తెడి కావిమోవిదాని
చికిలిబంగరుచెఱఁగుల చేలదాని
ముద్దుటంచలకాటలు దిద్దుదాని

చిలుకలకుఁ గల్కిపలుకులు దెలుపుదాని
కంతురతివంటి యొక కల్యకంటెఁ గంటి॥ 95

ఉ॥ ఆరమణీలలామ కహహా! సవతంచనవచ్చునే సురాం
భోరుహపాణులన్ మనుజపుష్పసుగంధుల యక్షకన్యలన్
చారణకామినీమణుల సాధ్యమృగేంద్రవిలాసమధ్యలన్
గారుడపాటలాధరుల నాగలతాంగుల రాజశేఖరా!॥ 96

ఉ॥ అంగజుపూవుముల్కి, రతియాడెడిముద్దులచిల్క, జాళువా
బంగరుసర్కు, లేచిగురుబంతి, మెఱుంగులకుప్ప, ముత్తెపున్
రంగుజగ్గునిగ్గు, వగరాజిలుబోదపసిండి యుంచగా
కంగన నెన్నిచూడ నహహా! సతిమాత్రమె రాజశేఖరా!॥ 97

చ॥ కపురము నన్మృగీమదము కమ్మనితావులుక్రిమ్మ దేవపా
దపవికచప్రసూనరసధారల సమ్మిళితంబుఁ జేసి య
చ్చపు నునుఁ గ్రొమ్మెఱుంగులు నిశామణివెన్నెలలందుఁ గూర్చి తా
నిపుణతఁ జేయఁగావలయు నీరజజుం డల కన్యకామణిన్॥ 98

ఉ॥ భంబులుగా నఖాళి, కరభంబులుగా తొడ, లక్షులంబుజా
భంబులుగా, సుధారసనిభంబులుగా పలుకుల్, కురుల్ ద్విరే
ఫంబులుగా, జితోల్లసదిభంబులుగా నడ, లొప్పు, భద్రకుం
భంబులుగా స్తనంబులు నృపాలక! పంకజపత్రనేత్రికిన్॥ 99

ఉ॥ కంబుగళంబు, కనకంబుగదె నునుమేను, కౌను నా
కంబుగదే, సునాస కనకంబుగదే, చనుదోయి మత్తకో
కంబుగదే, శశాంకపృథుకంబుగదే నిటలంబు, మేలు, లో
కంబున దానిఁబోలు నవకంపుసతీతిలకంబు గల్గునే॥ 100

సీ॥ సారంగమద మదసారంగములమీఱుఁ
గలకంఠిమైతావి కనులకివి
అంబుజరాగ రాగాంబుజమ్ములమీఱు
సకిమోవి కెంపుహస్తములసొంపు

పున్నాగవర వరపున్నాగములమీఱు
నలినాక్షినూగారు నాభితీరు
పుష్కరఘన ఘనపుష్కరంబులమీఱు
తొయ్యలికీల్కొప్పు తొడలచొప్పు
వేదిగంభీర గంభీర వేదిగతుల
సరవిమీఱుశరత్పూర్ణచంద్రవదన
కటితటముహేల విలసితగమనలీల
నబలగొనియాడఁదరమె బ్రహ్మాదులకును॥ 101

ఉ॥ కన్నులుచేరెఁడేసి, జిగికౌను బళీ! పిడికెండ, గుత్తపుఁ
జన్నులుపద్దెఁడా బెడఁగుజగ్గులు గుల్కెడువేణిబారెఁడా
పున్నమచందమామవగ బూనినమోము కొణిందెఁడారయన్
గన్నయఁ గాఁగిటంబొదువఁగల్గినమేటికి స్వర్గమేటికిన్॥ 102

తే॥ కలికిరదనాళి మొల్లమొగ్గలనుమీఱు,
పణఁతిమీఁగాళ్ళు తాఁబేళ్లఁబట్టిపోరు,
బాలనూగారు చీమలబారుగేరు,
కాంతఁగనుగొన్నఁ గన్నులకఱవుదీఱు॥ 103

ఉ॥ దానిబెడంగుగుబ్బలును దానిచొకాటపుఁదేటచెక్కులున్
దానియొయారపుంబిరుదు దానిమెఱుంగుసోగవెంట్రుకల్
దానిమిటారిచూపులును దథ్యము కన్నులఁజూడ బాపురే!
మానవులేమిచెప్ప నలమన్మథుఁడైనను భ్రాంతిఁబొందఁడే॥ 104

సీ॥ చికిలికెంపుల నీడుసేయంగవచ్చునే
కాఠిన్యగుణమందుఁ గలిగియుంట
చిగురుటాకుల సాటిచెప్పనేగతివచ్చు
నానాఁడు మార్దవం బూనకుంట
కెందమ్ములను సామ్యమొందింపనెట్లొప్పుఁ
బొద్దువెన్నెలచేతఁ బొలుపుగనుట

పగడంబు లెనయుంచుఁ బలుక నెట్టులఁజెల్లుఁ
గనుక నేవేళఁ జేకట్లఁబనుట
గీ॥ అహహా! మృదుతరసంపత్తి నతిశయిల్లి
సతతతారుణ్యయుక్తమై సహజసరస
లీలననఁగి విశృంఖలోద్వేలగతుల
నొప్పు నా చంద్రముఖి పాదయుగళమునకు॥ 105

తే॥ వేడ్క ముఖచంద్రు కచనిలవిషధరంబు
పైకొనినఁ దన్మహామిత్రభావ మొంది
నట్టిగమనాండజముఁ జేరి యధిపుఁగాచు
కొను భయములగతిఁ జెలి కాళ్లగోళ్ళుతనరు॥ 106

కం॥ అజుఁడు గజగమన గమనము
గజసంపదగాంచు టెఱిఁగి కచ్ఛపములుగా
సృజియించె బ్రమదంబున
గజకచ్ఛపలీల తొంటిగతి యేర్పడఁగన్॥ 107

తే॥ పంకమునఁబుట్టి బహువిధప్రాప్తి వృద్ధి
బరఁగియుండిన కమలగర్భంబు లీడై
యతుకులై ప్రమోయు స్వర్ణకాహాళులు సరియె
చంద్రవదన విసర్మలజంఘికలకు॥ 108

చం॥ నిరతము విభ్రమాప్తిగని నిష్ఠురకర్కశలీలఁజెంది బం
ధురరుచి లేకమీఱు కరితుండము లోవివరంబెఱుంగ కే
సరసిజనేత్రియూరువులసాటికివచ్చి ముకుంగి దీటురా
నరటులుపూని వన్యముల నాకులపాటు వహింపదే ధరన్॥ 109

మ॥ కులగోత్రాగ్రముల న్వసించి విలసత్కూర్మాసనాసీనయై
బలిమిన్ మారుతిభుక్సముద్ధరణ శుంభల్లీలఁ బెంపొంది ని
శ్చలతన్ ధాత్రి తపంబొనర్చి మహిళాంచచ్ఛ్రోణియై నిల్చెఁగా
కల రత్నాకరమేఖలాప్తిగననేలా కాకయున్నం దగన్॥ 110

కం॥ ఆవనజనేత్రినాభికి । భావింపఁగఁ బొన్నపూవు పరఁగనరియౌకా।
దావర్తము (సమమనియ)నఁ । గావచ్చున వరదఁ బోవఁగాఁగను
గొనుచున్॥

తే॥ భామినీమణి లేఁగౌను బయలుచెంద
నుపరిసీమకు నాహార్యయుగళినిలిచె
అతనుచే నట్లు విపరీతమయ్యెనేమొ
కమలసంభవు నిర్మాణకౌశలంబు॥ 112

తే॥ లలితనాభీబిలాంతరస్థలము వెడలి
గురుపయోధరభూధరకూటములకుఁ
బరఁగనెగఁబ్రాకు మేచకఫణియనంగ
భామకెంతయుఁ గనుపట్టె రోమరాజి॥ 113

తే॥ వనజదళనేత్రివళులతో వైరమెత్తి
భంగసంపదఁజెందెఁ దరంగసమితి
అదియెకారణముగను దానాశ్రయించె
భంగనామంబు వాని నభంగగతిని॥ 114

సీ॥ అభ్రాంతఘనవిభ్రమాయాసమునఁగుందు
రంగుబంగరుబొంగరంబులీడౌ
కమనీయమార్దవకలితమ్ములై మించు
సరసప్రసూనగుచ్ఛములుసమమె
తృణకాష్ఠపాషాణధృతిఁ గర్కశతఁబూను
కులధారుణీధరకోటిజోడౌ
పొద్దునఁ గొలఁకులఁ బొలుపుగా జతఁజెందు
మదగథాంగవిహంగమంబులెనయె
గీ॥ బహుళసుస్థిరలక్ష్మిచేఁ బరిఢవిల్లి
వినుతకాఠిన్యయుక్తమై నునుపుగలిగి

యనిశమును జోడుఁబాయక యలరుచున్న
చంద్రముఖి నిబ్బరపు గుబ్బచన్నుగవకు॥ 115

తే॥ హంసవితతికి భోజనంబౌటకతన
నవమృణాళంబులను బోల్పఁదవును గాక
లలితమధుజృంభణాతిమీఱు లతలఁబోల్పఁ
బాటిగానేర్చునే కొమ్మబాహువులకు॥

కం॥ వలముఱి దరాప్తిగని వె 116
ల్వెలఁబాఱియు మొరసి ముడిఁగి విసరుహనేత్రీ
గళలక్ష్మికిని బ్రదక్షిణ
మెలమిం గావించఁబోలు నిద్ధస్ఫూర్తిన్ 117

చ॥ భువనచతుర్దశప్రకటమోహనచారుకళాఢ్యమైన త
త్కువలయనీలవేణి నవకోమలకమ్రరదాంశుకంబుతోఁ
బవడము సాటిరాదెకద పక్వదశందనరారు దొండపం
డవనిఁబడంగఁజూచియును హా!తగ సామ్యమనంగఁ జెల్లునే॥ 118

కం॥ అతిపృథుతను గఠినతనున్
నితంబమధ్యస్తనముల నిర్మించి తగన్
జతురాస్యుఁడు కిలికించిత
వతి మధురోక్తులను మార్దవంబును నిల్పెన్॥ 119

తే॥ అమలకురువిందముల నీరసముగఁ జేసె
దాడిమీబీజములఁ జప్పదనము చేసి
మొల్లమొగ్గల వెస ముచ్చమునుగఁ జేసి
జలజపత్రాక్షి రదనముల్ చెలువుమీఱ॥ 120

కం॥ ఛాయాచోరకరుచితోఁ। బాయనిముకురములఁ దెగడి పంకేజపలా
శాయతవిలోలలోచన। సోయగపుం జెక్కులలరు సుస్మేరములై॥

తే॥ మంజుతరవజ్రపుష్పహేమప్రసూన
విజయబిరుదాంక మొగిఁబూసి వెలసె ననఁగఁ

గ్రొత్తముత్తెంపుముంగర గొమరుమిగుల
సుందరీమణి నాసిక చూడనలరె॥ 122

కం॥ తామ్రములలెక్కసేయక । మెమ్మొగులుకు గొమ్మవీను లెన్నఁగ
శ్రీకారమ్ములు నిజమ్ముసుమ్మా । కమ్మలసంగతిని మిగులఁగనుపట్టు
టచే॥ 123

సీ॥ తమ్ముల సరియంచుఁ దగఁజెప్పవచ్చునె
తమ్ములు పంకజాతమ్ములగుట
కైరవమ్ముల సాటిగా నెన్నఁబోలునె
కైరవమ్ములు దివాభీరులగుట
క్రొమ్మెఱుంగుల దీటుగూర్పఁగఁ బాడినె
క్రొమ్మెఱుగులుక్షణభంగురములగుట
గండుమీల సమంబుగాఁ బోల్పఁజెల్లునె
గండుమీ లరభంగగరిమగనుట
రాంతాదభ్రశుభ్రవిభ్రాజమాన
రుచిరశుచిమంతికర్ణికాముక్తకలిత
చారుదీర్ఘకటాక్షవీక్షావిలాస
గౌరవములైన పూఁబోఁడి కన్నులకును॥ 124

కం॥ అగణితదృఢశౌర్యంబుల
జగములుమూఁడొక్కమాఱు సాధింప మనో
జ్ఞగతుల రతిమకరాంకు లె
సఁగనెత్తినవిండ్లనంగ సతిబొమ లమరెన్॥ 125

మ॥ కమలాక్షీముఖకాంతిలక్ష్మికి శరత్కాలంబునన్ నిండుపు
న్నమరేయిన్ ద్వితీయయామమున జీర్ణక్షీరభృన్మాలికా
రమణీయంబగు వ్యోమమండలమునన్ రాజత్కళంకాప్తి న
ప్రమితంబాసి చెలంగు పూర్ణశశియా పైఁడోడు భావింపఁగన్॥ 126

సీ॥ తరళాక్షి కురులవిస్ఫురణగాంచితలంకి
ఘనసీలములు తృణగ్రాహులయ్యె
ఫణితతి పెన్నెరులసంపదగాంచిభయమునొంది
ఘనము ధరాధరాగ్రములఁ జేరె
బాలక కుంతలప్రతిభగాంచిచలించి
సముదాళితతి విపినములదాఁగె
లలన కేశప్రబాలత్విఁగాంచికలంగి
శైవాలలత జలస్థలులఁజెందె

గీ॥ అహహా! తథ్యంబుసుమ్మిది, యట్టులఁ గాక
యున్న ధరలోన భంగపాటొందువార
లకొగివాటిల్లుగతులు దీనికిఁదనర్చు
టకును గారణమెన్న సించుకయుఁగలదె॥ 127

ఉ॥ గోచరమాన యక్కుసుమకోమలి సుందరరేఖ శేషభా
షాచపలేక్షణాపిపులచాగుమనంబులకైన లేశముఁ
వాచఃశుద్ధిఁగో మిగుల వర్ణనసేయఁగడంగిరేసి హా!
చూచినఁగాక యానలపుసోయగ మెన్నఁగవచ్చు నేరికిన్॥ 128

చ॥ అతులవిలాసభాగ్యమహిమాన్వితయైతనరారుచున్న త
త్సతిఁ గనుగొన్న పూరుషకదంబములు౯ నిజశాంబరీప్రభా
వత భ్రమియించి మించి యుసవారణదారుణకౌసుమాశుగ
ప్రతతుల మర్మభేదనము పంచశరుండొనరింపఁడే నృపా!॥ 129

తే॥ దాని పరిరంభసంభ్రమోదారచతుర
గతులచే నుల్లసిలువాని బ్రతుకు బ్రతుకు
దాని రతిసౌఖ్యకలననే తనరుచున్న
వానిజన్మంబు జన్మంబు వసుమతీశ! ॥ 130

సీ॥ తుహినమహీధరోత్తుంగశృంగస్వర్ణ
కందరమణిసానుకటకములను

సమదభృంగీలసత్సంగీతనిస్వాన
రంజిత లవలీ నికుంజములను
శ్రీఖండసానుమ చ్ఛీతవాతాలోల
బాలరసాలాలవాలములను
కైరవకల్హార కంజాతసంజాత
సౌరభోద్గార కాసారములను
గీ॥ విమలశీతలశశిశిలా వేదికలను
సారమకరందనిమ్నగా తీరములను
మంజుతర గోస్తనీకాయమానములను
చాన విహరించుఁ జెలులతో సంతతంబు॥ 131

మ॥ లలనాకోమలపంచబాణ! మదిఁ బోలంజూడ నాశ్యామ యా
జలజాతాంబకహేతి యాచెలువ యాసౌభాగ్యపుంబ్రోవు నా
జిలుఁగుల్ వెన్నెలసిగ్గు నాతరుణి యాసింగారపుందీవి యా
తలిరుంబ్రాయపుమోహినీరమణి యాతన్వంగి నీకేతగుల్” 132

కం॥ అని సఖుఁడు నృపతిచంద్రున
కనురాగాద్భుతకుతూహలాతిశయంబుల్
జనియింప నతివిలాసము
ఘనసరసమనోజ్ఞనా క్రమ్మకాశతఁ దెలిపెన్॥ 133

వ॥ ఇత్తెఱంగున నక్కురంగనయన సౌందర్యప్రసంగంబు విన్నవించిన

ఉ॥ ఆ చతురబ్ధిభూమిపతి శాసతివార్తలు విన్నయంతనుం
డాచనుగుబ్బ లాకరము లామొగ మాకటి యారదాంశుకం
బాచరణంబు లాకచము లన్నియుఁ బల్మరుఁ గాంచినట్టుగా
దోఁచుచుఁ గాని యన్యమిఁకఁ దోఁచద యాతని మోహమెట్టిదో॥

ఉ॥ ఆరమణీలలామ నవయౌవనకోమలసుందరాన్వితా
కారము రాజచంద్రునకుఁ గన్నులఁగట్టినలీలఁదోఁప నం

భోరుహగేహినీసుతుఁడు పుండ్రధనుఃప్రవిముక్త చండశా
తోరుసుమాంబకంబుల మహోగ్రతఁ జూపి కలంచె మర్మముల్॥

తే॥ చండకాండౌఘముల రాట్పుకాండ మదవి
ఖండన మొనర్చు రాజశేఖరుని గదిసి
చికిలిపూటమ్ము లేనింటఁ జిలుకతేజి
పాగుశాహ బళీ! భంగపఱుపఁ జొచ్చె॥ 137

వ॥ అయ్యెడ, 138

సీ॥ ఖండకోదండ ప్రచండకాండౌఘముల్
మైనాటఁ దన కూర్మి మంత్రిఁ జూచు
చూచి లతాంగి భాసురవిలాసస్ఫూర్తి
పలుమాఱు వాంఛమైఁ దెలియనడుగు
అడిగి తదీయ మోహనమూర్తి సారెకు
మదిలోన భావించి కుదురుపఱచు
పఱచి తా నాత్మలోపల వెన్నవలెఁ గరం
గుచు నుస్సురని మోము గొంతవంచు

గీ॥ వంచి కనుమూసి తనరఁ జిత్రించినట్టి
ప్రతిమవై ఖరిదాల్చు, తాల్చి తనలీల
శిరముకదలించు, కదలించి నెరవు నగవు
రాజచంద్రుండు మోహవిభ్రాంతుఁడగుచు॥ 139

సీ॥ భద్రగజశ్రీలఁ బరఁగుచుండెడి రాజు
కెంత ప్రియంబయ్యెఁ గాంతగమన
మాచక్రవాళాచలాచక్రమేల్భూమి
వరున కెంతరుదయ్యెఁ దరుణిపిఱుఁదు
ధనరాశి యర్థార్థితతికిచ్చుదొర కెంత
బంగారమయ్యె స్వర్ణాంగికాంతి

హేమాద్రిధైర్యాభిరాముఁడౌ పతి కెంత
కొండయ్యెఁ బూఁబోణి గుబ్బదోయి
గీ॥ విమలసన్మార్గవర్తనాఖ్యావిభున కెంత
గగనమయ్యె వధూమణి కలికికౌను
అకట యిట్టివంటిఘనులకు జలజముఖుల
వినుతసౌందర్యరేఖ మోహనముగాదె॥ 140

వ॥ అప్పుడు పురుహూతసన్నిభుండు దెప్పరంబగుమోహంబు ద్రిప్ప
లేక కుప్పయై యొప్పుమిగులు ప్రియసఖుంగని యిట్లనియె॥ 141

చ॥ "వరసఖ! నీ మనోజ్ఞతరవాగ్రచనావిభవంబు భారతీ
సరసిజపత్రనేత్రియును జాలదు వర్ణనసేయ నాత్మ, నే
నరయఁగనేర్తునే పొగడ, నత్తరళాక్షి విలాసలక్ష్మి సు
స్థిరగతి విస్మయాదిగను జిత్తము సంభ్రమమందె నేమనన్॥ 142

చ॥ అతనుఁడు చండపుష్పవిశిఖాసనముం దళిమౌర్విఁగూర్చి మా
రుతరథమగ్రతం దఱిమి క్రూరమహాశనిసారఘోర తీ
వ్రతర సుమాస్త్రసంతతుల రాయిడిచేసె మదీయమానసం
బతులితలీల నిచ్చలకు హా! దయఁగల్గునె యించుకేనియున్॥ 143

సీ॥ తనువు నేఁచేఁదొడంగె నెనసిగంధపుఁగొండ
గాలి గాదిది దావకీలిగాని
చండతాపమొనర్పసాఁగెఁ బుష్పంధయ
కులముగాదిది హాలహాలముగాని
ఘనదుస్సహవ్యథాకరమయ్యె స్వరహాయీ
త్కారముగాదిది తీవ్రశరముగాని
గాఢచేతోభయంకరవృత్తిగదె హంస
గణము గాదిది మృత్యుగణముగాని
గీ॥ అకట యిప్పాంథజనముల నధికహింస
పఱుప మకరాంకునకుఁ దోడుపడి మనోజ్ఞ

సౌమ్యసద్వృత్తిపదవి దౌర్జన్యగతిని
జెలఁగె,హీనుల కౌన సుస్థిరగుణంబు। 144

—• చంద్రదూషణ. •—

సీ॥ ప్రబలార్జునోరు విగ్రహజాతబహుళార్తి
ఖేదంబుచేఁ దగఁ గృశతగనుట
హరివిరోధాప్తి నలరారియుంట శ్రీ
రామాహితానూనధాముఁడగుట
దాక్షాయణీప్రియ తాత్పర్యగుణిఁ గూట
చటులదోషాకరోజ్జ్వలతగనుట
పద్మినీవైధవ ప్రతికూలుఁడై యుంట
కౌటిల్యహృదయ విఖ్యాతియగుట
గీ॥ పొసఁగ దశకంగునకు సరిపోల్పవచ్చు
అయయో!యిటువంటిచంద్రున కరయ దయయు
సత్యశౌచంబులును గల్గఁజాల వెపుడు
పాంథు లేగతి వీనిచే బ్రదుకువారు॥ 145

సీ॥ బంధురకార్శ్య సంబాధంబె తెల్పు స
ర్వౌషధీశ్వరుఁడను టనృతముగుట
ప్రాచుర్యగతిఁ గృష్ణపక్షంబె(బోధి)ంచు
ఘనకళానిధియను టనృతమగుట
పాంథతనూజాత పాటవంబే(చెప్పు)
హైమకరుఁడను టనృతముగుట
కడిఁగి కళంకంబుఁ గప్పునిరూపించు
నమృతధాముఁడను టనృతమగుట
గీ॥ అకట!యాథార్థ్యమై కానవచ్చునుండ
చతురవాగ్ధోరణీ విలసత్ప్రశస్త

నిపుణత్వవిశేషమహిమ నన్నీరజారి
యందు బుధులెంతు రది యేమియలఘుమతము॥ 146

సీ॥ పటుకాయమానాగ్ర జటిలోల్లసిత ఫుల్ల
మల్లికాసుమగళ న్మధురసంబు
మల్లికాసుమగళ న్మకరందపారణ
ప్రీతభృంగాంగనా గీతరవము
ప్రీతభృంగాంగనా గీతసముద్భూత
సహకారకిసలయ సంచయంబు
సహకారకిసలయ సంచయగ్రసన స
త్కలకంఠవర కుహూకారరుతము
గీ॥ తలఁప నేతత్స్థలంబున నిలువకుండ
పరిసరావని నత్యంతబంధురోగ్ర
వేదనాపాదనానూన విలసనము ల
నదరుపుట్టింపఁజొచ్చె నేమనఁగవచ్చు॥ 147

వ॥ అని యుత్కంఠితంబున మోహావిభ్రాంతచేతస్కుండై పలుకుచున్న యన్నరవరకుమారశేఖరుం గనుంగొని మృదుమధుర సరసవచనరచనా ప్రాచుర్యతిరస్కృతవాచస్పతియగు మంత్రికుమారశేఖరుం డిట్లనియె, 148

చ॥ "విరహభరోగ్రతాపమున వేఁగఁగనేల నృపాలచంద్ర! నీ
వరయఁగఁ గామినీజన నవాంబురుహాస్త్రుఁడ వట్లుగాన(వి
న్గరమనురక్తి) గన్న లలనామణి మన్మథచండకాండ ఘు
ర్ఘరితశరీరయై మరుని సాక్కదె నీకు దక్కదే. 149

మ॥ స్థిరచింతాభర మొందనేటి కిఁక వాగ్దేవీమనోభర్త త
త్సరసీజేక్షణ నంబుజాలయను దైత్యధ్వంసికింబోలె భా
సురలీలన్ ఘటియించెనీకు నిజ మోక్షోణీశ! వెయ్యేటికి
సరసప్రాభవులెన్న మీర లహహా! సంకల్పసిద్ధుల్ కదా". 150

క॥ అని తత్కన్యాసందర్శనలాలసచిత్తుఁ శత్రుజైత్రుని శశ్వ
ద్వినయాతిశయము లొప్పఁగొనిచనఁగా నంత నెదుటకు నుతరలీలన్.

సీ॥ అనుకూలగతివీచెఁ దనర శీతలగంధ
బంధురోన్నతులొప్ప గంధవహము
కుడిభాగమున నుండి యెడమదిక్కున కేగె
పత్రిశేఖర దీర్ఘపత్రరథము
లల్లనల్లనఁ బ్రదక్షిణంబుగా వచ్చి
గోమాయువులు చూచె మోములెత్తి
వీణారథస్త్రైణమాణిక్యమయపాణి
వీణాకలధ్వనుల్ వినఁగనయ్యె
గీ॥ కలయఁబల్కెను దగఁ బైడికంటిజోడు
ఇట్టిశుభశకునంబుల కెలమి నతుల
హర్షసంభరణప్రాంచదంతరంగుఁ
డగుచు నవ్వనిఁ గొంతదవ్వరిగి యరిగి. 1౫౨

వ॥ అయ్యెడ నయ్యవనీశ్వరవరనందనులు వన్నెమిగిలి మిన్ను
దన్ని చెన్నుగల కన్నెపొన్నగున్నలదండ నెన్నిక కెక్కు చిన్ని సన్న
హొన్నగన్నేరులపై మొల్లంబుగా నల్లిబిల్లిగా నల్లుకొనిన మొల్ల
మల్లెవిరిదుమారంపుఁదిప్పల నొప్పుగల పొదరుగుల నొప్పు గరుగులమరు
గులకరిగి ముప్పిరిపెనంగిన యేలకితీఁగెలు గప్పుకొని మెప్పుగుల్కుచు
గుప్పుగుప్పునఁ దావులుగుప్పు గొప్ప కప్పురపనంటుల దాటఁబాయని
గెంటెనలపజ్జ గుజ్జుగొజ్జంగిపొదరిండ్లనుండి దుమికి జోరునం బాఱు
తెలిమంచునీటికాలువలదరుల విరుల సిగుల నలరుచుఁ జాలుదప్పని బొంసు
మల్లియలదండ నండగొని యెడతెగని నీడలుసేయు దాడినిమ్మలంగూడి
పోడిమిగల కోడెనిమ్మల యిమ్ములఁ గమ్మవాసనలు గుమ్మరిలుచుఁ
గాదమతుమ్మెదల సొమ్మసిలంజేయు సంపెంగలచెంగట రంగుమీఱిన
గేదంగులం బెనంగిన లవంగపుఁదీఁగియల నల్లికొని సోగలై సాగిన

తీఁగెమల్లియలకుఁ బట్టులై కన్పట్టు కలిగొట్టుచెట్టులపై మట్టుమీఱి దట్టంబుగాఁ బ్రాఁకిన బండిగురువిందసందులం బుట్టి పొందుగ లిగి పందిరుల కందిన ద్రాక్షలఁ గలయం బెనచుకొన్న గుద్రాక్షతీఁగెల కెలనవలరు క్రోవుల కేవల రివిమీఱు పూవుతేనియబావుల దీవుల మావుల మావులకుద్దిమై పెద్దగాఁ బెరిఁగిన గంగరావులతావులకుఁ దొలంకు కలంకుకొలంకుల పోకక్రమాకుల నల్లిబ్రేలు మిరియాఁపునునుతీఁగె తూఁగుటుయ్యేలల నొయ్యనొయ్యన రేయుంబగలనక తూఁగు రాయంచముగల మగవాండ్రై నిగనిగని చికిలిరంగు మెఱుంగుబంగరు టెక్కలతుదలం బొడమి తురంగలించు సన్నంపు గాడుపు కుఱ్ఱల సాగి పోసి కయాడి గిలంబడఁ జేయుకుకువేరుచప్పరమ్ములమూఁగిళులఁ గుప్పలుగా గొప్పనుప్పారిముత్తియమ్ములుదొరఁగు ముగురువెదురు పొత్తికొని తేటల తేటలగు పాటల పాటమ్ములైన సుగపొన్నకూఁటమ్ముల సమీపమ్ములమీఱు పారిజాతమ్ములకు జోడులైయున్న నారేడులకు నీడలై చూపడునల్ల నేరేడుల మొదళ్లనలరారు జగానెలరాలతిన్నెలకనసలదాపునఁ బనసల నెనసిన విరజాజులపాదుల ప్రోవులై పెరిఁగిన సూదిమల్లియలచేరువ గుమురులై నజాజులనీడల మెల్లనఁ జనుచు నా రాజన్యనందనుండు తన చిత్తంబున 15[illegible]

సీ॥ వరశుకాంగనఁ జేరి సరససల్లాపముల్
ఒహిఁ జేయు రాజకీరంబుఁ జూచి
అంచకామినిఁ గౌఁగిలించి మించినవేడ్క
హార్షంబునొందు రాయంచఁ జూచి
కలనాద మొనరించి కలికి కెమ్మోవి
చుంబించు పారావతంబుఁ జూచి
ఘననీలచక్రవాకిని గూడి రతికేళి
గావించు మదరథాంగంబుఁ జూచి

గీ॥ చానకడకేగి సంభాషలు వచించి
బిగువుకౌఁగిటఁ గదియించి పెదవినొక్కి
రతులఁ జెందుటకై చాలమతిఁ జెలంగు
రాజచంద్రుండు మోహవిభ్రాంతుఁ డగుచు. 154

సీ॥ కాసారములయందుఁ గలువ రేకులఁ జూచి
యంతరంగంబునఁ జింతనొందు
సొగసైన సువ్వాపుసోగ తీఁగెలఁ జూచి
మానసాబ్జమునందు మగ్నమందు
నునుచాయలఁ దలిర్చు ననఁటిబోదెలఁ జూచి
చిత్తమందెంతయుఁ దత్తరించు
పోలుపారు గుత్తంపుఁ బూవుగుత్తులఁ జూచి
స్వాంతంబునందు విభ్రాంతినొందు

తే॥ గీ॥ సుదతి నిడువాలుకన్నులు చూడఁదలఁచి
సింహమధ్యమ బాహు వీక్షింపఁదలఁచి
కంబుకంధర యూరువుల్ కనఁగఁదలఁచి
చెలువ వలిగుబ్బదోయి దర్శింపఁదలఁచి॥ 155

వ॥ అప్పుడు రాజచంద్రునకు మంత్రిచంద్రుం డిట్లనియె, 156

సీ॥ అప్పొలంతిమెఱుంగు గొప్పకీల్క్రొప్పక
ప్పంధకారమొనర్చె నంతటను
మక్కాంత నవమందహాసాంకురచ్ఛాయ
దిశలందు సాంద్రచంద్రికలనీనె
అబ్బాల పదహల్లకారుణద్యుతి పద్మ
రాగకుట్టిమఁ జేసె రత్నగర్భ
అక్కన్య రుచిరదేహప్రభ నికటల
తాదుల భర్మమయంబొనర్చె

తే॥ గీ॥ అదియకనుగొంటె నిఖిలధరాధినాథ
హితవయస్యాశిరోమణుల్ చతురగతుల
నూడిగంబులుసేయంగ నుచితలీల
కోకకుచయున్న లవలీ నికుంజగృహము॥ 157

వ॥ అని తెల్పిచూపుచు సవిధసరోజాతాకరసంజాత కబంధజాతసౌగంధికబంధుర సుగంధానుబంధి గంధవహపరంపరాపరికంపమాన విశాలప్రవాళజాల లాలితంబును, నుపరిప్రదేశ పరస్పరజటిల మల్లికాప్రసూనమంజరీ పుంజనిర్గతానర్గళమధురమధురస వారణపరాయణ విభ్రమద్భ్రమరాంగనాసంగీత కలధ్వానద్రవమాణైణాంకదృషద్వితర్దికాంచలాంచన్నీర ధారాధారకుల్యా ఘుమఘుమ నిర్ఘోషానుకారికీరభాషావిశేష యోషామణిజాలవాచాల చిరత్నరత్నమేఖలాలంబి ఘంటికాతులాకోటి కంకణకింకిణీ కేంకార కోలాహలబహుళంబును, కాంతాశ్రాంతపరిశ్రాంతి విశ్రాంతికరాత్యంత కాంతస్వచ్ఛతరశీతలచ్ఛాయానీకాయ్యనికాయంబును, సామీప్యభాగసమావృత చందన కుచందన కృతమాల తమాల మందార మాకంద మధూకాశోకానోకహానీక వ్యాకోచ కుసుమవిసృమర సారసౌరభవిస్తారంబును, అత్యంతరమణీయంబును నగు నక్కుంజ సమీపంబున నిలిచిన, 158

ఉ॥ స్వాంతముపల్లవింప నృపచంద్రుఁడు గన్గొనెఁ గాంచి తన్నికుం
జాంతరిజాలమార్గముల నల్లనఁ గంధరనిలవేసెఁ గ
ర్ణాంతవిలాసనేత్రిఁ గనకాంగిని గంజనిభాస్యఁ గాంచనా
త్యంతమనోజ్ఞనాసఁ గరియానఁ గసత్కఠిన స్తనద్వయన్ 159
గాంతను గంబుకంఠిఁ గలకంఠకలస్వనఁ గామినీమణిన్.

క॥ కనుగొనినంతనె మనసిజుఁ
డనుపమపికకీరశారికార్భటులొలయన్

నునువాఁడి చికిలికోలల
జననాథవతంసుఁడుండె జల్లఁగఁ గలఁచెన్. 160

వ॥ అప్పుడు 161

శా॥ రివ్విన్ వెల్వడు పంక్తిసంతమసకోటిం జిక్కి సీమంతరే
ఖావీథిన్ స్తనదుర్గవర్తియయి వేడ్కన్ హారసంశ్రేణులన్
వేవే డిగ్గు గభీరనాభిసరసీ నిర్మగ్నమై సన్నుతం
బావక్రోత్పులినంబుఁ జేరు పతిచూపుజ్జాతిపైఁ బర్వుచోన్. 162

తే॥ కన్యకామణి సకలాంగకములయందు
తిరుగు నృపుచూడ్కి నడికట్టి వరుసనిలుపు
చెలఁకుసింగిణిమన్నఁగు, యెఱుకుబిగుపు
గబ్బిచన్గల్లనడిత్రోవ గనుమగట్ట. 163

తే॥ మహిళ నెమ్మేన నాపాదమస్తకముగ
నడరి యాగోహణావరోహణలఁదిరిగి
యచలమాస్థితి నసిమిషంబైనదృష్టి
యలవడె మహీంద్రునకు సంత నద్భుతముగ. 164

వ॥ అయ్యెడ నయ్యనసికాంతుం డంతరంగంబున నక్కురంగన
యాన నిట్లని వర్ణింపందొడంగె, 165

క॥ “ నరవగ విద్యాధర కి
న్నర సుర గంధర్వ యక్ష నాగాంగనలీ
సరసిజపత్రవిలోచన
చరణనఖాంకురముతోడ సరిపోలుదురే. 166

శా॥ మారుం డద్భుతలీల దీని నజుపై మాఱొడ్డి కల్పించెఁగా
కౌరా! యీ వలిగుబ్బదోయిబిగు వీయందంపుఁగీల్కొప్పుచో
ప్పీరోమావళిపాంక మీనడబెడం గీతళ్కువాల్కన్ను లో
య్యారం బిద్ధరఁ గాకయున్నఁ గలదే యబ్జాక్షులం దెన్నినన్॥ 167

సీ॥ కలకంఠరవ మబ్జకంఠి కంఠముగాఁగ
పల్లవమ్ములు బాల పాదములుగ
కలహంస నిభ రాజగమన యానముగాఁగ
బలుతూండ్ల నవబోణి బాహువులుగ
ఘనఘనాఘనము చందనగంధి కొప్పుగ
నక్షత్రములఁ గొమ్మ నఖరములుగ
కరికరంబుల హేమగాత్రి యూరులుగాఁగ
నీరజంబులఁ గాంత నేత్రములుగ
గీ॥ సర్గమొనరించి సహజమై సమ్యగతుల
తలఁచి యన్యోన్యదర్శన స్తంభనముగ
కఠిన కుచశైలముల మధ్యగతముఁ జేసె
చిత్రమాఁగద చతురాస్య శిల్పమహిమ॥ 168

తే॥ అతివ నెమ్మోము పూర్ణసుధాంశుబింబ
మాటఁ దెలిపెడుఁ బక్వబింబాధరోష్ఠ
ఘనసుధాసారనరహాసకౌముదివి
రాజితేక్షణ మృగసమాశ్రయతఁ జేసి॥ 169

ఉ॥ రాజమరాళిపై నెటుల రమ్యతగాంచెనో తమ్మిదోయి, రం
భాజగతీరుహద్వయముపై నెటులొందెనో ధాత్రి, మింటిపై
నోజదలిర్ప నెట్లణఁగియుండెనో కొండలు, పూర్ణతారకా
రాజుపయిన్ ఘనం బెటులరంజిలెనో కచసక్ర-జంబుగన్. 170

క॥ మృగశాబాయతలోచన
జిగినిబ్బర పుబ్బుగబ్బి సిబ్బెపుగుబ్బల్
పొగరణఁచఁబోలు నిత్యం
బగణితముగఁ జెండ్లగిండ్ల నరులన్ గిరులన్. 171

ఉ॥ కంఠముగా మృదూక్తి, నును కెంపుజిగిం దగు మోవి సత్సుధా
సారముగా, మనోజ్ఞ ఘనసారముగా తెలిలేఁతనవ్వు, పా

తీరముగా తనూసురభి తీవిఁదనర్చెడి కొప్పు బంభరీ
వారముగా లతాంగిపరివారముగా పురుషాళి గన్గొనన్ 172

క॥ తాళముచనుఁగవ మత్తకు। రాళము మూవంబు కోమరాజి వినీల
వ్యాళము బాహుయుగంబు మృ। ణాళము పొసిద్ధమైన్న నారీమణికిన్

చ॥ అరుణమణిప్రవాళసురపాశ్మ సుమా క్తికవజ్రరత్నముల్
బరువడిఁగూర్చి చిత్రముగఁ బాదరదాంశుకకేశదంతసం
దరనఖముల్ రచించి తగఁ దత్క్రియఁ జేయఁడుగా విరించి యా
వరసిజనేత్రిచిత్తము విచారమొనర్చి మదిం దలంచినన్ 174

సీ॥ కమ్మపూఁదేనియకాల్వలై పాఱదే
కల్కి తియ్యనిపల్కు పల్కె నేని
చెలువారు పండువెన్నెలతేట నిండదే
జవ్వని లేనవ్వు నవ్వె నేని
వెలిదమ్మివిరివాన వెల్లువఁగురియదే
సుందరి కన్ను ద్రిప్పె నేని
డాలైన నునుకెంపురాలు గాసులు గావె
పడఁతి రెండడుగులు నడచెనేని
చాగుతరసార ఘనసారసౌరభంబు
పొలయదే కొమ్మ యూరుపుపుచ్చెనేని
వితతముగ దీని నతులితగతులంతులఁ
కలయఁగలుగుట బహుజన్మఫలము గాదె 175

ఉ॥ ఈరమణీలలామ నను నెంతయుఁ గూరిమి పిక్కటిల్లఁగాఁ
గోరవుగబ్బిగుబ్బచనుదోయి యెదం గదియంగఁ గౌఁగిటన్
జేరిచి తేటతేనియలు చిప్పిలఁ దీయపిమోవివిందు పెం
పారఁగఁ జేసి నవ్యమధురాంచితభాషలగారవించి వి
స్ఫారమనోజకేళికిని బాల్పడఁజేసిన సౌఖ్యమెట్టిదో,, 176

వ॥ అని యువ్విళ్లూరెడి నృప

తినిగనుగొని హితుఁడువల్కె, „దేవర! యోఁజె
ప్పినవార్త నిజముగాదే
వను నచటికి నింకఁ బంపు నయ ముప్పొంగన్ 177

కం॥ కామినినత్కులనామము । లేమునివాసస్థలంబ దెచ్చటనోతా,
నేమినిమిత్తంబివ్వన । భూమిన్ వసియించినదియొ పొలఁతులుగొల్వన్

వ॥ అత్యంత నిగూఢక్రీడాప్రవర్తనోదారలగు రాజన్యశుద్ధాంత కాంతాజనంబులకడకు మిముబోటిమహానుభావు లప్రియత్నంబునం జనుదెంచుట గౌరవశ్రీప్రాతికూల్యంబుగావున వారలవృత్తాంతం బెఱింగి వచ్చెద, 178

చం॥ అనవుడు భూమిపాలకశశాంకుఁడు మిత్రునితోడఁ బల్కె “మ
జ్జనకుఁడు తొల్లి నీ తుహినశైలసమీపవనాంతరంబునన్
వనజముఖీసహస్రము లవారణవై భవలీలఁగొల్వఁగా
ఘనధరనీలవేణి వరవర్ణిని యోర్తుఁ వసించి ప్రేమచేన్ 179

వ॥ భవత్సంబంధంబునకై యపారమోహాతిరేకంబున దినంబు లుగడపుచున్నది, మృగవ్యసనవ్యాఖేలనవ్యాయామంబునంజని వసంత దినాంతరంబుల నవ్వరారోహాంగని వివాహంబుగమ్మనిపల్కెఁ గావున నిక్కరంగనయనమదీయజనకుం డెఱింగించినకన్యకామణియగుటఁబోలు నీహిమవన్మహీధరప్రాంతోద్యానాంతరంబునఁ గాంతాజనసమేతయై వసంతదినంబుల మత్సమాగమంబున కెదురుచూచుచున్నదిగావలయు, నీవు చనితద్వృత్తాంతం బెఱింగిర”మ్మనిపనిచిన, 180

క॥ నగుమొగముతోడ నచ్చెలి
ముగుదలువసియించు కుంజమునకేగి యటన్
నిగనిగనికలువరారా
జగతిపయిం గూరుచున్న జవ్వనిఁగాంచెన్ 181

వ॥ కాంచి కించిన్మధ్యలు చంచత్కుతూహలాద్భుతరసాక్రాం
(తలఁగుచునాద)రింప నచ్చట నాసీనుండై యత్యంతగంభీరమృదుమధుర

చతురవచనరచనల నయ్యాచిరరుచిరుచికిట్లనియె, 182

ఉ॥ "నీలావణ్యకళావిలాసములు వర్ణింపంగరాదేరి కో
బాలా! యెవ్వరిదానవీవు, దివిషత్పద్మాస్యవో భోగభృ
న్నాళీకేక్షణవో ఖగాంగనవొ గన్ధర్వాబ్జరాగోష్ఠవో
యేలా యివ్వనభూములందిరుగఁ జేరే మేర్పడం జెప్పుమా 183

మ॥ తెలియంజెప్పెద సావధానముగ మద్వృత్తాంతమాలింపు మో
జలజాతాక్షి సముద్రముద్రిత ధరాచక్రావనోద్యద్విలా
స లసద్రాజశిరఃకిరీటఘటితాంచద్రత్న చిత్రప్రభా
కలితోదారపదుండు శంతనుమహాకాంతుం డెసంగుం భువిన్ 184

చం॥ జనకుఁ డహో ప్రదీపుఁడఁట, చారుకళాసిధి సారసారి త
ద్ఘనతరవంశకర్తయఁట, కంధిచతుష్టయవేష్టితాఖిలా
వనితలపాలనోజ్జ్వల నృవల్లభరత్నచయంబు సత్సహా్ర
జ్ఞనఁమట, భోగభాగ్యముల శంతనుఁబోలుదు రెవ్వ రంగనా! 186

తే॥ అమ్మహారాజు నన్ను సత్యాదరమున
తనదు మంత్రులలోపల ఘనతఁ బ్రోచు
అతనితోడుత సఖ్యసౌఖ్యానుభూతి
నిచ్ఛయించిన నొందింతు నేరికైన 186

క॥ పేరు విశారదుఁడందురు। సారసదళనేత్రి! రాజచంద్రుఁడు మృగయో
దారమతి వనికి రాఁగా। వారక నే నతని వెంటవచ్చితిఁ బేర్మిన్"॥ 187

వ॥ అని తెల్పిన, 188

తే॥ మానసము జల్లుమనియె, నెమ్మనఁబులక
పాళి మొనచూపెఁ, గోర్కులు ప్రబలమయ్యె
గాఢకౌతూహలానురాగమ్ము లొదవె
శంతనునివార్త చెవిసోఁకినంత సతికి 189

• మంత్రితోడఁ జెలికత్తె గంగవృత్తాంతము దెలుపుట •

తే॥ అట్లు బద్ధానురాగయై యంబుజాక్షి

హాసమందాక్షయుత వీక్షణాంచలమునఁ
దనసఖినిఁజూచెఁ దద్భావమెఱిఁగి
సరసలీలల నాప్రౌఢసకియ పలికె 190

సీ॥ శ్రీరమాపతియైన నారాయణస్వామి
పదపద్మసీమ సంభవముగాంచె
సకలమంగళదివ్యసౌభాగ్యములఁబూని
త్రైలోక్యములయందుఁ దగ వసించె
యమునాసరస్వతీప్రముఖతరంగిణీ
తతులలోపలఁ బెద్దతనముగాంచె
వర్ణనీయ ప్రాణివర్గపావనభవ్య
సరసకళా మహోజ్జ్వలత గాంచె
గంగయనుపేరఁబరఁగుని కమలవదన
పరఁగ నేమెల్ల సకియన్న ప్రాణసఖుల
యొకమహాకారణముగల్గియుండవలసె
సింధువునకిట్టు లివ్వసుసీమయందు 191

చ॥ కువలయపాలమిత్ర! విను గోప్యము సేయఁగనేల సజ్జనో
త్సవవిలసచ్చరిత్రుఁడగు శంతనురాణ్మణి సద్గుణప్రభా
నివహము తద్గురుండు నయనిర్మలభావులఁదెల్ప నీగతిన్
శ్రవణరసాయనంబుగ ససంభ్రమతన్ విని మోహితాత్ముఁడై 192

సీ॥ అశ్రాంతసరసకాశాగతాంభశ్చర
ధ్వజకాండవర్షసంతతులఁ దడిసి
అకలంకసాంద్రచంద్రాతపద్యోతమాం
నాతపానర్గళవ్యాప్తినుండి
గంధగోత్రాధరాగమ సుశీతలగంధ
వాహంబుచల్లు బల్వడలఁ గంది
విస్ఫూర్జితాత్మద్విరహసంభూత సు
స్థిరపరితాపంబుచేఁ గృశించి

తపము సేయుచున్నది నృపతిఁగూర్చి
శంతనునిరాక దెల్పితి సరవి వీరి
కిరువురకుఁగూర్ప నీకన్న నెవ్వరింక
మంజువాగ్దేవతాచార్య! మంత్రివర్య!" 193

క॥ నావుడుమంత్రిసుతుండను "దైవాజ్ఞను రాజమణికిఁదరుణీమణికిన్
భావింపఁగననుకూల! శ్రీవిభవము గల్గు వేదసిద్ధాంతముగన్ 194

వ॥ కావున, 195

క॥ శంతనుభూకాంతునకున్ గాంతామణివార్త దెలిపి కౌతూహలసం
క్రాంతాత్మునిఁగాఁ జేసిట కెంతయుఁదూర్ణమునఁ దెత్తు నీక్షింపుఁడొగిన్

వ॥ పోయివచ్చెద" నని పలికి వారిచేత ననుజ్ఞవడసి శంతనుభూకాంతుకడకుంజని కాంతావృత్తాంతంబంతయు విన్నవించిన, 197

తే॥ పులకితతిమెనఁ బొడమెఁ, గపోలయుగళి
చికిలిమెఱరిచె. లేనవ్వు సిరివహించె
వదన, మనురాగసంపూర్తిఁ బొదలె హృదయ
మతివవృత్తాంత మాలించినంతఁ బతికి 198

వ॥ ఇట్లద్భుతానురాగజలధినిర్మగ్నమానసుండైన మానవేంద్రునింగనుంగొని, 199

క॥ మానరసపానభృంగి
గానధ్యానము లనూనగతులఁదనరఁ బొ
పూనినపాదరింటికిఁజన
మానినివీక్షణము చేసె మానవతిలకున్ 200

సీ॥ అకలంకలావణ్య సుకుమారలలితాంగ
లతికకు మిగులఁ జల్లదనమబ్బె
భువనైకమోహనాద్భుతవిలోలేక్షణ
కైరవంబులకు వైకాస్యమొదవె
స్వచ్ఛతరాఖండసాంద్రీభవత్కౌతు
కోల్లోలజలరాశి వెల్లివిరిసె

సతతప్రతీతగుణజాయమానప్రచిం
తాసమవాయాంధతమముదొలఁగ
గీ॥ సురుత రాంతఃపరిపూర్ణ వియోగజనిత
తతపరిశ్రమభూరిసంతాపమణఁగ
చంద్రవంశాబ్ధిసంపూర్ణచంద్రరాజ
చంద్రసందర్శనంబునఁ జారుముఖికి॥ 201
క॥ తరుణీమణిచూపు మహీ
శ్వరుచూ పన్యోన్యధైర్యసంపద లహహా!
హరియించెఁ జికిలియొనరిచి
సరసీజాంబకుఁ డుఱుపు సరిగోలలకున్! 202
వ॥ అయ్యెడ, 203
చ॥ కలికిమిటారి వాల్కలుకుకన్నులఁ గమ్మెడుసిగ్గుపెంపునన్
లలన మొగంబు వాంచి పదలగ్నమణీకటకోదయఝ్ఝుళం
ఝుళమధురాయతార్భటుల సంచల దంచితమధ్యకీలిత
జ్వలరశనోరుకంకణభవ స్ఫుటరావము లైక్యమై తగన్॥ 204
తే॥ లేచి కుచకుంభభరమున లేఁతకౌను
వడఁక శశికాంతవేది నింపడరఁ గదలి
సఖులతోడ సకుంజము చాటుకరిగె
మేఘతతిమాటుకరిగెడి మెఱుపనంగ 205
సీ॥ సిలంపురాకప్పు మీలుమేలననొప్పు
విప్పైన గొప్ప కీల్కొప్పుచొప్పు
కొదమసింగము తీరు నదలింపఁగాఁ గోరు
కలికి లేఁతమెఱుంగు కౌనుసొగసు
ఇసుకతిప్పలఁ గ్రిందువేసిచేసి రహించు
సుందరంబైన పిఱుందుపొందు
పసిడియంచలఁ జిక్కుపఱుపఁగాఁ దగ నిక్కు
డంబైన మందయానంబు టెక్కు

మానినీమణిపోదరింటిమాటుకరుగ
నరసిజాక్షులతో నట మరలునప్పు
డవనిపాలేంద్రు మానసాబ్జాంతగాళ
మతులమోహాతిశయమున నలరఁ జేసె. 206

వ. ఇట్లు నికుంజంబుమాటున నిల్చి తదీయరంధ్రంబుల రాజకుమారమన్మథుం గనుంగొని యొక్క ప్రౌఢయగు ననఁగుచెలితో నిట్లనియె, 207

క. "కంతునిజాడ నెమి రజనీ
కాంతు వసంతుని జయంతుఁ గనుఁగొనమో యో
కాంతామణి! యీవసుధా
కాంతునిబోలుదురె రూపగౌరవలీలన్. 208

చ. సకియరో! యీనృపోత్తముని చక్కదనంబు విలాసవైభవం
బకుటిలలీలఁ గన్న లలితాంగుల నిబ్బరపుబ్బుగబ్బిగు
బ్బకవలమధ్యరంగముల బంగరుగేదఁగిపువ్వుతేకు మేల్
చికిలికటారిచేగుదిఁ గచిక్కనగ్రుమ్మఁగ మారుఁ డుగ్రుఁడై. 209

తే. ఇతనిఁ గౌఁగిటఁ జేర్చి పెంపెసఁగఁ గ్రోవి
విందుగాఁగొని రతికేళి నొందనట్టి
వనిత తారుణ్యలావణ్యవైభవములు
అడవిఁగాసిన వెన్నెల తోటగాదె 210

సీ. పికవాణులకుఁ జాలఁ బ్రియముపుట్టింపదే
యతివ! యీతని పల్లవాధరంబు
కువలయాక్షుల కెదఁ గోర్కెనొందింపదే
సుందరి! యితని పూర్ణేందువదన
మబ్జాతముఖులకు నాసగల్పింపదే
తెఱవ! యీతని సూర్యదీప్తిమహిమ
సారంగకచల నోరూరంగఁ జేయదే
వనిత! యీతని మధువాక్యరచన

సుదతి! యీతనిచైత్రభానురవిలాన
మెట్టిలతికూనలకునైన నెలమిపుట్టఁ
జేయదే"యని యాశ్చర్యసింధుమగ్న
మానసాంబుజమై పల్కె మఱియు నఖి. 211

మ॥ చిరకాలంబుననుండి యీతని మదిం జింతించి చింతించి స
ద్విరహ ప్రాకట వేదనాభరమునం దే గంగ వివ్వాళ్ళకె
ధరణీనాథకులావతంసు నిటకుం జల్లీలఁ దోడ్తెచ్చె నీ
శ్వరుఁ డత్యంతదృఢానురాగమును మత్సంకల్ప మీడేర్చఁగన్ 212

వ॥ అనివర్ణించుచుండ నప్పుడు, 213

శంతనుమహారాజునకు నారాయణమూర్తి ప్రత్యక్షమగుట

సీ॥ కమలాద్యలంకారకలితంబులై భుజాం
తరనేత్రములు మనోహరత మెఱయ
ఘనసువర్ణాంచత్ప్రకాశమానంబులై
నేత్రగాత్రములు నస్సియఁజెలంగ
ప్రస్ఫురద్ద్విజరాజరాజమానంబులై
ధ్వజవదనంబులు తనరుచుండ
మంజుతరానంతమణిసుందరంబులై
కోటీరదీప్తులు కొనరుమిగుల

గీ॥ అపుడు ప్రత్యక్షమయ్యె నారాయణుండు
చంద్రవంశాబ్ధిసంపూర్ణచంద్రు నెదుట
అమలశతకోటికోటిజన్మాంతరార్జి
తాతివిస్తరసుకృతమాహాత్మ్యమునను॥ 214

తే॥ అట్లుసాక్షాత్కరించిన యాదిదేవు
భక్తవత్సలు నిందిరాప్రాణనాథుఁ
గాంచి పులకితగాత్రుఁడై కౌతుకాబ్ధి
తాతిశయములువొడమ సాష్టాంగమెరఁగి॥ 215

వ॥ లేచి ముకుళితకరకమలకలితలలితఫాలభాగుండై యిట్లని
స్తుతియించె, 216

దండకము॥ శ్రీభామినీ భూమి నీళా సువృత్త స్తనన్యస్త కస్తూ
రికాపత్రగుచ్ఛాంకిత ప్రోద్యద్భుజామధ్యమధ్యాసనాసీన ఖద్యోతకోటి
ద్యుతి ప్రస్ఫురత్కౌస్తుభాంచద్వళీహార! నీహారగోచీకళాశేఖ రాం
భోజగర్భామరేంద్రాశ్రయా శాగ్రజా తామిషా శక్తిరా జావి
లేశానమిత్రాది గీర్వాణకోటీరకోటీస్ఫురత్పద్మరాగ ప్రభారాజినీరాజి
తభ్రాజితామేయరాజీవ రాజీవవిద్విడ్ధ్వజాబ్జాదిరేఖా సమాలంకృ
తాంఘ్రిద్వయీభాసమానా సమాన ప్రభావాన్వితానంతకల్యాణగం
భీరశుంభద్గుణాధార! యాధారచక్రాద్యశేషోల్లసచ్చక్ర లీలాక్రమా
రూఢపంచానిలాకర్షణోద్యత్త్రికూటా హేతుజాలంధరోడ్యాణమూలాఖ్య
బంధానుసంధాన ధౌరేయతాకించి దుత్తంభితాచ్ఛాదితా యుగ్మ
ఏకీభవత్తార కాద్వంద్వసందర్శితా భంగశృంగాట కాంతస్థలాభోగ
యోగీంద్రసంప్రాప్యమాన స్వయంభూతభాస్వచ్చిదానందరూపా! శర
త్కుందకుందా రవిందారి బృందారకానేకపా నోకహానీక నాకాపగా
దందశూకేశ కాశ ప్రతీకాశకీర్తిచ్ఛటాచ్ఛచ్ఛవిచ్ఛన్ననానాదిగంతా!
ముకుందాచ్యుతానంత! తాపత్రయాంభోజ కాంతారహేమంత! దేవా
దిదేవా! మహాదేవ! నీ దివ్యనామావిలాసప్రభావంబు భావంబునన్
నిల్పి వర్ణింపఁగా శేషభాషావధూటీపతుల్ చాలలేమన్నచో నేను
వర్ణింపశక్తుండనే, యొక్కమా తెక్కువో చొక్కపుం డెక్కునం బాల
వెల్లందుఁ జెల్వొందు నాతెల్లదీవిన్ వికుంఠాభిధానప్రథానస్ఫురత్పట్టణాంత
స్స్థితానంతభోగీశ్వరాభోగభోగాంచితా నల్పతల్పాగ్రభాగంబునం బద్మ
సద్మానుకూలక్రియారూఢకేళిన్ వినోదింపవే, యొక్కమా ఉక్కునం
జక్రిలోకంబునందుండి దంభోళికోట్యుల్లసద్ఘోరసారాతిశాతోరుధారా
కరాళోగ్రచక్రంబునం జక్రవిద్వేషులన్ భీమనాయోధనోర్విన్ సము
ద్దండతన్ మించి ఖండింపవే, యొక్కమా ఉగ్రకాంతారదేశంబుల

ముద్యదధ్యాత్మవిద్యానవద్యోద్యమాభేద్యహృద్యోల్లసద్యోగిరాణ్మా
నసాపారకాసారసంచారహంసావతంసంబవై మీఱవే, వాసుదేవా!
భవానీనుతా! గ్రచ్చరల్ మచ్చరూ పుచ్ఛమై పొచ్చెముల్ లేకపో
వంగనాలచ్చినింగన్న యిల్లొచ్చిచ్చి మామన్నయుపాటచ్చుకుం జెచ్చెరన్
వచ్చి ప్రాబల్యలం గ్రమ్మఱందెచ్చి పెంపెచ్చ మేల్పచ్చవిల్ తెక్క
నిద్రాహుమాతేజవై నేగు బల్లెల్గు లో మెచ్చంగా మచ్చిరల్ వేగము
దిచ్చితీవేకదా, పక్షిరాడ్వాహనా! మోక్షసంధాయకా! పోత్రిరూపంబు
చిత్రంబుగాందాల్చి ధాత్రీస్థలిం జక్కగాంజేసి హేమాక్షరక్షోగణాధ్య
క్షుఁ గల్పక్షయాక్షీణతీక్ష్ణాంశుశుక్షుణ్ణఖండమ్ములింగాఁ విభాస్వత్కఠోరో
గ్రదంష్ట్రాగ్రభాగంబునం గ్రుమ్మితీవేకదా, మాధవా! నందిగోమా
ధవా! జంభభిద్ఘోరదంభోళిగంభీరసంరంభమున్ బాపి మా కీలికీలా
కలాపంబు నిర్మూలముం జేసి దండిన్ మహాహాద్ద్రాఢతన్ జెండి గర్వోద్ధ
నాథుల్ వళిత్రాస్యసంజేసి కంధీశు దర్పాంధముల్ బాధుగ్రప్రాణవారిం
చి గాలిన్ విపాలించి యక్షేశు భిక్షేశుఁ గావించి గంగాధరున్ భంగ
మున్ జేసి యేదిక్కునం దానయై వేడిమిన్ మూడులోకంబులున్
వీఁకఁ జీకాకుగావించి హాలారసాసూన పానక్రియాలోలలీలాత్మకత్వం
బునన్ మంత్రముల్ తంత్రముల్ శైలముల్ వేదముల్ వాదముల్
గాలియుం గిలియుం దానె బ్రహ్మహాసుంచుం గరాళించు నా జాపు
వారక్కసుం డెక్కుమాన్పంగ మున్నాడు పేరుక్కునం జొక్కమా
యుక్కుగంబంబు కల్పక్షమాసల్ప కేళీవిహారోల్లసద్భైరవాఖండహుం
కారగర్జాట్టవీధాటికామ్రేడితప్రస్ఫురత్తిగ్మభాజాఘ్రౌకసామ్నోగ్రగర్కా
ఘంఘంఘమంఘంఘమధ్వానభీమంబుగా వీఁక ఫెళ్ళెళ్ళనన్ ఫ్రీల శౌర్యాన్న
హావిశ్వవిశ్వంభరా భారధౌరేయకుంభీంద్రకుంభీన సాంభశ్చరాకాల్
వడిన్ బ్రమ్మగిల్ ముల్లోకముల్ హల్లకల్లోలముం జెంద బ్రహ్మాండభాం
డంబు (ఘూర్ణిల్లఁ) గల్పాంతవేళాసముద్దండచండప్రభామండలాఖండ
చండాంశుపాలాక్షుపీక్ష్ణాంశుశుక్షుణ్యమాఘుజ్వలద్జ్వాలికామాలికాద్వా

దశద్వాదశాత్మాతిశీర్షిద్రదరౌద్రక్రమోద్రేకతాత్క్షుద్రసద్వీరభద్రార్జునా
ఖర్వఘోరం బహార్యంబుగా వేగఁగన్పట్ట శ్రీనారసింహాకృతిం
బుట్టి ప్రహ్లాదు నాహ్లాదుఁగాఁ జేసి యుగ్రాంశు జాగ్రన్నఖాగ్రంబులం
దన్మహాహ్లాదగ్రవక్షోవాటంబు విక్షోభమొందించి తీవేకదా, లోక
రక్షామణీ! దేవచూడామణీ! వేల్పురాతల్లికిం బట్టివై గుట్టునం బొట్టి
రూపంబునం బుట్టి బల్గట్టులం జట్టుపగ్గొట్టిన ట్టెక్కుడుం బుట్టిచేపట్టి నేకం
టి నేకంటి నామింటి పాళీలు గెంటించియొప్పారు బల్దంటకుం జంటయౌ తమ్మి
లోగింటి హాల్గంటితోఁ సంటుకొనన్ హరిం దమ్మికంటిం దగన్ మంటినం
చెంతయుం గొంటు దైత్యుండు వే పంటమూ త్తెదువన్ మూఁడుపాదం
బులీయుంగ మిన్నంటి వాసిన్ సమేపంబులోఁ గంటివిన్నుల్ దువాళిం
చుచోటంటఁగాఁ ద్రొక్కి పెన్వ్రేలునన్ వింటిజాల్గంటి వివేకదా, సిల
జీమూతధామా! జపిత్రైకనామా! మహోద్దామ! భీమాహవక్షో
ణీదోర్దండదండభోగిశుంభత్కుఠారాతిభాస్వత్కుఠారోగ్ర
ధారాహతింగాఁ ద్రిపిర్యాది నానాజనాధీశ్వరశ్రేణి ముయ్యేడుమాఱుల్
ధరంగూల్చి సప్తాబ్ధిరాణ్ముద్రితాఖండసర్వంసహామండలం బంతయుం
గశ్యపబ్రహ్మకున్ యాగకాలంబునన్ దానము చ్చెల్లలోకింబులన్
భార్గవఖ్యాతిచేమించు తీవేకదా, పద్మపత్రేక్షణా! భక్తచింతామణీ!
సూర్యవంశంబునందున్ దశస్యందనక్షోణిభృన్మౌళికిన్ రామచంద్రుండవై
పుట్టి మర్యాదనానాలసత్రిప్వణిదహంతరాపర్భవద్రక్తసక్తాసభాస్వద్గ
దాఘటుకిం దాటకిం గూల్చి గాధేయుయాగంబు వేగంబునం గాచి
పాదాంబుజాతాగ్రరాజత్పరాగంబునం గంటివాల్గల్గు వాచంయము
శ్రేష్ఠుసిల్కిల్ప ఖండించు కోటీరకోదండదండప్రభగ్నప్రచండార్భటీకంపిత
శ్వేతభూభృన్మణీకందరాలోలశైలాధిరాట్కన్యకాలింగనాభంగసౌఖ్యా
నుషంగంబునన్ దివ్యగంగోత్తమాంగుం బ్రహృష్టాంతరంగత్వ మొం
దించి సీతన్ మహీజాతఁ ద్రైలోక్యమాతన్ లసత్కుంతలశ్రేణి
బల్మొత్తము త్తుంపుబ్రాల్పెంట చేపట్టి మార్గంబునన్ భార్గవున్ నిర్గ

తానర్గళశాఖిన్యగ్రోధతుం జేసి వే తండ్రిపంపంగఁ దమ్ముండునుం భా
ర్యయుం దోడరాఁ జండవేదండకాండద్విషద్గండభేరుండశుండాలభిన్నం
డలోద్యన్మహాదండకానామకోగ్రాటవీవాటి వర్తింపుచుం సాధులోకాప
రాధుం ఖరాధుం వనక్షోణిపాల్చేసి మానివ్రజద్వేషణుం దూషణుం
భీషణేషుప్రకాండంబులం గూల్చి మాయాఖురుండౌ ఖురుం జంపి జాళ్వాము
కంబై భ్రమింపంగ మారీచునిన్ నిచ్చిసింద్రుంచి వాలిం గరోన్మూలతా
హార్యసాలున్ మహాశౌర్యశాలిన్ సమిద్భాగమందార్కకోలన్ వడంగూల్చి
సుగ్రీవు భాస్వన్మణిహారవిభ్రాజితగ్రీవుఁ గిష్కింధకుం బట్టముంగట్టి
గోపుచ్ఛకశాచ్ఛభల్లాఘుముల్ డబ్బదిన్ రెంపవల్వాల
తగంగొల్వ మాద్యద్గిలోద్యత్తిమిగ్రాహవారాసినా
క్రమాట్కళీరీధులీవ్యాళభేకశిలసంకులోత్తాల నయూర్మిమాలిన్ శరా
గ్రమ్మున్సనం దానిము తెంబుగ నిల్పి దుర్వారయుష్మద్వచోహేతుతన్
సేతువుంగట్టి వే కుంభకర్ణాతికాయేంద్రజిత్క్రవ్యకీలాలధారాప్రవా
హంబునన్ శాకినీఢాకినీభూతభేతాళికాసమ్యంచత్క్రవ్యరక్షఃపిశాచాళి
కంబ్రీతిగా నామెతల్వెట్టి త్రైలోక్యవిద్రావణుం రావణుం వీఁకి
సంక్రందనస్యందనం బెక్కి పిరోద్ధతిన్ మట్టి సంగ్రామరంగస్థలినాట్యకృ
ద్భద్రకాళిం దదుద్యచ్ఛిరఃకందుకక్రీడవాటింపఁగాఁ జేసి యాచంద్రతా
రార్కమౌనట్లు లంకాపురాధీశుఁగాఁ బంక్తికంఠానుజున్ నిల్పి సీతామ
హాదేవితోఁ గూడ సాకేతముం జేరి పట్టాభిరాముండవై తాపకావే, భుజం
గేంద్రశాయీ! మహాభోగదాయీ! ప్రలంబాదిదుష్టాసురశ్రేణులం
గూల్చి కాళింది భేదించి బల్నాగటన్ హాస్తినాపట్టణం బుగ్రలీలం
బెకల్పెల్లలోకంబులన్ రేవతీవల్లభఖ్యాతిచెమీఱుతివకదా, కేశవా!
భుక్తిముక్తిప్రదా! వృష్ణివంశంబునన్ శంఖచక్రాదిపంచాయుధోద్య
ద్భుజాద్వంద్వయుగ్మంబునం బితకౌశేయముం దాల్చి వ్రేపల్లెలో గొల్ల
లెల్లన్ సముల్లాసమొందంగ బాల్యక్రియన్ మీఱుచున్ వింతబాలిం
తరాకాసిపాలిండ్లపాల్ద్రావి బల్దండమై బండపై మెల్లనే చిన్నిపాదాబ్జ

ముల్ మోపి చక్రాసిలాదిత్యవిద్వేషికంఠంబునన్ లాలియూఁగింపుమీఁ
అంగఁ గౌమారికక్రీడలం గాళియాభోగభోగాగ్రభాగంబునన్ మంజు
మంజీరశింజానినాదమ్ము లొక్కుమ్మడిన్ సందడుల్ సేయ నానందనా
ట్యంబు గావించి లీలన్ శరత్పూర్ణరాకానిశావేళలన్ సింధుజాబిల్లి
యుద్దండతం బండు రేయెండ బ్రహ్మాండభాండంబు సండాఱఁ దండోపతం
డంబుగాఁ గాయఁ బొచ్చెంబులే నచ్చుపుం బచ్చకల్లలు బల్తాపులన్ మెప్పు
చున్ వేడ్క బృందావనారణ్యభాగప్రభాస్వత్కళిందాత్మజాతీరవి
స్ఫారవానీరనానాసంతకామల్లికా వల్లికా కుంజపుంజాంతరాళోల్లసత్స్వ
చ్ఛసుచ్ఛాయలన్ వేణురంధ్రంబులన్ వల్లవస్త్రీప్రశస్తోరుహస్తాంగుళీ
పంచమోల్లోలవిన్యాసనైపుణ్యలీలాగతిన్ మంద్రతారోల్లసన్మధ్యమ
వ్యాప్తితో వ్యాప్తసప్తస్వరస్థాయిదానందకందంబుగా బ్రహ్మగాంధ
ర్వగానంబు సేయుంగ నాలించి యామల్ మఱందుల సుతుల భ్రాత
లున్ దాతలున్ వల్లభుల తల్లులుం దండ్రులున్ సారె వారింపఁగా
కేకి చెంగల్వ నజాపజరుద్ధితం దియ్యఖాణావాలుముంఖత్తులాణంబుహా
సిన్ నువ్వళించు సంపెంగపూవు హాస్కలిబంధు తటిన్ మిటారించు
క్రొత్తావిగెదంగను న్మొగ్గఖండఘూరినన్ బరాసన్ పడన్ దుస్సమర్మస
లంబుల్ విదారింప వారింపఁగా రాసమూహంబులన్ మేఖలాదామ
ముల్ విడఁ గొడఁగలల్లాడఁ దారుణ్యలావణ్యలీలాంగముల్ వాడ బల్
కోరికల్ సారె డెందంబులన్ దూరఁ బట్టూర్పులంతంతకున్ మీఱ సిద్ధా
జరిరంగుసింగారపుంజీసచెంగావినున్నయ్యెదల జాఱ రాధాసుధా
మంజువాణీముఖానేకపిల్లోల సద్ఘోషయోషామణుల్ చేరి రా మీఱ
కౌశికశాస్త్రిమార్గంబునం దత్సతద్దేశజాతస్వభావంగతాదుల
మనోదృష్టి నిల్పించు చెంచద్గతిన్ నాగరంధ్రాణికస్వస్తికానిపిహాబ్జాది
బంధంబులన్ సత్కళాస్థానముల్ ముట్టుచుం జుంబనాశేషనర్మోక్తు లేపార
మీనధ్వజాయోధనక్రీడలం గూడ నాగోపికాగోపకశ్రేణి బ్రాలాలివానన్
ధరన్ బ్రమింద గోత్రంబు ఛత్రంబుగా సప్తరాత్రంబులత్యంతసూత్రంబు

సంగేలఁ బ్రైకత్తి కంసుండ్రిలోకీన్నృశంసుఁ బడిఁ జంపి వైదర్భకన్యా
దికాంతాలలామాష్టకంబుం బడార్వేలఁ బెండ్లాడి మందాకినీవిస్ఫుటా
ష్టాపదాంభోజ సౌగంధికప్రాంత గంధాసిలాందోళికైలా లతామంది
రాళిందమందార మూలస్థలీకాంతి చింతామణీ వేదికాసీనగంధర్వ
విద్యాధరద్వంద్వవీణాసినాదోల్లసన్నందనోద్యాన వాటీస్ఫురత్పారిజా
తావనీజాతముం దెచ్చి సత్యావధూకేళికారామవాటిం బ్రతిష్ఠించిద స్వా
సురాంశోదితానేక రాజన్యవీరావళిన్ జన్యరంగంబులం గూల్చి సర్వం
సహాభారముం బాపి తీవే కదా, సజ్జనాధార! గోవర్ధనోద్ధార! బుద్ధా
కృతిం బౌరనారీశిరోరత్నముల్ భూరిసత్స్వాతిరేకంబునం జేయునోముల్
నివారించి వ్యాఘ్రాసురధ్వంసికిం దేరునుం సారథిన్ బాణబాణాసనో
ద్యత్తనుత్రాణకౌక్షేయతూణాదులుం గూర్చి మధ్యాహ్నకాలంబునన్
మూఁడుపీడుల్ నిమేషంబులో భస్మమై పశ్చిమాంభోనిధిన్ రాలఁగాఁ
జేసి తీవే కదా, యచ్యుత! శార్ఙ్గపాణీ! ధరిత్రీస్థలిన్ దుష్టనీచాత్మ
పాషండవర్ణాశ్రమాచార గాహాత్ములన్ మేటఘోటంబుపై నిటుమీ
అంగ లంఘించు బాహాగ్రజాగ్రత్స్ఫురత్ఖడ్గధారాహతిం ద్రుంచి కల్యాకృ
తిన్ మీఱి తీవే కదా, దేవదేవా! నమస్తే నమస్తే నమః, 217

నాగబంధ చంపకమాలావృత్తము

చ॥ నరహరిరూప! శౌరి! హరినారదసన్నుత! లోకనాయకా!
శరగృహ! గోపిరివర! సారసహాస! పరాఘవాస! భా
స్వరసకలావనీరమణ! బాణమదద్విడ్భూరిసంహా! శ్రీ
హరి! విధజాతకారణమహామహా! యజ్ఞవరాహసుందరా! 218

దోష్ఠ్యంతకందము

క॥ ప్రాపొప్పఁ బ్రోవుమీవే! మా పాపముఁ బాపిమమ్ము మాభూమీభా
మా ప్రాభవభూమాట్టా! బాపవిభృత్రోపభవప్రభవ్యప్రేమా! 219

ఏకశబ్దచ్ఛలాంత్యనియమముక్తపదగ్రస్తనిరోష్ఠ్యకందము

క॥ శరఖండిత కుహనాశర!

శరణాయిత లలిత కలశజలరాశిశరా!
శరజాన నార్దదశశర!
శరవేణధరాస్యధరహానన భశితశరా! 220

చలజిహ్వాకందము

క॥ శ్రీరాధాహృదయప్రియ! నారాయణ! లక్షణాఢ్య! నళినదళాక్షా!
క్షీరనిధినిలయ! లక్ష్మీ! ధౌరేయోద్ధార! వరద! దశరథకృష్ణా! 221

అచలసింహాకందము

క॥ మాభూపగోపపాపమ। హాభోగివిహంగపుంగవాంభోవాహా!
బాధవభూభాగప। పీభాన్వకగేహాభావవిభవాభోగా! 222

మత్తేభకందగర్భసీసము

సీ॥ విజయలక్ష్మీవర! విప్రసుతాగమనుతా! శార్ఙ్గిబిడౌజానుజా! ముకుంద!
విలయకాలానలభీషణోగ్రనృహరీ! లక్ష్మీమహోరస్థలా! రమేశ!
వినయలీలాన్వితా! విప్రవర్ణితా! హరీ! నారాయణోద్యద్గుణా! మహాత్మ!
విభయదానాశరవిక్రమక్రమహరా! బ్రహ్మాండభాండోదరా! రమేశ!
హరివరశయాన! కేశవ! గరుడగమన!
జలజనయన! కంధిభవన! శంకరసఖ!
శరధరనిభభాస్వరదేహా! సరసవిభవ!
కుజనగణహరణామేయ! వృజిననాశ! ” 223

క॥ అని సుస్థిరభావంబున। వినుతించుమహీతలేంద్రు వినయవివేకా
ద్యనవద్యగుణములెన్నుచు। వనజాక్షుండువల్కె మధురవాచాప్రౌఢిన్

మ॥ "జగతీనాథకులావతంస! వినుమా చక్రక్షమాభృన్మణీ!
జగతీచక్రములోపలన్ గతభవిష్యద్వర్తమానంబులన్
దగ నిన్ బోలినభూమిపాలకుఁడు తథ్యంబెన్నఁగా లేఁడు, నీ
సుగుణప్రాభవవైభవాదులు మహాచోద్యంబు పుట్టించెడిన్॥ 225

వ॥ అదియునుంగాక శారదఘన మారదమన పారద ఘనసార శర క్షీర సురాహార ధరాధారఫణి శ్వేతఘృణి శ్వేతధుని గోతరుణీ

తృణీకరణనిపుణాఖండపాండురయశోమండలమండితుండవు, నిజభుజాత్యుగ్రజాగ్రన్నాండలాగ్రధారావిఖండిత విమతసర్వసామంతమండలాఖండలప్రకాండకాండభృద్వాహనహారిద్వేదండ శుండాదండసముద్దండభుజాదండఖండమణికుండలఘృణిగండలలితోత్తమాంగుండవు, నలరాజ రాజరాజకుమార రాజరాజకుమార కుమార విష్ణుకుమార జిష్ణుకుమార వసంత నాసత్య సత్యసౌందర్యరేఖావిరాజితుండవు, సురభి సురధరణీరుహావర మణితిలక కలశజలనిధి జలధర బలి శిబిమనుజవరారోహణధరాధర నిర్భరవిశ్రాణనపరాయణుండవు, నట్లగుట భవత్సమాగమంబు చింతింపుచుఁ జిరకాలంబుననుండి యుద్యానాంతరంబున సఖీజనసమేతయై మదీయకన్యకాశిరోమణియగు గంగ వసియించియున్నది. నీవవ్వరారోహం బాణిగ్రహణంబు సేసి(కొన)వలయు, నెల్లి శుభముహూర్తంబు, ప్రాలేయశైలోపకంఠంబున విశ్వకర్మచే నొక్కపురంబు చేయించెద, యుష్మద్బంధుమిత్రామాత్యపురోహితసామంతాదులఁ బిలువంపుఁడు" మని తక్షణంబ చతుర్దశభువనకల్పానల్పశిల్పకళాధౌరేయుండగు విశ్వకర్మం బంచిన నొక్కపురంబు గావించె, 226

సీ॥ ఎచ్చోటఁజూచిన నింద్రనీలచ్ఛటా
చకచకల్గల తుంగసౌధతతులె
ఏవంకఁగనుఁగొన్న జైవాతృకోపల
గోమేధకాంచిత కుట్టిమములె
ఏచాయఁజూచిన హీరమణివ్రాత
దీపితకమనీయగోపురములె
ఏమూలనరసినఁ జామీకరస్తంభ
దేదీప్యమాన మందిరచయములె
ఎచటఁబొడఁగన్నఁ గురువిందఖచితరుచిర
మంటపంబులె, యెటఁగన్న మహితగంధ

బంధురాభ్రంకషద్రుమోపవనతతులె
భాసురంబైనయట్టి యప్పట్టణమున 227

సీ॥ కాంచనభూమిభృత్కల్పనాప్రాచుర్య చాతుర్యసందర్భసరణినొనరి
భీషణాపారగంభీరజృంభిత వారిరాశివిధాయకప్రౌఢిమఁ దగి
కల్పకసంతానకలితసంక్రందనారామకరణస్ఫూర్తిరహిఁవహించి
రాజమానోత్తుంగరమణీయవైజయంతక రచనాచమత్కారమొంది
మొనసి కంజాతసంజాతమూర్తి వేడ్కఁ
జేసెఁగాఁబోలుఁ దన హస్తశిల్పిమహిమ
జనుల కెఱిఁగింపనన నొప్పె సాలఖేయ
భాసురోద్యానవరహర్మ్యపంక్తులచట॥ 228

సీ॥ సానఁబట్టిన సూనశరునిశస్త్రంబులో
పొలుపొందురతనంపు బొమ్మలోకొ
ఆణిమెఱుంగుముత్యమ్ములనిగ్గులో
సొబగొందు వన్నెలసోగలోకొ
శృంగారరసమొల్కు చిత్తరుప్రతిమలో
తళుకుఁ జెల్వగు చంద్రరేఖలోకొ
మురిపెంపురతిచేతి ముద్దులచిల్కలో
మెఱుఁగైన తొలకరిమెఱుఁగులోకొ
పొలుచు బంగరు రాయంచబోదలోకొ
కొమరుమిగిలిన విరితేనెకొలఁకులోకొ
యనఁగఁ ద్రైలోక్యమోహనహావభావ
గతుల విలసిల్లుదురు పురికన్నెసతులు॥ 229

మ॥ పురిసౌధాబ్జశిలావితానములు సంపూర్ణతుషారాద్వదు
త్కరయుక్తిన్ సెలయేఱులై దివిజగంగంగూడి స్వర్గంబుపైఁ
బఱపం దజ్జలముగ్రతుండముల నొప్పం ద్రావి గీర్వాణహృ
ద్భరితాంచచ్ఛయముం హరించి చెలఁగుం భద్రేభసందోహముల్

క॥ తుంగంబులు రణరంగా। భంగంబులు భూరివిమతపార్థివపటలీ
భంగంబులు తన్నగరశ। తాంగంబులు శుద్ధమేరుధరశృంగంబుల్

మ॥ కరు లుద్యద్బలభద్రసంపదలఁ జొక్కం బైతగం జక్రభృ
ద్గరిమం దాల్చె, శతాంగసంతతులు కంఖాణంబులుం సద్భటో
త్కరముల్ మేలసమాశుగాప్తి ననిరుద్ధశ్రీలఁ జెల్వారఁ, త
త్పురి వర్ణింపఁగ శక్యమే తగ స్వయంభూముఖ్యదేవాళికిన్॥ 232

వ॥ ఇట్లత్యంతసుందరం బైన యప్పురవరంబులోన, 233

సీ॥ మగరాలగోడల సిగనిగల్ గలడాలు
చెలు వైన పండువెన్నెలలు గాయ
నీలంపురాకట్టు జాలకచకచకల్
గాఢాంధకారంబు గ్రమ్మఁ జేయ
జాతిమేల్ప్రాకెంపురాతితీనెలజగి
చరమసంధ్యారాగగరిమ నింప
పగడంపుజోడెకంబముల సిద్ధపుఁదళ్కు
తరుణాతపంబు విస్తరిలఁ జేయ
గరుడపచ్చలతోరణకాంతి దిగ్వి
శాలలోచనలకు నిశాచర్య మొసఁగ
భావచిత్రకళాభిరూప్యంబు గలిగి
రంగుమీఱిన యంతఃపురంబులోన॥ 234

క॥ పులుగులదోరకోసిపోయిన
తళతళమనుతీఁగెమెఱుఁగు తలతలమను మై
తళుకుగల కూఁతుతోడుత
జలధరవర్ణుండు నిలిచె సముచితలీలః ॥ 235

వ॥ ఇట్లునిలిచి యయ్యెడ, 236

చ॥ తరుణశశాంకచూడునకు ధాతకు దుగ్ధతరంగిణీమనో
హరునకు దైవతాగురున కత్రివసిష్ఠముఖర్షిలోకశే

ఖరులకు వావవార్ధవరకంధిపముఖ్యదిగీశకోటికిన్
గరుడునిచేతనంపెఁ గుతుకంబునఁ బ్రతివివాహపత్రికల్॥ 237

కం॥ సరసీజపత్రనేత్రుఁడు
కరమరుదుగఁబంపినట్టి కమ్మలుగని సు
స్థిరచిత్రకళాన్వితులై
బరువడిరాఁదొడఁగి రల సుపర్వగణంబుల్॥ 238

సీ॥ గోరాజమణిచంద్ర గోరాజమణిచంద్రి
హారిదేవతాచ్ఛాయ లతిశయిల్ల
సారంగధరమిత్ర సారంగధరమిత్ర
నేత్రత్రయుస్ఫూర్తి నివ్వటిల్ల
సారంగఘననీల సారంగఘననీల
కంధరాబంధురకాంతిదనర
పుండరీకశరాభ పుండరీకశరాభ
భసితాంగరాగంబు పొసఁగుచుండ
క్రొత్తముత్తెంపువన్నియగిత్తనెక్కి
పరఁగుసామేన గిరిముద్దుపట్టిచెలఁగ
ప్రమథగణములుగొల్చిరాఁ బార్వతీశుఁ
డరుగుదెంచెఁ దదీయకల్యాణమునకు॥ 239

ఉ॥ బంగరుబొజ్జలోపలను బ్రాఁజదువుల్ గదలంగ నిద్దపుం
బంగరుతెక్కజీఁ గలుగు పక్కిపిసాళిపటాణినెక్కి దీ
వ్యాంగమయూఖసంఘము లహర్పతి మాగ్పడఁజేయఁ బల్కుచా
నం గొనవచ్చెఁ బెండ్లికిని నల్గడబ్రహ్మలుగొల్వ ధాతయున్॥ 240

సీ॥ తనలోని నవహీరమణిగణాచ్ఛచ్ఛవి
చ్ఛటమీఱు మందహాసంబు చెలఁగ
తనలోని యవదాతవనజాతముల సౌరు
గలిగియొప్పెడి గొప్పకన్నులలర

తనలోని రోహిణీతరుణీమనోహార
బింబంబుఁబోలు మొగంబుదసర
తనలో మనోహారోద్యత్తరంగంబుల
బెడఁగుగల్గిన వెల్లగొడుగులలర
తనదుమధ్యస్థచక్రాంకతతి మనోజ్ఞ
ధవళచామరములు సరిద్యువతిమణులు
పరఁగ వేయంగ దివ్యరూపంబుఁబూని
వార్థినాథుండువచ్చె వివాహమునకు॥ 241

సీ॥ అమరీకరోచ్చలచ్చమరివాలాంచల
మరుదంకురమ్ములఁ గురులుగదల
నిమిషహీనసహస్రనేత్రవీక్షాళులు
శచిమోముదమ్మిపై సంభ్రమింప
ధనరాజవనరాజధర్మరాజాదులు
గురుజయంతులు వేడ్కఁ బిరుదరాఁగ
రమణీయతరనీలరత్నచింతారత్న
కీలితకనకభూషాళి మెఱయ
కల్పకలతాంతమాలికా క్రమసురభి
నినుమడింపుచు దివ్యచందనసుగంధ
సారచర్చామచర్చికాసౌరభంబు
నెఱయ సితకరిపైవచ్చె సురవిభుండు॥ 242

సీ॥ మందారనవపుష్పమాలికావృతములై
బలుకీలుజడలు శ్రోణులనటింప
గోవము త్రైవుజంటకుట్టుహారంబట్టుచ
నట్టులు గుబ్బలగుట్టుదెలుప
వలిపెచెంగావిపావడలతళుకులుపర్వ
జిగిబురుసాపనిచీరెలలర

కల్పకసంజాతకమనీయనవరత్న
భూషణావళులు మైపూఁతనెరయ
కలుకుపాలిండ్ల హారముల్ గునిసియాడ
రవలగజ్జెలు ఘల్లుఘల్లారవములీన
ధరణికేతెంచు క్రొక్కారు మెఱుఁగులనఁగ
నచ్చరలువచ్చి రవ్వివాహంబునకును॥ 243

వ॥ మఱియు వసిష్ఠాత్రి కశ్యప మాండవ్య మందపాల మంక
ణ జాబాలి భరద్వాజ గౌతమ చ్యవన కణ్వ విశ్వామిత్ర జమదగ్ని
కుంభసంభవ ప్రముఖ మహర్షిసంచయంబులును నరుంధతీముఖ్య
పుణ్యపురంధ్రీరత్నంబులును దక్కిన గరుడగంధర్వసిద్ధవిద్యాధరకిన్నర
కింపురుష యక్షోరగాదులునుజనుదెంచి, రట శంతనుఁడు సకాంతుండు
ను బంధుమిత్రామాత్యపురోహితవరూధినీచయంబులం గూడుకొని
యేతెంచి యొక్కసుధాధామశిలాపరికల్పితోత్తుంగరంగత్సౌధవీధికాం
తారాళంబున హరినిరోగంబున విడిసి చతురవచనారచనాతిరస్కృత
పురుహూతపురోహితులగు పురోహితులం బంపి సర్వసర్వంసహామండ
లాఖండలులం రావించిన, 244

సీ॥ కస్తూరితిలకంపుఁ గమ్మవాసనకంటెఁ
గడుఁదావిగల సిరిగంధములఁది
యురుమంజిముత్యంబు నొంటలుసవరించి
బంగరుజలఁబోతపాగఁజుట్టి
చంద్రికపూవన్నెఁ జిలుఁగుకబాయిపైఁ
దగటుచిత్రగువ్వ బల్ఘటిగట్టి
దంటముత్యపుఁగుట్టుతళ్కుకెంబట్టుసి
స్తురుమాలు కరమున నెఱయఁబట్టి
పచ్చడాల్ చెక్కడపు రంగుపతకమెసఁగ
పచ్చవిల్కాసిఁబోలు రూపంబు చెలఁగ

పచ్చవన్నె తురంగంబుపైఁ దనర్చి
వచ్చె సింధుక్షమాతలవల్లభుండు॥ 245

సీ॥ మరకతహారి నీలమహనీయమకుటకి
ర్మీరకాంతులు మింటమొంచుకొనఁగ
అత్యంతసుకుమారమగు మేన నలఁదిన
మృగనాభివాసనల్ భుగులుకొనఁగ
మాణిక్యమయహేమమకరకుండలరుచుల్
గండభాగములపైఁ దాండవింప
వజ్రగోమేధికవైడూర్యహారముల్
రమణీయదోరంతరమున మెఱయ
చండదర్పాంధపరిపంథిమండలేంద్ర
సాంద్రమదసింధుమంథవిశ్వంభరాధ
రాయమానభుజాస్ఫూర్తి రహిఁ జెలంగ
వచ్చెఁ బెండ్లికి మత్స్యభూవల్లభుండు॥ 246

సీ॥ ఆణిముత్యము కంఠహారంబు నోరయుచు
నీలంపుసరిపిణీ నీటుఁ జూప
తళ్కుసుప్పాణిచొకట్లనిద్దపుడాలు
మరకతాంగదకాంతు లోరయుచుండ
స్వర్ణభూషణదీప్తి వలెవాటువైచిన
నపరంజిపూసాలు నందగింప
తావిబుగులొల్కను గోవజవ్వాజిమై
పూఁతతేఁటుల నెల్లఁ బ్రోదిసేయ
చండతరతీవ్రమార్తాండమండలాంగ
రుచులు కోటీరతటరత్నరుచులఁ జూప
రులకు నేత్రోత్సవము సేయఁ జెలువుమీఱి
మాగధుఁడు వచ్చె సమ్మోహమహముఁ జూడ॥ 247

వ॥ మఱియుఁ బలాట లాట భోట కరహాట కర్ణాట కొంకణ కుంకణ విదేహ విదర్భ యుగంధర ప్రముఖ నిఖిలవసుంధరామండలాధిపకుమారమండలాఖండలులు సౌందర్యశౌర్యాధఃకృత రమాకుమారోమాకుమారులు శంఖభేరీమృదంగపటహ కాహళ వేణువీణారవానుకారిమాతంగతురంగ శతాంగవరభటకోలాహలప్రపూరితభూనభోంతరాళులై చనుదెంచి, రిట్లు వైవాహికోత్సవంబునకరుగుదెంచిన పంచముఖచతుర్ముఖప్రముఖ లేఖగణంబులకు నిఖిలభూపతివ్రాతంబులకు విడియునట్లుగా వైకుంఠుం డుచితంబులగువిడుదులు గరుడునిచే నిరూపించి వారివారి ననర్ఘజాంబూనదాంబరరత్న భూషణసుగంధకుసుమమాలికాదులఁ బరితృప్తులంగావించుచుండె నంత,

కం॥ సరసిజసంభవగౌతమ
గురులు వశిష్ఠుండు లగ్నకోవిదమతులై
త్వరితమొనర్పఁగనంతట
నరుంధతీముఖ్యసతులు హారతియనుమతిఁ జేరన్॥ 249

కం॥ చింతామణిపీఠంబునఁ
గాంతామణినునిచి రుచిరకౌతుకలీలన్
స్వాంతముల శోభనాకృత
లంతటఁ దలనునిచి యొసఁగి రారతులుతగన్॥ 250

తే॥ అంగనామణియొకతె సంపంగినూనె
కౌతుకంబునఁ దలయంటఁ గిమ్మతావు
లినువరవర్ణినివమ్మృగమదములఁ
గాంతియొకర్తు నలుగిడెఁ గమలముఖికి॥ 251

కం॥ ఫలపుం జవాదియటకలి
కలకంఠి యొకర్తొసంగి కనకఘటములన్
దెలిగొజ్జఁగినీరునించియు
జలజాక్షియొకర్తు సతికి జలకములార్చెన్॥ 252

తే॥ చారుకురులందు జాఱుగొజ్జంగినీటి
తేటబిందువులొప్పారె నూటినపుడు
ప్రావృషేణ్యపయోధరపటలగళిత
లలితవర్షోపలావళి చెలువుగలిగి॥ 253

తే॥ గంధగజయానయొక్కతె కంజనేత్రి
తళుకునెమ్మోనఁ దడియొత్త జలుఁగుచీని
చెలువపావడగనయ్యె చెలువుమీఁద
పైడితీవకునార్చినపటికనంగ॥ 254

ఉ॥ రాజనిభాస్యయోర్తుదయరాగముఁ జేల కటిస్థలంబునన్
రాజితలీలఁ గట్టెఁదనరంగ వివాహమహోత్సవేక్షణే
చ్ఛాజహదాగమోర్తిగల చక్రనిరంభకు సిగ్గుదోఁచునం
చోజ మృదూరురంభలఁ దళోదరి మాటొనరించువైఖరిన్॥ 255

తే॥ ఉదయరాగపువలువ పైఁ గుమురుకొనిన
కంబుకంఠిసితంబబింబంబు దనరె
ప్రథమకుధరాగ్రసందీప్తబాలభాను 256
భానుసంక్రాంతసైకతప్రతిభగలిగి॥

ఉ॥ బంగరుసాలు కన్నియయుఁ బయ్యెదగావలెఁ జాటువైచె నొ
క్కంగన గబ్బిగుబ్బచను (లన్ కవజక్కవ) వక్త్రపూర్ణసా
రంగధరప్రభాకలితరమ్యదరస్మితసాంద్రచంద్రికా
సంగతి జోడువిచ్చునని చాటొనరించినలీలఁదోఁపఁగన్॥ 257

ఉ॥ చందనసాంకవాగురురజఃపటలార్పితధూపధూమ మిం
దిందిరవేణి పెన్నెఱుల నించి సిగన్నిగలొప్పుచువ్విస
త్సుందరరేఖ చెన్నెసఁగ నూటిగఁ బాపటదీర్చి జాఱుగొ
ప్పందముమీఁదఁ బెట్టె యొకయంగన చుట్టె మధూకదామమున్॥256

తే॥ కన్యకామణియొక శుభ్రకమలనేత్రి
కమ్మకస్తురిచేఁ దిలకమ్ముదీర్చె

అదియుముఖపూర్ణిమాతుషారాంశుబింబ
మునకు శంబరలాంఛనస్ఫూర్తిచూప 259
తే॥ అంబుజాననానేత్రకర్ణాంతములుగ
మంజులాంజనమిడె నొక్కమగువ మరుఁడు
శ్రవణపుటకూపపాతచంచలవిలాస
వీక్షణములకు శృంఖలల్ వేసెననఁగ 260
తే॥ మెలఁత నునుముద్దుచెక్కిళ్ల మృగమదమున
మకరికాపత్రములు వ్రాసె మగువయొకతె
విరహిజనములపై దండువెడలఁదలఁచు
దర్పకునిమోహరిలనెత్తిన ధ్వజములనఁగ 261
చ॥ సరసిజగంధియోర్తు సితచందనచర్చయొనర్చునప్డు డా
గురుకుచ కుల్యనిబ్బరపుగుబ్బలు చూడఁదనర్చె రాజశే
ఖరకరసంగతిం జెలఁగుఁ గాంచనగోత్రము మేము రాజశే
ఖరకరరూఢిఁగాంతుమని గంధవరార్ద్రిము లూనెనోయనన్ 262
తే॥ మత్తగజయానపదములు మహిళయొకతె
చిత్తరపుఁ గ్రొత్తలత్తుక హత్తె నింక
నిఖిలభూకాంతసీమంతినీలలాట
కలితసింధూరరజమిట్లు గప్పుననఁగ 263
ఉ॥ కాంతయొకర్తు కంబునిభకంఠికి వేడ్కనలంకరింప సీ
మంతకలాప మౌక్తికసమాజము లొప్పెఁ దదాస్యరోహిణీ
కాంతపిధానయత్నకచకంధరరాజముఁ జేరవచ్చి మా
కాంతునిగావుమంచని తగన్ (బ్రతిమాలెడి) రిక్కలోయనన్ 264
చ॥ సురుచిరనవ్యహీరమణిశోభితమౌ నెలవంకబొట్టు సుం
దరి యొకలేమ వెట్టఁ దగెఁ దన్ముఖకోమలపంకజంబు చేఁ
బరిహృతసత్కళార్థమయి పర్వసుధాకరమండలంబు తన్
మరలఁ బ్రపూర్ణుఁ జేయుమని మైత్రికివచ్చినలీల దోఁపఁగన్॥ 265

తే॥ కొమ్మ కొక (కొమ్మ) ముత్యాలకమ్మదోయి
కర్ణములకిడ నొప్పారెఁ గమలశరుఁడు
కలితదృష్టిశరంబులఁ గలిమిమెఱయ
రమణనిలిపిన శాణచక్రములనంగ 266

ఉ॥ నారియొకర్తు పద్మముఖి నాసకు రంగుమెఱుంగుముంగ రిం
పారఁగనిడ్డ ముత్తె మలరారె ముఖేందుని జేరవచ్చి మా
దారనొసంగిలీవు దయఁ దత్తనుసంభవు నిమ్మటంచు వే
మారు ముఖాముఖిన్ నిలిచి మానక వేఁడెడి జీవుఁడోయనన్॥ 267

తే॥ దివ్యమణికీలితంబైన తీఁగె సతికిఁ
దరుణియొక్కతె వెట్టినఁ దనరుచుండెఁ
గంఠమను పోకబోదియఁ గదిసి చుట్టు
కొనితనర్చెడి నును లతకూనయనఁగ 268

చ॥ తరుణికిఁ దారహారములు తన్వియొకర్తు పొసంగవైవ వి
స్ఫురణఁదనర్చె శంఖ మురుసుందరబంధురకంధరోజ్వల
స్థిరగతిఁబూనఁ దజ్జరసీమఁ బ్రభూతములైన మౌక్తికో
త్కరములు భూరిమైత్రితగ దండలఁ బాయకయుండెనోయనన్ 269

తే॥ పద్మరాగపుఁబతకంబు పణఁతియొకతె
ముదితపాలిండ్లసందునఁ గుదురుపఱుపఁ
దనరెఁ బూర్వాపరాగమధ్యప్రదేశ
కలితశతపత్రమిత్రమండలమనంగ 270

వ॥ మఱియుఁ గొందఱిందిందిరకుంతలులు చందనగంధికి రత్నకంకణంబులు వలయంబు లూర్మికలు చేకట్లు చిఱుగజ్జెలందియలు బవిరెలు లోనుగాఁగలుగు భూషణంబులు మనోహరాంగకంబుల నలంకరించిరిట్లు, 271

తే॥ రమణ సైరంధ్రికాప్రయత్నమునఁ జేసి
నవచతుర్విధశృంగార మవధరించి

జలజపత్రాక్షి మిక్కిలి చెలువొందంగ
సానవట్టిన మన్మథు సూన మనఁగ 272

చ॥ అమృతగభస్తి పంకరుహ మంగన! నీ నగుముద్దుమోముతో
సమతకు రాఁగఁ బూని తగ సామ్యముగాక పరస్పరోగ్రవై
రములఁ జెలంగి రోలి నిది రమ్యముగా నరివచ్చునంచుఁ బ
ద్మముఖి యొకర్తు నిల్పెఁ బ్రిమదస్థితి ముందట మించుటద్దముల్

తే॥ అద్దమీక్షించి పెద్దముత్తైదువలకు
సరవిఁ గేల్మోడ్చి ముత్యాలచవికెలోన
పైడిముక్కాలిపీఠిపైఁ బరఁగుచుండెఁ
దమ్మిపూగద్దెపైఁ గల్మికొమ్మ యనఁగ 274

వ॥ అట శంతనుండును బంధుమిత్రసామంతసచివాదులతో
హితవినోదంబులఁ బ్రొద్దుపుచ్చుచుండె, సైరంధ్రికాజనంబులు,

తే॥ మొలకనవ్వులు మోములఁ దళుకుఁజూపఁ
గలికిచూపులు మరునంపగముల గదుమఁ
గులుకుపాలిండ్లఁ బయ్యెదల్ చెలువుమీఱ
రత్నపీఠంబుఁ బెట్టి భూరమణు నునిచి 276

చ॥ కరమణికంకణధ్వనులు ఘల్లున మ్రోయఁగఁ దారహారముల్
గురుకుచమధ్యభాగమున గొబ్బునఁ బేరిణిసల్ప వేశి బల్.
పిరుదుపయిన్ నటింప జిగిలేనడు మల్లలనాడ రాజశే
ఖరునకుఁ గాంతయొక్కతె సుగంధపునూనె తలంటె వేడుకన్ 277

క॥ రాజముఖి యోర్తు పావలు। రాజేంద్రశిరఃకిరీటరత్నద్యుతినీ
రాజితవిభ్రాజితపద। రాజీవములందుదొడఁగె రాటిలకునకున్ 278

క॥ గంధగజగమన యొక్కతె
గంధామలకంబు వెట్టె ఖంజనమదపు
ష్పంధయకంధరబాంధవ
బంధురరుచి నొప్పునెఱులఁ బ్రభుచంద్రునకున్॥ 279

ఉసవచూ

తే॥ కామినీజనమ్ముగుహాస్తకమలపూర్ణ
కనకకలశముపీక్షింపఁ దనరెనపుడు
తత్కుచస్ఫూర్తిగాంచి సాధ్వసముఁబొంది
దాసిగతి నీరుమోచువిధంబుగలిగి 280

తే॥ చంద్రకాంతపుగిండులఁ జంద్రముఖులు
లలితకంఠదకంబులు చెలఁగియొసఁగ
సందుకొనియోర్చు మదరాజహంసగమన
స్నానమాడించె శంతనుక్ష్మాపమణికి 281

సీ॥ తడియొత్తె నొక్కసుందరగాత్రి చంద్రికా
ధాళధళ్యరుచుదుకూలమునను
పెట్టనిచ్చెనొకర్తె గంధసంధురయాన
సన్నంపుసొన్నంపు వన్నెవలువ
సిగ్గవైచెనెఱులు రాజీవాక్షియొక్కతె
సంపంగిక్రొవ్విరి సరులుదాఁటు
తిలకంబు నుదుటిపైఁ దీర్చెనొక్కతెతస్వ
బుగబుగవాసించు మృగమదమున
కలపమలఁదెను నెమ్మేనఁ గలికియొకతె
కప్పురపుసురటి కాంత యొక్కర్తు విసరె
నిలువుటద్దంబు చెలియోర్తు నిలిపె నెదుట
చంద్రకులవార్ధిపూర్ణచంద్రునకును 282

వ॥ మఱియు నొక్కబింబోష్ఠి జాంబూనదాంబరం బభినవాంబురుహాంబకునకు వాటంబుగా వలెవాటువైచె, నొక్కబోటి రాజశతకోటిధరు శిరోభాగంబున రత్నహాటకసంఘటితకోటీరంబు పొందుపఱచె, నొక్కండజయాన భూమండలాఖండలకుమారమండలప్రకాండు కర్ణంబుల మాణిక్యకుండలంబులు పొసఁగించె, నొక్కకలకంఠకంఠి యకుంఠితశౌర్యకంఠీరవుకు [illegible] నాణెము త్తెంపుఁ గంఠమాలికలు

గీలుకొలిపె, నొక్క రజనీకరముఖి భూభుజు భుజంబుల మరకతస్ఫీతంబు
లగు భుజకీర్తు లలవరించె, నొక్క సుందరి సుందరీకందర్పు సందిటఁ గుం
దనంపుఁ బాయెతులుగట్టె, నొక్క పంకజాక్షి పరిభూతశాంకుహాస్తంబుల
రత్నకంకణంబు లలంకరించె, నొక్క శుభాంగి నరపుంగవు కరాంగుళుల
జాళువాబంగరు ముద్దుటుంగరంబులు దొడిగె, నొక్క వధూటి హాట
కాచలధైర్యు కటిస్థలంబున హాటకసూత్రంబు ధరింపఁజేసె, మఱియు
గొంద అందిందిర వేణులు పద్మరాగపతకంబులు సిలహారంబులు లోను
గాఁగల భూషణంబు లఖిలాంగకంబుల శృంగారించి, రిట్లు సకలాలం
కారమనోహరాకారుండై యుండె నప్పుడు, 283

క॥ ధళధళితనిజకటాక్ష
జ్వాలరోచులు దీపికావిశాలద్యుతులుఁ
జెలిమిగొనఁ గొందఱాసఁగిరి
నెలఁతలు మాణిక్యచిత్రనీరాజనముల్ 284

క॥ అంతట శంతనువసుధా। కాంతుని రాజత్ప్రకాశగౌరవము త్రిపా
త్రాంతమతిఁ గాంచి సంజ్ఞా। కాంతుఁ డుచనిసల్లుచరమకంధ్ర గ్రుంకెన్॥

కం॥ శంతనునృపచూడామణి
కాంతామూర్తియైన గంగగళిమునఁ బ్రమద
స్ఫూర్తిమునఁగట్టు బంగరు
కాంతులలరు తాళిబొట్టుగతి శశి పొడమెన్॥ 286

వ॥ అయ్యెడ॥ 287

మ॥ సుముహూర్తంబదె దగ్గఱెం జెనసి యచ్చో నుండు మండల్ప శ్రీ
రమణీవల్లభునాజ్ఞచే నల సుపర్వస్వామి దిక్పాలవ
ర్గము నల్వంకలఁగొల్వఁ గిన్నరమరుద్గంధర్వవిద్యాధర
ప్రిమదామంగళచారుగానములు పైపైఁ గ్రమ్మఁగా నేఁగి భూ
పమణిం గాంచి సమగ్రకౌతుకమునం బ్రాగ్వంతి నెక్కెం దొగిన్॥ 288

వ॥ రాజమార్గంబునం దోడ్కొనివచ్చునప్పుడు.

క॥ పౌరవధూరత్నంబులు
చారుసుధాధవళహీరసౌధాగ్రములన్
గూరిమి గుంపులుగూడుక
తన్నారమణుంగాంచి పలుకసాగిరి తమలోన్॥ 298

సీ॥ ఇతఁడకే నాసత్యరతికాంతశశిపాత్ర
సురుచిరలావణ్యసుందరుండు
ఇతఁడకే కల్పకక్షితిజచింతారత్న
రాజతౌదార్య ధురంధరుండు
ఇతఁడకే హిమవన్మహీధరాష్టాపదా
హార్యవర్యస్థైర్య ధైర్యశాలి
ఇతఁడకే విద్వదాశ్రితబంధుసందోహ
మాకందవాటికా మాధవుండు
ఇతఁడకే క్షీరసిహారహీరహార
సారఘనసారమందారశంకరగిరి
రాజకరిరాజహరిరాజరాజకిరణ
ఘనయశఃపాళి శంతనుక్ష్మాపమౌళి॥ 290

సీ॥ ఎవ్వనిపొక్కిటియిందిరాగృహాసీమఁ
గడుపుబొక్కసపుబిడ్డఁడు జనించె
ఎవ్వనికన్నులై యుంపొందుదురు జగ
ద్బంధుండు రోహిణీప్రాణనాథుఁ
డెవ్వనియురమందు నెప్రొద్దుఁ బాయక
లిబ్బిగుబ్బెత బాలలీలఁదనరు
ఎవ్వనిమిత్త్రుఁడై యొసఁగుముగ్ఘేందు భా
నద్ధకోటీరుఁడౌ నగనివాసి
సకలగీర్వాణపరివృఢమకుటఖచిత
పద్మరాగప్రభాధౌతపాదుఁడెవ్వఁ

దట్టిశౌరికి నల్లుఁడై యలరఁగల్గు
నట్టి యితనిభాగ్య మెన్నఁగా నాశగంబె 291

క॥ నలరాజు రూపసంపద
నలరాజు కళాతిశయత నతులప్రభుతన్
నలరాజు ధృతిని మలరా
జిలరాజులనెల్ల నితని కెనయుఁగ నగునే 292

ఉ॥ చక్కనివారిలో మిగులఁజక్కనివీఁడు కదమ్మ బాపురే!
ఎక్కడ నేర్చెనో నలువ యీతని చారుశిలాసమూర్తి యీ
చక్కెరమోవి యీవలపుజవ్వన మీకళ యీమొయారము
మ్మక్క రచింప నీనృపతి వాల్లకబాణుని జోడుగూడి తా
నక్కునఁ జేర్పఁగాఁగలుగు నంగన వేమొకొ భోగభాగ్యముల్ 293

చ॥ సురవర యక్షకింపురుష నాగనభశ్చరసిద్ధసాధ్యకి
న్నరవరచారణప్రముఖనవ్యకళాపరిపూర్ణసత్కళా
నిరుపమవైభవోల్లసిత నిర్మలచిత్తవిభూషణౌఘముల్
గరఁగవె విని సద్గుణాళికాయవిరాజితసాంద్రచంద్రికన్ 294

వ॥ అని బహుప్రకారంబుల వర్ణింపుచుండఁ బ్రాలంబమాన స్వచ్ఛతరచ్ఛాయాభిముక్తముక్తాఫలగుచ్ఛవిచిత్రసితచ్ఛత్రసందోహ మాకాశంబు నిరవకాశంబుగా గావింప నుభయపార్శ్వసమాయాతభూతల సంక్రందననందనబృంద నవీనకోటీరకోటీకుటీరఘటిత మాణిక్యమయూఖసంఘంబులు పడదివియలై యొప్పమొఱయ నంతరాంతరంబులు మెండుకొని దండలాస్యంబుగావించు రంభాద్యప్సరఃకుంభికుంభస్తనీమణీనికరమనోరమణీయతపనీయచరణ మంజీరపుంజమంజుఘుల్ఘులాఘోషంబులు పుంఖానుపుంఖశంఖభేరీమృదంగవేణువీణాదివివిధహృద్యవాద్య నిరవద్యనాదంబులు నరుంధతీప్రముఖ పుణ్యపురంధ్రీరత్నంబులుపాడు లక్ష్మీనారాయణసోమామహేశ్వరవైవాహికలక్షణాంకితంబులగుధవళంబుల మధురరావంబులు శతమఖప్రముఖనిఖిలబర్హిర్ముఖకంఠావలంబి

పారిజాతప్రసూనదామస్తోమాభిరామపరిమళరిలుబ్ధ రంగద్భృంగసంగీ
తకూజితంబులు నచ్చటచ్చట సందడులఁ బావు వేత్రధరుల సాహ్వాని
నాదంబులు కోలాహలంబై దశదిగ్వీటంకింబుల మార్మ్రోగ రయంజేయఁ
గలధౌతసౌధయూథంబులనుండి సుధామధురాధరలు శుక్తిజాతలాజా
క్షతప్రసూనంబులు సేసలుచల్లమంద మందగమనంబున సుధాంభోధిరా
డ్గంధసింధురరాజంబుపై రాజగృహద్వారంబుఁ జేరవచ్చె నంత, 295

తే॥ హరి యెదుర్కొని ప్రాగ్దంతినవతరించి
వందన మొనర్చు పతికి దీవనలొసంగి
కోడుకొనిపోవ మంత్రులు దొరలు బుధులు
బంధుకోటియు వెంబడి బలసిరాఁగ 296

వ॥ భూసురభాసురాశీర్వాదనాదంబులు రోదసినిండ నభ్యంత
రమందిరంబునకరుగునప్పు డప్పురుహూతసన్నిభుం డెడనెడ విప్ర పుణ్యా
పురంధ్రీరత్నంబులొసంగు కర్పూరనీరాజనంబు లాదరింపుచుఁ దోరణ
స్తంభా వాన రంభాద్రుమపత్రచిత్రతాలవృంతాశుగాంకురంబుల
నలకలుచలింపఁ గక్ష్యాంతరద్వారప్రదేశంబుల మంగళార్థంబుగా నిలి
పిన పూర్ణశాతకుంభకుంభప్రముఖపదార్థంబులు వీక్షింపుచు నల్లనల్లన
నడచి విబుధపరంపరాపరివేష్టితంబయ్యును విబుధపరంపరాపరివేష్టితంబై
సరస్వతీమనోహరాలంకృతంబయ్యును సరస్వతీమనోహరాలంకృతంబై
వివాహశుభలక్షణలక్షితంబయ్యును వివాహశుభలక్షణలక్షితంబై సర్వ
మంగళాభంగశృంగారవిలసితంబయ్యును సర్వమంగళాభంగశృంగార
విలసితంబై యొప్పు కల్యాణగృహంబు సొత్తెంచె నంత॥ 297

కం॥ పేరంటాండ్రులు కొందఱు। గౌరీకల్యాణములు పికస్వరమధురో
దారగతు లెసఁగఁ బాడుచుఁ। గూరిమి డెందములమీఱఁ గొని తేరంగన్

సీ॥ మందహాసాపాంగమహితద్యుతుల్ మీఱు
చంద్రహాసద్యుతుల్ చౌకసేయ

సుకుమారతరదేహసురుచిరామోదంబు
పద్మసౌరభలక్ష్మిఁ బరిహరింప
సమపీనవక్షోజరమణీయవిభవంబు
భద్రేభకుంభసంపద నదల్ప
మందయానవిలాసమహిమానుభావంబు
మందమరాళంబు క్రిందుకొనఁగ
ఘనతులాకోటి మణికోటి ఘటితచక్రమ
కనకకాంచీలతాలంబి ఘంటికాఘు
కలరవమ్ములు కోయిలగములఁ బిలువ
వెలఁది యేతెంచెఁ గల్యాణవేదికలకు. 299

న॥ అప్పుడు, 300

సీ॥ బాలాశిరోమణి ఫాలపట్టికఁ గాంచి
సగమయ్యెఁ గృశతచేఁ జంద్రరేఖ
తొయ్యలి నిద్దంపుఁదొడల నునుఁజిగిఁ గాంచి
యూఁ ములపడియె నయ్యారె రంభ
కంజాతపత్రాక్షి కలికిచూపులు గాంచి
తృణధైర్యవృత్తిచేఁ దెరలె హరిణి
మోహనాంగి మనోజ్ఞమూర్తిసంపద గాంచి
యటులేక లోలోనఁ గరఁగె హేమ
తెలివ పదములుగాంచి రాగరసమగ్న
యయ్యెఁ బద్మిని, కొమ్మ నఖాళిగాంచి
తలఁకి తా వెల్లనైయుండెఁ దార, వెలఁది
ముక్కుగాంచి తిలోత్తమ యొక్కణంగె. 301

చం॥ సకలజనంబు దంపతుల చారుశుభావిభవంబుచూడ నం
బకయుగళంబు చాలదని భాసురవైఖరి నెన్నుచుండెఁ, రెం
డొకటియు నాల్గునాల్గుకనులొప్పెడివేల్పులు వేయికన్ను లం

గకనుఁబఁగల్గుఁబ్రౌఢ యిఁకఁ గన్నులుగావలె వేయి రెండువే
లకుటిలలీలనంచుఁ గొనియాడుచునుండిరి వారి నయ్యెడన్. 302
కం॥ మధురిపుఁడొసఁగ భుజించెను
మధుపర్కము రాకుమారమన్మథుఁ, డదియే
మధుమథనకన్యకాధర
మధురసుధాపానలీలమతి యలరింపన్. 303
కం॥ అంతకుమున్నె కొందఱు
కాంతలు దంపతులనడుమఁ గరకంకణముల్
కాంతగతిఁబ్రేమోయఁ దెర యగు
త్యంతామోదానుయుక్తి నమరించిరొగిన్. 304
తే॥ సుందరీమణి నిడువాలుచూపుల పుడు
తెరకు నెగఁబ్రాకి బాపురే! యొఱపుమీఱ
నదమలామృతవాహిని కెదురు లెక్క-
కొదమ బేడిసమగమీల పదవులనఁగ. 305
తే॥ అట్టియెడ రంగుబంగరుమట్టుఁబ్రాల
పుట్టికలు కన్యకామణి భూపమణిని
గదియఁ జేసిరికొందఱుగరిత లతుల
భూరితర హృద్యవాద్యము లొప్పరుకలఁగ. 306
క॥ తెఱవ తెరవంచిన నా
గరిత మొగంబపుడు పతికిఁ గానంబడియెన్
శరదభ్రముఁ బాసి ఘన
స్ఫురణం జెన్నొందు పూర్ణసోముసిభాతిన్॥ 307
తే॥ జవ్వనికిఁ గానఁబడెఁ బతి నవ్వుమోము
గొప్పకన్నులు సీలంపుఁగప్పుగుప్ప
మొలకనూనూఁగుమీసము ల్త్రికుమేను
వెడఁదయురమును సింగమ్మునడఁచుకౌను॥ 308

శా॥ గౌరీ వాగ్రమణీ శచీప్రముఖ రాకాచంద్రబింబాననా
స్ఫారాధారకరాగ్రపల్లవలసత్సంస్పర్శమొందించి య
ప్పౌరోహిత్యధురంధరుం డొనఁగ భూపాలుండుగావించెఁ బెం
పారన్ మంగళసూత్రబంధనము కన్యాకంఠదేశంబునన్॥ 309

చ॥ హరిహయుఁ డాదిదిక్పతులు నప్సరసల్ మునిపుంగవుల్ మనో
హరతరలీలఁ గన్గొనఁగ నైమవలోరలనిల్చి చేతులన్
నిరుపమశుక్తిజాతములు నించినపళ్ళెములన్ వహించి హ
చ్చరికలొనర్ప గంగయును శంతనుఁడుం దలఁబ్రాలయుంబునన్
శిరసులనుంచి రొండొరులు సిగ్గున నవ్వులు లోనఁ గ్రమ్మఁగన్॥ 310

తే॥ చెలువ కేశావతీర్ణ విశిష్టమౌక్తి
కావళినిజూడనొప్పారె నహహా! యపుడు
లలితబాలేందురేఖ నాఁదలధరించి
యలరుచున్నట్టి సర్వమంగళయనంగ॥ 311

మ॥ ధరణీనాయకుఁ డొప్పె మౌళివరముక్తారత్నములూపస పు
ష్కరగంగాలహరీవళక్షకణరాజత్రిసజటామండలాం
తర సంధ్యాసమయోత్కటస్ఫుటనటత్సంరంభ కేళీవిలా
స రసప్రాంచిత పంచబాణహర చంచల్లీల చూపట్టఁగన్॥ 312

క॥ అంతట నెలఁతలు స్వాహా। కాంతాధిపుఁ దెచ్చిపెట్టి కాంతాపతులన్
జింతామణిపీఠంబున। సంతసమున నునుప వారు సముచితలీలన్॥ 313

తే॥ భాసురపలాశ నవ శమీపల్లవాగ్ర
రమ్యగోఘృతధారాపరంపరాహు
తులు హుతాశనునందుఁ బ్రస్తూయమాన
వేదవిదితక్రియారూఢిఁ ద్రేల్చిరపుడు. 314

క॥ రాజీవపత్రలోచన। లాజలు దోయిటను జేర్ప లాలితఘనకీ
లాజాలాభ్యంతరమున। రాజద్గతి ద్రేల్చిరపుడు రహిఁగన్పట్టన్ 315

వ॥ అయ్యెడ, 316

తే॥ హోమధూమంబు పైఁగప్ప హేమగాత్ర
స్వచ్ఛశుభ్రతరచ్ఛవిగుచ్ఛరుచిర
తరశరద్ఘనమండలాంతరమునందు
మెఱయుచుండెడి లేతీఁగె మెఱపుఁబోలె॥ 317

క॥ అమరేంద్రనిభుఁడు మనమునఁ
బ్రమదంబిగురొత్తఁ బాణిపద్మము చేతన్
గమలదళేక్షణమృదుపద
కమలాగ్రంబపుడు సన్నెకలు ముట్టించెన్॥ 318

క॥ కలకలనవ్వుచు నొక్కతె
కలకంఠి నృపాలతిలక కాంతాచేలాం
చలములు ముడియొనరిచె, నొక
చెలువ కరగ్రహణలీలఁ వెలఁగంజేసెన్॥ 319

క॥ పవనాప్తునకుఁ బ్రదక్షిణ
మవిరళగతిఁ జేసి మానసార్చితలక్ష్మీ
ధవు నిష్కలుషయశోంచిత
ధవు ధ్రువు నుడువీథిఁ గనిరి పతియున్ సతియున్॥ 320

వ॥ తదనంతరంబ, 321

సీ॥ పరిణయాగత యమిప్రవరులైన యరుంధ
తికి వశిష్ఠునికి ధృతిని మ్రొక్కి
సకలసరిచ్ఛ్రయజనసేవ్య రత్నాక
రాధనాథునకు సాష్టాంగమొసఁగి
ఆదిమదంపతులై యొప్పు పార్వతీ
శశివతంసులకు హస్తములు మోడ్చి
త్రిభువననిర్మాణదీక్షాచణాధార
భామాబ్జులకును సద్భక్తి నెరఁగి

మఱియుఁ దక్షిణదేవతామహానులకును
దండములువెట్టి తత్కరకాండజాభి
మంత్రితాక్షత లెంతయు మహిఁదాల్చి
రంబుజాక్షియుఁ జంద్రవంశాధిపతియు. 322

చ॥ సురతరుసంభవంబులగు సుందరదివ్యమణీవిభూషణో
త్కరములు చారుచిత్రమృదుకాంచనవస్త్రచయంబు ప్రోల్లస
త్పరిమళభూరివస్తువులు భాసురకౌతుక మావహిల్లఁగా
హరి చదివించె దంపతుల కప్పుడు చిత్రశిఖండివృత్తుచేత. 323

క॥ బలభిన్మణివరముక్తా
ఫలచింతారత్నవజ్రపట్టాంశుకము
ల్జలనిధిపతి గౌతముచే
సలలితముగ మిథునమునకుఁ జదివించెఁ దగన్. 324

క॥ బంధుసమూహంబంతటఁ గంధరవేణికిని బతికిఁ గౌశేయప్ర
గ్బంధురమణిభూషాదులు కంధిగభీరతనొసంగెఁ గానుకలుతగన్ 325

సీ॥ శరదభ్రఘనసార చంద్రచంద్రికలతోఁ
గలకలనగు మేని కాంతిదనరి
కల్యాణమంథాద్రికటకభాగప్రతి
ఘోషితహేషావిశేషమెసఁగి
క్షుద్రవేయాశన గంధవాహమనఃప్ర
భాసురవేగసంపదఁజెలంగి
చక్రవాళావృత సర్వసర్వంసహా
చక్రవిలోలహాసంబుగలిగి
హరిహరిద్ఘోటవరహరిస్ఫురణదెగడి
హారికల్యాణతారవిహారవేళ
తన్నుజవమునఁబూను గాంధర్వతిలక
మల్లునకుఁజూపి శ్రీరమావల్లభుండు॥ 326

క॥ "రజనీచరకులపావన!
నిజమీవాహావతంసనిపుణతగలభూ
భుజునకు సమస్తధాత్రీ
విజయము దుర్లభమె యాత్మ వీక్షింపంగన్॥ 327
వ॥ దీనిఁబరిగ్రహింపు" మనిపలికి॥ 328

సీ॥ మేదురద్వాదశద్వాదశాత్మాంశుభా
సురమణిశోభాభిశోభితంబు
తపనీయధారుణీధరరోహణాచల
ప్రతిమానబహుళదైర్ఘ్యభాసితంబు
కలహంససంకాశకమనీయకంఖాణ
రత్నసహస్ర విరాజితంబు
గాంగేయఘంటికాఘణఘణంధ్వాన
సంపూరితాశాంతసంచయంబు
సరసమందారమాలికాజాలకాంతి
సారభాగతపుష్పవిట్సంకులంబు
మయవినిర్మితమైన విమాన మొకటి
మాధవుఁడుచూపి కూర్మి జామాతకనియె॥ 329

సీ॥ "చిరతరఘనహిమ శ్రీమీఱఁగాఁ జేయు
విలసిల్లు వైశాఖ వేళలందు
ఉష్ణసంపదఁ జేయు నుష్ణాగమముమాడ్కి
నలరారుచున్న శీతర్తువందు
గగనగంగా తరంగప్రాంగణంబుల
ఖచరయానంబులఁ గలసిమెలఁగు
అశ్రాంతకేళీవిహారపరిశ్రమా
హారనిద్రాతృష్ణ లణఁగఁజేయు

అమలినై తద్విమానమాహాత్మ్యమెన్న
బహుళచిత్రంబు, మత్తనూభవయు నీవు
మించి యంతధిరూఢస్కులై మెలఁగునపుడు
తేటపడఁజేయు నన్నియుఁ దీసికొమ్ము"॥ 330

వ॥ అనిపల్కి యమ్మహనీయదివ్యవిమానం బొసంగి॥

క॥ మందారకల్పతరుహారిచందనము లత్తోడ జలధి జన్మించిన యా
(నందినిధేనువు భూభృ)ద్బృందారకపతికిఁ జూపి శ్రీహరిపలికెన్॥331

తే॥ "కామగామినియిది భవద్ధామసీమ
నృపతి! మదనుజ్ఞ తప్పక నిల్చి త్వత్క్ర
తాధ్వరంబులు సాఫల్యమందఁజేయు
నీప్సితార్థంబులొసఁగూర్చు నెవ్విధమైన॥

వ॥ గిరింగైకొ"మ్మనియొసంగినుతియు విశ్వకర్మనిర్మితంబులగు
కలధౌతగాంగేయతల్పాసనభోజనభాజనకేళికాండోలికాపీఠికాపేటికాక
రండభృంగారుప్రముఖధామోపకరణంబులును చింతారత్నపుష్యరా
గాబ్జరాగాద్యనర్ఘ్యరత్నకీలితవలయకంకణకాంచనాంగుళీయకతులాకో
టితాటంకకాంచీకంఠికాదివిభూషణంబులును గురంగమదకుంకుమాగ
రుఘనసారపటీరసముదయోదయభాస్కరప్రముఖసమస్తనిస్తులపరిమ
ళవస్తువిస్తారంబులును శరచ్చంద్రచంద్రికాధవళచిత్రకంచుకదుకూలాం
బరసంచయంబులును గూఁతునకొసంగి యిట్లనియె.॥ 333

సీ॥ "బాలాశిరోమణి! పారిజాతావనీ
జాతంబు మదనుజ్ఞ స్వర్గభువన
మవతరించి భవద్విహారశృంగార వ
నాంతరంబుననిల్చు ననంతరంబు
రసరసాన్నములు వస్త్రవిభూషణాదు
లామించునవి యెల్లఁ గలుగఁజేయు

పతికినీ కత్యంతభావానురాగంబు
చెందించు,బడలిక ల్బేరనీదు
కోవి ద్రోమ్మావి సంపెంగ గోగువిరులు
పూయునేపొద్దు దోహదమ్మాతిఁ నీవు
కదియ,తద్ద్రుమకుసుమము లైక్యకమ్ములఁ
దాల్చి సౌఖ్యముఁజెందుఁడే ధవుఁడు నీవు"॥ 334

వ॥ అనిపలికి మఱియు ముద్దుపట్టికిం గొన్ని బుద్ధులుసెప్పి ప్రయాణంబుచేసి వాణీశ్వర గౌరీశ్వర సురేశ్వర రత్నాకరేశ్వర ప్రముఖుల నుచితసత్కారంబుల మన్నించి వీడ్కొలుపువాఁడై యుండ నంతఁ జతుర్ముఖ పంచముఖులిట్లనిరి॥ 335

మ॥ "అరుదా తెల్లనిదీవి -వి ఫణిశయ్యక్ శ్రీరమాదేవితో
విరజానామతరంగిణీపటురటద్వీచీమతల్లిలల
త్సరసీజోత్పలగంధబంధురపరీశాంతిఁ వినోదించుచో
వలిగాడ్పుల్పయిఁగ్రమ్మఁ గ్రిడలోనరింపం గదా మొప్పక్ నినుక్ 336

సీ॥ బాహ్యాంతరేంద్రియ పరిణామములుమాన్చి
పద్మాసనస్థితిఁ బరిఢవిల్లి
పవనుని బశ్చిమపథమున నొందించు
కుండలిశక్తి మేల్కొనఁగఁజేసి
లలిఁ జంద్రమండల లలదఖండామృత
బిందుధారావాప్తిఁ బ్రీతినొంది
పూర్ణమాదృష్టిచే భ్రూమధ్యశృంగాట
కంబునఁ జిత్తంబు గదలనీక
లీలను లలాటచంద్రికాజాలమందు
సచ్చిదానందమయుఁడవై చాల నొసఁగు
నట్టి యోగీంద్ర నారాయణాఖ్యునిన్ను
బదరికావనిఁగాంతుము భద్రమొంద॥ 337

వ॥ అట్టిసన్ను జగద్గురు ననాదిపురుషు ననన్యసామాన్యప్రభా
వోదయు నవాఙ్మానసగోచరు నద్వితీయు నేమును గూడిన భువనత్ర
యపావనులును సులభంబుగా సందర్శించి సంభాషణ సంశ్రవణ విలా
సంబు లొందంగంటిమి, కృతార్థులమైతి" మనపలికి శంతనునిఁజూచి
యిట్లనిరి॥ 338

ఉ॥ "శంతనుసార్వభౌమ! నృపసత్తమ! నీదుభాగ్యమెన్న న
త్యంతము, శ్రీరమాధిపతి యల్లుఁడటంచుఁ బ్రసాదభాసిత
స్వాంతముతోఁ గనుంగొనఁగఁ జాలితి ప్రాలితి కీర్తివల్లికా
శాంతసమాశ్రితాఖిల దిశాతలయాతుఁడవైన మహోన్నతిన్" 339

వ॥ అనిపలికి యాశీర్వదించి వీడ్కొని వారిచేత నామంత్రణం
బువడసి స్వేచ్ఛంజనరి, హరియును దత్పుటభేదనంబు జామాతృభుజాదం
డపరిపాలితంబుగా వించి సురేశ్వర రత్నాకరేశ్వరులం దక్కిన సురగ
రుడగంధర్వసిద్ధవిద్యాధరుల వీడ్కొల్పి తానును వైకుంఠధామంబుఁ బ్రవే
శించె, నట శంతనుండును సామంతసచివపురోహితబాంధవవర్గానుసమే
తుండై వధూమణిం దోడ్కొని చనిచని ముందట॥ 340

సీ॥ గురుమౌక్తికోదారతర రంగవల్లికా
సంగతప్రతిగృహాప్రాంగణంబు
గారుడోపల లసత్తోరణాబద్ధాతి
సుందర ద్వారాభిశోభితంబు
కర్పూరచందనాగరుధూపధూమసం
వాసితప్రాసాదభాసురంబు
భూరికాహళశంఖ భేరీమృదంగాది
మంగళారావ సమన్వితంబు
ఘనచతుర్విధ శృంగారకలితలలిత
సుందరీజనబృంద సంస్తూయమాన
చారుఘంటాపథంబు భూజానియెదుట
కనుఁగొనియె నిజమగునట్టి గజపురంబు॥ 341

క॥ శుభలగ్నంబున మఘవన్నిభుఁడగు భూజానిబంధునికరముమంత్రు
ల్ప్రభువుల్నలుదిక్కులఁగా విభవోన్నతిగేహమునఁబ్రవేశించెఁదగన్

వ॥ ఇట్లుగృహప్రవేశంబుగావించి గృహదేవతారాధనంబొనర్చి
జనయిత్రికి నమస్కరించి దీవనలుగైకొని బంధుమిత్రామాత్యాదుల స
ముచితసత్కారంబుల సంభావించి యంత నొక్కశుభదినంబున॥ 343

సీ॥ మణిమంటపంబున మదకీరశారిక
లుపాస్త్రిశాస్త్రార్థమాలువచింప
నిద్దంపుబంగరు ముద్దుకీల్బొమ్మలు
సరసలీలలఁ బనుల్సంఘటింప
గంధవాహవిశేషగతులమించి కించి
తతులును రాగపద్ధతులువలుక
వజ్రమయస్తంభ వరమయూఖచ్ఛట
లేఁబగ లింద్రచంద్రికలసీన
పద్మరాగవితర్దికాబ్జమణికుట్టి
మేంద్రనీలకవాటశ్రీవిలాస
సుందరంబైన కేళికామందిరంబు
కదియనేతెంచె శంతనుక్ష్మావరుండు॥ 344

క॥ ఒకచోఁ గినలమంచం (బొకచోఁదోఁపు తెరమంచముయ్యలమంచం)
బొకచోఁ జప్పరమంచం బొకచో నొప్పారి మిగులనవ్వు (వహింపన్)

సీ॥ దాసకన్యాంగసౌందర్యసంపదఁగాంచి
మరులుచెందిన పరాశరునివిధము
దారుకావని మౌనిదారలచిత్తము
ల్గరఁగంగఁజేయు శంకరునిజగ్గు
గౌతమపత్నితోఁ గలయుటకై చాలఁ
దమక మొందిన పురందరునిసొబగు
గురుభార్యతళుకుచెక్కులఁ గమ్మకస్తూరి
శతకల్పనముసేయు చంద్రుదీపి

అల్ల రేపల్లె గొల్లయిల్లాండ్ర సతుల
చతురశీతిబంధసంగతుల రతులఁ
దెల్పుచుండెడిగోపాలదేవుచర్య
యమరఁ జిత్రించినట్టి కుడ్యములఁ గాంచి
ప్రమద మొందుచునుండెను బ్రభుఁడుఁ గుగు॥ 346

సీ॥ పగడంపుఁదరికోళ్లు నిగరాలమగరాల
పట్టెలు చీనిహంబట్టుపట్టు
చొక్కపుటల్లిక సుందరచిత్రప
స్తారవృతంబైనట్టి హంసతూలి
యనమొప్పుపాన్పునఁ దనరారసించిన
రాజిల్లు చెంగల్వరాజివిరులు
గనుపట్టి పైనొప్పు నునుచల్వవలిపెంబు
పచ్చాకుసించిన సరిముల్లించు
తలగడయు జాళువాజలతారు తెరయు
మించి రమణీయమైనట్టి మంచముపయి
రాజచంద్రుఁడుపవళింప రాజవదన
లంగనామణిఁ బతికడ కనుపఁదలఁచి॥ 347

వ॥ కలువలచెలిమికానిం గలకలనగు ముద్దుమొగంబున మొలఁ
కనవ్వు మెఱుంగు వెట్టు గంగంగడిసె యిట్లనిరి, 348

తే॥ "కన్నె! యిన్నాళ్లు పతిసమాగమము మదిఁ
గాంక్షితము సేతు, విదె నీకుఁ గలిగె నింక
రాత్రిఁ బగలును సురతతంత్రములఁ జొక్కి
మగఁడునీవును సుఖలీల నగడరమ్మ॥ 349

సీ॥ కమలాయతాక్షినీ కాఠిన్యవక్షోజ
పర్వతంబు లురంబు పైఘటించి
తీయనికెమ్మోవి తేటతేనియ లెల్ల
గురుతరవిస్ఫూర్తిఁ గొల్లలాడి

అతులితనవనఖరాయతాంకములను
బంధురక్షతములపాలుచేసి
బాహుళీపాశంబుల బంధించి సద్గాఢ
బహుళకర్దమమునఁ బరఁగఁద్రోచి
"ఎంత చేసిన వారికి నంత కాదె"
యనెడువాక్యంబు ధర నిజమైయెసఁగఁ
బెఱుచ వలపించి వెతలను బెట్టినట్టి
ప్రాణనాయకుఁ దగ భంగపఱుపవమ్మ॥ 350

తే॥ వర్ణ్యవర్ణ్యంపహానాధసంచయముల
ఖండనక్షోణులను గ్రిఁగపఱచునట్టి
జీవితేశుని బైకొని చిత్తమలర
బాల!పుంభావరతిఁ గ్రింకుపఱుపవమ్మ॥ 351

వ॥ అని మేలంపుమాటల గోలాక్షికిఁ గొంతప్రొద్దు ప్రియంబు
గఱపి మఱియునిట్లనిరి॥ 352

సీ॥ "చంద్రాస్య!యిప్పుడె చక్కెరఁ(బెట్టి రా)
చిలుకకుఁ బద్యము ల్సెప్పవలెనె
విమలాంగి!యిప్పుడే వీణెయధరియించి
సరిసరాగంబు తేర్పఱుపవలెనె
ఎలనాగ!యిప్పుడే కలికిరాయంచకు
నేర్పుమీఱఁగ నడల్నేర్పవలెనె
మానిని! యిపుడే మధుకోక్తులొనఁగూర్చి
చిత్రకవిత్వంబు చెప్పవలెనె
జీవితేశుండు పడకిల్లుఁ జేరవచ్చి
మృదులపర్యంకమందున నెదురుసూడ
జాగుచేసెదవమ్మ లేజవ్వనంపు
సుందరులఁగంటె మిటులెందుఁ జూడమమ్మ"॥ 353

వ॥ అనిపలికి 354

తే॥ క్రొవ్వు క్రొవ్వి పాడుచును జెలులు దోడి తేఁగ
కన్యకామణి మందాక్షకలితలీల
మెల్లమెల్లన నడుచుచు మిగులనప్పు
డలసగామినియనుట దృశ్యంబు చేసె॥ 355

క॥ లలిత మణిపంజరమునకుఁ
జెలువమరఁగఁ జొచ్చు చిలుక చేడియలీలన్
తలవంచి సిగ్గుతోఁ గ్రాల
జలజాయతనేత్రి కేళిసదనముఁ జొచ్చెన్॥ 356

వ॥ అప్పుడు

తే॥ సురటి నెచ్చెదనసరోమాతుఁ గొణఁగ, గిండి
మఱచివచ్చితినని యొకతె జరిగె, ముంగు
టద్దమిదె తెత్తునను చునొకర్త సాఁగ, చెలియ
లందఱిటు లేసినెపముల నరుగులయును॥ 358

ఉ॥ చక్కెరబొమ్మ గాంచి ఘనసంభ్రమమున్ మోహాంకుర ముప్పతిల్లఁగాఁ
జక్కెరవింటివాసి నగు చక్కనిరాకొమరుండు సిద్ధపుం
జెక్కుల లేఁత నవ్వొలయఁ జేరఁ జెఱఁ గొంగిఁ బట్టి పాన్పుపై
చక్క నమర్చి గాఢిగిచి సారసుధామృత భావ సిల్లఁగన్॥ 359

మ॥ "సరసీజాస్త్రమహోగ్రధాటి కెలమిన్ శంకించి నే నీదు బం
ధుర కారిన్యపయోధరాచలముహుర్దుర్గంబు లాపన్నతన్
శరణంబొందఁగఁ గోరినాఁడఁ గనుకన్ సంప్రీతి మన్నించి నీ
కరుణాపాంగములం గనుంగొని వెసన్ గావంగదే కోమలీ!॥ 360

సీ॥ కలకంఠరపంచమకలకూజితస్ఫూర్తిన్
నలరు నీ కలికిపల్కు లువినంగ
శర్కరాపరిపాన చారుమాధురి గల్గు
నీగు కెమ్మోవి తేనియలు గ్రోల
కల్యాణభూమిధృచ్ఛృంగార సౌన్నతిఁ దద్దు
నొప్పు నీ వక్షోజయుగము నిమురఁ

విద్యుల్లతాస్నిగ్ధ విమలప్రభారూఢి
గలిగిన నీమేను గౌఁగిలింప
శ్రవణరసనాశయాంగము ల్జలదవేణి!
తమకమొందుచున్నవి, తత్తదుదిత
భాసురోదారసౌఖ్యసంపత్సమృద్ధి
సంఘటన వానికొనరింపఁజనదె నీకు॥ 361

తే॥ పరుస రతివేళ నీకచవదనగళము
లనెడివరనీలపద్మశంఖాప్తి నాకు
నలరఁగల్గించి రాజరాజనెడిమాట
నిజముకావింపరాదె పంకజదళాక్షి! 362

ఆ॥ అస్తినాస్తిసంశయాపాదియై చిదం
బరరహస్యలీలఁబరఁగు నీకు
కలికి కౌనుఁజూచు కాంతు వేఁడెడినాకు
నీవియనఁగ వేలనీవు తరుణి!" 363

వ॥ అనినవియనురాగంబులుదోఁపఁ బలికి 364

సీ॥ తాంబూలరాగాధరంబుపై రదనాళి
యొత్తఁబోయిన మొగంబొనరఁజేయు
హాళి లతావేష్టితాశ్లేష మొనరించు
గరిమఁబూనఁగఁ బెడమరులఁబొరలు
ఉదుటుసిబ్బెపుగుబ్బ లొడిసిపట్టఁగఁబోవ
నోఁకువుదప్పించు నేర్పొప్పమీఱు
నీవిమాత్రమొసంగు నేనన్యమే మొల్ల
నసి కేలుఁబాపఁ దద్వ్యాప్తిమాన్పు
చంద్రవంశాబ్ధిసంపూర్ణచంద్రుఁడోడఁ
బ్రథమసురతసమారంభభవ్యకాల
జనితలజ్జాతిశయమునఁ బెనఁగెఁజాలఁ
గన్యకామణి యభిముఖిగాక యిటుల 365

వ॥ అప్పుడు॥ 366

కం॥ తరళగతిగాంచుటను బతి
కరమునకుంజిక్కె బాలకరినకుచ మహా
తరళగతిగన్న వారలు
స్థిర నేరికిఁ గగనములైనఁ జిక్కరె తలఁపన్॥ 367

తే॥ కరినవక్షోజదుర్గముల్ క్రమములోనఁ
జేకొనినభూమిపతిసేఁకఁ జెందె(జూవె)
సతతమృదులోరువిస్ఫురదతిమనోహ
రాంగవప్రాక్రమణవాఛ యద్భుతముగ॥ 368

అయ్యెడ॥ 369

కం॥ నరపతివాల్యాభ్యుదయో
ధరములనుండ చెలి జఘనతలమున వ్రాలన్
ధరణీధరాగ్రంబులనుం
డిరవొందఁగ ధాత్రీవ్రాలు సింహమురంగెన్॥ 370

తే॥ ప్రాణనాథుండు తమకంబుపట్టలేక
నివిబంధంబువిడిచి మానితనితంబ
తలపటంబొయ్య దిగిచి కౌ నెలమిఁ బొదలి
యలరె మిన్నందియున్నట్టు లాత్మలోన॥ 371

మ॥ ఘురువక్షోజమహాచలేంద్రవిలసత్కూటంబులన్ సత్తప
శ్చరణల్బ్బాని గభీరనాభిసరసిన్ స్నానక్రియల్ సల్పివి
స్ఫురదంచత్కటిభూప్రదక్షిణము నేర్పుల్మీఱఁగావించి శం
బరద్విడ్బ్రహ్మసుఖాప్తిఁగాంచె ధరణీపాలావతంసం బొగిన్॥ 372

సీ॥ రాజసింహపునఖాంకురములు సోఁకకయున్న
కోమలీ (పృథు) కుచకుంభములను
రాజమత్తేభ సంరంభమెచ్చకయున్న
నాళీకముఖి నిమ్ననాభిసరసి

రాజమార్తాండ కరస్ఫూర్తిఁ జెడకున్న
బాలశచోత్పలపత్రగరిమ
రాజేంద్రుచేతఁ బారణసేయఁబడకున్న
యంగన మధురాధరామృతంబు
రాజసార్వభౌము రభస మొందకయున్న
కాంతజఘనతలమహాంతరీప
మును నృపాంగసంగఘనపారవశ్యాప్తి
యుపిద కెలుకిపడక యుండెఁగాక॥ 373

చ॥ ఖరనఖపంక్తి నిబ్బరపుగబ్బిచనుంగవ గ్రుచ్చిగ్రుచ్చి సుం
దరరదనాంకురంబుల సుధామధురాధర మెల్ల గంట్లుగాఁ
గఱచి భుజాయుగంబునను గాంచనగాత్రము గట్టివైచి హా
పురె! నృపుఁ డెంతెఁ దత్కృతివిమోహమహాద్రిసబద్ధబన్నముల్॥

సీ॥ స్తనితవైధవరీతిఁ దసరాశిరత్నకం
కణసాంద్రితరఝుణంఝుణరవంబు
ఘనఘనానీలతఁ గనుపట్టు వరనిల
చంచచ్ఛిరోరుహ సంచయంబు
శక్రశరాసనోజ్వలతనొప్పె లతాంగి
సీమంతరేఖావిశేషలక్ష్మి
విద్యుల్లతాస్ఫూర్తి వెలసె నన్యోన్యంబు
సంప్రాప్తచారువిభూషణగణంబు
భూరితరవర్షధారావిభూతిఁ దనరె
భాసురాంగజఘర్మకబంధ రాజి
అహహా! యత్యద్భుతావహంబగుచునప్పు
నీరదాగముమైత్రిఁ జెనె నిధువనంబు॥ 375

కం॥ ఇత్తెఱఁగున నృపచంద్రుఁడు। మత్తద్విపయానఁ గూడి మన్మథసౌఖ్యా
యత్తవికస్వరభాస్వర। చిత్తాబ్జుండగుచు మిగులఁ జెలఁగుచునుండెన్

కం॥ వలరాజువంటిచక్కని
చెలువుఁడు దినదినము బోధసేయఁగనంతన్
జలజాతపత్రనేత్రికి
విలసద్వ్రీడాధరంబు విడంబాత్రెన్ ॥ 377

సీ॥ మగఁడెంచి మొగమున మొగముఁ జేర్చిన ముద్దు
మొగము మోమునఁ జేర్చు సగురుబోణి
ప్రాణనాథుఁడు గాఢపరిరంభణము సేయఁ
బరిరంభణము సేయఁ బద్మనేత్రి
మోహనాంగుండు కెమ్మోవి తేనియలాన
మోవి తేసియలాను ముద్దుగుమ్మ
చెలువుండు నిద్దంపుఁ జెక్కిలి ముద్దాడఁ
జెక్కిలిముద్దాడు సితకరాస్య
గీ॥ అతులితాద్భుతచతురత నహారహాంబు
భర్త తన్నెడఁబాయ కభ్యాసపఱుప
నంగనామణి యభిముఖయై తనర్చె
బహుళలజ్జానుబంధంబు పాయుకతన॥ 378

తే॥ కౌఁగిటఁ గదిసి కదియుసకలికి కులుకు
గుబ్బ (దోయిటఁ బతి) రొమ్ము గ్రుమ్మసాగె
తనర రతికోడి విముఖితదాల్చుతరుణి
యుపరిసురతంబు తనుదానె యొందసాగె॥ 379

సీ॥ తారహారచ్ఛట ల్తాండవంబొనరింపఁ
గరకంకణధ్వను ల్ఘల్లుమనఁగఁ
బలుచగా నలఁదిన కలపంబు చిట్లంగ
గురుకుచకుంభంబు లొరసికొనఁగఁ
గౌఁదీఁగె జవ్వాడ ఘర్మాంబుకణములఁ
గమ్మకస్తురితిలకంబు కరఁగ

సిగనిడుక్రొవ్విరు ల్చిందువందగరాల
వరరత్నమేఖల వరలఁజాలెఁ
గీ॥ బూనఁగఁ బైపైని గళరవమ్ము చెలఁగఁగఁ
జూపు లను రాగరసము విస్ఫూర్తిఁ జిలుక
బాలికామణి యానందపారవశ్య
కలన విభుఁ డొంద నుపరతిసలిపె నపుడు॥ 380

శా॥ నానాశ్లేష సమృద్ధిఁ జెందిరసపూర్ణస్ఫూర్తి నన్నట్టెఁ బెం
పూనం బాఱెడు వృత్తగౌరవ ఋచే నొప్పె మహాగూఢభా
వానూనస్థితిమీఱి సత్కవికృతోద్యత్కావ్యలీలన్ వధూ
పీనోరోజయుగంబు హొల్చె నటులా పృథ్వీశుఁ బైకొన్న చోన్॥ 381

క॥ నీలాలక కౌనుఁ బైరతి
బాలామణి క్రిందుపఱచెఁ బ్రాణేశ్వరు, న
లీలాగతులఁ బరస్పర
హేలాకృతి వితతరతము లెనకమెసంగన్॥ 382

సీ॥ బంధురగంధి సౌగంధికాకలితంబు
సుందరకుచ చక్రశోభితంబు
కమనీయమృదుహస్త కమలమనోజ్ఞంబు
నీలకుంతలభృంగ లాలితంబు
వరరోమరాజి శైవాలవిస్ఫురితంబు
వీక్షణరాజీవ విలసితంబు
మహితప్రపాద కూర్మవిలాసరుచిరంబు
రమ్యవళీభంగ రాజితంబు
గీ॥ నైన హేమావతీలలామాభిరామ
మంజులావణ్యకాసారమధ్యసీమ
నవనిపాలకమదరాజహంసమప్పు
డోలలాడు మనుండె మహోత్సవమున॥ 383

వ॥ మఱియు శ్రీమన్నారాయణ ప్రసాదాసాదిత పారిజాతప్రభావప్రభూత సకలర్తు సౌభాగ్యలక్షణలక్షితంబులగు శృంగారోద్యానవాటీకాంతారంబులను విమలకమలకల్హార కైరవల హంసికా హంసావతంస సంసదభిరామంబులగు కాసారతీరంబులను రోహిణీకాంతాకాంతకాంతోపల పుష్యరాగాబ్జరాగసుందరంబులగు కృతకవసుంధరాధరకందరమ్ములను నతిస్వచ్ఛతరుగుచ్ఛ ఫలరసధారాప్రవాహంబులగు ద్రాక్షాకాయమానాభ్యంతరంబులను జల్లనగు మల్లెతీవపొదరిండ్లను గొప్పలై యొప్పుమిగిలిన కురువేరు(చప్పరంబులను) జాంబూనదాంబరాభరణమాల్యానులేపనసమృద్ధిం జెంది గంగాకురంగనయనంగూడి శంతనుండు వివిధవిలాసక్రీడలం గ్రీడింపుచు 384

తే॥ కమలనాభుండొసంగిన కామధేను
వాత్మగృహమున నిల్పి యిష్టార్థ మొసఁగ
(కామినీమణియైన యాగంగతోడ
సహితుఁడై) యశ్వమేధము ల్రహినొనర్చె॥ 385

సీ॥ నెలమూఁడువర్షము లొప్పలుపొందవర్షించె
దుర్భిక్షచయములు దొలఁగిపోయె
సకలసస్యసమృద్ధి క్షేమచక్రమొప్పారె
ధర్మంబు నాల్గుపాదములనడచె
సర్వకాలముల రాజద్గతిఫలియించి
విలసిల్లెనంతయు వృక్షతతులు
(తొలఁగె నుపద్రవంబులు రాష్ట్రమెల్లను)
చోరులకాంక్షలు దూరమయ్యె
విప్రజనకృతహోమము ల్వృద్ధిఁజెందె
సాధుజనముల కత్యంతసౌఖ్య మొదవె
చంద్రవంశాబ్ధిసంపూర్ణచంద్రుఁడైన
శంతనుండేలునట్టి రాజ్యంబునందు॥ 386

కం॥ అనినన్ వైశంపాయనమునిఁ గని జనమేజయుఁడు మ్రొక్కుచుఁ బలికెన్
"వినఁగలైనీదుకరుణను। ఘనమోక్షదమైనపుణ్యకథసుచరిత్రా"॥ 387

కం॥ శ్రీతరుణీహృదయేశ్వర! పాతకహార! సర్వలోకపావన! వేదా
తీత! భవబంధమోచన! పీతాంబర! భీష్మబలివిభీషణవరదా!
కూఁతును జెనిచి। కురూపికి నాతతగతిధారవోయక నువైనవరున్
బ్రీతిఁబరికించియొసఁగిన। భాతిని సుత్రావ్యకన్యభక్తిఁబయుక్తిన్
భూతలనేతలకొసఁగక। ధాతలధాతవుఫలప్రదాతవుసుజన
త్రాతవుబ్రహ్మాండోత్కర। నేతవుపీవ(నుచునిడితి)నిర్మలలీలన్ 388

సీ॥ సకలదేవాధ్యక్ష! సన్మునీశ్వరపక్ష!
వైజయంతీవక్ష! వారిజాక్ష!
(శతపత్రసమనేత్ర!) శాంకరీనుతిపాత్ర!
కపటనాటకసూత్ర! కలుషజైత్ర!
ఘనఘనాఘననీల! కాంచనోజ్జ్వలచేల!
కమలానుకూల! మునిసత్కారవిశాల!
మర్దితాసురవీర! మదనకోట్యాకార!
యాశ్రితమందార! హతవికార!

గీ॥ భవ్యసుగుణాలవాల! కృపావిశాల!
హారితవరగోత్ర! (పాలితపాండుపుత్ర!)
శంఖచక్రాబ్జహస్త! శశ్వత్ప్రశస్త!
కంసశిపాధోధిరాడ్ధాము! కదనభీమ!॥ 389

గద్య॥ ఇది శ్రీమద్వేంకటేశ్వరకరుణాకటాక్షసంప్రాప్తకవిత్వవిద్యా
విచిత్రాపస్తంబసూత్ర హారితసగోత్రపవిత్ర వెంకటనరసయా
మాత్యపుత్రాన్నమరాజాగ్రజుండయిన యశఃపారావారసంపూర్ణ
సుధాకర సకలగుణరత్నరత్నాకర విద్వజ్జనవిధేయ
రమణయనామధేయప్రణీతంబైన శంతనురాజచరి
తంబను మహాప్రబంధంబునందు సర్వమును
జతుర్థాశ్వాసముసంపూర్ణము.

తప్పొప్పుల పట్టి.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	7	బామోద	బైమోద
2	13	చంద్రకా	చంద్రికా
6	2	శాంతెన	శంతను
	18	శంతన	శంతను
9	11	మహోన్నతి	మహోన్నత
14	12	కుశ	కుచ
15	7	స్వాంతమున	స్వాంతముల
16	1	తుచాపస్త్రి	తుపారాట్రి
	17	భగ్మశ్రీ	భర్మ
	25	చిత్రత	చిత్రము
	26	బోటులు	చోటులు
17	5	వృత్తి	వృత్త
	10	బరుగువాణి	బరుగువారి
	11	వృత్తి	వృత్త
	20	మార్గంబులొప్ప	మార్గంబులొప్పు
	26	ప్రమదానగతులు	ప్రమదానుగతులు
18	8	భాసురులు	భాసురుల
		భూసురులు	భూసురుల
21	5	కృతాంగ	కృతాగ
24	16	ధర్మండు	ధర్మడ
	17	ద్వ్యచ్ఛయు	త్వ్యభిచిత
	28	నాత	నవ
25	2	సిత	శిత
27	14	కేలా	లీలా
32	5	లిందపంచ	లిందువంశ
	6	త్కలశ	న్కలశ
	14	రహించె	వహించె
35	7	ఘున	ఘన
36	11	సురతంత్ర	సుగతతంత్ర
	16	సీతా	శీతా
37	16	స్ఫురతాంబూల	స్ఫురత్తాంబూల
	20	నిష్ఠురాంకార	నిష్ఠురాంగార
	26	తగ	దగ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
40	5	నభ్రపు	నబ్రపు
	16	కాంతుండో	కాంతుండో
		రతికాంతుండో	రతికాంతుండో
44	17	వ్యాపునిం	వ్యాప్తునిం
	19	గతభ్రాంత	గతాపత్ర
45	18	క్రూత	క్రూతు
53	17	శస్త్రలు	శుస్త్రలు
	24	నియు	యుని
54	18	విమతాగము	విమతాంగము
59	17	దీనత	ధీరత
	22	నుతి	న్నుతి
60	8	నుండు	రండు
62	2	బాగమతి	బాగమర
63	7	చటచ్ఛటా	చ్ఛటచ్ఛటా
	8	కీలాప	కలాప
68	19	పటపుకా	పట్టపురా
69	7	భేని	భేరి
71	12	లవాంబురా	లలాంబురా
	14	భేకాఱ	భేకాతి
72	4	మూలోద్యాణ	మూలోద్యాణ
73	11	మైఅని	మైత్రిని
77	7	ప్రబ	ప్రభ
80	19	చందాతప	చంద్రాతప
86	5	చేసిశమింతు	చేశమ్మింతు
87	6	చక్రములో	చక్రముల్
88	12	బెండుల	కెండుల
	14	కలలోను	కలలోనను
89	22	యింద్రుడును	యింద్రుడుడ
95	4	కన్నియు	మన్నియు
97	18	ఇట్లు	ఇట్టి
101	15	చిత్రతర	చిత్రకర
104	5	రేక	రేఖ
113	6	వెల	వెలి

113	8	రాజద్రజనీ౯	రాజద్రజనీ
121	19	వల్లి	వల్లీ
128	30	బంధురగతులు	బంధురగంధగతులు
130	4	మధువిద్గంభీర	మధులిద్గంభీర
134	15	మేసరి	వేసర
138	14	ఘంటా	ఘంటా
140	16	మున్నది	మున్నతి
144	6	బేరము	బేరము
145	17	మాస్త్రాంగత్య	మాస్త్రపాంగత్య
147	14	నాళీకాగము	నాళీకాకరము
160	5	భాగాభోగ	భాగాభోగ
	6	కొత్పుల్ల	కోత్పుల్ల
	11	ఘీకార	ఘీంకార
	22	వాపిన	వాసీన
168	1	ద్విపంబు	ద్వీపంబు
189	8	భైరవా	భైరవా
197	11	తెనియ	తేనియ
199	14	బూని	బూన
212	21	హాయీ	హారియో
214	22	మరుని	కరము పారరు
228	6	నిష్కాళ్ల	నిష్కాళ్లకుఁ
229	8	సమాలంక	సమాలంక్ర
	10	చ్చక	చ్చక్రి
	26	దేశంబుల	దేశంబులు
230	5	పచ్చని౯	పచ్చనా
	6	తేజిపై	తేజిపై
231	18	దంభోళి	దంభోళి
	17	ఖ్యాతిచె	ఖ్యాతిచే
	20	గాఢయము	గాఢేరము
232	11	ట్కారిరి	ట్కారిరి
		నయూర్మి	నయూర్యార్మి
	12	హేతు	హేతు
	13	కేలాల	కీలాల
		తీవే	తీవేకదా
	26	బల్పండిమై	బల్పండిమైఁ
233	14	కోక	కోక
	15	హేన్కళీ	హేఖళీ
	16	మర్కస	మర్కస
		ఖండరఘురీ	ఖండర్ఘురీ
	21	లోపీల్ల	లోలీల్ల
234	16	నమంః	నమః
	17	మలా	మాలా
	22	దోష్యంత	ఓష్ఠ్యంత
	24	జాప	చాప
235	9	బాధవ	భాధవ
243	21	లిను	లీను
244	7	మీాటె	మీాటి
	1	చారు	జాలు
245	18	సింధూర	సిందూర
249	7	ఉందిందిర	ఇందిందిర
250	22	బాల	చాల
252	5	సుధాంభోధి	సుధాంధోధి
254	19	త్రైర	తెర
255	20	ధారా	ధారా
258	15	పుష్పవిట్పం	పుష్పలిట్పం
		కులంబు	కులంబు
259	28	నాతరంబున	నాతరంబున
260	7	బుద్ధులు	బుద్ధులు